ఓం శ్రీగణేశాయ నమః

కేనోపనిషద్

(శ్రీమచ్ఛఙ్కర భగవత్పాద విరచిత భాష్య సమేతా)

తెలుగు అనువాదము

యల్లాప్రగడ వేంకట మల్లేశ్వరరావు

ఓం శ్రీగణేశాయ నమః

కేనోపనిషద్

<u>ప్రార్థన</u>

ఓం ఆప్యాయన్తు మమాఙ్గాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో బలమిన్ద్రియాణి చ సర్వాణి సర్వం బ్రహ్మౌపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం మేస్తు తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సన్తు తే మయి సన్తు

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

నా అవయవాలు, వాక్కు, ప్రాణం, కళ్ళు, చెవులు, ఇంకా బలం, ఇంద్రియాలు, సర్వమూ బాగా వృద్ధి చెందుగాక. సర్వమూ ఉపనిషత్తులు తెలియజేసిన బ్రహ్మమే. నేను బ్రహ్మమును నిరాకరింపకుందును గాక (నామ రూపములతో తాదాత్మ్యం

చెందుతూ వాటికి మూలకారణమైన పరబ్రహ్మమును త్రోసిపుచ్చకుందును గాక), ఆ పరబ్రహ్మము నన్ను నిరాకరింపకుండు గాక. (సత్యమును) నిరాకరించుటనేదిలేకుండు గాక, (సత్యమునందు) నాకు నిరాకరణమనేది లేకుండు గాక. ఉపనిషత్తులు బోధించిన ధర్మములు ఆత్మగురించిన విచారణలో నిమగ్నమైన నాయందు స్థిరమై ఉండుగాక. నాయందు స్థిరమైఉండుగాక.

ఆధ్యాత్మిక, ఆధి భౌతిక, ఆధి దైవిక తాపములు శాంతిని పొందుగాక.

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

ప్రథమ ఖండము

ఉపోద్ఘాతము

శంకరుల పద భాష్యం

‘కేనేషితం’ ఇత్యాద్యోపనిషత్పరబ్రహ్మవిషయా వక్తవ్యేతి నవమస్యాధ్యాయస్యారంభః . ప్రాగేతస్మాత్కర్మాణ్యశేషతః పరిసమాపితాని, సమస్తకర్మాశ్రయభూతస్య చ ప్రాణస్యోపాసనాన్యుక్తాని, కర్మాంగసామవిషయాణి చ . అనంతరం చ గాయత్రసామవిషయం దర్శనం వంశాంతముక్తం కార్యం . సర్వమేతద్యథోక్తం కర్మ చ జ్ఞానం చ సమ్యగనుష్ఠితం నిష్కామస్య ముముక్షోః సత్త్వశుద్ధ్యర్థం భవతి . సకామస్య తు జ్ఞానరహితస్య కేవలాని శ్రౌతాని స్మార్తాని చ కర్మాణి దక్షిణమార్గప్రతిపత్తయే పునరావృత్తయే చ భవంతి . స్వాభావిక్యా త్వశాస్త్రీయయా ప్రవృత్త్యా పశ్వాదిస్థావరాంతా అధోగతిః స్యాత్ . ‘అథైతయోః పథోర్న కతరేణచన తానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవంతి జాయస్వ మ్రియస్వేత్యేతత్తృతీయం స్థానం’ (ఛా. ఉ. 5 . 10 . 8) ఇతి శ్రుతేః ; ‘ప్రజా హ తిస్రోఽత్యాయమీయుః’ (ఐ. ఆ. 2 . 1 . 1), (ఋ. మం. 8 . 101 . 14) ఇతి చ మంత్రవర్ణాత్ . విశుద్ధసత్త్వస్య తు నిష్కామస్యైవ బాహ్యాదనిత్యాత్సాధ్యసాధనసంబంధాదిహకృతాత్పూర్వకృతాద్వా సంస్కార విశేషోద్భవాద్విరక్తస్య ప్రత్యగాత్మవిషయా జిజ్ఞాసా ప్రవర్తతే . తదేతద్వస్తు ప్రశ్నప్రతివచనలక్షణయా శ్రుత్యా ప్రదర్శ్యతే ‘కేనేషితం’ ఇత్యాద్యయా . కాఠకే చోక్తం ‘పరాంచి ఖాని వ్యతృణత్స్వయంభూస్తస్మాత్పరాఙ్ పశ్యతి

నాంతరాత్మన్ . కశ్చిద్ధీరః ప్రత్యగాత్మానమైక్షదావృత్తచక్షురమృతత్వమిచ్ఛన్’ (క. ఉ. 2 . 1 . 1) ఇత్యాది . ‘పరీక్ష్య లోకాన్కర్మచితాన్బ్రాహ్మణో నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేన . తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం’ (ము. ఉ. 1 . 2 . 12) ఇత్యాద్యాథర్వణే చ . ఏవం హి విరక్తస్య ప్రత్యగాత్మవిషయం విజ్ఞానం శ్రోతుం మంతుం విజ్ఞాతుం చ సామర్థ్యముపపద్యతే, నాన్యథా . ఏతస్మాచ్చ ప్రత్యగాత్మబ్రహ్మవిజ్ఞానాత్సంసారబీజమజ్ఞానం
కామకర్మప్రవృత్తికారణమశేషతో నివర్తతే, ‘తత్ర కో మోహః కః శోక ఏకత్వమనుపశ్యతః’ (ఈ. ఉ. 7) ఇతి మంత్రవర్ణాత్ , ‘తరతి శోకమాత్మవిత్’ (ఛా. ఉ. 7 . 1 . 3) ‘భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః . క్షీయంతే చాస్య కర్మాణి తస్మిందృష్టే పరావరే’ (ము. ఉ. 2 . 2 . 9) ఇత్యాదిశ్రుతిభ్యశ్చ . కర్మసహితాదపి జ్ఞానాదేతత్సిధ్యతీతి చేత్ , న ; వాజసనేయకే తస్యాన్యకారణత్వవచనాత్ . ‘జాయా మే స్యాత్’ (బృ. ఉ. 1 . 4 . 17) ఇతి ప్రస్తుత్య ‘పుత్రేణాయం లోకో జయ్యో నాన్యేన కర్మణా, కర్మణా పితృలోకో విద్యయా దేవలోకః’ (బృ. ఉ. 1 . 5 . 16) ఇత్యాత్మనోఽన్యస్య లోకత్రయస్య కారణత్వముక్తం వాజసనేయకే . తత్రైవ చ పారివ్రాజ్యవిధానే హేతురుక్తః ‘కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయమాత్మాయం లోకః’ (బృ. ఉ. 4 . 4 . 22) ఇతి . తత్రాయం హేత్వర్థః — ప్రజాకర్మతత్సంయుక్తవిద్యాభిర్మనుష్యపితృదేవలోకత్రయసాధనైరనాత్మలోకప్రతిపత్తికారణైః కిం కరిష్యామః . న చాస్మాకం లోకత్రయమనిత్యం సాధనసాధ్యమిష్టం , యేషామస్మాకం స్వాభావికోఽజోఽజరోఽమృతోఽభయో

న వర్ధతే కర్మణా నో కనీయాన్నిత్యశ్చ లోక ఇష్టః . స చ నిత్యత్వాన్నావిద్యానివృత్తివ్యతిరేకేణాన్యసాధననిష్పాద్యః . తస్మాత్ప్రత్యగాత్మ బ్రహ్మవిజ్ఞానపూర్వకః సర్వైషణాసంన్యాస ఏవ కర్తవ్య ఇతి . కర్మసహభావిత్వవిరోధాచ్చ ప్రత్యగాత్మబ్రహ్మవిజ్ఞానస్య . న హ్యుపాత్తకారకఫలభేదవిజ్ఞానేన కర్మణా ప్రత్యస్తమితసర్వభేదదర్శనస్య ప్రత్యగాత్మబ్రహ్మవిషయస్య సహభావిత్వముపపద్యతే, వస్తుప్రాధాన్యే సతి అపురుషతంత్రత్వాద్బ్రహ్మవిజ్ఞానస్య . తస్మాద్దృష్టాదృష్టేభ్యో బాహ్య సాధనసాధ్యేభ్యో విరక్తస్య ప్రత్యగాత్మవిషయా బ్రహ్మజిజ్ఞాసేయం 'కేనేషితం' ఇత్యాదిశ్రుత్యా ప్రదర్శ్యతే . శిష్యాచార్యప్రశ్నప్రతివచనరూపేణ కథనం తు సూక్ష్మవస్తువిషయత్వాత్సుఖప్రతిపత్తికారణం భవతి . కేవలతర్కాగమ్యత్వం చ దర్శితం భవతి ..

'నైషా తర్కేణ మతిరాపనేయా' (క. ఉ. 1 . 2 . 9) ఇతి శ్రుతేశ్చ . 'ఆచార్యవాన్పురుషో వేద' (ఛా. ఉ. 6 . 14 . 2) 'ఆచార్యాద్ధైవ విద్యా విదితా సాధిష్ఠం ప్రాపదితి' (ఛా. ఉ. 4 . 9 . 3) 'తద్విద్ధి ప్రణిపాతేన' (భ. గీ. 4 . 34) ఇత్యాదిశ్రుతిస్మృతినియమాచ్చ కశ్చిద్గురుం బ్రహ్మనిష్ఠం విధివదుపేత్య ప్రత్యగాత్మవిషయాదన్యత్ర శరణమపశ్యన్నభయం నిత్యం శివమచలమిచ్ఛన్పప్రచ్ఛేతి కల్ప్యతే —

శంకరాచార్యుల పదభాష్యానికి తెలుగు అనువాదం

'కేనేషితం' తో మొదలయ్యే ఉపనిషత్తులో పరబ్రహ్మతత్త్వాన్ని గురించిన బోధనతో 9వ అనువాకము

ప్రారంభమౌతోంది. (కేనఉపనిషత్తు సామవేదమునకు చెందిన తలవకారశాఖయొక్క ఉపనిషత్బ్రాహ్మణములోని ఒక భాగము.) ఇంతకుముందు భాగములో (ఈ ఉపనిషత్ప్రారంభం కావడానికి ముందు సామవేద తలవకార బ్రాహ్మణములో), అశేషంగా కర్మలగురించి కూలంకషంగా వివరించడం పూర్తయింది. వాటిలో సమస్తకర్మలకు ఆధారభూతమైన ప్రాణముగురించిన వివిధ ఉపాసనలు వివరింపబడినవి. అలాగే కర్మలలో భాగమైన సామలగురించిన ఉపాసనా విధానాలు వివరించబడినవి. ఆ తరువాత, (ప్రాణశక్తిగా భావించబడే) 'గాయత్రసామ' గురించిన ఉపాసన చెప్పబడినది. తదుపరి, అంతిమంగా గురుశిష్యపరంపర వివరించబడింది. ఈవిధంగా ఈ సమస్తకర్మలనూ, ఉపాసనలనూ విధివిధానంగా (ఎటువంటి కామనలు లేకుండా) ఆచరిస్తే అవి, కోరికలనుండి విడివడి, మోక్షమును పొందగోరినవారి మనసు శుద్ధము కావడానికి కారణమౌతాయి. కాని, కోరికలతోనిండి అజ్ఞానములోనున్నవారికి (అంటే, దేవతా ఉపాసన లేదా దేవతావిషయక జ్ఞానము లేనివారికి), శ్రుతి స్మృతులలో విధింపబడిన కర్మలు, దక్షిణమార్గాన్నిపొంది ఈజగత్తులోనికి తిరిగి రావడానికి కారణములౌతాయి. అయితే, (ఇలా కాకుండా) స్వభావసిద్ధంగా, అశాస్త్రీయంగా ఏదితోస్తే అదిచేసే విధినిషేధములైన

కార్యములవల్ల, తక్కువస్థాయి జన్మలు, అనగా పశుపక్ష్యాదులనుండి కదలలేని వృక్షములవరకు గల జన్మలు, పొందబడుతవి. (అయితే, కర్మలనుగాని లేదా ఉపాసనలనుగాని చేయనివారు), ఈ రెండింటిలో ఏఒక్కమార్గంలోనూ (ఉత్తర లేదా దక్షిణమార్గాలలో ఏ ఒక్క మార్గంలోనూ) పయనించలేరు. వారు, దైవిక నియమానుసారం నిరంతరం జన్మించి మరణించే, క్రిమికీటకాది జన్మలు పొందుతారు. జన్మించి మరణిస్తారు. ఇది మూడవ స్థితిని 'అథైతయోః పథోర్నకతరేణ చ న తానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవంతి జాయస్వ మ్రియస్వేత్యేతత్తృతీయంస్థానం' (ఛాం.ఉ.5.10.8) అని ఛాందోగ్యోపనిషత్ శ్రు చెప్పింది. ఐతరేయ అరణ్యకం మంత్రములలోకూడా 'ఈరెండుమార్గాలనుండి (ఉత్తర, దక్షిణమార్గాలనుండి) మరలినవారు మూడువిధములైన జన్మలు (యోనిజములు, అండజములు, భూమిజములు) పొందుతారు' ['ప్రజాహతిస్రోఽత్యాయమీయుః' (ఐ.ఆ.2.1.1), (ఋ.మం. 8.101.14)] అని చెప్పబడింది. ఎవరైతే ఇచ్ఛారహితమైన శుద్ధమైన మనసు గలిగి ఉంటారో, ఎవరైతే ఈజన్మలోగాని కిందటి జన్మలలోగాని చేసిన కర్మలపర్యవసానంగా కలిగిన మానసికస్థితివల్ల బాహ్యములోని అనిత్యమైన సాధ్యసాధనసంబంధములైన విషయములపట్ల వైరాగ్యాన్ని కలిగి ఉంటారో, వారికి మాత్రమే అంతర్యామియైన

ఆత్మయొక్క జ్ఞానాన్ని తెలుసుకోవాలనే తపన కలుగుతుంది. ఈవిషయమే (ఈ ఆత్మ జ్ఞానమే), ప్రశ్నలు-సమాధానాల రూపంలో 'కేనేషితం'తో మొదలయ్యే ఈ ఉపనిషత్తునందు, వివరింపబడింది. కఠోపనిషత్తులో కూడా 'స్వయంభువుడైన ఈశ్వరుడు ఇంద్రియాలను బాహ్యముఖములుగా నియంత్రించి యున్నందున, బాహ్యవిషయములే తెలియబడతాయి కాని, అంతరతమమైన ఆత్మగోచరం కాదు. అరుదుగా ఎవడో ఒకడు మాత్రమే, అమృతత్త్వాన్నిపొందగోరి, తనబాహ్యదృష్టిని కప్పివేసి, అంతర్ముఖుడై ఆత్మను దర్శిస్తాడు' అని కఠోపనిష్తులో చెప్పబడింది. ['పరాంచిఖాని వ్యతృణత్స్వయంభూస్తస్మాత్పరాఙ్పశ్యతి నాంతరాత్మన్. కశ్చిద్ధీరః. ప్రత్యగాత్మానమైక్షత్ ఆవృత్తచక్షురమృతత్వమిచ్ఛన్' (క.ఉ.2.1.1)]. అథర్వణ వేదంలోని ముండక ఉపనిషత్తునందు కూడా 'కర్మలవల్ల పొందగలిగే లోకాలను పరిశీలించిన మీదట, ఉత్పాద్యముకానిదైన ఆ పరమసత్యము కర్మలవల్ల ఉద్భవించేదికాదు అని తెలుసుకొని, విరాగము పొందిన బ్రాహ్మణుడు, ఆ పరమాత్మజ్ఞానాన్ని పొందేందుకు సమిధలు చేతబట్టి, శ్రోత్రియుడు బ్రహ్మనిష్ఠుడు అయిన గురువును సమీపించాలి' అని ['పరీక్ష్యలోకాన్కర్మచితాన్బ్రాహ్మణో నిర్వేదమాయాన్నాస్త్యకృతఃకృతేన. తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం'

(ముం.ఉ.1.2.12)] అని బోధిస్తోంది. ఈవిధంగా మాత్రమే, విరాగియైనవాడు ప్రత్యగాత్మ విషయజ్ఞానాన్ని విని, విచారణచేసి తెలుసుకొనే సామర్థ్యాన్నిసంపాదించగలడే కాని, వేరొక ఉపాయములేదు. అంతేకాక, అంతర్యామిగాఉన్న ప్రత్యగాత్మయే బ్రహ్మమనేజ్ఞానం కలిగిన ఫలితంగా సంసారబంధానికి మూలబీజమైన అజ్ఞానం, కోరికలు తీర్చుకోవడానికై కర్మలు చేయవలెననే సంకల్పాలు నిశ్శేషంగా తొలగిపోతాయి. మంత్రోపనిషత్తు అయిన ఈశావాస్యోపనిషత్, 'అంతటా ఏకత్వాన్ని దర్శించిన వానికి మోహమెక్కడ? శోకమెక్కడ?' ['తత్ర కోమోహః కః శోక ఏకత్వమనుపశ్యతః' (ఈ.ఉ.7)] అని ప్రశ్నిస్తోంది. 'ఆత్మను ఎరిగినవాడు, శోకంనుండి తరిస్తాడు' ['తరతిశోకమాత్మవిత్' (ఛాం.ఉ.7.1.3)] అని ఛాందోగ్య ఉపనిషత్తు అంటోంది. 'కారణము, కార్యము ఒక్కటే అయిన సత్యాన్ని గ్రహించగలిగిన వాని యొక్క హృదయగ్రంథి విడివడుతుంది, అన్ని సంశయాలు తొలగిపోతాయి, అతని కర్మలన్నీ నశిస్తాయి' ['భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః క్షీయంతే చాస్యకర్మాణి తస్మిందృష్టే పరావరే' (ముం.ఉ.2.2.9)] అని ముండక ఉపనిషత్తు. ఈ విధంగా శృతులు బోధిస్తున్నాయి.

సందేహము: కర్మతో కూడిన ఉపాసనవలన కూడా పైన చెప్పబడిన ఫలితం (ప్రత్యగాత్మయే బ్రహ్మమనే జ్ఞానము) సాధింపవచ్చని చెప్పవచ్చు కదా?

సమాధానము : కాదు. ఎందువల్లనంటే, వాజసనేయక (బృహదారణ్యక) ఉపనిషత్తునందు కర్మ మరియు ఉపాసనల సముచ్చయము కారణంగా భిన్నమైన ఫలితము (ఆత్మజ్ఞానమునకుభిన్నమైన) కలుగుతుందనిచెప్పబడింది. 'నాకు భార్య కావాలి' ['జాయామేస్యాత్' (బృ.ఉ. 1.4.17)] అనే పాఠంతో మొదలుపెట్టి, వాజసనేయక ఉపనిషత్తు 'ఇహలోకజయం కుమారుని వల్లనేకాని, ఇతరకర్మవల్ల కాదు, కర్మలవల్ల పితృలోకము, ఉపాసనవల్ల దేవలోకము' అని బోధించి, ఆత్మకు భిన్నమైన ఈ మూడులోకములను కర్మలు మరియు విధులద్వారా ఎలా సాధించడమో తెలియపరచింది. ['పుత్రేణాయంలోకోజయ్యో నాన్యేనకర్మణా, కర్మణాపితృలోకో విద్యయాదేవలోకః' (బృ.ఉ.1.5.16)]. మరియు, అందులోనే (ఆ బృహదారణ్యక ఉపనిషత్తు నందే), సన్యాస స్వీకారమునకు గల హేతువు నిరూపణ చేయబడుతోంది. 'ఆత్మజ్ఞాన సముపార్జనే లక్ష్యమైన మాకు సంతానము వల్ల ప్రయోజనం ఏముంది?'. ['కిం ప్రజయా కరిష్యామో యేషాంనోఽయమాత్మాయంలోకః' (బృ.ఉ.4.4.22)]. ఆ

హేతువునకు విపులమైన వివరణ ఏమంటే, 'ఆత్మకు భిన్నమైన మనుష్య, పిత్ృ, దేవ లోకములను పొందేందుకు సాధనములైన మరియు కారణములైన సంతానముతోగాని, కర్మలతోగాని, ఉపాసనాసహిత కర్మలతోగాని మాకు (ఆత్మజ్ఞానము పొందిన వారికి లేదా ఆపేక్షించే వారికి) పనేముంది? (ఆత్మజ్ఞానాన్ని కోరుకొనే మాకు సంతానముతోగాని, కర్మలతోగాని, ఉపాసనాసహితకర్మలతోగాని ఏమీ ఉపయోగంలేదు అని అర్థం.). పుట్టుకలేని, జరామరణాలులేని, భయంలేని లోకాన్ని, వృద్ధి, క్షీణతలేని శాశ్వతమైన లోకాన్ని కోరే మాకు, అశాశ్వతాలు, సాధనాలచే సాధ్యములైన మనుష్య, పిత్ృ, దేవలోకాలపై కోరిక ఉండదు. ['అజోఽజరోఽమృతోఽభయో' (బృ.ఉ.4.5.25); 'న వర్ధతే కర్మణానోకనీయాన్' (బృ.ఉ.4.5.23)]. (ఆ పరబ్రహ్మ) నిత్యమైనదైనందున, అవిద్యనశిస్తే తప్ప, (బ్రహ్మజ్ఞానము) ఏ ఇతర సాధనమువల్లనూ పొందబడేది కాదు. కాబట్టి, బ్రహ్మాత్మజ్ఞానము కలిగిన తదుపరి మిగిలిన కర్తవ్యం ఏమంటే, కోరికలన్నింటిని సంన్యసించడమే. అంతేకాక, అంతర్యామిగానున్న ప్రత్యగాత్మ మరియు పరబ్రహ్మను గురించిన జ్ఞానం, కర్మల సహకారిత్వానికి పూర్తిగా వ్యతిరిక్తమైనది. ఎందువల్లనంటే, ద్వందభావాలను పూర్తిగా పరిహరించే (ద్వంద్వ భావాలకు అతీతమైన) బ్రహ్మాత్మజ్ఞానము, కార్యము కారణమనే భేదభావాలతో

సంఘటితమైన కర్మలతో కలిసి వ్యవహరించడం అనేది పొసగదు. బ్రహ్మాత్మజ్ఞానము నిశ్చయమైన విషయమైనందున, అది పురుషప్రయత్నమువలన పొందబడేది కాదు.

అందుచేత, బాహ్యసాధనములచే పొందబడే దృశ్య, అదృశ్య ఫలాలయందు విరక్తుడైన పురుషుని విషయంలో ప్రత్యగాత్మ గురించి తెలుసుకోవాలనే ఈ కోరిక, 'కేనేషితమ్'తో మొదలయ్యే వేదపాఠంలో ప్రస్తావించబడుతోంది. కాని, విచారించబడే విషయం సూక్ష్మమైనది అయినందున, గురుశిష్యుల మధ్య ప్రశ్న-సమాధాన రూపంలో చెప్పడంవల్ల విషయం తేలికగా అవగతమవుతుంది. శ్రుతులలోకూడా, 'అదికేవలము తర్కమువల్ల మాత్రమే సాధింపబడే విషయము కూడా కాదు'. ['నైషాతర్కేణమతిరాపనేయా' (క.ఉ.1.2.9)] అని బోధించబడినది. గురువును ఆశ్రయించవలసిన అవసరాన్ని కూడా శ్రుతి, స్మృతులు ఉదహరించాయి. 'గురువు గల పురుషుడు జ్ఞానాన్ని పొందుతాడు' ['ఆచార్యవాన్పురుషోవేద' (ఛా.ఉ.6.14.2)]. 'గురువునుండి పొందిన జ్ఞానమే ఉత్తమమైనది' ['ఆచార్యాద్ధైవ విద్యా విదితా సాధిష్ఠం ప్రాపదితి' (ఛా.ఉ.4.9.3)], 'దానిని విధేయతతో నేర్చుకో' ['తద్విద్ధి ప్రణిపాతేన' (భ.గీ.4.34)]. పైన ఉదహరించిన శ్రుతి, స్మృతి పాఠముల ఆధారంగా, పత్యగాత్మ విషయాన్ని తప్ప మిగతావేటినీ ఆశ్రయించనివాడు మరియు

భయములేని, శాశ్వతమైన, మంగళకరమైన, చలింపని బ్రహ్మతత్త్వాన్ని పొందగోరినవాడు, బ్రహ్మనిష్ఠుడైన గురువుని ఆశ్రయించినట్లుగా ఊహించినట్లైతే, అట్టివాడు గురువును సమీపించి ఈ విధంగా ప్రశ్నిస్తాడు ---

ఓం.

కేనేషితమ్ పతతి ప్రేషితం మనః

కేన ప్రాణః ప్రథమః ప్రైతి యుక్తః

కేనేషితాం వాచమిమాం వదన్తి

చక్షుః శ్రోత్రం క ఉ దేవో యునక్తి .. 1.1 ..

ఎవని ఇచ్ఛచే నిర్దేశించబడి మనసు గమిస్తుంది? ప్రధానమైన (అన్నిటికన్నా ముఖ్యమైన) ప్రాణశక్తి గమనం ఎవని నియామకం? ఎవరి అభీష్టంచే జనులు వాక్కును ఉచ్చరిస్తారు? ఏ తేజం (చైతన్యం) నియంత్రణలో చక్షువులు, శ్రోత్రములుంటాయి (ప్రవర్తిల్లుతాయి) ?

శంకరుల భాష్యం

కేనేషితమిత్యాది . కేన ఇషితం కేన కర్త్రా ఇషితం ఇష్టమభిప్రేతం సత్ మనః పతతి గచ్ఛతి స్వవిషయం ప్రతీతి సంబధ్యతే . ఇషేరాభీక్ష్ణ్యార్థస్య గత్యర్థస్య

చేహాసంభవాదిచ్ఛార్థస్యైవైతద్రూపమితి గమ్యతే . ఇషితమితి ఇట్ప్రయోగస్తు చ్ఛాందసః . తస్యైవ ప్రపూర్వస్య నియోగార్థే ప్రేషితమిత్యేతత్ . తత్ర ప్రేషితమిత్యేవోక్తే ప్రేషయితృప్రేషణవిశేషవిషయాకాంక్షా స్యాత్ — కేన ప్రేషయితృవిశేషేణ, కీదృశం వా ప్రేషణమితి . ఇషితమితి తు విశేషణే సతి తదుభయం నివర్తతే, కస్యేచ్ఛామాత్రేణ ప్రేషితమిత్యర్థవిశేషనిర్ధారణాత్ . యద్యేషోఽర్థోఽభిప్రేతః స్యాత్ , కేనేషితమిత్యేతావతైవ సిద్ధత్వాత్ప్రేషితమితి న వక్తవ్యం . అపి చ శబ్దాధిక్యాదర్థాధిక్యం యుక్తమితి ఇచ్ఛయా కర్మణా వాచా వా కేన ప్రేషితమిత్యర్థవిశేషోఽవగంతుం యుక్తః . న, ప్రశ్నసామర్థ్యాత్ ; దేహాదిసంఘాతాదనిత్యాత్కర్మకార్యాద్విరక్తః అతోఽన్యత్కూటస్థం నిత్యం వస్తు బుభుత్సమానః పృచ్ఛతీతి సామర్థ్యాదుపపద్యతే . ఇతరథా ఇచ్ఛావాక్కర్మభిర్దేహాదిసంఘాతస్య ప్రేరయితృత్వం ప్రసిద్ధమితి ప్రశ్నోఽనర్థక ఏవ స్యాత్ . ఏవమపి ప్రేషితశబ్దస్యార్థో న ప్రదర్శిత ఏవ . న ; సంశయవతోఽయం ప్రశ్న ఇతి ప్రేషితశబ్దస్యార్థవిశేష ఉపపద్యతే . కిం యథాప్రసిద్ధమేవ కార్యకరణసంఘాతస్య ప్రేషయితృత్వం , కిం వా సంఘాతవ్యతిరిక్తస్య స్వతంత్రస్యేచ్ఛామాత్రేణైవ మనఆదిప్రేషయితృత్వం , ఇత్యస్యార్థస్య ప్రదర్శనార్థం కేనేషితం పతతి ప్రేషితం మన ఇతి విశేషణద్వయముపపద్యతే . నను స్వతంత్రం మనః స్వవిషయే స్వయం పతతీతి ప్రసిద్ధం ; తత్ర కథం ప్రశ్న ఉపపద్యతే ఇతి, ఉచ్యతే — యది స్వతంత్రం మనః ప్రవృత్తినివృత్తివిషయే స్యాత్ , తర్హి సర్వస్యానిష్టచింతనం న స్యాత్ . అనర్థం చ జానన్సంకల్పయతి . అభ్యగ్రదుఃఖే చ కార్యే వార్యమాణమపి ప్రవర్తత ఏవ మనః . తస్మాద్యుక్త ఏవ కేనేషితమిత్యాదిప్రశ్నః

. కేన ప్రాణః యుక్తః నియుక్తః ప్రేరితః సన్ ప్రైతి గచ్ఛతి స్వవ్యాపారం ప్రతి . ప్రథమ ఇతి ప్రాణవిశేషణం స్యాత్ , తత్పూర్వకత్వాత్సర్వేంద్రియప్రవృత్తీనాం . కేన ఇషితాం వాచం ఇమాం శబ్దలక్షణాం వదంతి లౌకికాః . తథా చక్షుః శ్రోత్రం చ స్వే స్వే విషయే క ఉ దేవః ద్యోతనవాన్ యునక్తి నియుంక్తే ప్రేరయతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

కేన దేని, **ఇషితమ్** ఇచ్ఛ లేదా వాంఛతో, **మనః** మనస్సు, **పతతి** వెడుతుంది, తన స్వవిషయములవైపు వెడుతుందో – ఇదీ పదాల కూర్పు. 'ఇష్' ధాతువునకు 'పునః' లేదా 'వెళ్ళుట' అనే అర్థములు (ఈ సందర్భములో) సంభవం కాదు. (ధాతుపాఠంలో 'ఇషఁ గతౌ' అనగా వెళ్ళుట, 'ఇషుఁ ఇచ్ఛాయామ్' అనగా అభీష్టము లేదా ఇచ్ఛ, మరియు 'ఇషఁ అభీక్ష్ణ్యే' అనగా పునః లేదా తిరిగి అని మూడు రకాలుగా ఇష్ ధాతువు నిర్వచించబడింది.) ఇక్కడ 'ఇష్' ధాతువునకు ఇచ్ఛ (అభీష్టము లేదా అభిలాష) అనే అర్థము తీసుకోవాలి. 'ఇషితమ్' పదములో 'ఇట్' ప్రత్యయాన్ని చేర్చుట అనేది వైదిక ఛందస్సులో సమ్మతమే. ప్రేషితమ్ అనేది కూడా 'ఇష్' ధాతువు యొక్క రూపమే. ఇక్కడ 'ప్ర' ఉపసర్గ, నిర్దేశించుట అనే అర్థములో, 'ఇషితమ్' పదానికి ముందు (ప్ర+ఇషితమ్) చేర్చబడినది. 'ప్రేషితమ్' అనే పదమొక్కటే ఉపయోగిస్తే ('ఇషితమ్' లేకుండా), ఏదైతే నిర్దేశిస్తుందో అది ఎలాంటిది, అది ఏవిధంగా నిర్దేశిస్తుంది అనే

విచారణకు దారితీస్తుంది. 'ఇషితమ్' అనే విశేషణం చేర్చటంవల్ల ఈ రెండుప్రశ్నలకు తావులేకుండా, అపుడు 'దేని కేవల వాంఛితం మాత్రంగా ఇది నిర్దేశింపబడిందో' అనే విశేషార్థం నిర్ధారణ మౌతుంది. (ఇక్కడ గమనించాల్సిన విషయం మేమంటే, శ్లోకంలో ఒకే అర్థాన్ని సూచించే ఈషితమ్, ప్రేషితమ్ అని రెండు పదాలు వాడటం జరిగింది. వాటిలో ఒకటి సరిపోతుంది కదా, రెండు వాడటంలో ఉద్దేశ్యమేమిటి అన్న ప్రశ్నకు శంకరులు వ్యాఖ్యానం చేస్తున్నారు. ప్రేషితమ్ అనే పదమొక్కటే ఉంటే, నిర్దేశించేది ఎలాంటిది, అది ఎలా నిర్దేశిస్తుంది అనే ప్రశ్నలు ఉదయిస్తాయి. ఈ ప్రశ్నలను దృష్టిలో ఉంచుకొనే, ఇషితమ్ అనే విశేషణం అదనంగా చేర్చడం జరిగింది. ప్రశ్నించిన శిష్యుని గొప్పతనం అతను ప్రశ్నించిన విషయము, అడిగిన తీరు, వాడిన పదాలపొందికలో తెలుస్తోంది. మనస్సు విషయములవైపు పరిగెట్టడం అనుభవమైన విషయమే. మరైతే, ఆ మనస్సు తనకు తానుగా విషయములవైపు వెళుతోందా లేక దానిని ఎవరైనా ప్రోద్బలం చేస్తున్నారా అనేది విచారణలో తొలుతగా కలిగే సందేహం. ఈ ప్రశ్నించిన శిష్యుడు ఈ తొలిసందేహాన్ని దాటినట్లుగా కనబడుతోంది. ఎందుకంటే, మనసు తనంతటతానుగా ప్రవర్తించడం లేదనీ, ఏదో తెలియని తత్త్వంయొక్క నిర్దేశకత్వంలో అది ప్రవర్తిల్లుతోందనీ అతనికి ప్రశ్నించేనాటికి చూచాయగా అర్థమైంది. సరే. ఆ నిర్దేశించే తత్త్వం

ఏమిటి అనేది అతని ప్రధాన సందేహం. ఒకదాన్ని నిర్దేశించాలంటే, ఒక సంకల్పమో లేదా కోరికో లేదా ఇచ్ఛయో ఆ నిర్దేశించే తత్త్వానికి ఉండాలి కదా అని హేతుబద్ధంగా ఆలోచన చేసి ఉంటాడు. అలా కొంత తనలో తాను విచారణ జరిపిన మీదట, గురువును శాస్త్రవిహితమైనరీతిలో సమీపించి, గురువర్యా, మనస్సును విషయములవైపు నిర్దేశించే ఆ తత్త్వం ఏమిటది అని ప్రాథమికంగా ప్రశ్నిస్తున్నాడు. అయితే అలా నిర్దేశించాలంటే ఆ తత్త్వానికి ఒక ఇచ్ఛ – నిర్దేశించాలనే ఇచ్ఛ – ఉండి ఉండాలి కాబట్టి 'దేని ఇచ్ఛామాత్రంవల్ల కలిగిన నిర్దేశకత్వము' అని అర్థం స్ఫురించేలా ప్రశ్నలో ఇచ్ఛ అనే అర్థాన్ని సూచించే ఇషితమ్ పదాన్ని కూడా చేర్చాడు. దీనిని బట్టి, గురువును సమీపించేముందు శిష్యుడు, విషయాన్ని తన స్వప్రయత్నంద్వారా కొంతమేరకు విచారణచేసి తదుపరి ప్రశ్నించినట్లు అవగతమౌతుంది. ఈ విషయాన్నే భాష్యంలో క్రింద మరింతగా వివరిస్తున్నారు.)

సందేహం : పైన చెప్పిన అభిప్రాయమే సరైనదనుకొంటే, 'కేనేషితమ్' అని అంటే చాలు. 'ప్రేషితమ్' అని చెప్పవలసిన అవసరము లేదు. అదనపు శబ్దం అదనపు అర్థానికి సూచన కావడం సహజమే. అపుడు, 'ఇచ్ఛవల్లనా, కర్మవల్లనా లేదా వాక్కువల్లనా, దేనిచేత నిర్దేశింపబడుతుంది?' అనేవిశేషార్థం సమంజసము. (ఇక్కడ

సందేహం ఏమంటే, పైన చెప్పిన ప్రకారమైతే ఎవని నిర్దేశంలో అనే అర్థంలో కేనేషితమ్ అంటే సరిపోతుంది కదా. ఇంక మళ్ళీ ప్రేషితమ్ అని ఎందుకు వాడటం. ఏదైనా కోరిక కలిగినందువల్లనా, లేక ఏదైనా కర్మకాండ గురించిన విధి విధానాన్ని అనుసరించడం వల్లనా లేక ఎవరైనా వాక్కుద్వారా నియంత్రించినందునా అని అంటే సరిపోతుంది కదా.)

సమాధానం : కాదు. ప్రశ్నించిన సందర్భాన్నిబట్టి, ఇది సరికాదు. ప్రశ్నతీరునుబట్టి, హేతుబద్ధమైనదేమంటే, ఈ ప్రశ్నించిన మనిషి, దేహేంద్రియాది సంఘాతంతో కూడిన కర్మలూ మరియు వాటిఫలితాలతో విసుగుచెందినవాడై, వీటికి భిన్నమైన శాశ్వతము, అవ్యయమైన కూటస్థ ఆత్మను పొందాలనుకొనేవాడు. అలాకానిపక్షంలో, ప్రశ్న అసలు అర్థవంతమే కాదు. ఎందుకంటే, దేహేంద్రియాది సంఘాతాన్ని (అనగా మనసును) ఇచ్ఛ, వాక్కు, కర్మతో నిర్దేశించడమనేది పరిచయమైన విషయమే. (అంటే, మనసును వాంఛచేత, వాక్కుచేత, కర్మలచేత నియంత్రించడమనే విషయం నిత్యమూ అనుభవంలోని విషయమే. కోరికలచేత, వాక్కుచేత, కర్మలచేత నియంత్రించబడే మనసు వాటికి అనుగుణంగానో, వ్యతిరిక్తంగానో ప్రవర్తిల్లడం సాధారణంగా తెలిసిన విషయమే.ఈవిధంగా నియంత్రిపబడిన మనసు చేసే ఆలోచనలు

వాటి వలన కలిగే అనిత్యమైన ఫలితాలను ఎన్నింటినో అనుభవించి, అవి సారమైనవి కావని భావించి విరక్తుడైనవాడు, తిరిగి అవే విషయాలను గురించి గురువును ఎలా ప్రశ్నిస్తాడు? అవి అతనికి అనుభవంలోని విషయాలే. కాబట్టి, అలా ప్రశ్నించడు.)

సందేహం : అయినప్పటికీ, 'ప్రేషితమ్' పదం యొక్క అర్థం సరిగా ప్రదర్శింపబడలేదు.

సమాధానం : కాదు. 'ప్రేషితమ్' పదం ఒక ప్రత్యేక సహేతుకమైన అర్థాన్ని సూచిస్తుంది. సంశయం కలిగినవాడు వేసిన ప్రశ్నే అది. (ప్రేషితమ్ పదాన్ని ఉపయోగించవలసిన అవసరమేలేదనడం సరికాదు. ఎందువల్లనంటే, సందేహం కలిగినవాడు అడిగిన ప్రశ్న దాని గురించే. ఏతత్త్వం తన ఇచ్ఛామాత్రంచేత మనసును విషయాలవైపు నిర్దేశిస్తుంది అనేది ప్రశ్న). 'దేని ఇచ్ఛామాత్రంగా నిర్దేశించబడిన మనసు విషయాలవైపు వెడుతుంది' అని సూచించే సందర్భంలో, (ప్రేషితమ్ అన్న పదాన్ని ఉపయోగించడం) సమంజసమే. అదేమంటే, ఆ నిర్దేశకత్వం, బాగా తెలిసినట్టి దేహేంద్రియసంఘాతానికి సంబంధించిందా లేక మనసు నిర్దేశకత్వము కేవలము ఇచ్ఛామాత్రమై, సంఘాతానికి భిన్నమైన ప్రత్యేక ప్రతిపత్తి కలిగిందా? (ఆ నిర్దేశించేతత్త్వం దేహేంద్రియసంఘాతానికి సంబంధించింది కాదు అనేది ఇంతకుముందు చెప్పినట్లుగా

అనుభవంలోని విషయమే. కాబట్టి, మనసును నియంత్రించేది దేహేంద్రియసంఘాతానికి భిన్నమైనదే అని అభిప్రాయం.)

సందేహం : మనస్సు స్వేచ్ఛ కలిగినదనీ, తన స్వవిషయాలవైపు (తనంత తానుగా) స్వతంత్రంగా వెళుతుందనేది తెలిసిన సత్యమే కదా? ఆ విషయంలో (అలాంటప్పుడు) ఈ ప్రశ్న ఎలా జనిస్తుంది?

సమాధానం : సంకల్ప, వికల్పాలతో మనసు స్వతంత్రంగా వ్యవహరించగలిగినదైతే, ఎవరూ పాపాన్ని తలపెట్టరు. పరిణామాలు తెలిసినప్పటికినీ, మనసు పాపాన్ని సంకల్పిస్తోంది. నివారించినప్పటికీ, దుఃఖదాయకమైన ఫలాన్నిచ్చే కార్యాలలో నిమగ్నమౌతుంది. కాబట్టి, దేని ఇచ్ఛా మాత్రంగా వెళుతుంది అనే ప్రశ్న సముచితమే. (మనసు స్వతంత్రంగా వ్యవహరించ గలిగినదైతే కోరి కోరి దుఃఖాన్నిచ్చే పనుల్ని ఎందుకు సంకల్పిస్తుంది? సంకల్పించదు. కాబట్టి, దుఃఖాన్నిచ్చే పనులను వద్దని వారించినప్పటికీ మనసు సంకల్పం చేయడం చూస్తూనే ఉన్నాము. అంటే, మనసు స్వతంత్రంగా వ్యవహరించడం లేదన్న మాట. అది ఇంకొక దాని నిర్దేశకత్వంలో ప్రవర్తిస్తోంది అని అర్థం చేసుకోవాలి. కాబట్టి, మనసు దేని ఇచ్ఛమాత్రంగా ప్రవర్తిస్తుంది అని ప్రశ్నించడం సబబే.)

కేన దేనిచే, **ప్రాణః** ప్రాణశక్తి, **యుక్తః** నియామకంచేత, నిర్దేశముచేత, తన స్వకార్యము వైపు **ప్రైతి** పోతుంది. (దేనిచే నిర్దేశించబడి ప్రాణశక్తి కార్యోన్ముఖమవుతుంది?). **ప్రథమః** మొదటి, ఇది ప్రాణశక్తికి సంబంధించిన విశేషణమై ఉండాలి, ఎందుకంటే, అన్ని అవయవముల కార్యకలాపాలన్నీ ప్రాణశక్తిని ముందు ఉంచుకొనే మొదలవుతాయి (అన్ని కార్యకలాపాలకూ ప్రాణశక్తి అవసరం. ప్రాణశక్తి లేకపోతే, కార్యముల నిర్వహణే ఉండదు. అన్నింటికన్నా, ముందు ప్రాణశక్తియే ముఖ్యమైనది). **కేన ఇషితమ్** దేని వాంఛా మాత్రంగా, **ఇమామ్ వాచమ్** ఈవాక్కు, అంటే పదములతో కూడినది, సామాన్యజనులచే **వదంతి** ఉచ్చరింపబడుతుందో, (వాక్కును ఉచ్చరించే సందర్భంలో). అదేవిధంగా, **కః ఉ దేవః** ఏ తేజస్సు (ఏ ప్రత్యేకమైన చైతన్యం), **యునక్తి** నియామకంలో, **చక్షుః శ్రోత్రమ్** కన్నులు, శ్రవణేంద్రియములు తమతమ కార్యాలవైపు నిర్దేశింపబడతాయి?

ఆ విధంగా ప్రశ్నించిన యోగ్యుడైన శిష్యునితో గురువు ఇలా అంటున్నాడు. "నీవు ఏమని ప్రశ్నించావో విను. మనసును, ఇతర అవయవాలను తమ స్వవిషయములవైపు వాటి కార్యాలలో నిమగ్నమయ్యేలా నియంత్రించే, ఆ చైతన్యం ఏమది, అది ఏవిధంగా నియంత్రిస్తుంది?"

శ్రోత్రస్యశ్రోత్రం మనసోమనో యద్
వాచోహవాచం స ఉ ప్రాణస్యప్రాణః .
చక్షుషశ్చక్షురతిముచ్యధీరాః
ప్రేత్యాస్మాల్లోకాదమృతాభవన్తి

.. 1.2 ..

(అది) చెవి యొక్క చెవి, మనసు యొక్క మనసు, వాక్కుయొక్క వాక్కు, ప్రాణానికి ప్రాణం, కన్నులకు కన్ను అనితెలుసుకొన్నవారై), ధీరులు (దేహేంద్రియాలను ఆత్మ అని పొరపాటుగా భావించేవారు) ఈ లోకాన్ని పూర్తిగా త్యజించి మృతిలేనివారు అవుతారు.

శంకరుల భాష్యం

ఏవం పృష్టవతే యోగ్యాయాహ గురుః . శృణు యత్ త్వం పృచ్ఛసి, మనఆదికరణజాతస్య కో దేవః స్వవిషయం ప్రతి ప్రేరయితా కథం వా ప్రేరయతీతి . శ్రోత్రస్య శ్రోత్రం శృణోత్యనేనేతి శ్రోత్రం , శబ్దస్య శ్రవణం ప్రతి కరణం శబ్దాభివ్యంజకం శ్రోత్రమింద్రియం , తస్య శ్రోత్రం సః యస్త్వయా పృష్టః 'చక్షుఃశ్రోత్రం క ఉ దేవో యునక్తి' (కే. ఉ. 1 . 1) ఇతి . అసావేవంవిశిష్టః శ్రోత్రాదీని నియుంక్త ఇతి వక్తవ్యే, నన్వేతదననురూపం ప్రతివచనం శ్రోత్రస్య శ్రోత్రమితి . నైష దోషః, తస్యాన్యథా విశేషానవగమాత్ . యది హి

శ్రోత్రాదివ్యాపారవ్యతిరిక్తేన స్వవ్యాపారేణ విశిష్టః శ్రోత్రాదినియోక్తా అవగమ్యేత దాత్రాదిప్రయోక్తృవత్ , తదేదమననురూపం ప్రతివచనం స్యాత్ . న త్విహ శ్రోత్రాదీనాం ప్రయోక్తా స్వవ్యాపారవిశిష్టో లవిత్రాదివదధిగమ్యతే . శ్రోత్రాదీనామేవ తు సంహతానాం వ్యాపారేణాలోచనసంకల్పాధ్యవసాయలక్షణేన ఫలావసానలింగేనావగమ్యతే — అస్తి హి శ్రోత్రాదిభిరసంహతః, యత్ప్రయోజనప్రయుక్తః శ్రోత్రాదికలాపః గృహాదివదితి . సంహతానాం పరార్థత్వాదవగమ్యతే శ్రోత్రాదీనాం ప్రయోక్తా . తస్మాదనురూపమేవేదం ప్రతివచనం శ్రోత్రస్య శ్రోత్రమిత్యాది . కః పునరత్ర పదార్థః శ్రోత్రస్య శ్రోత్రమిత్యాదేః ? న హ్యత్ర శ్రోత్రస్య శ్రోత్రాంతరేణార్థః, యథా ప్రకాశస్య ప్రకాశాంతరేణ . నైష దోషః . అయమత్ర పదార్థః — శ్రోత్రం తావత్స్వవిషయవ్యంజనసమర్థం దృష్టం . తత్తు స్వవిషయవ్యంజనసామర్థ్యం శ్రోత్రస్య చైతన్యే హ్యాత్మజ్యోతిషి నిత్యేఽసంహతే సర్వాంతరే సతి భవతి, న అసతి ఇతి . అతః శ్రోత్రస్య శ్రోత్రమిత్యాద్యుపపద్యతే . తథా చ శ్రుత్యంతరాణి — ‘ఆత్మనైవాయం జ్యోతిషాస్తే’ (బృ. ఉ. 4 . 3 . 6) ‘తస్య భాసా సర్వమిదం విభాతి’ (ము. ఉ. 2 . 2 . 10) ‘యేన సూర్యస్తపతి తేజసేద్ధః’ (తై. బ్రా. 3 . 12 . 9 . 7) ఇత్యాదీని . ‘యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలం . ’ (భ. గీ. 15 . 12) ‘క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత’ (భ. గీ. 13 . 33) ఇతి చ గీతాసు . కాఠకే చ ‘నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం’ (క. ఉ. 2 . 2 . 13) ఇతి . శ్రోత్రాద్యేవ సర్వస్యాత్మభూతం చేతనామితి ప్రసిద్ధం ; తదిహ నివర్త్యతే . అస్తి కిమపి విద్వద్బుద్ధిగమ్యం సర్వాంతరతమం కూటస్థమజమజరమమృతమభయం శ్రోత్రాదేరపి శ్రోత్రాది తత్సామర్థ్యనిమిత్తం

ఇతి ప్రతివచనం శబ్దార్థశ్చోపపద్యత ఏవ . తథా మనసః అంతఃకరణస్య మనః . న హ్యంతఃకరణం అంతరేణ చైతన్యజ్యోతిషో దీధితిం స్వవిషయసంకల్పాధ్యవసాయాదిసమర్థం స్యాత్ . తస్మాన్మనసోఽపి మన ఇతి . ఇహ బుద్ధిమనసీ ఏకీకృత్య నిర్దేశో మనస ఇతి . యద్వాచో హ వాచం ; యచ్ఛబ్దో యస్మాదర్థే శ్రోత్రాదిభిః సర్వైః సంబధ్యతే — యస్మాచ్ఛ్రోత్రస్య శ్రోత్రం , యస్మాన్మనసో మన ఇత్యేవం . వాచో హ వాచమితి ద్వితీయా ప్రథమాత్వేన విపరిణమ్యతే, ప్రాణస్య ప్రాణ ఇతి దర్శనాత్ . వాచో హ వాచమిత్యేతదనురోధేన ప్రాణస్య ప్రాణమితి కస్మాద్ద్వితీయైవ న క్రియతే ? న ; బహూనామనురోధస్య యుక్తత్వాత్ . వాచమిత్యస్య వాగిత్యేతావద్వక్తవ్యం స ఉ ప్రాణస్య ప్రాణ ఇతి శబ్దద్వయానురోధేన ; ఏవం హి బహూనామనురోధో యుక్తః కృతః స్యాత్ . పృష్టం చ వస్తు ప్రథమయైవ నిర్దేష్టుం యుక్తం . స యస్త్వయా పృష్టః ప్రాణస్య ప్రాణాఖ్యవృత్తివిశేషస్య ప్రాణః, తత్కృతం హి ప్రాణస్య ప్రాణనసామర్థ్యం . న హ్యాత్మనానధిష్ఠితస్య ప్రాణనముపపద్యతే, ‘కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాద్యదేష ఆకాశ ఆనందో న స్యాత్’ (తై. ఉ. 2 . 7 . 1) ‘ఊర్ధ్వం ప్రాణమున్నయత్యపానం ప్రత్యగస్యతి’ (క. ఉ. 2 . 2 . 3) ఇత్యాదిశ్రుతిభ్యః . ఇహాపి చ వక్ష్యతే ‘యేన ప్రాణః ప్రణీయతే తదేవ బ్రహ్మ త్వం విద్ధి’ (కే. ఉ. 1 . 8) ఇతి . శ్రోత్రాదీంద్రియప్రస్తావే ఘ్రాణస్యేవ ప్రాణస్య న తు యుక్తం గ్రహణం . సత్యమేవం . ప్రాణగ్రహణేనైవ తు ఘ్రాణస్య గ్రహణం కృతమేవ మన్యతే శ్రుతిః . సర్వస్యైవ కరణకలాపస్య యదర్థప్రయుక్తా ప్రవృత్తిః, తద్బ్రహ్మేతి ప్రకరణార్థో వివక్షితః . తథా చక్షుషశ్చక్షుః రూపప్రకాశకస్య చక్షుషో యద్రూపగ్రహణసామర్థ్యం

తదాత్మచైతన్యాధిష్ఠితస్యైవ . అతశ్చక్షుషశ్చక్షుః . ప్రష్టుః పృష్టస్యార్థస్య జ్ఞాతుమిష్టత్వాత్ శ్రోత్రాదేః శ్రోత్రాదిలక్షణం యథోక్తం బ్రహ్మ 'జ్ఞాత్వా' ఇత్యధ్యాహ్రియతే ; అమృతా భవంతి ఇతి ఫలశ్రుతేశ్చ . జ్ఞానాద్ధ్యమృతత్వం ప్రాప్యతే . జ్ఞాత్వా అతిముచ్య ఇతి సామర్థ్యాత్ శ్రోత్రాదికరణకలాపముజ్ఝిత్వా — శ్రోత్రాదౌ హ్యాత్మభావం కృత్వా, తదుపాధిః సన్ , తదాత్మనా జాయతే మ్రియతే సంసరతి చ . అతః శ్రోత్రాదేః శ్రోత్రాదిలక్షణం బ్రహ్మాత్మేతి విదిత్వా, అతిముచ్య శ్రోత్రాద్యాత్మభావం పరిత్యజ్య — యే శ్రోత్రాద్యాత్మభావం పరిత్యజంతి, తే ధీరాః ధీమంతః . న హి విశిష్టధీమత్త్వమంతరేణ శ్రోత్రాద్యాత్మభావః శక్యః పరిత్యుక్తం . ప్రేత్య వ్యావృత్య అస్మాత్ లోకాత్ పుత్రమిత్రకలత్రబంధుషు మమాహంభావసంవ్యవహారలక్షణాత్ , త్యక్తసర్వైషణా భూత్వేత్యర్థః . అమృతాః అమరణధర్మాణః భవంతి . 'న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః' (తై. నా. 28) 'పరాంచి ఖాని వ్యతృణత్ . . . ఆవృత్తచక్షురమృతత్వమిచ్ఛన్' (క. ఉ. 2 . 1 . 1) 'యదా సర్వే ప్రముచ్యంతే . . . అత్ర బ్రహ్మ సమశ్నుతే' (క. ఉ. 2 . 3 . 14) ఇత్యాదిశ్రుతిభ్యః . అథవా, అతిముచ్యేత్యనేనైవైషణాత్యాగస్య సిద్ధత్వాత్ అస్మాల్లోకాత్ప్రేత్య అస్మాచ్ఛరీరాదపేత్య మృత్వేత్యర్థః ..

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

శ్రోత్రస్యశ్రోత్రమ్ చెవి యొక్క చెవి. దేని సహాయంతో వింటామో అది శ్రోత్రమ్, శబ్దములను వినపడేటట్లు చేసే అవయవము, శబ్దాలను (లేదా పదములను) తెలియపరచే శ్రవణేంద్రియము.

'చక్షుః శ్రోత్రం క ఉ దేవో యునక్తి' (కే.ఉ.1.1) అని నీవు ఏచైతన్యాన్ని గురించి ప్రశ్నించావో అదియే ఈ శ్రోత్రేంద్రియము యొక్క శ్రోత్రము.

<u>సందేహం</u> : శిష్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఫలానాతత్త్వం, ఫలానాధర్మాలు కలిగినది శ్రోత్రేంద్రియాన్ని నిర్దేశిస్తుందని చెప్పాలిగాని, 'అది శ్రోత్రేంద్రియము యొక్క శ్రోత్రము' అని చెప్పడం అసంబద్ధము కదా.

<u>సమాధానం</u> : ఇది తప్పుకాదు. ఎందువల్లనంటే, వేరేవిధంగా ఆ చైతన్యాన్ని నిర్దిష్టంగా చెప్పలేము. శ్రవణేంద్రియాన్ని నియంత్రించే ఆ చైతన్యం, కొడవలి పట్టినవానివలె (కొడవలిని పట్టుకున్నవాడు ఆ కొడవలితో అనేక విధములైన పనులు చేయవచ్చు. పంటను కోయవచ్చు, చెట్లను నరకవచ్చు, ఎదుటివానికి హాని తలపెట్టవచ్చు. పంటను కోతకోయడం కొడవలి ఉపయోగమైతే, దానిని పట్టుకున్నవాడు దానితో పంటను కోతకోయడం సహా ఇతర ప్రయోజనాలు కూడా పొందవచ్చు. ఇక్కడ, కొడవలి ప్రయోజనానికి సంబంధంలేని ప్రయోజనాన్ని దాన్ని పట్టుకున్నవాడు పొందవచ్చు. అటువంటి సందర్భంలో), శ్రవణేంద్రియము యొక్క కార్యకలాపాలకు సంబంధములేని స్వతంత్రమైన కార్యమును నిర్వహించేటట్లైతే, పైన చెప్పిన సమాధానము అసంబద్ధమవుతుంది. కాని, నిజానికి, శ్రవణేంద్రియాన్ని నిర్దేశించే చైతన్యము, కోతకోసేవాని కొడవలివలె

(ఇక్కడ కొడవలి ప్రయోజనమూ పంటను కోత కోయడం, దానిని పట్టుకొన్న వాడు పొందేది కూడా అదే కాబట్టి), (శ్రవణేంద్రియము యొక్క కార్యకలాపానికి సంబంధములేని) తన స్వతంత్రమైన కార్యాన్ని నిర్వర్తిస్తుందని చెప్పడంలేదు. సంక్లిష్టమైన ఇంద్రియాదుల యొక్క, అనగా శ్రవణేంద్రియం మొదలైనవాటి యొక్క ఆలోచన, సంకల్పం, నిర్ణయం మొదలైన కార్యకలాపాలు ఏదో ఒక దాని ప్రయోజనము నిమిత్తమై ఉండిఉండాలనే హేతువురీత్యా, ఆ చైతన్యపు అస్తిత్వము (చెవి మొదలైన వాటికన్నా భిన్నమైనదని) సూచితమవుతోంది. వేరొకరి ఉపయోగానికై గృహము ఉన్నట్లుగా (గృహాన్ని గృహం ఉపయోగించుకోదు. దానిని ఉపయోగించుకొని ప్రయోజనం పొందేవాడు వేరే ఉంటాడు), చెవి మొదలైనవాటిని నిర్దేశించేది, ఆ సంఘాతానికి భిన్నమైన చైతన్యమై ఉండగా, ఆ చైతన్యము యొక్క ప్రయోజనానికై, చెవి మొదలైన వాటి సంఘాతాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఆ విధంగా ఇంద్రియాల సమ్మేళనాలు వేరొకరి అవసరం నిమిత్తము ఉన్నాయి అనే నిజం, చెవులు మొదలైనవాటిని నిర్దేశించేతత్త్వాన్ని సూచిస్తుంది. [చెవులు మొదలైనవి (జడ పదార్థముల సముదాయములు), వాటికి భిన్నమైనదానికి (చైతన్యానికి) ఆధీనమై ఉంటాయి. ఎందువల్లనంటే, గృహం లాగా, అవి కొన్నింటి (జడపదార్థాల) సముదాయాలు. ఈ

సూచన వల్ల, చెవులు మొదలైనవి వాటి యజమాని నిర్దేశానుసారం పనిచేస్తాయని తెలుసుకొనవచ్చు. ఆ యజమాని కూడా ఆ సముదాయంలో ఒక భాగమైతే, గృహం మొదలైన వాటివలెనే, అతడు కూడా జడమే అవుతాడు. అప్పుడు, అతనికి మరొక స్వతంత్రుడైన యజమానిని మనం ఊహించవలసి ఉంటుంది. ఇలా కొనసాగిస్తే ఆ ఊహలకు అంతమే ఉండదు. అందుచేత, ఆ సంఘాతంలో భాగం కానటువంటి చైతన్యాన్ని భావన చేయడమైనది. – ఆనందగిరి టీక]. కాబట్టి, 'అతడు శ్రోత్రేంద్రియానికే శ్రోత్రము' అని చెప్పిన సమాధానం సమంజసమే.

సందేహం : ఏమది? 'శ్రోత్రస్య శ్రోత్రమ్' మొదలైన వాటికి విశిష్టమైన అర్థములున్నాయా? ఎందుకంటే, ఒక కాంతికి మరొక కాంతి అవసరములేనట్లే, ఒక శ్రవణేంద్రియమునకు మరొక శ్రవణేంద్రియము యొక్క ఆవశ్యకత ఉండదు.

సమాధానం : అలాటి దోషమేమీలేదు. దీనికి సరియైన అర్థమేమంటే – చెవి తనవిషయాన్ని తెలియచెప్పే (అంటే శబ్దాన్ని వినగలిగిన) సమర్థత కలిగి ఉంటుంది. శాశ్వతమైన, సంఘాతంకాని, సర్వత్రానిండియున్న ఆత్మతేజమున్నప్పుడే, శ్రవణేంద్రియానికి శబ్దవిషయాన్ని తెలియచెప్పగల ఈ సమర్థత సంభవంకాని, ఇతరత్రా కాదు. కాబట్టి, 'శ్రోత్రస్య శ్రోత్రమ్' అనడం సరియైనది. ఇదే

విషయాన్ని ఉటంకిస్తూ ఇతర వేదపాఠాలున్నాయి. — ఉదాహరణకు 'ఆత్మజ్యోతిలోనే అతడు కూర్చుంటాడు' ['ఆత్మనైవాయం జ్యోతిషాస్తే' (బృ.ఉ.4.3.6)]; 'అతని తేజస్సులో ఈసర్వస్వమూ వెలుగుతోంది' ['తస్యభాసా సర్వమిదం విభాతి' (ము.ఉ.2.2.10)]; 'ఏ తేజస్సు ప్రభావాన సూర్యుడు తేజోమయుడవుతున్నాడో' ['యేన సూర్యస్తపతి తేజసేద్ధః' (తై.బ్రా.3.12.9.7)] మొదలైన వేదవాక్యాలు (ఈ భావాన్నే ప్రకటిస్తున్నాయి). భగవద్గీతలో కూడా 'అఖిల జగత్తును ప్రకాశింపచేసే సూర్యునిలో అంతర్గతంగా ఏ తేజస్సైతే ఉన్నదో (ఆ తేజస్సు నేనుగా తెలుసుకో)' ['యదాదిత్యగతంతేజో జగద్భాసయతేఽఖిలం. ' (భ.గీ.15.12)]; '(ఒక్క సూర్యుడు సమస్త జగత్తును ప్రకాశింపచేస్తున్నట్లుగా) శరీరగతుడైన (క్షేత్రీ) ఆతడు శరీరమంతటినీ (క్షేత్రం) ప్రకాశింపచేస్తున్నాడు' ['క్షేత్రంక్షేత్రీ తథాకృత్స్నం ప్రకాశయతి భారత' (భ.గీ.13.33)] అని చెప్పబడినది. కఠోపనిషత్తునందు కూడా 'అనిత్యాలైన వాని యందు (నశించే వాటియందు) నిత్యమైనది, చైతన్యంగల వాటిలోని చైతన్యం' [నిత్యోఽనిత్యానాం చేతనశ్చేతనానాం' (క.ఉ.2.2.13)] అని ఉన్నది. సాధారణంగా, చెవులు మొదలైనవి ఆత్మయేనని, అవి చేతనాలని నమ్మబడుతోంది. కాని, ఈ నమ్మకాన్ని ఇక్కడ తిరస్కరిస్తున్నారు. కూటస్థం, పుట్టుకలేనిది, అజరం, మృతత్వంలేనిది, భయమెరుగనిది

సర్వములోను అంతర్గతంగా ఉన్నదని జ్ఞానులు వివేకంతో గ్రహించగలుగుతారు. అదియే శ్రోత్రాదులకే శ్రోత్రాదులై అంటే వాటి కార్యనిర్వహణసామర్థ్యానికి మూలమై ఉన్నది. ఆవిధంగా, పైనచెప్పిన సమాధానం మరియు పదాల ఉద్దేశ్యం సమంజసమైనదేనని స్పష్టమౌతోంది.

అదేవిధంగా, **మనసః** మనసు యొక్క లేదా అంతఃకరణం యొక్క, **మనః** మనసు, ఎందువల్లనంటే, అంతఃకరణమే కనుక ఆత్మచైతన్యంచేత ప్రకాశింపబడకపోతే దానికి తన కార్యాలైనటువంటి ఆలోచన, నిశ్చయించడం వంటివాటిని నిర్వహించే సామర్థ్యం ఉండదు. కాబట్టి, అది మనసు యొక్క మనసు కూడా. ఇక్కడ మనసు, బుద్ధి కలిపి 'మనః' పదముచే చెప్పబడుతున్నాయి. **యద్వాచోహవాచమ్** 'యత్' పదం 'ఎందువల్లనంటే' అనే అర్థాన్ని సూచిస్తుంది. దీనిని శ్రోత్రం మొదలైన పదాలన్నింటికి అన్వయించుకోవాలి – 'ఎందువల్లనంటే అది శ్రోత్రం యొక్క శ్రోత్రం', 'ఎందువల్లనంటే అది మనసు యొక్క మనసు', ఇలాగ. **ప్రాణస్యప్రాణః** (ప్రాణానికిప్రాణము) అని తరువాత చెప్పబడబోతోంది కాబట్టి, 'వాచోహవాచమ్' నందు మధ్యమపురుషగా చెప్పినదానిని ప్రథమపురుషగా మార్పు చేసుకోవాలి.

సందేహం : 'వాచోహవాచమ్' అన్నదానికి అనుగుణంగానే ('ప్రాణస్యప్రాణః'కు బదులుగా) 'ప్రాణస్యప్రాణమ్' అని మధ్యమపురుషనే ఎందుకు ఉపయోగించరాదు?

సమాధానం : కాదు. ఎందుకంటే, ఎక్కువ పదాలు ఏ పురుషలోఉంటే, వాటికితగ్గట్టుగా మిగిలిన పదాలను మార్పుచేసుకోవడం హేతుబద్ధము. కాబట్టి, 'సః ఉ ప్రాణస్యప్రాణః' నందు 'సః' మరియు 'ప్రాణః' అనే రెండు పదాలకు అనుగుణంగా 'వాచమ్' పదాన్ని 'వాక్'గా తీసుకోవాలి. ఆవిధంగా ఎక్కువ పదాలకు అనుగుణంగా తీసుకోవడమే సరియైనది. మరింకా, దేని గురించి ప్రశ్నించబడినదో దానిని ప్రథమపురుషలో సంబోధించాలి కూడా. దేని గురించి అడగబడిందో మరియు ఏది ప్రాణం యొక్క జీవమో – జీవం అనబడే ఆ ప్రాణం యొక్క ప్రత్యేకకార్యం దేని కారణంగా సమర్థవంతంగా నిర్వహింపబడుతుందో – అదియే అది . ఎందువల్లనంటే, వేదపాఠాలలో జీవాన్ని పోషించుట అనేది, ఆత్మనిర్దేశకత్వంలేని ఏ ఇతరమైన దానివల్లనూ సాధ్యపడదని చెప్పబడింది కాబట్టి. '(హృదయ) ఆకాశమునందు (ఈపరమానందమే) ఆనందమే లేకపోతే, శ్వాసపీల్చేదెవరు, విడిచేది ఎవరు' ['కోహ్యేవాన్యాత్కఃప్రాణ్యాద్యదేష ఆకాశ ఆనందో న స్యాత్' (తై.ఉ.2.7.1)] అని తైత్తిరీయోపనిషత్; 'పైకి ప్రాణాన్ని, క్రిందికి

అపానాన్ని పంపించేది (ఎవరు?)' ['ఊర్ధ్వం ప్రాణమున్నయత్యపానం ప్రత్యగస్యతి' (క.ఉ.2.2.3)] అని కఠోపనిషత్ బోధిస్తున్నాయి. ప్రస్తుతపు కేనోపనిషత్తులో కూడా 'ఏదైతే శ్వాసేంద్రియాన్ని శ్వాసించేలా చేస్తుందో అదియే బ్రహ్మమని నీవు తెలుసుకో' ['యేన ప్రాణఃప్రణీయతే తదేవబ్రహ్మత్వం విద్ధి' (కే.ఉ.1.9)] అని రాబోయేపాఠంలో చెప్పబడబోతోంది.

సందేహం : ఇంద్రియాలను గురించి ప్రస్తావించే సందర్భంలో, ప్రాణానికి (జీవం అని కాకుండా) ఘ్రాణమనే అర్థము తీసుకొనడం సరికాదంటారా? (ప్రాణ అనే పదానికి వేర్వేరు సందర్భాలలో ప్రాణశక్తి, ఉచ్ఛ్వాస, ఘ్రాణము అని ఇలా వేర్వేరు అర్థాలున్నాయి).

సమాధానం : ఇది నిజమే. కాని, శ్లోకపాఠం ప్రాణానికి (ప్రాణశక్తిగా ఉదహరించినదాన్ని) ఘ్రాణమనే సహజమైన అర్థాన్ని తీసుకున్నది. సందర్భోచితమైన అర్థమేమంటే – ఎవని ప్రయోజనము నిమిత్తమై దేహేంద్రియసంఘాతాల కార్యాలు జరుగుతున్నాయో అదియే బ్రహ్మము.

అలాగే, అది **చక్షుషఃచక్షుః** కన్నులకు కన్ను; దృగింద్రియమైన కన్నుకు, రంగులను గ్రహించగల సామర్థ్యం, కేవలం ఆత్మచైతన్యం ఆధీనంలో ఉన్నందువల్లనే కలిగినది. కాబట్టి, అతడు కంటికే కన్ను. ప్రశ్నించిన వాని కోరికేమంటే, అతడు ఏదైతే అడిగాడో దానిని తెలుసుకోవాలని కనుక, 'తెలిసికొన్న' అనేభావాన్ని

‘ముందుగా చెప్పినట్లు శ్రోత్రాదులకే శ్రోతము మొదలైనవే బ్రహ్మమని తెలిసికొన్న’ అనేభావం వచ్చేలా చేర్చుకోవాలి. ఈ చేర్పు అవసరంకూడా, ఎందువల్లనంటే ‘వారు అమృతత్వమును పొందుతారు’ [‘ప్రేత్యాస్మాల్లోకాదమృతాభవన్తి’ (కే.ఉ.2.5)] అని ఫలితం చెప్పబడింది కాబట్టి. ఆత్మజ్ఞానంవల్ల అమృతత్వం లభిస్తుంది. ఆత్మజ్ఞానం పొందినవాడు బంధవిముక్తుడౌతాడన్న సత్యంవల్ల, (జ్ఞానలబ్ధివల్ల కలిగిన శక్తితో) దేహేంద్రియసంఘాతాన్ని త్యాగం చేయడంవలన (అతడు అమృతత్వం పొందుతాడు), అంటే - శ్రోత్రం మొదలైనవే ఆత్మగా భావించేవాడు, వాటి పరిమితులకు లోబడి, జన్మనుపొంది మరణిస్తూ పునర్జన్మిస్తాడు. ఆత్మజ్ఞాన సంపన్నుడు, తన ఆత్మయే, శ్రోత్రానికే శ్రోత్రమని నిర్వచింపబడిన బ్రహ్మమని ఎరుకకలిగినవాడు, **అతిముచ్య** శ్రోత్రం మొదలైనవి ఆత్మ అనే భావాన్ని విడనాడడం ద్వారా బంధవిముక్తుడౌతాడు అని స్పష్టమౌతుంది. **ధీరాః** ఎవరైతే శ్రోత్రాదులే ఆత్మయనే భావాన్ని వదిలేస్తారో వారు ధీరులు, ధీమంతులు (బుద్ధిమంతులు, తెలివైనవారు). ఎందువల్లనంటే శ్రోత్రాదులే ఆత్మయనే భావాన్ని విడిచిపెట్టడం అనేది అసాధారణమైన బుద్ధికలిగిన వారికైతేనే సాధ్యమవుతుంది. అట్టివారు, **అస్మాత్ లోకాత్** పుత్రులు, స్నేహితులు, భార్య, బంధువుల పట్ల ‘నేను, నాది’ అనే

మమకారములతో నిండియున్న ఈ లోకమునుండి, **ప్రేత్య** విముఖుడై, అనగా, కోరికలన్నింటిని విడిచిపెట్టి, **అమృతాః** మరణము లేనివారు, **భవన్తి** అవుతారు;. దీనినే ఈ క్రింది విధంగా శృతులు బోధిస్తున్నాయి. ‘త్యాగము వలననే ఏ ఒకడో అమృతత్వమును పొందుతాడు కాని, కర్మల వలన, పుత్రుల వలన, ధనము వలన కాదు’ [‘న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః’ (తై.నా.28 / కైవల్య ఉ.1.2)]; ‘స్వయంభువుడైన ఈశ్వరుడు ఇంద్రియాలను బాహ్యముఖములుగా నియంత్రించియున్నందున, బాహ్యవిషయాలే తెలియబడతాయి కాని, అంతరతమమైన ఆత్మ గోచరంకాదు. అరుదుగా ఎవడో ఒకడు మాత్రమే, అమృతత్త్వాన్ని పొందగోరి, తన బాహ్యదృష్టిని కప్పివేసి, అంతర్ముఖుడై ఆత్మను దర్శిస్తాడు’ [‘పరాఞ్చిఖానివ్యతృణత్ స్వయంభూస్తస్మాత్పరాఙ్పశ్యతి నాన్తరాత్మన్ కశ్చిద్ధీరః ప్రత్యగాత్మానమైక్షత్ ఆవృత్తచక్షురమృతత్వమిచ్ఛన్’ (క.ఉ.2.1.1)]; ‘ఎప్పుడైతే హృదయాన్ని అంటియున్న కోరికలు పడిపోతాయో, అప్పుడు మర్త్యుడు (మృతత్వము కలిగిన వాడు) మృతి లేనివాడై, బ్రహ్మమును పొందుతాడు’ [‘యదాసర్వేప్రముచ్యన్తే కామా యేఽస్య హృది శ్రితాః అథ మర్త్యోఽమృతో భవత్యత్రబ్రహ్మసమశ్నుతే’ (క.ఉ.2.3.14)]. లేదంటే, అతిముచ్య (విడిచిపెట్టుట) అనగా

కోరికలను సన్యసించుటగా అర్థం చేసుకొన్నట్లయితే, అస్మాత్ లోకాత్ ప్రేత్య అనగా ఈ దేహాన్ని విడిచి, మరణిస్తున్నప్పుడు అని అర్థం చేసుకోవాలి.

న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనః .
న విద్మో న విజానీమో యథైతదనుశిష్యాత్ .. 1.3 ..

కన్నులు కాని వాక్కు గాని మనసు గాని అచటికి చేరలేవు. (బ్రహ్మ ఇదమిదంగా ఇట్టిదని) మాకు తెలియదు. ఎలా దీనిని శిష్యులకు బోధించాలో మాకు అవగతం కాదు.

శంకరుల భాష్యం

యస్మాచ్ఛ్రోత్రాదేరపి శ్రోత్రాద్యాత్మభూతం బ్రహ్మ, అతః న తత్ర తస్మిన్బ్రహ్మణి చక్షుః గచ్ఛతి, స్వాత్మని గమనాసంభవాత్ . తథా న వాక్ గచ్ఛతి . వాచా హి శబ్ద ఉచ్చార్యమాణోఽభిధేయం ప్రకాశయతి యదా, తదాభిధేయం ప్రతి వాగ్గచ్ఛతీత్యుచ్యతే . తస్య చ శబ్దస్య తన్నిర్వర్తకస్య చ కరణస్యాత్మా బ్రహ్మ . అతో న వాగ్గచ్ఛతి . యథాగ్నిర్దాహకః ప్రకాశకశ్చాపి సన్ న హ్యాత్మానం ప్రకాశయతి దహతి వా, తద్వత్ . నో మనః మనశ్చాన్యస్య సంకల్పయితృ అధ్యవసాతృ చ సత్ నాత్మానం సంకల్పయత్యధ్యవస్యతి చ, తస్యాపి బ్రహ్మాత్మేతి . ఇంద్రియమనోభ్యాం హి వస్తునో విజ్ఞానం . తదగోచరత్వాత్ న

విద్మః తద్బ్రహ్మ ఈదృశమితి . అతో న విజానీమః యథా యేన ప్రకారేణ ఏతత్ బ్రహ్మ అనుశిష్యాత్ ఉపదిశేచ్ఛిష్యాయేత్యభిప్రాయః . యద్ధి కరణగోచరః, తదన్యస్మై ఉపదేష్టుం శక్యం జాతిగుణక్రియావిశేషణైః . న తజ్జాత్యాదివిశేషణవద్బ్రహ్మ . తస్మాద్విషమం శిష్యానుపదేశేన ప్రత్యాయయితుమితి ఉపదేశే తదర్థగ్రహణే చ యత్నాతిశయకర్తవ్యతాం దర్శయతి ..

'న విద్మో న విజానీమో యథైతదనుశిష్యాత్' (కే. ఉ. 1 . 3) ఇతి అత్యంతమేవోపదేశప్రకారప్రత్యాఖ్యానే ప్రాప్తే తదపవాదోఽయముచ్యతే . సత్యమేవం ప్రత్యక్షాదిభిః ప్రమాణైర్న పరః ప్రత్యాయయితుం శక్యః ; ఆగమేన తు శక్యత ఏవ ప్రత్యాయయితుమితి తదుపదేశార్థమాగమమాహ —

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

న తత్ర చక్షుః గచ్ఛతి శ్రోత్రాదులకే శ్రోత్రాదియైన బ్రహ్మమే, ఆ శ్రోత్రాదులకు ఆత్మయైనందున, ఆ బ్రహ్మను చక్షువులు చేరలేవు. ఎందువల్లనంటే, తన ఆత్మ వద్దకు తాను వెళ్ళడం అసంభవం. **న వాక్ గచ్ఛతి** అలాగే వాక్కు చేరలేదు. వాగింద్రియముచే పలుకబడిన వాక్కు, తన విషయాన్ని విశదపరచడమంటే, వాక్కు ఆ వస్తువు వద్దకు చేరినట్లు. కాని, బ్రహ్మమే ఆ వాక్కు యొక్క ఆత్మయేకాక ఆ వాక్కును ఉచ్చరించే

వాగింద్రియము యొక్క ఆత్మ కూడా. కాబట్టి, వాక్కు (ఆ బ్రహ్మము వద్దకు) వెళ్ళలేదు. ఎలాగైతే, దహించి ప్రకాశించే అగ్ని తనను తాను దహించుకోలేదో, ప్రకాశింపచేసుకోలేదో, ఆ విధంగానే. **న మనః** మనసు కూడా కాదు (వెళ్ళలేదు). ఇతర విషయాలను ఆలోచించి, నిశ్చయించే మనసు, తన గురించి తాను ఆలోచించుకోలేదు, నిశ్చయించుకోలేదు. ఎందుకంటే, బ్రహ్మమే దాని ఆత్మ. ఒక విషయాన్ని, మనసు మరియు ఇంద్రియాలు మాత్రమే గుర్తించగలుగుతాయి. బ్రహ్మమనేది వీటిచే గ్రహించగలిగిన ఒక విషయము కానందున, **న విద్మః** 'ఆ బ్రహ్మము ఇట్టిది' అని తెలిసేది కాదు (మనసుతో గాని ఇంద్రియములతో గాని గ్రహింపగలిగేది). కాబట్టి, **యథా** ఏ విధంగా, **ఏతత్** దీనిని, ఈ బ్రహ్మమును, **అనుశిష్యాత్** శిష్యునకు బోధించాలో **న విజానీమః** మాకు తెలియకున్నది. అని అభిప్రాయము. (అంటే, మనసుతోకాని, ఇంద్రియములతో కాని గ్రహింపబడనిది అయినందున ఈ బ్రహ్మమును గురించి శిష్యునకు ఎలా తెలియచెప్పాలో మాకు తెలియకున్నది). ఎందుచేతంటే, ఇంద్రియాలచే తెలుసుకొనదగిన విషయాన్ని మరొకరికి దాని జాతి, గుణ, క్రియ మొదలైన విశేషముల ఆధారంతో బోధించడం వీలవుతుంది. కాని బ్రహ్మమునకు ఈ జాతి,

గుణ, క్రియా విశేషణములేవీ లేనందున, శిష్యునికి దానిని బోధించి అంగీకరింపచేయుట బహు కష్టము.

'ఆ బ్రహ్మము ఇట్టిది అని తెలిసేది కాదు మరియు మాకు దానిని గురించి శిష్యునకు ఏ విధంగా బోధించాలో తెలియదు' అంటూ ఈ శృతిపాఠంలో ఏర్పడిన ఒక సందిగ్ధ స్థితికి, తరువాతి పాఠంలో మినహాయింపు ఇవ్వబడుతోంది. ఇంద్రియగోచరమైన ప్రత్యక్షాది ప్రమాణములచే పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని బోధించడం వీలుకాదనేది సత్యమే. అయితే, ఆ జ్ఞానాన్ని పరంపరాగతమైన ఆగమాల సహాయంతో అందించవచ్చు. కాబట్టి, పరమమైన ఆ సత్యాన్ని ఆగమాలను ఉదహరిస్తూ బోధించవచ్చు. (ఇచట శంకరులు ఆగమ శబ్దాన్ని ఉపయోగించారు. గురుశిష్య పరంపరగా సంక్రమించే విద్యనే ఆగమం అంటారు. వాక్కు ద్వారా తెలియపరచలేని ఒక సత్యం గురించి ప్రవచిస్తున్నారనే అనౌచిత్యాన్ని, ఆగమాలలోని పాఠాన్ని ఉదహరించడం ద్వారా, అధిగమిస్తున్నారు.)

అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి .
ఇతి శుశ్రుమ పూర్వేషాం యే నస్తద్వ్యాచచక్షిరే .. 1.4 ..

అది (బ్రహ్మము) నిజానికి తెలిసినదానికి భిన్నము, మరింకా తెలియని దాని కన్నా మించినది (వేరైనది). ఇలా ఎవరైతే

విస్పష్టంగా చెప్పారో అట్టి పూర్వులనుండి (పూర్వ ఆచార్యులనుండి) దానిని విన్నాము.

శంకరుల భాష్యం

అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధీతి . అన్యదేవ పృథగేవ తత్ యత్ప్రకృతం శ్రోత్రాదీనాం శ్రోత్రాదీత్యుక్తమవిషయశ్చ తేషాం . తత్ విదితాత్ అన్యదేవ హి . విదితం నామ యద్విదిక్రియయాతిశయేనాప్తం విదిక్రియాకర్మభూతం . క్వచిత్కించిత్కస్యచిద్విదితం స్యాదితి సర్వమేవ వ్యాకృతం విదితమేవ ; తస్మాదన్యదేవేత్యర్థః . అవిదితమజ్ఞాతం తర్హీతి ప్రాప్తే ఆహ — అథో అపి అవిదితాత్ విదితవిపరీతాదవ్యాకృతాదవిద్యాలక్షణాద్వ్యాకృతబీజాత్ . అధి ఇతి ఉపర్యర్థే ; లక్షణయా అన్యదిత్యర్థః . యద్ధి యస్మాదధి ఉపరి భవతి, తత్తస్మాదన్యదితి ప్రసిద్ధం . యద్విదితం తదల్పం మర్త్యం దుఃఖాత్మకం చేతి హేయం . తస్మాద్విదితాదన్యద్బ్రహ్మేత్యుక్తే త్వహేయత్వముక్తం స్యాత్ . తథా అవిదితాదధీత్యుక్తేఽనుపాదేయత్వముక్తం స్యాత్ . కార్యార్థం హి కారణమన్యదన్యేనోపాదీయతే . అతశ్చ న వేదితురన్యస్మై ప్రయోజనాయాన్యదుపాదేయం భవతీత్యేవం విదితావిదితాభ్యామన్యదితి హేయోపాదేయప్రతిషేధేన స్వాత్మనోఽనన్యత్వాత్ బ్రహ్మవిషయా జిజ్ఞాసా శిష్యస్య నిర్వర్తితా స్యాత్ . న హ్యన్యస్య స్వాత్మనో విదితావిదితాభ్యామన్యత్వం వస్తునః సంభవతీత్యాత్మా బ్రహ్మేత్యేష వాక్యార్థః ; 'అయమాత్మా బ్రహ్మ' (బృ. ఉ. 4 . 4 . 5) 'య ఆత్మాపహతపాప్మా' (ఛా. ఉ. 8 . 7 . 1)

'యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః' (బృ. ఉ. 3 . 4 . 1) ఇత్యాదిశ్రుత్యంతరేభ్యశ్చేతి . ఏవం సర్వాత్మనః సర్వవిశేషరహితస్య చిన్మాత్రజ్యోతిషో బ్రహ్మత్వప్రతిపాదకస్య వాక్యార్థస్యాచార్యోపదేశపరంపరయా ప్రాప్తత్వమాహ — ఇతి శుశ్రుమేత్యాది . బ్రహ్మ చైవమాచార్యోపదేశపరంపరయైవాధిగంతవ్యం న తర్కతః ప్రవచనమేధాబహుశ్రుతతపోయజ్ఞాదిభ్యశ్చ, ఇతి ఏవం శుశ్రుమ శ్రుతవంతో వయం పూర్వేషాం ఆచార్యాణాం వచనం ; యే ఆచార్యాః నః అస్మభ్యం తత్ బ్రహ్మ వ్యాచచక్షిరే వ్యాఖ్యాతవంతః విస్పష్టం కథితవంతః తేషామిత్యర్థః ..

'అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి' (కే. ఉ. 1 . 4) ఇత్యనేన వాక్యేన ఆత్మా బ్రహ్మేతి ప్రతిపాదితే శ్రోతురాశంకా జాతా — కథం న్వాత్మా బ్రహ్మ . ఆత్మా హి నామాధికృతః కర్మణ్యుపాసనే చ సంసారీ కర్మోపాసనం వా సాధనమనుష్ఠాయ బ్రహ్మాదిదేవాన్స్వర్గం వా ప్రాప్తుమిచ్ఛతి . తత్తస్మాదన్య ఉపాస్యో విష్ణురీశ్వర ఇంద్రః ప్రాణో వా బ్రహ్మ భవితుమర్హతి, న త్వాత్మా ; లోకప్రత్యయవిరోధాత్ . యథాన్యే తార్కికా ఈశ్వరాదన్య ఆత్మేత్యాచక్షతే, తథా కర్మిణోఽముం యజాముం యజేత్యన్యా ఏవ దేవతా ఉపాసతే . తస్మాద్యుక్తం యద్విదితముపాస్యం తద్బ్రహ్మ భవేత్ , తతోఽన్య ఉపాసక ఇతి . తామేతామాశంకాం శిష్యలింగేనోపలక్ష్య తద్వాక్యాద్వా ఆహ — మైవం శంకిష్ఠాః . యత్ చైతన్యమాత్రసత్తాకం , వాచా —

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తత్ ప్రస్తుతపు చర్చనీయాంశమైన విషయము, అంటే శ్రోత్రాదులకు శ్రోత్రాదియై వాటిచే అందుకోలేని ఆ తత్త్వము, అది, **విదితాత్** నిజానికి తెలిసినదాని కంటే, **అన్యత్ ఏవ** ఖచ్చితంగా భిన్నమైనది, విభిన్నమైనది. 'తెలిసినది' అంటే, 'తెలిసికొనుట' అనే క్రియ పరిధిలో ఉన్నదని అర్థం. తెలిసికొనుట అనే క్రియకు విషయమై ఉండుట. అదెలాగంటే, సర్వమూ ఎక్కడో ఒకచోట, ఎవనికో ఒకనికి తెలియబడిందంటే, రూపునొందిన ప్రతి ఒక్కటీ తెలిసినదే అవుతుంది. భావన ఏమంటే, ఆ బ్రహ్మము, ఈ తెలిసినదానికి భిన్నము. అయితే, అపుడు ఆ బ్రహ్మము తెలియబడనిది అయిఉండాలి. కాని, శ్లోకపాఠం ఏం చెపుతోందంటే, (అది) **అథో** తిరిగి, **అవిదితాత్** (తెలిసినదానికి వ్యతిరేకమైన తెలియబడని) తెలియబడని దానికి (కూడా) **అధి** మించినది, భిన్నమైనది. రూపునొందిన దానికి బీజమైన రూపంలేని అజ్ఞానానికినీ అది భిన్నం. 'అధి' పదం 'పైన' అనే భావాన్ని లేదా 'విభిన్నం' అనే అర్థాన్ని సూచిస్తుంది. ఎందుకంటే, ఒకదాని పైన మరొకటి ఉన్నదంటే, ఆ రెండూ ఒకదానికొకటి భిన్నమైనవనే అర్థం కదా! తెలియబడినది ఏదైనా పరిమితమైనదే, నశించేదే, దుఃఖాన్నిచ్చేదే కాబట్టి నిరాకరింపబడుతుంది. కనుక, బ్రహ్మం గురించి చెపుతూ 'అది' తెలిసినదానికి భిన్నమని చెప్పినప్పుడు,

'అది' నిరాకరింపబడేది కాదని నిర్ధారించినట్లే. అదేవిధంగా, 'అది' తెలియనిదానికి భిన్నమని నిర్ధారిస్తే, 'అది' స్వీకరింపబడేదికూడా కాదని చెప్పినట్లే. ఏదో ఒక కారణం చేత ఏదో ఒక ఫలితాన్ని పొందేందుకు ఒక వస్తువు (లేదా విషయం) దానికి భిన్నమైన మరొక వస్తువును (లేదా విషయాన్ని) సంపాదిస్తుంది. ఆవిధంగా కూడా, జ్ఞాత (ఆత్మ) తనకు భిన్నమైన ఒక ప్రయోజనాన్ని పొందేందుకు, ఆత్మకు భిన్నమైన వేరొక దాన్ని సంపాదించవలసిన అవసరమే లేదు. తెలియని దానికి, తెలియబడని దానికి భిన్నమైనది బ్రహ్మమని చెప్పడం వల్ల, బ్రహ్మం ఒక వస్తువు లేదా విషయంగా నిరాకరింపబడేది కాదు సంపాదింపబడేదీ కాదు అనే బోధ వలన, బ్రహ్మాన్ని తెలుసుకోవాలనే శిష్యుని కోరిక అంతమైంది. ఎందువల్లనంటే, బ్రహ్మము తన ఆత్మకంటే భిన్నం కానందువల్ల. (ఇంకొక రీతిగా – తన ఆత్మకు భిన్నమైన బ్రహ్మమును తెలుసుకోవాలనే శిష్యుని కోరిక ముగిసింది). [భాష్య పాఠం 'స్వాత్మనోఽనన్యత్వాత్ బ్రహ్మవిషయా జిజ్ఞాసా' అని కొన్నిచోట్ల, 'స్వాత్మనోన్యబ్రహ్మవిషయా జిజ్ఞాసా' అని మరికొన్ని చోట్ల రెండు విధాలుగా ఉన్నందున పైన రెండు విధాలైన వ్యాఖ్యానాలు చేయబడినా]. తెలియబడిన దానికి మరియు తెలియబడని దానికి భిన్నమైనది ఆత్మ కాకుండా మరొకటి ఏదీ ఉండే అవకాశం

లేదు. కాబట్టి, ఆ వాక్యార్థం ఆత్మయే బ్రహ్మమని సూచిస్తుంది. ఇదే నిరూపణ ఇతర శృతి వాక్యాలలో కూడా చెప్పబడింది. 'ఈ ఆత్మయే బ్రహ్మము' ['అయమాత్మా బ్రహ్మ' (బృ.ఉ.4.4.5)]; 'ఆ ఆత్మ పాపముచే అంటబడనిది' ['య ఆత్మాపహతపాప్మా' (ఛా.ఉ.8.7.1)]; 'సాక్షాత్తుగా అపరోక్షమైన ఆ బ్రహ్మయే సర్వములోనూ అంతరమైయున్న ఆత్మ' ['యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః' (బృ.ఉ.3.4.1)] అని శృతులు చెప్పినవి. గురు శిష్య పరంపర ద్వారా సర్వవిశేషవర్జితమై సర్వములోనున్న ఆత్మ ఆ బ్రహ్మమేనని, అది శుద్ధ చైతన్య తేజస్సు అని ఈ విధంగా శ్లోకార్థాన్ని **ఇతి శుశ్రుమ** మేము విన్నాము. పైగా, బ్రహ్మము ఆ విధంగా గురుశిష్య పరంపరాగతముగా తెలుసుకొనదగినదే గాని, తర్కం ద్వారా గాని, బోధ వల్ల గాని, మేధస్సు చేత గాని, ఎక్కువమార్లు వినడం ద్వారాగాని, తపస్సు, యజ్ఞాదికాల వల్లగాని తెలిసికొనబడేది కాదు. **ఇతి** ఇలా, **యే** ఏ గురువులైతే, **పూర్వేషాం** ప్రాచీనమైన ఉపదేశాన్ని **నః** మాకు, **తత్** ఆ బ్రహ్మమును, **వ్యాచచక్షిరే** విశదపరచారో, స్పష్టంగా తెలియచెప్పారో దానిని **శుశ్రుమ** మేము విన్నాము, (ఈ విధంగా ఆ బ్రహ్మమును గురించి పూర్వపు ఆచార్యులు గురుశిష్య పరంపరగా మాకు స్పష్టంగా తెలియచెప్పగా మేము విన్నాము.)

ఆత్మయే బ్రహ్మమనే భావన, అది నిజానికి తెలిసినదానికన్నా భిన్నం మరలా తెలియనిదాని కన్నా మించినది అన్న శ్లోకార్థం నుండి (పైన చెప్పిన రీతిగా) నిరూపితమౌతుండగా, శిష్యునికి ఈ సందేహం కలుగుతోంది. అదేమంటే, "ఆత్మ బ్రహ్మమెలా అవుతుంది? ఆత్మ అనేదానికి, కర్మలు ఉపాసనలు చేయడానికి అధికారం కలిగి ఉండి, జనన మరణాలు పొందుతూ, బ్రహ్మ ఆధీనంలో ఉండే దైవత్వాన్ని సాధించడం లేదా కర్మలు ఉపాసనలు ఆచరిస్తూ స్వర్గాన్ని పొందటం పరమార్థమై ఉంటుంది. కాబట్టి, ఆత్మకానటువంటి, విష్ణువు, ఈశ్వరుడు, ఇంద్రుడు లేదా ప్రాణ శక్తి (లేదా హిరణ్యగర్భుడు) మరొక పవిత్ర శక్తి బ్రహ్మమౌతాడు కాని ఆత్మయే బ్రహ్మం కాదు. ఎందుకంటే, ఈ భావన లోక సామాన్యము. ఇతర తార్కికులు కూడా, ఆత్మ దేవునికి భిన్నమైనదేనంటారు. అలాగే, కర్మిష్ఠులు కూడా ఇతర దేవతలనే పూజిస్తూ, 'ఆ దేవతా యజ్ఞం చేయి', 'ఆ దేవతా యజ్ఞం చేయి' అని అంటూంటారు. కాబట్టి, బ్రహ్మమనేది తెలిసినదై ఉండి, ఆరాధించేందుకు వీలుగా ఉండాలి. సాధకుడు ఆ బ్రహ్మమునకు వేరై ఉండాలి. ఇది హేతుబద్ధమైనది." శిష్యుని చూపులలోగాని, మాటలలోగాని ఈ విధమైన అనుమానం రేకెత్తడం గమనించిన గురువు "అలాంటి అనుమానం వద్దు" అని వారిస్తూ----

యద్వాచాఽనభ్యుదితం యేన వాగభ్యుద్యతే .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.5 ..

ఏది వాక్కుచే ప్రకాశింపబడదో (వివరింపను వీలుకాదో), దేని వలన వాక్కు ప్రకాశింపచేయబడుతోందో అది మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. దేనిని 'ఇది' అంటూ ఉద్దేశిస్తూ (ఇది అని సూచింపబడుతూ) ఉపాసిస్తున్నారో ఆ 'ఇది' (ఇది అని సూచించబడేది బ్రహ్మము) కాదు.

శంకరుల భాష్యం

వాగితి జిహ్వామూలాదిష్వష్టసు స్థానేషు విషక్తమాగ్నేయం వర్ణానామభివ్యంజకం కరణం , వర్ణాశ్చార్థసంకేతపరిచ్ఛిన్నా ఏతావంత ఏవంక్రమప్రయుక్తా ఇతి ; ఏవం తదభివ్యంగ్యః శబ్దః పదం వాగిత్యుచ్యతే ; 'అకారో వై సర్వా వాక్సైషాస్య స్పర్శాంతఃస్థోష్మభిర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి' (ఐ. ఆ. 2 . 3 . 6) ఇతి శ్రుతేః . మితమమితం స్వరః సత్యానృతే ఏష వికారో యస్యాః తయా వాచా పదత్వేన పరిచ్ఛిన్నయా కరణగుణవత్యా — అనభ్యుదితం అప్రకాశితమనభ్యుక్తం . యేన బ్రహ్మణా వివక్షితేఽర్థే సకరణా వాక్ అభ్యుద్యతే చైతన్యజ్యోతిషా ప్రకాశ్యతే ప్రయుజ్యత ఇత్యేతత్ . యత్ 'వాచో హ వాక్' (కే. ఉ. 1 . 2) ఇత్యుక్తం , 'వదన్వాక్' (బృ. ఉ. 1 . 4 . 7) 'యో వాచమంతరో యమయతి' (బృ. ఉ. 3 . 7 . 10) ఇత్యాది చ వాజసనేయకే . 'యా వాక్ పురుషేషు సా ఘోషేషు ప్రతిష్ఠితా

కశ్చిత్తాం వేద బ్రాహ్మణః' ఇతి ప్రశ్నముత్పాద్య ప్రతివచనముక్తం 'సా వాగ్యయా స్వప్నే భాషతే' (?) ఇతి . సా హి వక్తుర్వక్తిర్నిత్యా వాక్ చైతన్యజ్యోతిఃస్వరూపా, 'న హి వక్తుర్వక్తేర్విపరిలోపో విద్యతే' (బృ. ఉ. 4 . 3 . 26) ఇతి శ్రుతేః . తదేవ ఆత్మస్వరూపం బ్రహ్మ నిరతిశయం భూమాఖ్యం బృహత్త్వాద్బ్రహ్మేతి విద్ధి విజానీహి త్వం . యైర్వాగాద్యుపాధిభిః 'వాచో హ వాక్' 'చక్షుషశ్చక్షుః' 'శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనః' (కే. ఉ. 1 . 2) 'కర్తా భోక్తా విజ్ఞాతా నియంతా ప్రశాసితా' 'విజ్ఞానమానందం బ్రహ్మ' (బృ. ఉ. 3 . 9 . 7) ఇత్యేవమాదయః సంవ్యవహారా అసంవ్యవహార్యే నిర్విశేషే పరే సామ్యే బ్రహ్మణి ప్రవర్తంతే, తాన్వ్యుదస్య ఆత్మానమేవ నిర్విశేషం బ్రహ్మ విద్ధీతి ఏవశబ్దార్థః . నేదం బ్రహ్మ యదిదం ఇత్యుపాధిభేదవిశిష్టమనాత్మేశ్వరాది ఉపాసతే ధ్యాయంతి . తదేవ బ్రహ్మ త్వం విద్ధి ఇత్యుక్తేఽపి నేదం బ్రహ్మ ఇత్యనాత్మనోఽబ్రహ్మత్వం పునరుచ్యతే నియమార్థం అన్యబ్రహ్మబుద్ధిపరిసంఖ్యానార్థం వా ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యత్ ఏదైతే, చైతన్యమే సారముగా కలదో 'అది' (ఉచ్చరింపబడదు), **వాచా** వాక్కుచే, 'వాక్' అనగా అష్ట స్థానాలతో సంబంధం కలిగిన జిహ్వామూలము (వక్షస్థలము, గొంతుక, తల, జిహ్వామూలము, దంతములు, ముక్కు, పెదవులు మరియు నాలుక అనే ఎనిమిది అంగముల సమిష్టి కార్యమే వాక్కు) అగ్నిచే అధిష్టింపబడి, వర్ణాలను

పలుకుతుంది. సంఖ్యచే పరిమితాలై, తెలియచేయబడే అర్థానికి అనుగుణంగా నిర్దిష్ట క్రమంలో పలుకబడే వర్ణాలను కూడా వాక్కు అని అంటారు. (ఉదా – గౌ పదంలో గ మరియు ఔ వర్ణాలు క్రమంలో ఉండి ఆవు అనే అర్థాన్నిస్తున్నాయి. ఇది మీమాంసకుల విధానము). ఆవిధంగా ఆ వర్ణాల సముదాయంచే ధ్వనించే పదాన్ని (స్ఫోట) కూడా వాక్కు అంటారు. ('స్ఫుట్' ధాతువునుండి 'వర్ణాలచే రూపొందినది' అనే అర్థాన్నిచ్చే 'స్ఫోట' అనే వ్యుత్పత్తి పదమేర్పడింది. అంటే, పదాలు లేదా వాక్యాల యొక్క స్పష్టమైన విజ్ఞానాన్ని అందించేది 'స్ఫోట'. స్ఫోటవాదులేమంటారంటే పదంలోని వివిధ వర్ణాలతో ప్రమేయం లేకుండా, (పదము సూచించే) ఒక ఏకీకృతమైన అర్థం కొరకే (పదము) 'స్ఫోట' అనేది ప్రవేశపెట్టబడింది అని. - ఆనందగిరి టీక). అకారమే వాక్కంతయూ. ('అ'కారం ముందుగా ఉన్న 'ఓం'కారంచే సూచింపబడే ఆ చైతన్య శక్తియే వాక్కు. ఈ 'ఓం' నే 'స్ఫోట' అంటారు - ఆనందగిరి టీక). 'ఆ వాక్కు స్పర్శ ('క'నుండి 'మ'వరకు గల హల్లులు), అంతస్థ (య,ర,ల,వ), మరియు ఊష్మ (శ, ష, స, హ) వర్ణాల సముదాయంగా అనేక రూపాలుగా ఉంది' అని ఐతరేయ ఆరణ్యక శృతి. ['అకారో వై సర్వా వాక్సైషాస్య

స్పర్శాంతఃస్థోష్మభిర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి' (ఐ.ఆ.2.3.6)]. వాక్ అనేది, మితం (ద్రవ్యం, ఋక్), అమితం (గద్యం యజుః), స్వరః (సామ), సత్యం మరియు అసత్యం అనబడే లక్షణములు కలది. పదాలుగా విభజింపబడిన ఆ 'వాక్'నకు లోబడి వాగింద్రియం ఉంటుంది. అట్టి 'వాచా' వాక్ చేత (యత్ – అది) **అనభ్యుదితమ్** ప్రకటింపబడనిది, ఉచ్చరించబడనిది; **యేన** దేనిచే, అంటే చైతన్యజ్యోతి అయిన ఏ బ్రహ్మముచే, **వాక్** వాక్కు తన ఇంద్రియములతో సహా, **అభ్యుద్యతే** ప్రకటింపబడుతోందో, ఉచ్చరింపబడుతోందో, అంటే కావలసిన భావానికి సంబంధించి ఉపయోగింపబడుతోందో; దేనినైతే 'వాక్కునకు వాక్కుగా' ['వాచో హ వాక్' (కే.ఉ.1.2)] అని (ఈ కేన ఉపనిషత్ లో), 'వచించేటప్పుడు అది వాక్' ['వదన్వాక్' (బృ.ఉ.1.4.7)] అని మరియు 'ఏది వాగింద్రియమునకు లోపలనుండి దానిని నియంత్రిస్తుందో అది' ['యో వాచమంతరో యమయతి' (బృ.ఉ.3.7.10)] అని బృహదారణ్యకంలోనూ చెప్పారో; 'మానవుని శబ్దఘోషలో వాక్ శక్తి నిక్షిప్తమై యున్నది. అది ఏ బ్రాహ్మణునికైన తెలియునా' ['యా వాక్ పురుషేషు సా ఘోషేషు ప్రతిష్ఠితా కశ్చిత్తాం వేద బ్రాహ్మణః'] అని ప్రశ్న ఉదయించగా, దానికి సమాధానంగా

ఏదైతే స్వప్నంలో దేనిచే ఒకడు మాట్లాడుతున్నాడో ఆ వాక్ శక్తియే' ['సా వాగ్యయా స్వప్నే భాషతే'] అని చెప్పబడిందో, వచించేవానికి ఉన్న శాశ్వతమైన ఆ వాక్ శక్తి, చైతన్య జ్యోతి యొక్క సారమే. ఈ సత్యం 'వచించేవాని వాక్ శక్తి నశించేది కాదు' ['న హి వక్తుర్వక్తేర్విపరిలోపో విద్యతే' (బృ.ఉ.4.3.26)] అన్న శృతి వాక్యంద్వారా తెలుస్తోంది. **తత్ ఏవ** అది మాత్రమే, ఆ ఆత్మస్వరూపం మాత్రమే, **బ్రహ్మ** బ్రహ్మగా **త్వం** నీవు **విద్ధి** తెలుసుకో. బహువిస్తారమైనదైనందున బ్రహ్మ, అనగా అతిక్రమించబడలేనిదైనందున, అదియే 'భూమా'– గొప్పది (అనంతమైనది) (ఛాం.ఉ.7.23.1). 'ఏవ' పదము యొక్క విశిష్టత్వమేమంటే, ఆత్మ మాత్రమే ఎటువంటి షరతులు (విశేషణములు) లేని ఆ బ్రహ్మమని సూచిస్తోంది. వాక్కుతో బ్రహ్మన్ని వివరించడానికి ఉపయోగించే అన్ని వ్యవహారిక విశేషణాలన్నింటినీ, సర్వాన్నీ వ్యాపించినది, పరిమితులకు లోబడనిది, అతిక్రమించబడనిది, అంతటా ఏకమైనది అనేటటు వంటి విశేషణాలన్నింటినీ, ఇంకనూ 'అది వాక్కునకు వాక్కు, కన్నులకు కన్ను, శ్రోత్రమునకు శ్రోత్రము, మనసునకు మనసు' ['వాచో హ వాక్' 'చక్షుషశ్చక్షుః' 'శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనః' (కే.ఉ.1.2)]; 'కర్త, భోక్త, విజ్ఞాత, నియంత, శాసించేది' ['కర్తా

భోక్తా విజ్ఞాతా నియంతా ప్రశాసితా'], 'విజ్ఞానం, ఆనందం, బ్రహ్మ' ['విజ్ఞానమానందం బ్రహ్మ' (బృ.ఉ.3.9.7)] అని శృతి వాక్యములలో చెప్పబడిన విశేషణములతో సహా తొలగించాలి. (ఈ విధంగా సర్వ వ్యావహారికమైన, అవ్యావహారికమైన విశేషణాలేవీ లేని బ్రహ్మమే ఆత్మ). **న ఇదమ్** ఇది కాదు; **బ్రహ్మ** బ్రహ్మ; **యత్** దేనినైతే, జనులు **ఇదమ్** 'ఇది' ('ఇది' అనే పదముతో సూచింపగలిగిన పరిమితులుకలిగిన ఉపాధిని) పరిమితులకు లోబడి, ప్రత్యేకతలు కలిగిన ఈశ్వరుడు మొదలైన అనాత్మవస్తువులను లేదా తత్త్వాలను, **ఉపాసతే** ఉపాసిస్తున్నారో **న ఇదమ్** ఆ ఇది (బ్రహ్మం) కాదు. 'తదేవ బ్రహ్మ త్వం విద్ధి' అన్న వాక్యంలో ఆత్మకానిది బ్రహ్మం కాదని చెప్పినప్పటికీ, ఇతరమైన అవకాశమేదీ లేకుండా కట్టడి చేయడానికై, ఆ విషయమే, 'ఇది బ్రహ్మం కాదు' అని పునరుద్ఘాటింపబడింది లేదా, బ్రహ్మం కానివాటిని బ్రహ్మంగా గుర్తించడాన్ని త్రోసిపుచ్చేందుకైనా చెప్పబడియుండవచ్చు. (మీమాంసాశాస్త్రం ప్రకారం 'నియమ విధి' అనేక విధాల అవకాశాలు అందుబాటులోనున్నా సాధకుడిని ఒక్క దానికి మాత్రమే కట్టుబడి ఉండేలా చేస్తుంది. ఇక్కడ ఉన్న అవకాశాలు - ఆత్మ వస్తువులను మరియు అనాత్మ వస్తువులను బ్రహ్మంగా

గుర్తించుట. మనకు నియమం బ్రహ్మాన్ని సాధించుటే. 'పరిసంఖ్యా విధి' కేవలం మినహాయింపును మాత్రమే చెప్తుంది. ఇక్కడ మినహాయింపు అనాత్మ వస్తువులను బ్రహ్మంగా పరిగణించుట. కాబట్టి, పాఠాన్ని రెండు విధములుగానూ అన్వయించి రెండు సందర్భాలకు తగిన అర్థం చెప్పబడినది). ('ఇది' అని గుర్తించడానికి వీలయ్యే ఈశ్వరుడు మొదలైన రూపాలనూ, తత్వాలనూ జనులు ఉపాసిస్తున్నట్లు గమనిస్తున్నాం. కాని, పరిమితులకు లోబడి ఉండే అట్టి అనాత్మ వస్తువులు, రూపాలు బ్రహ్మం కాదు).

యన్మనసా న మనుతే యేనాహుర్మనో మతమ్ .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.6 ..

దేనిని మనసు గ్రహించలేదో, ఏది మనసును ఆవరిస్తుందని వారిచే (పూర్వ ఆచార్యులచే) చెప్పబడినదో,అది మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో.ఏది 'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ 'ఇది' (బ్రహ్మము) కాదు.

శంకరుల భాష్యం

యన్మనసా న మనుతే . మన ఇత్యంతఃకరణం బుద్ధిమనసోరేకత్వేన గృహ్యతే . మనుతేఽనేనేతి మనః సర్వకరణసాధారణం , సర్వవిషయవ్యాపకత్వాత్ . 'కామః సంకల్పో విచికిత్సా శ్రద్ధాశ్రద్ధా ధృతిరధృతిర్హ్రీర్ధీర్భీరిత్యేతత్సర్వం మన ఏవ' (బృ. ఉ. 1 . 5 . 3) ఇతి శ్రుతేః కామాదివృత్తిమన్మనః . తేన మనసా యత్ చైతన్యజ్యోతిర్మనసోఽవభాసకం న మనుతే న సంకల్పయతి నాపి నిశ్చినోతి లోకః, మనసోఽవభాసకత్వేన నియంతృత్వాత్ . సర్వవిషయం ప్రతి ప్రత్యగేవేతి స్వాత్మని న ప్రవర్తతేఽన్తఃకరణం . అంతఃస్థేన హి చైతన్యజ్యోతిషావభాసితస్య మనసో మననసామర్థ్యం ; తేన సవృత్తికం మనః యేన బ్రహ్మణా మతం విషయీకృతం వ్యాప్తం ఆహుః కథయంతి బ్రహ్మవిదః . తస్మాత్ తదేవ మనస ఆత్మానం ప్రత్యక్చేతయితారం బ్రహ్మ విద్ధి . నేదమిత్యాది పూర్వవత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యన్మనసా న మనుతే మనసు అనగా అంతఃకరణం, మనసు-బుద్ధి కలిపి ఒకటిగా ఇక్కడ గ్రహించబడుతోంది. మనసు ('మన్' ధాతువు యొక్క రూపం) అనగా ఆలోచనచేసేది అని అర్థం. అన్ని విషయములనూ వ్యాపించి ఉండటం వలన మనసు అన్ని అవయవాలతో (ఇంద్రియాలతో) సంబంధం కలిగి ఉంటుంది. శృతి వాక్యం ప్రకారం 'కోరిక, సంకల్పం, సందేహం, శ్రద్ధ, అశ్రద్ధ, స్థిరత్వం, అస్థిరత్వం, లజ్జ, మేధ, భయం – ఇవన్నీ మనసు కాక మరేమీ కాదు'

['కామః సంకల్పో విచికిత్సా శ్రద్ధాశ్రద్ధా ధృతిరధృతిర్హ్రీర్ధీర్భీఃఇత్యేతత్సర్వం మన ఏవ' (బృ.ఉ.1.5.3)]. కామం మొదలైన వృత్తులు కలిగినదే మనసు. **మనసా** మనసును **యత్** ఏ చైతన్యజ్యోతి ప్రకాశింపచేస్తుందో అది, **న మనుతే** ఆలోచించదు మరియు నిశ్చయించదు కూడా (ఇతర అవయవాలు మనసు కేంద్రంగా ఆలోచించి, నిశ్చయించినట్లుగా, మనసును ప్రకాశింపచేసే ఆ చైతన్యజ్యోతి మనసుతో ఆలోచించదు, నిశ్చయించదు. అంటే, ఆ చైతన్యజ్యోతి మనోవృత్తిపై ఆధారపడదు. ఆ మనసే, చైతన్యజ్యోతి వలన ప్రకటితమవుతుంది). (ఎందువల్లనంటే) ప్రకాశింపచేయడంద్వారా మనసునే అది (ఆ చైతన్యజ్యోతి) నియంత్రిస్తుంది. ఆత్మ సర్వానికి (మనసుతో సహా) మూలమైనందున, మనసు తన ఆత్మతో ప్రవర్తించుట సాధ్యపడదు. మనసు తనకు అంతరతమమైన చైతన్యజ్యోతిచే ప్రకాశించకపోతే, మనసుకు ఆలోచన చేయగలిగే సామర్థ్యమే ఉండదు. **యేన** ఆ బ్రహ్మన్నిను ఎవరైతే తెలుసుకొన్నారో ఆ మహర్షులు, **మనస్** వృత్తులతో కూడిన మనస్సు, ఆ బ్రహ్మం చేత (చైతన్య జ్యోతి చేత) **మతమ్** ఆవరించబడినదనే భావాన్ని **ఆహుః** ప్రకటించారు, చెప్పారు. (బ్రహ్మమును తెలిసికొన్న మహర్షులు, మనసు ఆ బ్రహ్మముచే ఆవరించబడియున్నదని చెప్పారు). కాబట్టి, **తత్ ఏవ** కేవలం అది

మాత్రమే, మనసు యొక్క ఆత్మయే, అంతరతమమైన జ్యోతిస్సుయే, బ్రహ్మముగా **విద్ధి** తెలుసుకో. 'న ఇదమ్' మొదలైనవి ముందు శ్లోకంలో చెప్పినవిధంగా అర్థం చేసుకోవాలి. ('నేదం యదిదముపాసతే' అన్న వాక్యానికి ముందు శ్లోకంలో చెప్పిన అర్థాన్నే ఈ శ్లోకంలో కూడా అన్వయం చేసుకోవాలి.)

యచ్చక్షుషా న పశ్యతి యేన చక్షూగ్ం షి పశ్యతి .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.7 ..

దేనిని కన్నులు చూడలేవో, ఏదికన్నులను (వీక్షణలను) చూస్తుందో, అది మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. ఏది 'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ 'ఇది' (బ్రహ్మము) కాదు.

<u>శంకరుల భాష్యం</u>

యత్ చక్షుషా న పశ్యతి న విషయీకరోతి అంతఃకరణవృత్తిసంయుక్తేన లోకః, యేన చక్షూంషి అంతఃకరణవృత్తిభేదభిన్నాశ్చక్షుర్వృత్తీః పశ్యతి చైతన్యాత్మజ్యోతిషా విషయీకరోతి వ్యాప్నోతి . తదేవేత్యాది పూర్వవత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యత్ దేనిని **చక్షుషా** అంతఃకరణ వృత్తులతో అనుసంధానమైయున్న కంటితో **న పశ్యతి** చూడలేడో, విషయ అనుభవాన్ని పొందలేడో **యేన** ఏది **చక్షూంషి** అంతఃకరణము యొక్క వివిధ స్థితులకు తగియున్న కంటి కార్యకలాపాలను **పశ్యతి** చూచునో, అనుభవించునో, చైతన్యజ్యోతి ద్వారా ఆవరించునో, **తదేవ బ్రహ్మ త్వం విద్ధి సేదం యదిదముపాసతే** వాక్యానికి వ్యాఖ్య ముందు శ్లోకాలలో చెప్పబడినట్లుగానే (అన్వయించుకోవాలి). (ఏదైతే చక్షురింద్రియమైన కన్నులతో చూడబడలేదో, ఏది ఆ చక్షురింద్రియము యొక్క కార్యకలాపాలను నియంత్రిస్తుందో, 'అది' మాత్రమే బ్రహ్మమని తెలుసుకో. అంతేకాని, జనులు ఉపాసించే రూపాలు లేదా తత్త్వములు బ్రహ్మం కాదు). ['చక్షుషా' అని బహువచనం వాడటం చేత, వివిధ సందర్భాలను, దృశ్యాలను చూచుట అనే క్రియలు సూచన చేయబడుతున్నాయి. అయితే, కన్నులు బాహ్యమైనవాటినే చూడగలవు కాని, ఆ కన్నులను, వాటి కార్యకలాపాలను చూడటం కుదరదు. కాబట్టి, పశ్యతి అన్న పదానికి అర్థం 'ప్రకాశింపచేస్తుంది' అని గ్రహించాలి. ఏవిధంగా కన్నులు దృశ్యాల పట్ల అజ్ఞానాన్ని నిర్మూలించి (అవి ఏమిటో తెలియని పరిస్థితిని తొలగించి) వాటిని ప్రకాశింపచేసినట్లుగా (అవి ఏమిటో

తెలిసేలా చేసినట్లుగా) శుద్ధ చైతన్యం జడమైన ఇంద్రియాలను మరియు వాటి ధర్మాలను ఆవరించి ఉన్న అజ్ఞానాన్ని తొలగించి, వాటిని ప్రకాశింపచేస్తుంది.]

యచ్ఛ్రోత్రేణ న శృణోతి యేన శ్రోత్రమిదం శ్రుతమ్ .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.8 ..

ఏది శ్రవణేంద్రియముచేత గ్రహింపబడదో, దేనిచే ఈ శ్రవణంగ్రహింపబడుతున్నదో, 'అది' మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. ఏది 'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ 'ఇది' (బ్రహ్మము) కాదు.

శంకరుల భాష్యం

యత్ శ్రోత్రేణ న శృణోతి దిగ్దేవతాధిష్ఠితేన ఆకాశకార్యేణ మనోవృత్తిసంయుక్తేన న విషయీకరోతి లోకః, యేన శ్రోత్రం ఇదం శ్రుతం యత్ప్రసిద్ధం చైతన్యాత్మజ్యోతిషా విషయీకృతం . తదేవేత్యాది పూర్వవత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యత్ శ్రోత్రేణ న శృణోతి ఏది దిగ్దేవతచే అధిష్టితమై, ఆకాశం యొక్క కార్యమై, మనోవృత్తితో అనుసంధానింపబడిన శ్రవణేంద్రియానికి విషయం కాదో (చెవుల చేత గ్రహింపబడలేదో లేదా వినలేదో) **యేన** ఆత్మచైతన్య జ్యోతియైన దేనికి **ఇదమ్ శ్రోత్రమ్ శ్రుతమ్** ఈ ధ్వనిని గ్రహించగలిగిన ప్రసిద్ధమైన శ్రవణేంద్రియం విషయమవుతుందో **తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే** వాక్యానికి వ్యాఖ్య ముందు శ్లోకాలలో చెప్పబడినట్లుగానే (అన్వయించుకోవాలి). (దేనిని, దిక్ దేవతచే అధిష్టింపబడి, ఆకాశము నుండి జనించి, మనస్సుతో అనుసంధానింపబడిన, శ్రవణేంద్రియం గ్రహింపలేకున్నదో (వినలేకున్నదో), దేనిచేత ఈ ప్రసిద్ధమైన శ్రవణేంద్రియం గ్రహింపబడుతోందో అదియే బ్రహ్మమని నీవు తెలుసుకో. జనులు ఉపాసించే రూపాలు లేదా తత్త్వములు బ్రహ్మము కాదు.)

యత్ప్రాణేన న ప్రాణితి యేన ప్రాణః ప్రణీయతే .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.9 ..

దేనిని ఘ్రాణేంద్రియము వాసన చూడలేదో, దేనిచే ఈ ఘ్రాణేంద్రియము ఆవరించియున్నదో, 'అది' మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. ఏది 'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ 'ఇది' (బ్రహ్మము) కాదు.

శంకరుల భాష్యం

యత్ ప్రాణేన ఘ్రాణేన పార్థివేన నాసికాపుటాంతరవస్థితేనాంతఃకరణ ప్రాణవృత్తిభ్యాం సహితేన యన్న ప్రాణితి గంధవన్న విషయీకరోతి, యేన చైతన్యాత్మజ్యోతిషావభాస్యత్వేన స్వవిషయం ప్రతి ప్రాణః ప్రణీయతే తదేవేత్యాది సర్వం సమానం ..

.. ఇతి ప్రథమఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యత్ ఏది **ప్రాణేన** ఘ్రాణేంద్రియముచే భూమినుండి పుట్టి, నాసికాపుటములోనున్న, అంతఃకరణ వృత్తులకు అనుసంధానమైయున్న ప్రాణశక్తిచే, **న ప్రాణితి** వాసన చూడబడదో, వాసనవలె గ్రహింపబడలేదో **యేన** ఏ ఆత్మ జ్యోతి **ప్రాణః** ఘ్రాణేంద్రియాన్ని ఒక విషయంలాగా ప్రకాశింపచేస్తూ **ప్రణీయతే** తన వైపు లాగుతోంది. **తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే** అనే

వాక్యానికి వ్యాఖ్య ముందు శ్లోకాలలో చెప్పబడినట్లుగానే (అన్వయించుకోవాలి). (దేనిని మనిషి ఘ్రాణేంద్రియముచే ఘ్రాణింపలేడో లేదా వాసన చూడలేడో లేదా గ్రహింపలేడో, ఏది ఘ్రాణేంద్రియాన్ని ఆవరించి నియంత్రిస్తూ ఘ్రాణ విషయాన్ని గ్రహించేలా చేస్తుందో, అదియే బ్రహ్మమని నీవు తెలుసుకో. జనులు ఉపాసించే రూపాలు లేదా తత్త్వములు బ్రహ్మము కాదు.)

(ప్రథమ ఖండ భాష్యం సమాప్తం)

ద్వితీయ ఖండము

యది మన్యసే సు వేదేతి దభ్రమేవాపి (దహరమే)
నూనం త్వం వేత్థ బ్రహ్మణో రూపమ్
యదస్య త్వం యదస్య దేవేష్వథ ను
మీమాగ్ంస్యమేవ తే మన్యే విదితమ్ .. 2.1 ..

గురువు శిష్యునితో, "నీవు గనక 'నేను బ్రహ్మమును బాగుగా తెలుసుకొన్నాను' అని అనుకొనే పక్షంలో, బ్రహ్మమును గురించి 'అది నీలో (నీ దేహంలో) ఉన్నది, అది

దేవతలలో ఒకటి' అన్న అతి స్వల్ప విషయము మాత్రమే నీవు తెలిసికొన్నది. కాబట్టి, బ్రహ్మమును గురించి నీవింకా విచారణచేయవలసి ఉన్నది." శిష్యుడు గురువుతో, "నాకు (బ్రహ్మమును గురించి) తెలిసిందని అనిపిస్తోంది."

<u>శంకరుల భాష్యం</u>

ఏవం హేయోపాదేయవిపరీతస్త్వమాత్మా బ్రహ్మేతి ప్రత్యాయితః శిష్యః అహమేవ బ్రహ్మేతి సుష్ఠు వేదాహమితి మా గృహ్ణీయాదిత్యాశయాదాహాచార్యః

శిష్యబుద్ధివిచాలనార్థం — యదీత్యాది . నన్విష్టైవ సు వేదాహం ఇతి నిశ్చితా ప్రతిపత్తిః . సత్యం , ఇష్టా నిశ్చితా ప్రతిపత్తిః ; న హి సు వేదాహమితి . యద్ధి వేద్యం వస్తు విషయీభవతి, తత్సుష్ఠు వేదితుం శక్యం , దాహ్యమివ దగ్ధుం అగ్నేర్దగ్ధుః న త్వగ్నేః స్వరూపమేవ . సర్వస్య హి వేదితుః స్వాత్మా బ్రహ్మేతి సర్వవేదాంతానాం సునిశ్చితోఽర్థః . ఇహ చ తదేవ ప్రతిపాదితం ప్రశ్నప్రతివచనోక్త్యా 'శ్రోత్రస్య శ్రోత్రం' (కే. ఉ. 1 . 2) ఇత్యాద్యయా . 'యద్వాచానభ్యుదితం' (కే. ఉ. 1 . 5) ఇతి చ విశేషతోఽవధారితం . బ్రహ్మవిత్సంప్రదాయనిశ్చయశ్చోక్తః 'అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి' (కే. ఉ. 1 . 4) ఇతి . ఉపన్యస్తముపసంహరిష్యతి చ 'అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం' (కే. ఉ. 2 . 3) ఇతి . తస్మాద్యుక్తమేవ శిష్యస్య సు వేదేతి బుద్ధిం నిరాకర్తుం . న హి వేదితా వేదితుర్వేదితుం శక్యః, అగ్నిర్దగ్ధురివ దగ్ధుమగ్నేః . న చాన్యో వేదితా బ్రహ్మణోఽస్తి యస్య వేద్యమన్యత్స్యాద్బ్రహ్మ . 'నాన్యదతోఽస్తి విజ్ఞాతృ' (బృ. ఉ. 3 . 8 . 11) ఇత్యన్యో విజ్ఞాతా ప్రతిషిధ్యతే . తస్మాత్ సుష్ఠు వేదాహం బ్రహ్మేతి ప్రతిపత్తిర్మిథ్యైవ . తస్మాద్యుక్తమేవాహాచార్యో యదీత్యాది . యది కదాచిత్ మన్యసే సు వేదేతి సుష్ఠు వేదాహం బ్రహ్మేతి . కదాచిద్యథాశ్రుతం దుర్విజ్ఞేయమపి క్షీణదోషః సుమేధాః కశ్చిత్ప్రతిపద్యతే కశ్చిన్నేతి సాశంకమాహ యదీత్యాది . దృష్టం చ 'య ఏషోఽక్షిణి పురుషో దృశ్యత ఏష ఆత్మేతి హోవాచైతదమృతమభయమేతద్బ్రహ్మ' (ఛా. ఉ. 8 . 7 . 4) ఇత్యుక్తే ప్రాజాపత్యః పండితోఽప్యసురరాడ్విరోచనః స్వభావదోషవశాదనుపపద్యమానమపి విపరీతమర్థం శరీరమాత్మేతి

ప్రతిపన్నః . తథేంద్రో దేవరాట్ సకృద్ద్విస్త్రిరుక్తం చాప్రతిపద్యమానః స్వభావదోషక్షయమపేక్ష్య చతుర్థే పర్యాయే ప్రథమోక్తమేవ బ్రహ్మ ప్రతిపన్నవాన్ . లోకేఽపి ఏకస్మాద్గురోః శృణ్వతాం కశ్చిద్యథావత్ప్రతిపద్యతే కశ్చిదయథావత్ కశ్చిద్విపరీతం కశ్చిన్న ప్రతిపద్యతే . కిము వక్తవ్యమతీంద్రియమాత్మతత్త్వం . అత్ర హి విప్రతిపన్నాః సదసద్వాదినస్తార్కికాః సర్వే . తస్మాద్విదితం బ్రహ్మేతి సునిశ్చితోక్తమపి విషమప్రతిపత్తిత్వాత్ యది మన్యసే ఇత్యాది సాశంకం వచనం యుక్తమేవాచార్యస్య . దభ్రం అల్పమేవాపి నూనం త్వం వేత్థ జానీషే బ్రహ్మణో రూపం . కిమనేకాని బ్రహ్మణో రూపాణి మహాంత్యర్భకాణి చ, యేనాహ దభ్రమేవేత్యాది ? బాఢం . అనేకాని హి నామరూపోపాధికృతాని బ్రహ్మణో రూపాణి, న స్వతః . స్వతస్తు 'అశబ్దమస్పర్శమరూపమవ్యయం తథారసం నిత్యమగంధవచ్చ యత్' (క. ఉ. 1 . 3 . 15) ఇతి శబ్దాదిభిః సహ రూపాణి ప్రతిషిధ్యంతే . నను యేనైవ ధర్మేణ యద్రూప్యతే తదేవ తస్య స్వరూపమితి బ్రహ్మణోఽపి యేన విశేషణ నిరూపణం తదేవ తస్య స్వరూపం స్యాత్ . అత ఉచ్యతే — చైతన్యం , పృథివ్యాదీనామన్యతమస్య సర్వేషాం విపరిణతానాం వా ధర్మో న భవతి, తథా శ్రోత్రాదీనామంతఃకరణస్య చ ధర్మో న భవతీతి బ్రహ్మణో రూపమితి బ్రహ్మ రూప్యతే చైతన్యేన . తథా చోక్తం . 'విజ్ఞానమానందం బ్రహ్మ' (బృ. ఉ. 3 . 9 . 7) 'విజ్ఞానఘన ఏవ' (బృ. ఉ. 2 . 4 . 12) 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' (తై. ఉ. 2 . 1 . 1) 'ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ. ఉ. 3 . 1 . 3) ఇతి చ బ్రహ్మణో రూపం నిర్దిష్టం శ్రుతిషు . సత్యమేవం ; తథాపి తదంతఃకరణదేహేంద్రియోపాధిద్వారేణైవ విజ్ఞానాదిశబ్దైర్నిర్దిశ్యతే,

తదనుకారిత్వాద్దేహాదివృద్ధిసంకోచచ్ఛేదాదిషు నాశేషు చ, న స్వతః . స్వతస్తు 'అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం' (కే. ఉ. 2 . 3) ఇతి స్థితం భవిష్యతి . 'యదస్య బ్రహ్మణో రూపం' ఇతి పూర్వేణ సంబంధః . న కేవలమధ్యాత్మోపాధిపరిచ్ఛిన్నస్యాస్య బ్రహ్మణో రూపం త్వమల్పం వేత్థ ; యదప్యధిదైవతోపాధిపరిచ్ఛిన్నస్యాస్య బ్రహ్మణో రూపం దేవేషు వేత్థ త్వం , తదపి నూనం దభ్రమేవ వేత్థ ఇతి మన్యేఽహం . యదధ్యాత్మం యదపి దేవేషు తదపి చోపాధిపరిచ్ఛిన్నత్వాద్దభ్రత్వాన్న నివర్తతే . యత్తు విధ్వస్తసర్వోపాధివిశేషం శాంతమనంతమేకమద్వైతం భూమాఖ్యం నిత్యం బ్రహ్మ, న తత్సువేద్యమిత్యభిప్రాయః . యత ఏవం అథ ను తస్మాత్ మన్యే అద్యాపి మీమాంస్యం విచార్యమేవ తే తవ బ్రహ్మ . ఏవమాచార్యోక్తః శిష్యః ఏకాంతే ఉపవిష్టః సమాహితః సన్ , యథోక్తమాచార్యేణ ఆగమమర్థతో విచార్య, తర్కతశ్చ నిర్ధార్య, స్వానుభవం కృత్వా, ఆచార్యసకాశముపగమ్య, ఉవాచ — మన్యేఽహమథేదానీం విదితం బ్రహ్మేతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

హేయానికి (తెలియని దానికి) ఉపాదేయానికి (తెలిసినట్టి దానికి) విరుద్ధమైన ఆత్మయే నీవు, అదియే బ్రహ్మం అన్న నిశ్చయమైన ఉపదేశాన్ని పొందిన శిష్యుడు, 'నేను బ్రహ్మాన్ని' అని '(బ్రహ్మాన్ని) స్పష్టంగా తెలుసుకొన్నాను' అని త్వరపడి నిర్ణయానికి వస్తాడేమోననే చింతతో, శిష్యుడి యొక్క

పొరపాటుతనాన్ని తొలగించడానికి గురువు, 'ఆవిధంగా అయితే......' (అలా నేనే బ్రహ్మమని తెలుసుకొన్నానని అనుకొంటున్నవాడవైతే ....) అంటూ బోధను కొనసాగిస్తున్నాడు.

సందేహం : 'నేను బాగా తెలుసుకొన్నాను' అని నిశ్చితమైన జ్ఞానం కలగడం అభిలషణీయం కాదా?

సమాధానం : నిజమే. నిశ్చయమైన జ్ఞానం కలగడం అభిలషణీయమే. కాని, 'నేను దానిని బాగా తెలుసుకొన్నాను' అన్నది సరికాదు. తెలుసుకొనగలిగినది మాత్రమే, గుర్తింపబడే వాటి పరిధిలో ఉండి, విశదంగా తెలుసుకోబడుతుంది. అది ఎలాగంటే, దహింపబడే పదార్థం, దానిని దహింపచేసే అగ్నిచేత దహింపబడుతుంది గాని, దహింపబడుతున్న ఆ పదార్థపు జ్వాలను మాత్రం అగ్ని దహించలేదు. తెలుసుకోవాలనుకునే సాధకుని యొక్క ఆత్మయే బ్రహ్మమని తెలియ చెప్పడమే ఉపనిషత్తులన్నింటి పరమార్థం. ఇక్కడ కూడా (ప్రస్తుత కేనోపనిషత్ నందు కూడా) అదే సత్యాన్ని ప్రశ్న-సమాధాన రూపంగా స్థాపించే ప్రయత్నాన్ని, 'శ్రోత్రేంద్రియం యొక్క శ్రోత్రం' ['శ్రోత్రస్య శ్రోత్రం' (కే.ఉ.1.2)]తో మొదలయ్యే కేనోపనిషత్ పాఠంలో చేశారు. 'ఏది వాక్కుచే ఉచ్చరించడానికి వీలుపడదో' ['యద్వాచాఽనభ్యుదితం' (కే.ఉ.1.5)] అనే పాఠంలో దాని విశిష్టతను బోధించారు. ఇదే విషయం 'అది

(బ్రహ్మము) నిజానికి తెలిసినదానికి భిన్నము, మరలా తెలియని దాని కన్నా పైనది' ['అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి' (కే.ఉ.1.4)] అంటూ బ్రహ్మవేత్తలచే సంప్రదాయానుసారంగా నిర్ణయించబడినది. ఈ విషయం 'తెలుసుకున్నామనుకున్న వారికి తెలియనిది, తెలియదనుకున్న వారికి తెలిసినది' ['అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం' (కే.ఉ.2.3)] అంటూ ఇక అంతిమ నిర్ధారణ చేయబడబోతోంది. కాబట్టి, 'నేను బాగా తెలుసుకొన్నాను' అనే శిష్యుని ఆలోచనను తొలగించడం అవసరం. ఎలాగైతే, అగ్నిని అగ్ని దహించలేదో, అదేవిధంగా జ్ఞాని గురించిన జ్ఞానం జ్ఞానికి ఉండదు. ఏ జ్ఞానికి బ్రహ్మం అన్యమై తెలుసుకోదగినదిగా ఉంటుందో, అట్టి జ్ఞాని (బ్రహ్మకు అన్యంగా ఉండే జ్ఞాని) ఉండడు. (అంటే, జ్ఞానికి బ్రహ్మం అన్యమైనది కాదు. జ్ఞానియే బ్రహ్మం, బ్రహ్మం కాని జ్ఞాని వేరుగా లేడు). జ్ఞాని బ్రహ్మానికి అన్యం కాదు అని శృతులు ఇలా బోధిస్తున్నా . 'అది కాని జ్ఞాని లేడు' ['నాన్యదతోఽస్తి విజ్ఞాతృ' (బృ.ఉ.3.8.11)]. కాబట్టి, నేను బ్రహ్మాన్నిను బాగా తెలుసుకొన్నాను అన్న నిశ్చయం అసత్యం. అందుచేతనే, గురువు 'నీవు అలా ఆలోచించినట్లైతే....' అని అనడం సమంజసం.

సు వేద ఇతి నేను బ్రహ్మమును బాగా తెలుసుకొన్నాను అని **యది** ఒకవేళ **మన్యసే** నీవు ఆలోచించినట్లైతే. అది (ఆ బ్రహ్మము)

తెలియబడేది కానప్పటికీ, ఉత్తమ మేధావి మరియు గుణదోషరహితుడైన వాడొకడు ఏదో ఒక సమయంలో తను విన్నట్లుగా దానిని (ఆ బ్రహ్మమును) అవగాహన చేసుకోవచ్చు మరొకడు చేసుకొనలేక పోవచ్చు అనే సందిగ్ధంలో, గురువు 'నీవు అలా ఆలోచించినట్లైతే....' అని అంటున్నాడు. 'కంటియందున్నట్లుగా భావింపబడే పురుషుడే ఆత్మ. అమృతమూ, అభయమూ అయిన అదియే బ్రహ్మము' అని ప్రజాపతి బోధించాడు. ['య ఏషోఽక్షిణి పురుషో దృశ్యత ఏష ఆత్మేతి హోవాచైతదమృతమభయమేతద్బ్రహ్మ' (ఛా.ఉ.8.7.4) ఇత్యుక్తే ప్రాజాపత్యః] ఆ ప్రజాపతి కుమారుడైన విరోచనుడు పండితుడు, దానవ రాజు అయినప్పటికీ, పై బోధనకు విరుద్ధంగా 'శరీరమే ఆత్మ' అని అర్థంచేసుకొన్నాడు. అదేవిధంగా, దేవతల అధిపతియైన ఇంద్రుడు, ఇదే బోధను ఒకటి, రెండు, మూడుసార్లు విని అర్థంచేసుకొనలేకపోయినప్పటికీ, నాల్గవసారి మాత్రం, తన సహజ దోషములు నశించిన తరువాత, తొలిస్థాయిలో బోధించిన విధంగానే బ్రహ్మాన్ని పొందాడు (ఛాం.ఉ.8.7 నుండి 8.12 వరకు). సాధారణంగా జీవితంలో కూడా, శిష్యులు ఒకే గురువునుండి శిక్షణ తీసుకొన్నప్పటికీ, వారిలో కొంతమంది చెప్పినదానిని సరిగా గ్రహిస్తారు, కొందరు పొరపాటుగా గ్రహిస్తారు, కొందరు చెప్పినదానికి విరుద్ధంగా గ్రహిస్తారు. మరికొందరు అసలు ఏమీ గ్రహించరు.

ఇంద్రియానుభవాలకు అందని ఆత్మయొక్క నిజమైన తత్త్వం విషయంలో, ఇంతకంటే ఏమిచెప్పగలం? (సాధారణ విషయబోధలను గ్రహించడంలోనే ఇన్ని తేడాలుంటే, ఇక ఇంద్రియాలకు అందని ఆత్మ గురించిన విషయంలో ఏమని చెప్పగలం?). ఈ విషయంలో తార్కికులు కూడా, ఆత్మ యొక్క అస్థిత్వాన్ని నమ్మినవారు గాని, నమ్మనివారు గానీ, తప్పుగానే అవగాహన చేసుకొన్నారు. కాబట్టి, బ్రహ్మాన్ని తెలుసుకొన్నానని దృఢంగా చెప్పినప్పటికీ, అవగాహనలోగల సంక్లిష్టత వలన, 'నీవు అలా అనుకొంటున్నట్లైతే ......' అనే గురువు వాక్యము పూర్తిగా సరియైనదే అవుతుంది. **త్వమ్** నీవు **బ్రహ్మణః** బ్రహ్మను గురించి **వేత్థ** తెలుసుకొన్నది **నూనమ్** ఖచ్చితంగా **దహరమ్ రూపమ్ ఏవ అపి** చాలా కొద్ది రూపాన్ని (అంటే విషయాన్ని) మాత్రమే.

సందేహం: బ్రహ్మయొక్క అల్పరూపం అంటున్నారే, అంటే మహారూపం నుండి అల్పరూపం వరకూ బ్రహ్మకు అనేక రూపాలున్నాయా?

సమాధానం: అవును. నామ రూప ఉపాధుల కారణంగా బ్రహ్మను గురించిన అనేక భావనలున్నాయి కాని, అవేవీ సహజమైనవి (స్వతహాగా బ్రహ్మను గురించిన సహజమైన భావనలు) కావు. స్వతహాగా 'శబ్ద, స్పర్శ, రూప, నాశనం,

రసం, గంధం కానిది నిత్యమైనది', ['అశబ్దమస్పర్శమరూపమవ్యయం తథారసం నిత్యమగంధవచ్చ యత్' (క.ఉ.1.3.15, నా.ప.ఉ.9, ము.ఉ.2.72)] అనే పదాలతో వివరిస్తూ శబ్దాదులు మరియు ఇతర రూపాలకు భిన్నమైనది బ్రహ్మమని శృతులు నిర్వచిస్తున్నాయి.

సందేహం: ఒకానొక ధర్మం చేత విషయం నిశ్చయమైనప్పుడు, ఆ ధర్మం ఆ విషయం యొక్క స్వభావం అవుతుంది కదా. అలాంటప్పుడు, ఒక విశేషంతో నిశ్చయింపబడిన బ్రహ్మానికి ఆ విశేషం దాని స్వభావమే కావాలి. కాబట్టి, చైతన్యమనే విశేషణం భూమి మొదలైన పంచభూతాల ధర్మంకాదు, అలాంటి వాటి సంఘాతమైన దేహం యొక్క ధర్మమూ కాదు. అలాగే, చైతన్యం శ్రోతం మొదలైన ఇంద్రియాల ధర్మం కాదు లేదా అంతఃకరణం యొక్క ధర్మమూ కాదు. కనుక, చైతన్యం బ్రహ్మం యొక్క ధర్మం. ఆవిధంగా, బ్రహ్మం చైతన్యంచేత నిర్వచింపబడింది. ఆవిధంగా, విజ్ఞానం, 'ఆనందమే బ్రహ్మ' ['విజ్ఞానమానందం బ్రహ్మ' (బృ.ఉ.3.9.28.7)]; 'శుద్ధ విజ్ఞానమే అది' ['విజ్ఞానఘున ఏవ' (బృ.ఉ.2.4.12)]; 'బ్రహ్మ సత్యమూ, జ్ఞానమూ, అనంతమూ' ['సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' (తై.ఉ.2.1.1)]; 'చైతన్యమే బ్రహ్మ' ['ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ.ఉ.3.1.3)] అంటూ బ్రహ్మ స్వరూపాన్ని శృతులు నిర్ధారించాయి.

<u>సమాధానం:</u> అది సత్యమే. కాని అలా అయినప్పటికీ, మనసు, దేహము, ఇంద్రియాలు మొదలైన ఉపాధుల కారణంగా మాత్రమే బ్రహ్మము చైతన్యం వంటి శబ్దాలచేత నిర్దేశించబడుతుంది. దానికి (ఆ చేతనకు) అనుగుణంగా మాత్రమే దేహాదులకు వృద్ధి, సంకోచం, విచ్ఛేదం, నాశం మొదలైనవి కలుగుతున్నాయి. అంతే కాని, అది (చేతనత్వం అనేది) బ్రహ్మం యొక్క స్వతసిద్ధమైన తత్త్వం కాదు. కాని, నిజానికి, (దీని విషయమై) అంతిమ నిర్ధారణ ఏమంటే, అది (ఆ బ్రహ్మం) 'తెలిసినవారికి తెలియనిది, తెలియనివారికి తెలిసినది' ['అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం' (కే.ఉ.2.3)].

'యత్ అస్య' అనే పదాన్ని దాని పూర్వమున్న 'బ్రహ్మణః రూపమ్' (బ్రహ్మ స్వరూపం) పదంతోటి సంబంధమైనదిగా అన్వయించుకోవాలి. (అప్పుడు బ్రహ్మ స్వరూపం దేనిగా.... అని అర్థం). బ్రహ్మ స్వరూపాన్ని అవధులచే పరిమితమైన మానవ వ్యక్తిత్వంగా భావించడం అన్నది ఆ బ్రహ్మ స్వరూపాన్ని అతి స్వల్పంగా మాత్రమే తెలుసుకోవడం. అదే కాదు, ఆ బ్రహ్మ స్వరూపాన్ని, దైవీ గుణాలచే పరిమితులు కలిగి దేవతలలో ఒకటిగా 'దేవేషు వేత్థ' అని నీవు తెలుసుకొన్నది కూడా, ఆ బ్రహ్మ స్వరూపంలో అతి స్వల్పం మాత్రమే. ఈ విధంగా నేననుకొంటున్నా అనే వ్యక్తిగతమైన భావన అయినా, దేవతలలో ఒకటి అనే భావన

అయినా అవధులు కలదైనందుచేత, బ్రహ్మ విషయమైన స్వల్పత్వాన్ని నివారించదు. (అంటే, బ్రహ్మము వ్యక్తిగత ఆత్మ అని తెలిసినా, లేదా దేవతలలో ఒకటి అని తెలిసినా, ఆ రెండు భావనలూ బ్రహ్మమును పరిమితమైనదిగా తెలియచేస్తున్నందున, ఆ విధంగా తెలిసినది బ్రహ్మ స్వరూపంలో లేశ మాత్రమే. తెలియవలసినది మరెంతో ఉన్నదని అర్థం.) ఉద్దేశ్యమేమంటే, సర్వ విశేషణ రహితమై, రెండవదేదీ లేని ఏకత్వం, సర్వాన్నీ మించిన గొప్పది, శాశ్వతమైనట్టిది అయిన ఆ బ్రహ్మం తెలియబడే వస్తువు కాదు. ఇట్లాంటిది అయినందున, **అథను** కాబట్టి **తే** నీకు, ఇంకనూ బ్రహ్మం **మీమాగ్ంస్యామ్ ఏవ** ఖచ్చితంగా విచారించదగినదే అని **మన్యే** నేను అనుకొంటున్నా. ఆ విధంగా గురువుచే ఆదేశించబడిన శిష్యుడు, ఏకాంతంలో కూర్చొని మనసును ఏకాగ్రం చేసి, సంప్రదాయానుసారం అందిన బోధను దాని అంతిమ లక్ష్యంతో సహా విచారణచేసి, హేతుబద్ధంగా నిర్ధారణచేసుకొని, దానిని తన వ్యక్తిగత అనుభవంలోకి తెచ్చుకొని, గురువును సమీపించి, ఇలా అంటున్నాడు, "ఇపుడు, (బ్రహ్మము) **విదితమ్** తెలియబడింది అని **మన్యే** నేననుకొంటున్నాను."

నాహం మన్యే సు వేదేతి నో న వేదేతి వేద చ .

యో నస్తద్వేద తద్వేద నో న వేదేతి వేద చ .. 2.2 ..

నేను (బ్రహ్మమును) బాగా తెలుసుకొన్నానని భావించడం లేదు. నాకు (ఆ బ్రహ్మము) తెలియనిదని కాదు. నాకు (ఆ బ్రహ్మము) తెలిసినది (మరియు తెలియనిది కూడా). మాలో (నా తోటి శిష్యులలో) ఆ (నాచే చెప్పబడిన) "నాకు (ఆ బ్రహ్మము) తెలియనిదని కాదు, నాకు (ఆ బ్రహ్మము) తెలిసినది" అన్నవచనాన్ని అర్థం చేసుకొన్నవాడుకూడా బ్రహ్మమును తెలిసికొన్నవాడు.

శంకరుల భాష్యం

కథమితి, శృణు — న అహ మన్యే సు వేదేతి, నైవాహం మన్యే సు వేద బ్రహ్మేతి . నైవ తర్హి విదితం త్వయా బ్రహ్మేత్యుక్తే ఆహ — నో న వేదేతి వేద చ . వేద చేతి చ—శబ్దాత్ న వేద చ . నను విప్రతిషిద్ధం నాహ మన్యే సు వేదేతి, నో న వేదేతి, వేద చ ఇతి . యది న మన్యసే సు వేదేతి, కథం మన్యసే వేద చేతి . అథ మన్యసే వేదైవేతి, కథం న మన్యసే సువేదేతి . ఏకం వస్తు యేన జ్ఞాయతే, తేనైవ తదేవ వస్తు న సు విజ్ఞాయత ఇతి విప్రతిషిద్ధం సంశయవిపర్యయౌ వర్జయిత్వా . న చ బ్రహ్మ సంశయితత్వేన జ్ఞేయం విపరీతత్వేన వేతి నియంతుం శక్యం . సంశయవిపర్యయౌ హి

సర్వత్రానర్థకరత్వేనైవ ప్రసిద్ధౌ . ఏవమాచార్యేణ విచాల్యమానోఽపి శిష్యో న విచచాల, 'అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి' (కే. ఉ. 1 . 4) ఇత్యాచార్యోక్తాగమసంప్రదాయబలాత్ ఉపపత్త్యనుభవబలాచ్చ ; జగర్జ చ బ్రహ్మవిద్యాయాం దృఢనిశ్చయతాం దర్శయన్నాత్మనః . కథమిత్యుచ్యతే — యః యః కశ్చిత్ నః అస్మాకం సబ్రహ్మచారిణాం మధ్యే తత్ మదుక్తం వచనం తత్త్వతో వేద, సః తత్ బ్రహ్మ వేద . కిం పునస్తద్వచనమిత్యత ఆహ — నో న వేదేతి వేద చ ఇతి . యదేవ 'అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి' (కే. ఉ. 1 . 4) ఇత్యుక్తం , తదేవ వస్తు అనుమానానుభవాభ్యాం సంయోజ్య నిశ్చితం వాక్యాంతరేణ నో న వేదేతి వేద చ ఇత్యవోచత్ ఆచార్యబుద్ధిసంవాదార్థం మందబుద్ధిగ్రహణవ్యపోహార్థం చ . తథా చ గర్జితముపపన్నం భవతి 'యో నస్తద్వేద తద్వేద' ఇతి ..

శిష్యాచార్యసంవాదాత్ప్రతినివృత్య స్వేన రూపేణ శ్రుతిః సమస్తసంవాదనిర్వృత్తమర్థమేవ బోధయతి — యస్యామతమిత్యాదినా .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

గురువు,"ఎలా (బ్రహ్మము నీకు తెలియబడింది)?" అని ప్రశ్నించగా, శిష్యుడు, "వినండి ...." అంటూ సమాధానం చెప్తున్నాడు.

న అహమ్ మన్యే సువేద ఇతి నేను (బ్రహ్మమును) బాగా తెలుసుకొన్నానని భావించడం లేదు. గురువుచే, 'అయితే,

బ్రహ్మము నీచే ఖచ్చితంగా తెలియబడలేదు' అని అన్న మీదట, శిష్యుడు జవాబిస్తున్నాడు, **నో న వేద ఇతి, వేద చ** నాకు అది (ఆ బ్రహ్మము) తెలియనిదని కాదు మరియు నాకు (ఆ బ్రహ్మము) తెలిసినది కూడా. 'వేద చ' అన్న పదబంధంలో 'చ' పదాన్ని ఉపయోగించడం వల్ల, 'న వేద చ' అంటే 'మరియు నాకు తెలియదుకూడా' అని అర్థం చేసుకోవాలి.

గురువు: 'నేను బ్రహ్మమును బాగా తెలుసుకొన్నానని భావించడంలేదు' మరియు 'నాకు అది (ఆ బ్రహ్మము) తెలియనిదని కాదు. నాకు తెలిసినది మరియు తెలియనిది కూడా' అన్న రెండు ప్రకటనలు విరుద్ధంగా లేవూ! నీవు 'నేను బాగా తెలుసుకొన్నాను' అని భావించనప్పుడు, 'నాకు తెలిసినది కూడా' అని ఎలా భావిస్తావు? మరింకా, 'నాకు తెలిసినది' అని భావించినట్లైతే, 'నాకు బాగుగా తెలిసినది' అని ఎందుకు భావించలేదు. సంశయాత్మకతనూ, సత్యదూరతనూ పక్కనుంచితే, ఒకడు ఒక వస్తువును తెలుసుకొన్నాడు అన్న విషయం, అదే వస్తువును అతడు బాగా తెలుసుకోలేదు అనడం విరుద్ధమే. అదేకాక, బ్రహ్మాన్ని సంశయాత్మకం, విపరీతం (సత్యం కానిది) అయిన విషయజ్ఞానమని నియంత్రించడం కుదరదు. ఎందుకంటే, సంశయాత్మకమైన,

విపరీతమైన విషయజ్ఞానం, సర్వత్రా హాని కారకం అన్నది (లోకంలో) ప్రసిద్ధం.

ఆ విధంగా గురువుచే కుదుపు చేయబడిన శిష్యుడు స్థిరంగా ఉన్నాడు. (అతను ఏ విధమైన తడబాటుకు, విచలతకు లోను కాలేదు.) అంతే కాక, 'అది (బ్రహ్మము) నిజానికి తెలిసినదానికి భిన్నము, మరలా తెలియని దాని కన్నా మించినది' ['అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి' (కే.ఉ.1.4)] అన్న సంప్రదాయ గురూపదేశాన్ని విచారణద్వారా స్థిరం చేసుకొని, వ్యక్తిగతంగా అనుభవంలోకి తెచ్చుకొని తద్వారా పొందిన బలంతో బ్రహ్మాన్ని గురించిన దృఢమైన జ్ఞానాన్ని ప్రదర్శిస్తూ ధైర్యంగా ప్రకటిస్తున్నాడు. ఎలా (ప్రకటిస్తున్నాడు)? అదే చెప్పబడుతున్నది. **నః** మాలో, నా తోటి శిష్యులలో **యః** ఒకానొకడు **తత్** ఆ, ఆ (నాచే) చెప్పబడిన వచనాన్ని **వేద** తెలుసుకొన్నవాడు **తత్** దానిని, ఆ బ్రహ్మమును **వేద** తెలిసినవాడు. గురువు, 'మరి నీ నిశ్చయమేమిటి?' అని అడుగగా, శిష్యుడు ఇలా చెప్తున్నాడు, 'నో న వేద ఇతి వేద చ'– అది నాకు తెలిసినది కాదు మరియు తెలిసినది కూడా. గురువు నుండి పొందిన ఉపదేశంతో ఏకీభవించేటట్లుగానూ, మందబుద్ధుల అవగాహనకు భిన్నంగానూ, శిష్యుడు 'అది (బ్రహ్మము) నిజానికి తెలిసినదానికి భిన్నము, మరలా తెలియని దాని కన్నా మించినది' అని (గురువు

ఉపదేశించిన) నిశ్చితమైన విషయాన్నే మరొక విధంగా, 'నాకు తెలియదని కాదు, నాకు తెలుసు మరియు నాకు తెలియదు కూడా' అని చెప్పాడు. అలా చెప్పడంలో తనకు కలిగిన అవగాహననీ అనుభవాన్నీ తోడు చేసుకొన్నాడు. ఆవిధంగా, 'మాతోటి శిష్యులలో నొకడు (నేను చెప్పిన) ఆ వచనాన్ని అర్థం చేసుకొన్నవాడు, బ్రహ్మమును తెలుసుకొన్నవాడు' అన్న ఆశ్చర్యకరమైన వాక్యం సరియైనదే.

గురువు మరియు శిష్యుల మధ్య సంవాదాన్ని పక్కన పెట్టి, ఈ మొత్తం సంవాదం వల్ల అంతిమంగా నిర్ధారించే విషయాన్ని 'యస్యామతమ్ ......' తో మొదలయ్యే మంత్రాలలో ఉపనిషత్ స్వయంగా బోధిస్తోంది. (యస్యామతమ్... తో మొదలయ్యే శ్లోకాలు గురు శిష్య సంవాదంలో భాగం కాదు. వీటిని ఉపనిషత్ యొక్క స్వంత వాక్యాలుగా గమనించాలి. ఇవి గురుశిష్య సంవాదం యావత్తుయొక్క సారాన్ని, అంతిమంగా నిర్ధారింపబడిన విషయాన్ని బోధిస్తున్నాయి).

యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః .
అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతామ్ .. 2.3 ..

ఎవనికైతే (ఆ బ్రహ్మము) తెలియనిదో వానికి తెలిసినది. ఎవనికి తెలిసినదో అది వానికి తెలియనిది. తెలిసినవారికి తెలియనిది. తెలియని వారికి తెలిసినది.

శంకరుల భాష్యం

యస్య బ్రహ్మవిదః అమతం అవిజ్ఞాతం అవిదితం బ్రహ్మేతి మతం అభిప్రాయః నిశ్చయః, తస్య మతం జ్ఞాతం సమ్యగ్బ్రహ్మేత్యభిప్రాయః . యస్య పునః మతం జ్ఞాతం విదితం మయా బ్రహ్మేతి నిశ్చయః, న వేదైవ సః న బ్రహ్మ విజానాతి సః . విద్వదవిదుషోర్యథోక్తౌ పక్షావవధారయతి — అవిజ్ఞాతం విజానతామితి, అవిజ్ఞాతం అమతం అవిదితమేవ బ్రహ్మ విజానతాం సమ్యగ్విదితవతామిత్యేతత్ . విజ్ఞాతం విదితం బ్రహ్మ అవిజానతాం అసమ్యగ్దర్శినాం , ఇంద్రియమనోబుద్ధిష్వేవాత్మదర్శినామిత్యర్థః ; న త్వత్యంతమేవావ్యుత్పన్నబుద్ధీనాం . న హి తేషాం విజ్ఞాతమస్మాభిర్బ్రహ్మేతి మతిర్భవతి . ఇంద్రియమనోబుద్ధ్యుపాధిష్వాత్మదర్శినాం తు బ్రహ్మోపాధివివేకానుపలంభాత్ , బుద్ధ్యాద్యుపాధేశ్చ విజ్ఞాతత్వాత్ విదితం బ్రహ్మేత్యుపపద్యతే భ్రాంతిరిత్యతః అసమ్యగ్దర్శనం పూర్వపక్షత్వేనోపన్యస్యతే — విజ్ఞాతమవిజానతామితి . అథవా హేత్వర్థ ఉత్తరార్ధోఽవిజ్ఞాతమిత్యాదిః ..

'అవిజ్ఞాతం విజానతాం' (కే. ఉ. 2 . 3) ఇత్యవధృతం . యది బ్రహ్మాత్యంతమేవావిజ్ఞాతం , లౌకికానాం బ్రహ్మవిదాం చావిశేషః ప్రాప్తః .

'అవిజ్ఞాతం విజానతాం' (కే. ఉ. 2 . 3) ఇతి చ పరస్పరవిరుద్ధం . కథం తు తద్బ్రహ్మ సమ్యగ్విదితం భవతీత్యేవమర్థమాహ —

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యస్య ఏ బ్రహ్మవేత్తలకైతే **అమతమ్** తెలియనిదో, వారి ఉద్దేశ్యంలో నిశ్చయంగా బ్రహ్మము తెలియనిదో, **తస్య** వారికి **మతమ్** తెలిసినది, ఆ బ్రహ్మము బాగా తెలిసినది. ఇదీ అభిప్రాయము. **యస్య** ఎవనికైతే **మతమ్** తెలిసినదని, బ్రహ్మము నాకు తెలిసినదని నిశ్చయించాడో **సః** అతడు **న వేద** నిజానికి తెలియలేదు, అతడు బ్రహ్మమును తెలుసుకొనలేదు. ఇచట చూపబడిన జ్ఞాని మరియు అజ్ఞాని యొక్క భావనలసే, 'అవిజ్ఞాతమ్ విజానతామ్ ....' అన్న రెండవ భాగంలో (శ్లోకం యొక్క 2వ పాదంలో) మరింత దృఢంగా వివరించడం జరిగింది. **అవిజ్ఞాతమ్** తెలియబడనిదిగా బ్రహ్మము నిజానికి **విజానతామ్** ఎవరికైతే తెలుసునో – అంటే, ఎవరైతే పూర్ణంగా బ్రహ్మమును తెలుసుకొన్నారో (వారి దృష్టిలో అది 'తెలియబడనిది'). బ్రహ్మము **విజ్ఞాతమ్** తెలియబడినదిగా **అవిజానతామ్** ఎవరికైతే తెలియదో, ఎవరైతే పూర్తిగా బ్రహ్మమును తెలిసికొనలేదో – అంటే, ఇంద్రియాలు, మనసు, బుద్ధిని ఆత్మగా ఎవరు భావిస్తారో వారు (అట్టి వారి దృష్టిలో అది 'తెలిసినది').

అంతేకాని, అత్యంత అల్పబుద్ధుల విషయంలో అలాకాదు (వీరిని ఆత్మ విచారణ విషయంలో పరిగణనకు తీసుకోరు). ఎందుకంటే, 'బ్రహ్మము మాకు తెలుసు' అనే భావనే ఈ మందమతులకు ఉండదు. బ్రహ్మమునకు ఇతర పరిమిత తత్త్వములకు వ్యత్యాసం లేదనుకోవడం చేత, ఇంద్రియాలు, మనసు, బుద్ధియే ఆత్మ అనే భావన గలిగిన వారికి మాత్రమే 'బ్రహ్మము మాకు తెలుసు' అనే పొరపాటు ఆలోచన కలిగే అవకాశం ఉంది. కాబట్టి, 'విజ్ఞాతమవిజానతామ్' అన్న శ్లోక పాఠంలో అసంపూర్ణ జ్ఞానము నిరసించబడింది. లేదా, రెండవ భాగంలోని 'అవిజ్ఞాతమ్ ...' మొదలుగా గల వాక్యాన్ని (మొదటి భాగానికి) హేతువుగా తీసుకోవచ్చు. (సాధారణ అనుభవంలో, ముత్యపుచిప్ప అసలు స్వరూపం గురించి బాగా తెలిసిన వారు, దానిపై అధ్యాస చేయబడిన వెండిని గ్రహించరు. మరోమాటలో చెప్పాలంటే ముత్యపు చిప్పపై ఆరోపించబడిన వెండి గురించిన జ్ఞానం వారికుండదు. కాని, వెండి ముత్యపుచిప్పమీద ఆరోపించబడినది, అది వాస్తవంగా వెండి కాదు అని గ్రహించలేని అజ్ఞానికి, ఆ వెండి తెలుస్తోంది. అదేవిధంగా, తెలియబడటం అనేది ఒక విషయంగా బ్రహ్మము మీద అధ్యాసచేయబడినపుడు, జ్ఞానులకు ఆ అధ్యాసతో (ఆరోపింపబడిన

తెలియబడుట అనే విషయంతో) కూడిన బ్రహ్మము తెలియదు. – ఆనందగిరి టీక)

బ్రహ్మము జ్ఞానులకు (వారి దృష్టిలో) తెలియబడనిది, అజ్ఞానులకు (నిజానికి తెలియనప్పటికీ వారి దృష్టిలో) తెలిసినట్టిది. బ్రహ్మము జ్ఞానులకు పూర్తిగా తెలియని పక్షంలో, వారికినీ సామాన్య జనులకూ వ్యత్యాసమే ఉండదు. అదేకాక, 'తెలిసిన వారికి అది తెలియదు' అన్నది కూడా పరస్పర వైరుధ్యం కల వాక్యమే. అలాంటప్పుడు 'బ్రహ్మమును సమగ్రంగా తెలుసుకోవడమెలా?' అన్న విషయాన్ని ఉపనిషత్ వివరిస్తోంది.

ప్రతిబోధవిదితం మతమమృతత్వం హి విన్దతే .
ఆత్మనా విన్దతే వీర్యం విద్యయా విన్దతేఽమృతం .. 2.4 ..

ప్రతి చేతనావస్థ 'అది'గా (ఆ బ్రహ్మముగా) తెలియబడితే, అదే అమృతత్త్వము. అలా 'అది' (ఆ బ్రహ్మము) తెలియబడుతుంది. ఆత్మ తెలిసినందున బలం లభిస్తుంది, జ్ఞానం వలన అమృతత్త్వం లభిస్తుంది.

శంకరుల భాష్యం

ప్రతిబోధవిదితం బోధం బోధం ప్రతి విదితం . బోధశబ్దేన బౌద్ధాః ప్రత్యయా ఉచ్యంతే . సర్వే ప్రత్యయా విషయీభవంతి యస్య, స ఆత్మా సర్వబోధాన్ప్రతిబుధ్యతే సర్వప్రత్యయదర్శీ చిచ్ఛక్తిస్వరూపమాత్రః ప్రత్యయైరేవ ప్రత్యయేష్వవిశిష్టతయా లక్ష్యతే ; నాన్యద్ద్వారమంతరాత్మనో విజ్ఞానాయ . అతః ప్రత్యయప్రత్యగాత్మతయా విదితం బ్రహ్మ యదా, తదా తత్ మతం తత్సమ్యగ్దర్శనమిత్యర్థః సర్వప్రత్యయదర్శిత్వే చోపజననాపాయవర్జితదృక్స్వరూపతా నిత్యత్వం విశుద్ధస్వరూపత్వమాత్మత్వం నిర్విశేషతైకత్వం చ సర్వభూతేషు సిద్ధం భవేత్ , లక్షణభేదాభావాద్వ్యోమ్న ఇవ ఘటగిరిగుహాదిషు . విదితావిదితాభ్యామన్యద్బ్రహ్మేత్యాగమవాక్యార్థ ఏవం పరిశుద్ధ ఏవోపసంహృతో భవతి . 'దృష్టేర్ద్రష్టా శ్రుతేః శ్రోతా మతేర్మంతా విజ్ఞాతేర్విజ్ఞాతా' (బృ. ఉ. 3 . 4 . 2) ఇతి హి శ్రుత్యంతరం . యదా పునర్బోధక్రియాకర్తేతి బోధక్రియాలక్షణేన తత్కర్తారం విజానాతీతి బోధలక్షణేన విదితం ప్రతిబోధవిదితమితి వ్యాఖ్యాయతే, యథా యో వృక్షశాఖాశ్చాలయతి స వాయురితి తద్వత్ ; తదా బోధక్రియాశక్తిమానాత్మా ద్రవ్యం , న బోధస్వరూప ఏవ . బోధస్తు జాయతే వినశ్యతి చ . యదా బోధో జాయతే, తదా బోధక్రియయా సవిశేషః . యదా బోధో నశ్యతి, తదా నష్టబోధో ద్రవ్యమాత్రం నిర్విశేషః . తత్రైవం సతి విక్రియాత్మకః సావయవోఽనిత్యోఽశుద్ధ ఇత్యాదయో దోషా న పరిహర్తుం శక్యంతే . యదపి కాణాదానాం ఆత్మమనఃసంయోగజో బోధ ఆత్మని సమవైతి ; అత ఆత్మని బోద్ధృత్వం , న

తు విక్రియాత్మక ఆత్మా ; ద్రవ్యమాత్రస్తు భవతి ఘట ఇవ రాగసమవాయీ . అస్మిన్పక్షేఽప్యచేతనం ద్రవ్యమాత్రం బ్రహ్మేతి ‘విజ్ఞానమానందం బ్రహ్మ’ (బృ. ఉ. 3 . 9 . 27) ‘ప్రజ్ఞానం బ్రహ్మ’ ఇత్యాద్యాః శ్రుతయో బాధితాః స్యుః . ఆత్మనో నిరవయవత్వేన ప్రదేశాభావాత్ నిత్యసంయుక్తత్వాచ్చ మనసః స్మృత్యుత్పత్తినియమానుపపత్తిరపరిహార్యా స్యాత్ . సంసర్గధర్మిత్వం చాత్మనః శ్రుతిస్మృతిన్యాయవిరుద్ధం కల్పితం స్యాత్ . ‘అసంగో న హి సజ్జతే’ (బృ. ఉ. 3 . 9 . 26), (బృ. ఉ. 4 . 5 . 15) ‘అసక్తం సర్వభృత్’ (భ. గీ. 13 . 14) ఇతి హి శ్రుతిస్మృతీ . న్యాయశ్చ — గుణవద్గుణవతా సంసృజ్యతే, నాతుల్యజాతీయం . అతః నిర్గుణం నిర్విశేషం సర్వవిలక్షణం కేనచిదప్యతుల్యజాతీయేన సంసృజ్యత ఇత్యేతత్ న్యాయవిరుద్ధం భవేత్ . తస్మాత్ నిత్యాలుప్తజ్ఞానస్వరూపజ్యోతిరాత్మా బ్రహ్మేత్యయమర్థః సర్వబోధబోద్ధృత్వే ఆత్మనః సిధ్యతి, నాన్యథా . తస్మాత్ ‘ప్రతిబోధవిదితం మతం’ ఇతి యథావ్యాఖ్యాత ఏవార్థోఽస్మాభిః . యత్పునః స్వసంవేద్యతా ప్రతిబోధవిదిత్యస్య వాక్యస్యార్థో వర్ణ్యతే, తత్ర భవతి సోపాధికత్వే ఆత్మనో బుద్ధ్యుపాధిస్వరూపత్వేన భేదం పరికల్ప్యాత్మనాత్మానం వేత్తీతి సంవ్యవహారః — ‘ఆత్మన్యేవాత్మానం పశ్యతి’ (బృ. ఉ. 4 . 4 . 23) ‘స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ’ (భ. గీ. 10 . 15) ఇతి . న తు నిరుపాధికస్యాత్మన ఏకత్వే స్వసంవేద్యతా పరసంవేద్యతా వా సంభవతి . సంవేదనస్వరూపత్వాత్సంవేదనాంతరాపేక్షా చ న సంభవతి, యథా ప్రకాశస్య ప్రకాశాంతరాపేక్షాయా న సంభవః తద్వత్ . బౌద్ధపక్షే స్వసంవేద్యతాయాం తు క్షణభంగురత్వం నిరాత్మకత్వం చ విజ్ఞానస్య స్యాత్ ;

‘న హి విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాత్’ (బృ. ఉ. 4 . 3 . 30) ‘నిత్యం విభుం సర్వగతం’ (ము. ఉ. 1 . 1 . 6) ‘స వా ఏష మహానజ ఆత్మాజరోఽమరోఽమృతోఽభయః’ (బృ. ఉ. 4 . 4 . 25) ఇత్యాద్యాః శ్రుతయో బాధ్యేరన్ . యత్పునః ప్రతిబోధశబ్దేన నిర్నిమిత్తో బోధః ప్రతిబోధః యథా సుప్తస్య ఇత్యర్థం పరికల్పయంతి, సకృద్విజ్ఞానం ప్రతిబోధ ఇత్యపరే ; నిర్నిమిత్తః సనిమిత్తః సకృద్వాసకృద్వా ప్రతిబోధ ఏవ హి సః . అమృతత్వం అమరణభావం స్వాత్మన్యవస్థానం మోక్షం హి యస్మాత్ విందతే లభతే యథోక్తాత్ప్రతిబోధాత్ప్రతిబోధవిదితాత్మకాత్ , తస్మాత్ప్రతిబోధవిదితమేవ మతమిత్యభిప్రాయః . బోధస్య హి ప్రత్యగాత్మవిషయత్వం చ మతమమృతత్వే హేతుః . న హ్యాత్మనోఽనాత్మత్వమమృతత్వం భవతి . ఆత్మత్వాదాత్మనోఽమృతత్వం నిర్నిమిత్తమేవ . ఏవం మర్త్యత్వమాత్మనో యదవిద్యయా అనాత్మత్వప్రతిపత్తిః . కథం పునర్యథోక్తయాత్మవిద్యయామృతత్వం విందత ఇత్యత ఆహ — ఆత్మనా స్వేన రూపేణ విందతే లభతే వీర్యం బలం సామర్థ్యం . ధనసహాయమంత్రౌషధితపోయోగకృతం వీర్యం మృత్యుం న శక్నోత్యభిభవితుం , అనిత్యవస్తుకృతత్వాత్ ; ఆత్మవిద్యాకృతం తు వీర్యమాత్మనైవ విందతే, నాన్యేనేత్యతోఽనన్యసాధనత్వాదాత్మవిద్యావీర్యస్య తదేవ వీర్యం మృత్యుం శక్నోత్యభిభవితుం . యత ఏవమాత్మవిద్యాకృతం వీర్యమాత్మనైవ విందతే, అతః విద్యయా ఆత్మవిషయయా విందతేఽమృతం అమృతత్వం . ‘నాయమాత్మా బలహీనేన లభ్యః’ (ము. ఉ. 3 . 2 . 4)ఇత్యాథర్వణే . అతః సమర్థో హేతుః అమృతత్వం హి విందత ఇతి ..

కష్టా ఖలు సురనరతిర్యక్ప్రేతాదిషు సంసారదుఃఖబహులేషు ప్రాణినికాయేషు జన్మజరామరణ రోగాది సంప్రాప్తిరజ్ఞానాత్ .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ప్రతిబోధ విదితమ్ ప్రతి ఒక్క చేతనావస్థా అదిగా (ఆ బ్రహ్మముగా) తెలియుట. 'బోధ' పదానికి బుద్ధి ద్వారా కలిగే జ్ఞాన భావన అని అర్థం. అన్ని భావనలను తన విషయాలుగా ఆవరించే ఆత్మ, ఆ భావనలన్నింటి సంబంధంగా తెలియబడుతుంది. (బుద్ధిలో జనించే) సర్వభావనలకు సాక్షియై, సహజమైన చైతన్యశక్తి తప్ప మరేమీ కాని ఆత్మ, ఆ భావనల మధ్య వాటన్నింటినీ ఆవరిస్తూ, భావనలచే మాత్రమే సూచింపబడుతుంది. దానిని (ఆ ఆత్మను) తెలుసుకోవడానికి వేరొక మార్గము లేదు. కాబట్టి, ఆ భావనాచేతనలకు లేదా ప్రత్యయాలకు అంతరంగా (సాక్షి మాత్రంగా) ఉన్న అంతరాత్మను బ్రహ్మముగా తెలుసుకొంటే అప్పుడు అది 'మతమ్'– తెలియబడింది. అనగా, అది సమగ్రంగా తెలుసుకోబడింది. బ్రహ్మమును అన్ని భావనల యొక్క సాక్షిగా అంగీకరిస్తేనే, వృద్ధి క్షీణతలు లేని, శాశ్వతమైన, శుద్ధ తత్త్వమై, అంతరాత్మయై, అపరిమితమై, ఆకాశం వలె (కుండ, గుహ వంటి ఉపాధుల కారణంగా వివిధంగా కనపడుతున్నప్పటికీ, తన ధర్మాలలో

ఎటువంటి వ్యత్యాసం లేని ఆకాశం వలె) సర్వత్రానిండియున్న సాక్షిత్వమే దాని (ఆ బ్రహ్మము యొక్క) సహజత్వం అని నిర్ధారింపగలం. బ్రహ్మ తెలిసినదానికి భిన్నం, తెలియనిదానికన్న మించినది అన్న శృతి వాక్యార్థాన్ని (శ్లోకం 1.4 లో చెప్పినదానిని) ఈ విధంగా ఇక్కడ అంతిమంగా నిర్ధారణ చేయడం జరిగింది. ఇదే విషయం 'దృష్టికి సాక్షి, శ్రోత్రమునకు శ్రోత, భావనకే భావన, విజ్ఞానానికే విజ్ఞాని' ['దృష్టేద్రష్టా శ్రుతేః శ్రోతా మతేర్మంతా విజ్ఞాతేర్విజ్ఞాతా' (బృ.ఉ.3.4.2)] అంటూ బృహదారణ్యకోపనిషత్ నందు కూడా ప్రస్తావించబడింది.

ప్రతిబోధవిదితం పదానికి ఆత్మ అనేది తెలుసుకొనుట అనే క్రియకు కర్తవంటిది (అని ఈ విధంగా విచారణ చేసి చూస్తే). వృక్ష శాఖల కదిలికలవల్ల గాలి ఉన్నది అని తెలిసికొన్న రీతిలో అది 'తెలిసికొనుట' అనే క్రియకు కర్త' అనే అర్థం తీసుకొంటే, అపుడు ఆత్మ అనేది 'తెలిసికొనుట' అనే శక్తి కలిగిన పదార్థమే గాని, అది తెలివిడి కాదు. ఈ తెలివిడి జనిస్తుంది, అంతమౌతుంది. తెలివిడి కలగంగానే, ఆ తెలివిడి వల్ల ఆత్మలో మార్పు కలుగుతుంది. తెలివిడి అంతరించగానే, ఆత్మకు కలిగిన తెలివిడి నశించి మార్పుచెందని పదార్థంగా మారుతుంది. అటువంటి సందర్భంలో, ఆత్మ మార్పుచెందేది, అనేకంగా విభాగం చేయబడేది,

అశాశ్వతమైనది, అశుద్ధమైనది వంటి అభ్యంతరాలను తోసిపుచ్చలేం. (అంటే, ఆత్మ శాశ్వతమైనది, శుద్ధమైనది వంటి శృతివాక్యాలకు విరుద్ధమైన భావన ఏర్పడుతుంది కాబట్టి, ఈ విధమైన అర్థాన్ని – అంటే ఆత్మ కర్తగా తెలుసుకొంటోంది అన్న అర్థాన్ని – గ్రహించలేం). కణాదుని సిద్ధాంతం ప్రకారం 'ఆత్మ మరియు అందులో ఇమిడి ఉండే మనసు యొక్క కలయిక వల్ల జ్ఞానం కలుగుతుంది కనుక ఆత్మకు తెలియుట అనేది ఆపాదించబడింది. కాని, అది (ఆత్మ) మార్పుచెందేది కాదు. అది, రంగుతో ఇమిడి ఉన్న కుండలాగా, కేవలం ఒక పదార్థం మాత్రమే' అని. ఈ సిద్ధాంతం ప్రకారం కూడా, బ్రహ్మము చైతన్యము లేని ఒక పదార్థం మాత్రమే. 'విశిష్టమైన జ్ఞానము, ఆనందమే బ్రహ్మ' ['విజ్ఞానమానందం బ్రహ్మ' (బృ.ఉ.3.9.28.7)], 'ప్రకృష్టమైన జ్ఞానమే బ్రహ్మ' ['ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ.ఉ.3.1.2)] అని శ్రుతులలో చెప్పబడిన దానికి ఇది భిన్నమైన సిద్ధాంతం. ఆత్మ అవిచ్ఛిన్నమైనందున, దానిలో ఒక ప్రదేశమనే భావనే లేదు. మనసు దానితో (ఆత్మతో) నిత్యమూ కలిసియున్నదని భావించడంచేత, జ్ఞప్తికి మూలాన్ని గురించిన ఎలాంటి నియమాన్నైనా సమ్మతించడం అనే హేతుబద్ధంకాని (అంగీకారయోగ్యం కాని) విషయాన్ని అధిగమించలేం (త్రోసిపుచ్చలేం). (మనసుకు ఒక విషయం గుర్తుకు రావడం నిత్యమూ కలిగేది కాదు. కొన్ని కొన్ని

సందర్భాలలో ఎంత ప్రయత్నించినా జరిగిన విషయం గుర్తుకే రాదు. అలాగే నిత్యమైన ఆత్మ అనిత్యమైన మనసుతో నిత్యమూ కలిసే ఉంటుంది అనడం కూడా తప్పే). అంతేకాక, ఆత్మకు ఇతరాలతో కలవడం అనే గుణం ఉన్నదని, శ్రుతులకు స్మృతులకు విరుద్ధమైన, ఊహ చేయాల్సివస్తుంది. అవేమంటే, 'సంగరహితమైనది, ఏనాడూ కలయిక లేనిది' ['అసంగో న హి సజ్జతే' (బృ.ఉ.3.9.26), (బృ.ఉ.4.5.15)]; 'కలయిక లేనిది, అన్నిటినీ భరించేది' ['అసక్తం సర్వభృత్' (భ.గీ.13.14)]. మరింకా, తర్కశాస్త్రమేమంటుందంటే, గుణాలు కలిగిన ఏదైనా పదార్థం, సజాతీయమైన, గుణాలు కలిగిన మరొక పదార్థంతో కలిసిపోతుంది. కాబట్టి, గుణరహితం, అవిచ్ఛిన్నం మరియు ఇతరాలన్నింటికీ భిన్నమైన ఆత్మకు, విజాతీయమైన ఇతరాలతో కలయిక ఏర్పడుతుందని నిర్ణయించడం సహేతుకం కాదు. ఆత్మ అన్ని జ్ఞానభావనలకు సాక్షి అయితే తప్ప, మరేవిధంగాగానూ, నిత్యము అవ్యయమైన జ్ఞానంగా భాసించే ఆత్మయే బ్రహ్మ అన్న విషయం నిర్ధారించలేము. కాబట్టి, 'ప్రతిబోధ-విదితమ్' అన్న పదానికి మేము చెప్పిన అర్థమే వర్తిస్తుంది.

ఆత్మ పరిమిత ఉపాధి అయిన బుద్ధితో తాదాత్మ్యం చెందినట్లు కల్పించబడిన బేధం వల్ల ఆత్మ తనను తాను తెలిసికొన్నదని అనిపించే సందర్భంలో మాత్రం, 'ప్రతిబోధ-విదితం'

నకు 'ఆత్మ తనను తాను తెలిసికొంటుంది' అన్న వివరణ, ఈ క్రింది శ్రుతి స్మృతి వాక్యాలలో చెప్పబడినట్లు, సరిపడే అవకాశం ఉంది. 'ఆత్మ ఆత్మను దర్శిస్తుంది' ['ఆత్మన్యేవాత్మానం పశ్యతి' (బృ.ఉ.4.4.23)]; 'ఓ పురుషోత్తమా, ఆత్మచేత ఆత్మను నీవు స్వయంగాతెలుసుకొన్నావు' ['స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ' (భ.గీ.10.15)]. కాని అవధులు లేని ఆత్మ ఏకం అయిన సందర్భంలో తనను తాను తెలిసికొనుట కాని, వేరొకటి దానిచే తెలిసికొనబడుట కాని ఉండదు. ఇంకనూ, జ్యోతి మరొక జ్యోతిపై ఆధారపడనట్లే, సహజమైన చేతనే అది అయినందున, వేరొక చేతనపై ఆధారపడటమనేదే ఉండదు.

బౌద్ధుల సిద్ధాంతం ప్రకారం విచారిస్తే, 'తనను తాను తెలిసికోవడం' అనే విజ్ఞానం క్షణికం, ఇక ఆత్మ అనేదే ఉండదు. ఇది 'అది అమృతమైనందున జ్ఞానికి కలిగిన జ్ఞానము నశించదు' ['న హి విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాత్' (బృ.ఉ.4.3.30)]; 'శాశ్వతుడు, అనేక రూపాలు కలిగిన వాడు, సర్వత్రానిండియున్నవాడు' ['నిత్యం విభుం సర్వగతం' (ము.ఉ.1.1.6)]; 'ఆ పుట్టుక లేని అన్నిటికన్నా మిన్నయైన ఆత్మ, జరా మరణాలు లేని అమృతత్త్వం, అభయత్వం' ['స వా ఏష

మహానజ ఆత్మాజరోఽమరోఽమృతోఽభయః' (బృ.ఉ.4.4.25)] (ఆత్మ ఉనికిని నిర్ధారించే) అనే శ్రుతి వాక్యాలకు ఇది విరుద్ధం.

కొందరు, ప్రతిబోధ పదానికి, నిద్రించేవాని విషయంలో లాగా, అకారణ జ్ఞానంగా ఊహించారు. మరికొందరు, ప్రతిబోధ అనగా ఒక్కసారిగా కలిగే సకృద్విజ్ఞానంగా (మెరుపులా తళుక్కుమనే జ్ఞానంగా) ఊహించారు. (మేమేంటామంటే), అకారణంగానీ, సకారణంగానీ, ఒక్కసారిగా కలగనీ, పలుమార్లు కలగనీ, అది 'ప్రతిబోధ'యే అనగా విజ్ఞానమే. (మీరెలా ఊహించినా సరే ప్రతిబోధ అంటే విజ్ఞానమే.)

హి అందువలన, పైన చెప్పిన ప్రతిబోధ (తెలివిడి, విజ్ఞానము) వలన **అమృతత్వమ్** మృతిలేకుండుట, తన ఆత్మగా తాను ఉండుట, ముక్తి **విందతే** లభిస్తుంది. అంటే, ప్రతి జ్ఞానభావనకు సాక్షిత్వంగా కనిపించే ఆత్మజ్ఞానమే 'ప్రతిబోధ'కు అర్థం. కాబట్టి, ఎప్పుడు ఆత్మ ప్రతిజ్ఞానభావనకు సాక్షిగా ఉంటున్నట్లు తెలుస్తుందో, అప్పుడు ఆత్మ నిజంగా తెలియబడినట్లు. అదేకాక, తనలో నిండియున్న ఆత్మ చైతన్యం మాత్రమే అమృతత్త్వానికి కారణం. అమృతత్త్వం నిజానికి ఆత్మలో జరిగే, అనాత్మను ఆత్మగా మార్పుచేసే, ఒక ప్రక్రియ కాదు. అమృతత్త్వం ఆత్మ యొక్క

సహజత్వం, దానికొక కారణమేమీ లేదు. మరి ఆవిధంగా, ఆత్మలో అనాత్మ విషయమైన మృతత్వాన్ని చూడటానికి అజ్ఞానమే కారణం.

మరైతే, పైన చెప్పిన ఆత్మజ్ఞానం వల్ల అమృతత్త్వం ఎలా లభిస్తుంది? దీనికి సమాధానం ఇలా చెప్పబడింది. **ఆత్మాన** తన ఆత్మ ద్వారా **వీర్యమ్** బలం, సామర్థ్యం **విందతే** లభిస్తుంది. భాగ్యముచేగాని, స్నేహితుల సహాయంతో గాని, ఔషధం వల్లగాని, కఠిన నియమాల వల్లగాని లేదా యోగాభ్యాసం వల్లగాని కలిగిన బలం లేదా శక్తిచే మృత్యువును జయించడం కుదరదు. ఎందువల్లనంటే, ఆ బలం అశాశ్వతమైన విషయాల ద్వారా పొందినది. కాని, ఆత్మజ్ఞాన ఫలితంగా కలిగిన బలం, ఆత్మ ద్వారా పొందబడుతుంది, మరే ఇతరముల ద్వారా కాదు. ఆ విధంగా, ఆత్మజ్ఞాన ఫలంగా పొందిన బలం, ఇతర సాధనాలపై ఆధారపడనందున, అది ఒక్కటే మరణాన్ని జయిస్తుంది. ఆత్మజ్ఞానం ద్వారా కలిగిన బలం ఆత్మనుండే లభించినందున, **విద్యయా** ఆత్మగురించిన జ్ఞానం ద్వారా **అమృతమ్** అమృతత్త్వము (మరణం లేని స్థితి) **విందతే** లభిస్తుంది. 'బలహీనులకు ఆత్మ లభించదు' ['నాయమాత్మా బలహీనేన లభ్యః' (ము.ఉ.3.2.4)] అని అథర్వణోపనిషత్ చెబుతోంది. కాబట్టి, 'సమర్థత వలన అమృతత్త్వం లభిస్తుంది' అనడం సరియైనదే.

ఒక దేహంనుండి మరో దేహానికి ప్రయాణించే దేవతలు, నరులు, జంతువులు, ప్రేతములందు జన్మించుట, వృద్ధాప్యం, మరణం, రోగం వంటివి అజ్ఞానమూలకంగా ప్రాప్తించి ఎంతో సంసార దుఃఖాన్ని కలిగిస్తున్నాయి. కాబట్టి, ...

ఇహ చేదవేదీదథ సత్యమస్తి
న చేదిహావేదీన్మహతీ వినష్టిః .
భూతేషు భూతేషు విచిత్య ధీరాః
ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవన్తి **.. 2.5 ..**

ఇక్కడ తెలుసుకొన్నవానికైతే, సత్యమున్నది. తెలుసుకోనివానికి గొప్ప నష్టం కలుగుతుంది. ధీరులు, భూతజాలమందు బ్రహ్మను తెలుసుకొని, లోకంనుండి విముఖులై మృతిలేని వారౌతారు.

శంకరుల భాష్యం

అతః ఇహ ఏవ చేత్ మనుష్యోఽధికృతః సమర్థః సన్ యది అవేదీత్ ఆత్మానం యథోక్తలక్షణం విదితవాన్ యథోక్తేన ప్రకారేణ, అథ తదా అస్తి సత్యం మనుష్యజన్మన్యస్మిన్నవినాశోఽర్థవత్తా వా సద్భావో వా పరమార్థతా వా సత్యం విద్యతే . న చేదిహావేదీదితి, న చేత్ ఇహ జీవంశ్చేత్ అధికృతః

అవేదీత్ న విదితవాన్ , తదా మహతీ దీర్ఘా అనంతా వినష్టిః వినాశనం జన్మజరామరణాదిప్రబంధావిచ్ఛేదలక్షణా సంసారగతిః . తస్మాదేవం గుణదోషౌ విజానంతో బ్రాహ్మణాః భూతేషు భూతేషు సర్వభూతేషు స్థావరేషు చరేషు చ ఏకమాత్మతత్త్వం బ్రహ్మ విచిత్య విజ్ఞాయ సాక్షాత్కృత్య ధీరాః ధీమంతః ప్రేత్య వ్యావృత్య మమాహంభావలక్షణాదవిద్యారూపాదస్మాల్లోకాత్ ఉపరమ్య సర్వాత్మైకభావమద్వైతమాపన్నాః సంతః అమృతా భవంతి బ్రహ్మైవ భవంతీత్యర్థః . 'స యో హ వై తత్పరం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి' (ము. ఉ. 3 . 2 . 9) ఇతి శ్రుతేః ..

.. ఇతి ద్వితీయఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అధికారము కలిగి సమర్థుడైన వాడు, **ఇహ** నిజంగా ఇక్కడే, **అవేదీత్ చేత్** ముందు వివరించిన ప్రకారంగా చెప్పబడిన లక్షణం కల ఆత్మను తెలుసుకొనేటట్లైతే, **అథ** అప్పుడు, **అస్తి సత్యమ్** సత్యమున్నది, మానవజన్మలోని దీర్ఘాయువు లేదా భాగ్యం లేదా పవిత్రత లేదా పరమార్థతలను సత్యంగా గ్రహించాలి. (ఇది ఆత్మజ్ఞానాన్ని శ్లాఘిస్తూ చెప్పిన విషయం. దీర్ఘాయువు, సంపద, సద్భావం, కీర్తి అనే లౌకిక విలువలు కూడ బ్రహ్మాన్ని తెలిసిన వానికి అనుషంగికంగా (గౌణంగా) అబ్బుతాయి. నిజానికి, బ్రహ్మంలో స్థిరం కావడమే అత్మను తెలుసుకోవడం వల్ల కలిగే ఫలం. —ఆనందగిరి

టీక). అధికారం కలిగిన వాడు; **న అవేదీత్ చేత్** తెలియలేనప్పుడైతే, అప్పుడు అక్కడ **మహతీ** నిరోధింపలేని (తప్పించుకోలేని) గొప్పదైన, **వినష్టిః** విశిష్టమైన నష్టం కలుగుతుంది, జననం, వృద్ధి, మరణాల పరంపరతో విరామం లేని జన్మాంతర స్థితి కలుగుతుంది. కాబట్టి, **ధీరః** విజ్ఞానులు, జ్ఞానం అజ్ఞానాల మధ్య తేడా తెలిసిన బ్రాహ్మణులు (బ్రహ్మమునెరిగిన వారు), **విచిత్య** ఆత్మ ఏకమని గ్రహించి తెలిసికొన్నవారు, **భూతేషు భూతేషు** అన్ని కదలని, కదలలేని ప్రాణులయందు;, **అస్మాత్ లోకాత్** అజ్ఞానము వల్ల కలిగిన లోకాన్ని, నేను నాది అనబడే లోకాన్ని, **ప్రేత్య** విముఖత చెంది, నిరసించి, - అనగా, సర్వత్రా నిండియున్న (అన్ని ప్రాణులయందు నిండియున్న) ఆత్మతో తాదాత్మ్యత పొందిన అనుభూతితో అద్వైత స్థితిని సాధించి నంతనే, **అమృతాః భవంతి** మృతిలేని వారవుతారు, నిజానికి బ్రహ్మమే అవుతారు అని భావన. ఈ సత్యాన్నే 'ఎవడైతే పరమమైన బ్రహ్మను తెలుసుకొన్నాడో అతడు బ్రహ్మయే అవుతాడు' ['స యో హ వై తత్పరం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి' (ము.ఉ.3.2.9)] అని అథర్వణోపనిషత్ బోధించింది.

(ద్వితీయ ఖండ భాష్యం సమాప్తం)

తృతీయః ఖండము

బ్రహ్మ హ దేవేభ్యో విజిగ్యే తస్య హ బ్రహ్మణో విజయే దేవా అమహీయంత .. 3.1 ..

దేవతల కొరకు విజయాన్ని సాధించింది నిజంగా ఆ బ్రహ్మమే. బ్రహ్మద్వైన, ఆ విజయంలో దేవతలు గొప్పతనాన్ని పొందారు.

శంకరుల భాష్యం

బ్రహ్మ హ దేవేభ్యో విజిగ్యే . 'అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం' (కే. ఉ. 2 . 3) ఇత్యాదిశ్రవణాత్ యదస్తి తద్విజ్ఞాతం ప్రమాణైః యన్నాస్తి తదవిజ్ఞాతం శశవిషాణకల్పమత్యంతమేవాసద్దృష్టం . తథేదం బ్రహ్మవిజ్ఞాతత్వాదసదేవేతి మందబుద్ధీనాం వ్యామోహో మా భూదితి తదర్థేయమాఖ్యాయికా ఆరభ్యతే . తదేవ హి బ్రహ్మ సర్వప్రకారేణ ప్రశాస్తృ దేవానామపి పరో దేవః, ఈశ్వరాణామపి పరమేశ్వరః, దుర్విజ్ఞేయః, దేవానాం జయహేతుః, అసురాణాం పరాజయహేతుః ; తత్కథం నాస్తీత్యేతస్యార్థస్యానుకూలాని హ్యుత్తరాణి వచాంసి దృశ్యంతే . అథవా బ్రహ్మవిద్యాయాః స్తుతయే . కథం ? బ్రహ్మవిజ్ఞానాద్ధి అగ్న్యాదయో దేవా దేవానాం శ్రేష్ఠత్వం జగ్ముః . తతోఽప్యతితరామింద్ర ఇతి . అథవా

దుర్విజ్ఞేయం బ్రహ్మేత్యేతత్ప్రదర్శ్యతే — యేనాగ్న్యాదయోఽతితేజసోఽపి క్లేశేనైవ బ్రహ్మ విదితవంతస్తథేంద్రో దేవానామీశ్వరోఽపి సన్నితి . వక్ష్యమాణోపనిషద్విధిపరం వా సర్వం . బ్రహ్మవిద్యావ్యతిరేకేణ ప్రాణినాం కర్తృత్వభోక్తృత్వాద్యభిమానో మిథ్యేత్యేతద్దర్శనార్థం వా ఆఖ్యాయికా, యథా దేవానాం జయాద్యభిమానస్తద్వదితి . బ్రహ్మ యథోక్తలక్షణం పరం హ కిల దేవేభ్యోఽర్థాయ విజిగ్యే జయం లబ్ధవత్ దేవానామసురాణాం చ సంగ్రామేఽసురాంజిత్వా జగదరాతీనీశ్వరసేతుర్భేత్తౄన్ దేవేభ్యో జయం తత్ఫలం చ ప్రాయచ్ఛజ్జగతః స్థేమ్నే . తస్య హ కిల బ్రహ్మణో విజయే దేవాః అగ్న్యాదయః అమహీయంత మహిమానం ప్రాప్తవంతః .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'తెలిసినవారికి అది తెలియనిది, తెలియనివారికి అది తెలిసినది' ['అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం' (కే.ఉ.2.3)] వంటి బోధలను విన్నతర్వాత, మందబుద్ధులైన కొందరు 'ఏదైతే ఉన్నదో అది ప్రమాణాల అనుసారంగా తెలుస్తోంది. ఏదైతే లేదో అది, కుందేటి కొమ్ములాగా అసలే లేనిదిగా, తెలియబడదు. అదేవిధంగా, తెలియబడని ఈ బ్రహ్మము అనేది నిజంగా లేనేలేదు.' అని భ్రమలో ఉంటారు. (విషయాన్ని విశదీకరించకపోతే) ఈవిధమైన భ్రమలో ఉంటారనే, ఈ కథ ప్రారంభింపబడబోతోంది. ఎందుకంటే, దేవతల యొక్క పరమ దైవమై, ఈశ్వరులకే పరమేశ్వరుడై,

తెలియజాలనివాడై, ఆ బ్రహ్మమే అన్ని విధాలుగా ప్రధాన శాసకుడై దేవతల విజయానికి కారకుడు, దైత్యుల పరాజయానికి కారకుడు అయి ఉండగా, అట్టి బ్రహ్మాన్ని లేదు అనడం ఎట్లా అంటూ తరువాతి పాఠంలో నిర్ధారించబోతున్నారు.

లేదా, బ్రహ్మ జ్ఞానం యొక్క గొప్పదనాన్ని శ్లాఘించడానికి ఉద్దేశించిన కథ కావచ్చు. ఎలా? తప్పనిసరిగా బ్రహ్మజ్ఞానాన్ని కలిగినందునే, అగ్ని మరియు ఇతర దేవతలు, దేవతలలో ఆధిక్యత పొందారు. ఇంద్రుడైతే మరింత ఆధిపత్యాన్ని పొందాడు.

లేదా (ఈ కథ ద్వారా) బ్రహ్మం తెలియజాలనిది. అగ్ని మరియు ఇతర దేవతలు శక్తిమంతులైనప్పటికీ, అతి కష్టముతో బ్రహ్మమును తెలిసికొన్నారు. అలాగే, దేవతల ప్రభువైనప్పటికినీ, ఇంద్రుడు కూడా (బ్రహ్మమును అతి కష్టంమీద తెలిసికోగలిగాడు).

లేదా, ఇందుమీదట చెప్పబోయే ఉపనిషత్ పాఠం అంతా (బ్రహ్మాన్ని తెలుసుకొనే) విధివిధానం గురించియే. {ఆత్మను బ్రహ్మంగా అనుభూతి చెందటం అనేది సాధనలో ఉన్నత స్థితి సాధించిన వారికి ఉద్దేశించినది. అది తెలుసుకొనబడే వస్తువు లేదా విషయం కాదు. ఇదే ఇంతకు ముందు చెప్పబడింది. తరువాత, ప్రాథమిక స్థితిలోని సాధకులకు సగుణ బ్రహ్మగురించిన ఉపాసన

చెప్పబడబోతోంది. రాబోయే 6, 7 శ్లోకాలలో ఆ ఉపాసన గురించి వివరమైన ఉపదేశాలున్నవి. కాబట్టి, కథ ప్రారంభించడానికి నిజమైన హేతువు ఇక్కడ కనబడుతోంది. మిగిలిన ఊహలన్నీ (కథ చెప్పడానికి గల హేతువును గురించి శంకరులచే చేయబడిన ఇతర ప్రతిపాదనలన్నీ) కేవలం ఉన్న అనేక సంభావ్యతలను చూపించడమే. – ఆనందగిరి టీక}

లేదా, బ్రహ్మ జ్ఞానము మినహా, మిగిలిన అన్ని కర్తృత్వ భోక్తృత్వ భావనలన్నీ, ఉదాహరణకు విజయం గురించిన దేవతల భావం (విజయానికి దేవతలే కారణమనే భావన) కూడా, అసత్యాలే అని చెప్పడం కొరకు.

బ్రహ్మ ఇప్పటికే బోధింపబడిన ఆ పరబ్రహ్మం; **హ** నిజానికి **దేవేభ్యః** దేవతల కొరకై; **విజిగ్యే** విజయం సాధించాడు. దేవాసుర సంగ్రామంలో, లోకపీడితులు, అధర్మపరులైన అసురులను ఓడించి, జగత్తును నిలపడం నిమిత్తమై బ్రహ్మము దేవతలకు విజయాన్ని మరియు దాని ఫలితాన్ని చేకూర్చాడు. **తస్య హ బ్రహ్మణః విజయే** నిజానికి బ్రహ్మదైన ఆ విజయమందు, **దేవాః** దేవతలు, అగ్ని మొదలైన వారు; **అమహీయన్త** గొప్పతనాన్ని (మేము గొప్పవారమనే భావాన్ని) పొందారు. (నిజానికి బ్రహ్మం కారణంగా దేవతలు విజయాన్ని పొందారు. కాని, దేవతలు ఆ

సత్యాన్ని గుర్తించలేక ఆ విజయం కేవలం తమ తమ శక్తియుక్తుల వల్ల కలిగిందనే అభిప్రాయంతో ఉన్నారు.)

త ఐక్షన్తాస్మాకమేవాయం విజయోఽస్మాకమేవాయం మహిమేతి | తద్ధైషాం విజజ్ఞౌ తేభ్యో హ ప్రాదుర్బభూవ తన్న వ్యజానత కిమిదం యక్షమితి .. 3.2 ..

వారు (దేవతలు), ఈ విజయం నిజంగా మాది. నిజంగా ఇది మా మహిమ (గొప్పదనం) అని తలచారు. వారి ఈ తలంపును బ్రహ్మము గ్రహించింది. వారి ముందు ప్రాదుర్భవించింది. ఆ యక్షం (వారి ముందు ప్రత్యక్షమైనట్టిది) ఏమి అయి ఉంటుందో వారికి తెలియలేదు.

<u>శంకరుల భాష్యం</u>

తదా ఆత్మసంస్థస్య ప్రత్యగాత్మన ఈశ్వరస్య సర్వజ్ఞస్య సర్వక్రియాఫలసంయోజయితుః ప్రాణినాం సర్వశక్తేః జగతః స్థితిం చికీర్షోః అయం జయో మహిమా చేత్యజానంతః తే దేవాః ఐక్షంత ఈక్షితవంతః అగ్న్యాదిస్వరూపపరిచ్ఛిన్నాత్మకృతః అస్మాకమేవాయం విజయః అస్మాకమేవాయం మహిమా అగ్నివాయ్వింద్రత్వాదిలక్షణో

జయఫలభూతోఽస్మాభిరనుభూయతే నాస్మత్ప్రత్యగాత్మభూతేశ్వరకృత ఇతి ..

ఏవం మిథ్యాభిమానేక్షణవతాం తత్ హ కిల ఏషాం మిథ్యేక్షణం విజజ్ఞౌ విజ్ఞాతవద్బ్రహ్మ . సర్వేక్షితృ హి తత్ సర్వభూతకరణప్రయోక్తృత్వాత్ దేవానాం చ మిథ్యాజ్ఞానముపలభ్య మైవాసురవద్దేవా మిథ్యాభిమానాత్పరాభవేయురితి తదనుకంపయా దేవాన్మిథ్యాభిమానాపనోదనేనానుగృహ్ణీయామితి తేభ్యః దేవేభ్యః హ కిల అర్థాయ ప్రాదుర్బభూవ స్వయోగమాహాత్మ్యనిర్మితేనాత్యద్భుతేన విస్మాపనీయేన రూపేణ దేవానామింద్రియగోచరే ప్రాదుర్బభూవ ప్రాదుర్భూతవత్ . తత్ ప్రాదుర్భూతం బ్రహ్మ న వ్యజానత నైవ విజ్ఞాతవంతః దేవాః కిమిదం యక్షం పూజ్యం మహద్భూతమితి ..

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

ఆ విధంగా, ఆత్మయందున్నవాడైనందున ప్రత్యగాత్మయై, సర్వము తెలిసిన వాడై, సర్వప్రాణులకు వాటి క్రియలకు తగిన ఫలాలు ప్రదానంచేస్తూ, జగత్తును నిలిపే కోరిక కలవాడైన ఈశ్వరుని గొప్పదనం వల్ల కలిగిన విజయమని తెలియని వారై, **తే** వారు, దేవతలు, **అస్మాకమేవాయం విజయః** అగ్ని మొదలైన వివిధరూపాలుగానున్న తమ యొక్క విజయం మాత్రమే; అని **అస్మాకమేవ** నిజంగా తమరి వల్లమాత్రమే, తమ ఆత్మలో స్థితుడైన

పరమాత్మ వల్లకాదు, **అయం మహిమా** తమ గొప్పతనం, విజయం ఫలితంగా తాము అనగా అగ్ని, వాయువు, ఇంద్రుడు మొదలైన వారు అనుభవించే గొప్పదనమే అని, **ఐక్షంత** తలచారు. ఇది, మాలో వసించియున్న భూతములకు ఈశ్వరుడైన పరమాత్మ వల్ల జరిగిన కార్యము కాదు. **తత్** దానిని (దేవతల భావనను), ఆత్మాహంకారం వల్ల వారికి కలిగిన ఆ పొరపాటు తలంపు, పరమాత్మ సర్వ భూతముల ఇంద్రియములను శాసిస్తూ సర్వత్రా నిండియున్నవాడైనందున, బ్రహ్మము **హ** ఖచ్చితంగా, **విజజ్ఞౌ** తెలిసినవాడై. దేవతల పొరపాటు తలంపును గుర్తించి, గర్వముతోనున్న దేవతలను అసురులలాగా పరాజితులను చేయరాదనే భావనతో, వారిపై దయచూపి, వారి మిథ్యాభిమానాన్ని తొలగించాలనుకొన్నాడు. ఈ ఆలోచనతో, ఆ పరమాత్మ **హ** నిజానికి, **తేభ్యః** వారి కొరకు అంటే దేవతల కొరకు, **ప్రాదుర్బభూవ** ఇంద్రియగోచరమైన వస్తువుగా కనిపించాడు. పరమాత్మ తన మాయా శక్తిచే అద్భుతమైన, మున్నెన్నడూ లేని ఆశ్చర్యకరమైన రూపాన్ని సృజించాడు. {యోగం లేదా సత్వ, రజస్, తమోగుణముల సంఘాతమే మాయ. ఆ శక్తి చేత – ఆనందగిరి టీక} అది ఒక వస్తువుగా దేవతల ఇంద్రియాలకు అనుభవానికి వచ్చింది. ఆ దేవతలు, **తత్** దానిని రూపునొందిన ఆ పరమాత్మను,

ఇదం యక్షం ఈ పూజనీయమైన, గొప్పదైన భూతం, **కిం ఇతి** ఏమిటో, **న వ్యజానత** వివరంగా తెలుసుకొనలేక పోయారు.

తేఽగ్నిమబ్రువన్ జాతవేద ఏతద్విజానీహి కిమేతద్యక్షమితి
తథేతి .. 3.3 ..

(అప్పుడు) వారు (ఆ దేవతలు) అగ్నితో, "ఓ జాతవేదా, ఈ యక్షం (పూజనీయమైన, గొప్పదైన భూతం) ఏమిటో వివరంగా కనుగొను" అని అన్నారు. అగ్ని "అలాగే" అన్నాడు.

తదభ్యద్రవత్తమభ్యవదత్ కోఽసీత్యగ్నిర్వా
అహమస్మీత్యబ్రవీజ్జాతవేదా వా అహమస్మీతి .. 3.4 ..

దాని (ఆ యక్షం) సమీపానికి వెళ్ళాడు. అతనిని అది (ఆ యక్షం) ప్రశ్నించింది, "నీ వెవరు?" అని. అగ్ని అన్నాడు, "నేను అగ్నిని లేదా జాతవేదుడను".

తస్మిగ్ంస్త్వయి కిం వీర్యమిత్యపీదగ్ం సర్వం దహేయం
యదిదం పృథివ్యామితి .. 3.5 ..

(అ యక్షం అగ్నిని ప్రశ్నించింది) "నీలో నీకున్న శక్తి ఏమిటి?" "పృథివి నందున్న సర్వాన్నీ దహింప చేయగలను" (అని అగ్ని బదులు పలికాడు).

తస్మై తృణం నిదధావేతద్దహేతి తదుపప్రేయాయ సర్వజవేన తన్న శశాక దగ్ధుం స తత ఏవ నివవృతే నైతదశకం విజ్ఞాతుం యదేతద్యక్షమితి .. 3.6 ..

(యక్షం) ఒక గడ్డి పరకను ఉంచి అగ్నితో అన్నది, "దీనిని దహించు." (అగ్ని) ఆ గడ్డిపరకను అత్యంత ఉత్సాహంతోకూడిన శక్తితో సమీపించాడు. (కాని) దానిని దహింపలేకపోయాడు. యక్షం నుండి తిరిగి వచ్చాడు (దేవతలకు చెప్పడానికి), "ఆ యక్షం ఏమిటో వివరంగా తెలుసుకోలేక పోయాను" (అని దేవతలతో అన్నాడు).

శంకరుల భాష్యం

తే తదజానంతో దేవాః సాంతర్భయాస్తద్విజిజ్ఞాసవః అగ్నిం అగ్రగామినం జాతవేదసం సర్వజ్ఞకల్పం అబ్రువన్ ఉక్తవంతః . హే జాతవేదః ఏతత్

అస్మద్గోచరస్థం యక్షం విజానీహి విశేషతో బుధ్యస్వ త్వం నస్తేజస్వీ కిమేతద్యక్షమితి . తథా అస్తు ఇతి తత్ యక్షం అభి అద్రవత్ తత్ప్రతి గతవానగ్నిః . తం చ గతవంతం పిపృచ్ఛిషుం తత్సమీపేఽప్రగల్భత్వాత్తూష్ణీంభూతం తద్యక్షం అభ్యవదత్ అగ్నిం ప్రతి అభాషత కోఽసీతి . ఏవం బ్రహ్మణా పృష్టోఽగ్నిః అబ్రవీత్ అగ్నిర్వై అగ్నిర్నామాహం ప్రసిద్ధో జాతవేదా ఇతి చ నామద్వయేన ప్రసిద్ధతయాత్మానం శ్లాఘయన్నితి . ఏవముక్తవంతం బ్రహ్మావోచత్ తస్మిన్ ఏవం ప్రసిద్ధగుణనామవతి త్వయి కిం వీర్యం సామర్థ్యం ఇతి . సోఽబ్రవీత్ ఇదం జగత్ సర్వం దహేయం భస్మీకుర్యాం యత్ ఇదం స్థావరాది పృథివ్యాం ఇతి . పృథివ్యామిత్యుపలక్షణార్థం , యతోఽన్తరిక్షస్థమపి దహ్యత ఏవాగ్నినా . తస్మై ఏవమభిమానవతే బ్రహ్మ తృణం నిదధౌ పురోఽగ్నేః స్థాపితవత్ . బ్రహ్మణా 'ఏతత్ తృణమాత్రం మమాగ్రతః దహ ; న చేదసి దగ్ధుం సమర్థః, ముంచ దగ్ధృత్వాభిమానం సర్వత్ర' ఇత్యుక్తః తత్ తృణం ఉపప్రేయాయ తృణసమీపం గతవాన్ సర్వజవేన సర్వోత్సాహకృతేన వేగేన . గత్వా తత్ న శశాక నాశకత్ దగ్ధుం . సః జాతవేదాః తృణం దగ్ధుమశక్తో వ్రీడితో హతప్రతిజ్ఞః తత ఏవ యక్షాదేవ తూష్ణీం దేవాన్ప్రతి నివవృతే నివృత్తః ప్రతిగతవాన్ న ఏతత్ యక్షం అశకం శక్తవానహం విజ్ఞాతుం విశేషతః యదేతద్యక్షమితి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తే వారు, దానిని తెలుసుకొనలేక పోయిన దేవతలు, హృదయంలో భయం పొందిన వారై, దానిని తెలుసుకోవాలనే కోరికతో,

అగ్నిమ్ అగ్నితో, (అందరికంటే) ముందుగా ఉండేవాడైనందున, మరియు దాదాపు అంతటా ఉండేవాడైనందున జాతవేదా (అని పిలువబడే అగ్నితో), **అబ్రువస్** అన్నారు. {హోమం చేయబడిన హవిస్సును స్వీకరించేందుకు ఇతర దేవతల కన్నా ముందు వెళతాడు కనుక అగ్ని(అగ్రే గచ్ఛతి). మరియు, సృజించిన (జాత) సర్వాన్ని తెలుసుకొనుటచే (వేదా) అగ్నిని జాతవేదా అంటారు}. "ఓ జాతవేదా నీవు మా అందరిలోకి శక్తిమంతుడవు." **ఏతత్** మనచే చూడబడుతున్నట్టి, **కిం ఏతత్ యక్షమ్ ఇతి** ఈ యక్షం (పూజనీయమైన, గొప్పదైన భూతము) ఏమిటో **విజానీహి** వివరంగా కనుగొను.

తథా ఇతి అలాగే అని, అగ్ని **అభి-అద్రవత్** (ఆ యక్షాన్ని) సమీపించాడు, దాని వైపు కదిలాడు. **తత్** ఆ యక్షం, **తం** అతనితో, దాని సమీపానికి వెళ్లి, ప్రశ్నించాలి అని ఆశించినప్పటికీ, దాని సన్నిధిలో ప్రగల్భత్వమే లేనందున, మౌనంగా ఉండిపోయిన అగ్నితో ఆ యక్షం, **కః అసి ఇతి** నీవెవరు? **అభ్యవదత్** అని అన్నది ఆవిధంగా బ్రహ్మముచే ప్రశ్నించబడిన అగ్ని, **అగ్నిః వై** అగ్ని అనే పేరుగలవాడిని నేను జాతవేదునిగా కూడా ప్రసిద్ధుడను అని తనను రెండు నామములతో ప్రసిద్ధికెక్కినవానిగా కీర్తించుకొన్నాడు.

ఆవిధంగా పలికిన అతనితో బ్రహ్మము, **తస్మిన్ త్వయి** అట్టి, ప్రసిద్ధమైన నామములు గుణములు కల నీలో, **కిం వీర్యమ్** ఏ శక్తి, ఏ సామర్థ్యం ఉంది?. (దానికి) అగ్ని (ఇలా) బదులు పలికాడు, **పృథివ్యామ్** భూమి మీద ఉన్న **ఇదమ్ సర్వమ్** ఈ కదిలే మరియు కదలని సృష్టినంతటినీ, **దహేయమ్** మండించగలను, బూడిద చేయగలను. 'పృథివ్యామ్' అనే పదము (సర్వమును సూచించేందుకు చెప్పిన) ఉదాహరణమే. ఎందుకంటే, భూమికి పైన ఆకాశంలోగల వస్తువులను కూడా అగ్ని దహించివేస్తుంది.

తస్మై ఆ విధంగా తలపోస్తున్న వానిని (అగ్నిని) ఉద్దేశించి; బ్రహ్మచే, **తృణమ్ నిదధౌ** గడ్డిపోచ నొకదాన్ని ఆ అగ్నిముందు ఉంచి బ్రహ్మ, **ఏతత్** ఈ గడ్డిపరకను **దహ** మండించు, నా ఎదుట దహించడానికి నీవు అశక్తుడవైతే, అంతటా దహించగలననే గర్వాన్ని వదిలేయి. (అగ్ని) **తత్ ఉపప్రేయాయ** ఆ గడ్డిపరక దగ్గఱకు వెళ్ళాడు, **సర్వజవేన** పూర్తి ఉత్సాహం వల్ల పుట్టిన వేగంతో, **తత్** దానిని (ఆ గడ్డిపరకను), **న శశాక దగ్ధుమ్** మండించలేకపోయాడు. ఆ అగ్ని, గడ్డిపరకను దహించలేక, సిగ్గుతో, తన మాటను నిలబెట్టుకోలేక మౌనంగా, **నివవృతే** వెనక్కితగ్గాడు **తతః ఏవ** యక్షం నుండి తిరిగి దేవతల వద్దకు వెళ్ళాడు (వారికి చెప్పడానికి). **ఏతత్** ఇది, **యత్ ఏతత్ యక్షమ్** ఈ యక్షమేమిటో,

విజ్ఞాతం వివరంగా తెలుసుకొనుటలో **న అశకమ్** నేను సఫలీకృతుణ్ణి కాలేదు.

అథ వాయుమబ్రువన్ వాయవేతద్విజానీహి కిమేతద్యక్షమితి
తథేతి .. 3.7 ..

తరువాత, (ఆ దేవతలు) వాయువుతో అన్నారు, "ఓ వాయూ, ఈ యక్షమేమిటో వివరంగా తెలుసుకో." (వాయువు అన్నాడు), "అలాగే."

తదభ్యద్రవత్తమభ్యవదత్కోఽసీతి వాయుర్వా
అహమస్మీత్యబ్రవీన్మాతరిశ్వా వా అహమస్మీతి .. 3.8 ..

(ఆ వాయువు) ఆ యక్షం వైపు వెళ్ళాడు. అతనితో (వాయువుతో) అన్నది (ఆ యక్షం), "నీ వెవరు?" అని. అతడు (వాయువు) అన్నాడు, "నేను వాయువును లేదా మాతరిశ్వా అని కూడా అంటారు."

తస్మిగ్ం స్త్వయి కిం వీర్యమిత్యపీదగ్ం సర్వమాదదీయ
యదిదం పృథివ్యామితి .. 3.9 ..

(ఆ యక్షం వాయువును ప్రశ్నించింది) "నీలో నీకున్న శక్తి ఏమిటి?" "పృథివి నందున్న సర్వాన్నీ ఎగుర గొట్టగలను" (అని వాయువు బదులు పలికాడు).

తస్మై తృణం నిదధావేతదాదత్స్వేతి తదుపప్రేయాయ
సర్వజవేన తన్న శశాకాదాతుం స తత ఏవ నివవృతే
నైతదశకం విజ్ఞాతుం యదేతద్యక్షమితి .. 3.10 ..

(యక్షం) ఒక గడ్డి పరకను ఉంచి వాయువుతో అన్నది, "దీనిని ఎగుర గొట్టు." (వాయువు) ఆ గడ్డిపరకను అత్యంత ఉత్సాహంతోకూడిన శక్తితో సమీపించాడు. దానిని పైకి ఎత్తలేకపోయాడు. యక్షం నుండి తిరిగి వచ్చాడు (దేవతలకు చెప్పడానికి), "ఆ యక్షం ఏమిటో వివరంగా తెలుసుకోలేక పోయాను" (అని దేవతలతో అన్నాడు).

శంకరుల భాష్యం

అథ అనంతరం వాయుమబ్రువన్ హే వాయో ఏతద్విజానీహీత్యాది సమానార్థం పూర్వేణ . వానాద్గమనాద్గంధనాద్వా వాయుః . మాతర్యంతరిక్షే శ్వయతీతి మాతరిశ్వా . ఇదం సర్వమపి ఆదదీయ గృహ్ణీయాం . యదిదం పృథివ్యామిత్యాది సమానమేవ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అథ ఆ తరువాత, వారు (ఆ దేవతలు) వాయువుతో, "ఓ వాయూ! ఈయక్షం ఏమిటో కనుగొను" మొదలైన వాక్యాలను పూర్వం చెప్పిన విధంగానే అర్థం చేసుకోవాలి. వానాత్ (వీచుట), గమనాత్ (కదలుట), గంధనాత్ (వాసనలను మోసుకెళ్ళుట) అనేవి ధర్మాలుగా ఉన్నందున, గాలిని వాయువు అని సంబోధిస్తారు. మాతరిశ్వా అనగా మాతరి (ఆకాశమందు) స్వయతి (తిరుగాడేది). **ఇదమ్ సర్వమ్ అపి** ఇది అంతయూ **ఆదదీయ** తీసుకెళ్ళగలను, విసిరివేయగలను, **యద్ ఇదమ్ పృథివ్యామ్....** మొదలైన వాటికి పూర్వం చెప్పినట్లుగానే అర్థం తీసుకోవాలి.

అథేన్ద్రమబ్రువన్మఘవన్నేతద్విజానీహి కిమేతద్యక్షమితి తథేతి

తదభ్యద్రవత్తస్మాత్తిరోదధే .. 3.11 ..

తరువాత, (ఆ దేవతలు) ఇంద్రునితో, "ఓ మఘువా, ఈ యక్షమేమిటో వివరంగా తెలుసుకో" అని అన్నారు. "అలాగే" అని (ఇంద్రుడు) ఆ యక్షం వైపు వెళ్ళాడు. అతనినుంచి (యక్షం) అంతర్ధానమయ్యింది.

శంకరుల భాష్యం

అథేంద్రమబ్రువన్మఘవన్నేతద్విజానీహీత్యాది పూర్వవత్ . ఇంద్రః పరమేశ్వరో మఘవా బలవత్త్వాత్ తథేతి తదభ్యద్రవత్ . తస్మాత్ ఇంద్రాదాత్మసమీపం గతాత్ తద్బ్రహ్మ తిరోదధే తిరోభూతం . ఇంద్రస్యేంద్రత్వాభిమానోఽతితరాం నిరాకర్తవ్య ఇత్యతః సంవాదమాత్రమపి నాదాద్బ్రహ్మేంద్రాయ .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అథ ఇంద్రమ్ అబ్రువన్ మఘువన్ ఏతత్ విజానీహి.... మొదలైన వాటికి పూర్వం చెప్పిన అర్థాన్ని స్వీకరించాలి. గొప్ప ప్రభువు, బలవంతుడగుటచే మఘువా అని పిలువబడే ఇంద్రుడు, **తత్ అభ్యదవత్** ఆ యక్షాన్ని సమీపించగా **తస్మాత్** అతని నుండి, బ్రహ్మాన్ని (యక్షాన్ని) సమీపించిన ఇంద్రుని దృష్టి నుండి, **తిరోదధే** అంతర్ధానమైంది. బ్రహ్మము ఇంద్రునితో కనీసం సంభాషించేందుకు

కూడా నిరాకరించడం వలన, ఇంద్రునకు తాను ఇంద్రుడననే గర్వం పూర్తిగా నిర్మూలనమైయుండవచ్చు.

స తస్మిన్నేవాకాశే స్త్రియమాజగామ బహు
శోభమానాముమాగ్ంం హైమవతీం తాగ్ంహోవాచ
కిమేతద్యక్షమితి .. 3.12 ..

ఆ ఆకాశంలోనే (యక్షం అదృశ్యమైన ప్రదేశంలోనే) అత్యధిక శోభతోకూడిన, ఉమా హైమవతీ అనబడే స్త్రీ రాగా ఆమెను (ఇంద్రుడు) సమీపించాడు. ఆమెతో (అతడన్నాడు),"ఈ యక్షం ఏమిటి?"

<u>శంకరుల భాష్యం</u>

తద్యక్షం యస్మిన్నాకాశే ఆకాశప్రదేశే ఆత్మానం దర్శయిత్వా తిరోభూతమిన్ద్రశ్చ బ్రహ్మణస్తిరోధానకాలే యస్మిన్నాకాశే ఆసీత్ , సః ఇంద్రః తస్మిన్నేవ ఆకాశే తస్థౌ కిం యద్యక్షమితి ధ్యాయన్ ; న నివవృతేఽగ్న్యాదివత్ . తస్యేంద్రస్య యక్షే భక్తిం బుద్ధ్వా విద్యా ఉమారూపిణీ ప్రాదురభూత్స్త్రీరూపా . సః ఇంద్రః తాం ఉమాం బహు శోభమానాం ; సర్వేషాం హి శోభమానానాం శోభనతమా విద్యా . తదా బహు శోభమానేతి విశేషణముపపన్నం భవతి . హైమవతీం హేమకృతాభరణవతీమివ బహు

శోభమానామిత్యర్థః . అథవా ఉమైవ హిమవతో దుహితా హైమవతీ నిత్యమేవ సర్వజ్ఞేనేశ్వరేణ సహ వర్తత ఇతి జ్ఞాతుం సమర్థేతి కృత్వా తాముపజగామ . ఇంద్రః తాం హ ఉమాం కిల ఉవాచ పప్రచ్ఛ బ్రూహి కిమేతద్దర్శయిత్వా తిరోభూతం యక్షమితి ..

.. ఇతి తృతీయఖండభాష్యం ..

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

ఆ యక్షం ఏ ఆకాశప్రదేశంలో తనను తాను దర్శింపచేసుకొందో (దర్శనమిచ్చిందో), ఇంద్రునినుండి అదృశ్యమైనదో, బ్రహ్మము అదృశ్యమైన సమయంలో ఏ ఆకాశమైతే ఉన్నదో, **తస్మిన్ ఏవ ఆకాశే** ఆ ఆకాశ ప్రదేశంలోనే, **సః** ఇంద్రుడు అక్కడే ఉండి మనసు నందు 'ఈ యక్షం ఏమిటి' అని ధ్యానించాడు. అగ్ని, వాయువుల వలె అతడు తిరిగి వెళ్ళలేదు. అట్టి ఇంద్రునికి యక్షం పైగల భక్తిని తెలుసుకొన్నదై, జ్ఞానము (బ్రహ్మకు చెందిన) స్త్రీగా ఉమాదేవి రూపంలో ప్రత్యక్షమైంది. **సః** అతడు, ఇంద్రుడు; **బహుశోభమానామ్** అత్యధిక శోభకలదానిని, జ్ఞానము శోభమానాలయిన వాటన్నింటిలోకి అత్యంత శోభమానం కనుక, 'అత్యధిక శోభకలది' అనుట ఉచితమే. **తామ్** ఆమెను, ఉమను, **ఆజగామ** సమీపించాడు. ఇంద్రుడు ఆమెను సమీపించాడు. **హైమవతీమ్** బంగారు ఆభరణాలు ధరించినదిగా అంటే అత్యంత

శోభాయమానంగా ఉన్నదీ అనీ లేదా ఉమయే హైమవతీ, హిమవంతుని పుత్రిక అనీ గ్రహించవచ్చు. సర్వజ్ఞుడైన పరమేశ్వరునితో సదా ఉండేది కనుక, ఆమె తెలుసుకొనగలుగుతుంది అన్న ఆలోచనతో, ఇంద్రుడు ఆమెను సమీపించాడు. **తామ్** ఆమెతో, ఉమతో, **కిమ్ ఏతత్ యక్షమ్ ఇతి** కనిపించి, మాయమైన ఈ యక్షం ఏమిటో నాకు చెప్పు అని **ఉవాచ** అన్నాడు.

(తృతీయ ఖండ భాష్యం సమాప్తం)

చతుర్థ ఖండము

(సా) బ్రహ్మేతి హోవాచ బ్రహ్మణో వా ఏతద్విజయే
మహీయధ్వమితి తతో హైవ విదాఞ్చకార బ్రహ్మేతి .. 4.1 ..

“అది బ్రహ్మమే” అన్నది ఆమె. “నిజానికి బ్రహ్మదైన ఈ విజయం మీదని మీ గొప్పగా అనుకొన్నారు” అని అన్నది. ఆమె పలుకుల నుండి మాత్రమే, ఇంద్రుడు అది (ఆ యక్షం) బ్రహ్మమని తెలుసుకొన్నాడు.

శంకరుల భాష్యం

సా బ్రహ్మేతి హోవాచ హ కిల బ్రహ్మణః వై ఈశ్వరస్యైవ విజయే — ఈశ్వరేణైవ జితా అసురాః . యూయం తత్ర నిమిత్తమాత్రం . తస్యైవ విజయే — యూయం మహీయధ్వం మహిమానం ప్రాప్నుథ . ఏతదితి క్రియావిశేషణార్థం . మిథ్యాభిమానస్తు యుష్మాకం — అస్మాకమేవాయం విజయోఽస్మాకమేవాయం మహిమేతి . తతః తస్మాదుమావాక్యాత్ హ ఏవ విదాంచకార బ్రహ్మేతి ఇంద్రః ; అవధారణాత్ తతో హైవ ఇతి, న స్వాతంత్ర్యేణ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సా ఆమె, **బ్రహ్మ ఇతి** (అది) బ్రహ్మమని **ఉవాచ హ** అన్నది. **బ్రహ్మణః వై ఏతత్ విజయే** నిజానికి, ఈశ్వరునిదే ఈ విజయం – ఈశ్వరుడే అసురులను జయించాడు మరి మీరు కేవలం నిమిత్తమాత్రులే (సాధనాలే). బ్రహ్మదైన ఈ విజయాన్ని మీరు **మహీయధ్వమ్ ఇతి** మీ గొప్పగా, విజయం మీ మహిమవల్ల ప్రాప్తించినదని తలచారు. ఇక్కడ 'ఏతత్' పదం క్రియావిశేషణంగా ఉపయోగించారు. కాని, 'మాది ఈ విజయం, ఇది మా మహిమ (గొప్పదనం)' అని మీరనుగొంటున్నది మీ మిథ్యాభిమానం (లేని గొప్పదనాన్ని ఆపాదించుకోవడం). ['అస్మాకం ఏవ అయం విజయః, అస్మాకం ఏవ అయం మహిమా'(3.2)]. **తతః హ ఏవ** దాని నుండి, ఉమ పలుకుల నుండి మాత్రమే, **బ్రహ్మ ఇతి** అది బ్రహ్మమని ఇంద్రుడు, **విదాఞ్చకార** గ్రహించాడు. కేవలం ఉమచే చెప్పబడిన మాట వల్లనే (అది బ్రహ్మమని ఇంద్రుడు గ్రహించాడు) గ్రహించాడు కాని, స్వతంత్రంగా కాదు (తనంతట తాను గ్రహించలేదు).

తస్మాద్వా ఏతే దేవా
అతితరామివాన్యాన్దేవాన్యదగ్నిర్వాయురిన్ద్రస్తే హ్యేనన్నేదిష్ఠం
పస్పర్శుస్తే హ్యేనత్ప్రథమో విదాఞ్చకార బ్రహ్మేతి .. 4.2 ..

ఈ దేవతలు అంటే, అగ్ని, వాయువు మరియు ఇంద్రుడు, బ్రహ్మముతో చాలా సమీపంగా మాటలాడుట, దర్శించుట మొదలైన చర్యల ద్వారా బ్రహ్మమును మొదటగా తెలుసుకొన్నవారైనందున, వారు ఇతర దేవతల కన్నా మించినవారైనారు.

శంకరుల భాష్యం

యస్మాదగ్నివాయ్విన్ద్రా ఏతే దేవా బ్రహ్మణః సంవాదదర్శనాదినా సామీప్యముపగతాః, తస్మాత్ స్వైర్గుణైః అతితరామివ శక్తిగుణాదిమహాభాగ్యైః అన్యాన్ దేవాన్ అతితరాం అతిశేరత ఇవ ఏతే దేవాః . ఇవశబ్దోఽనర్థకోఽవధారణార్థో వా . యత్ అగ్నిః వాయుః ఇంద్రః తే హి దేవా యస్మాత్ ఏనత్ బ్రహ్మ నేదిష్ఠం అంతికతమం ప్రియతమం పస్పర్శుః స్పృష్టవంతో యథోక్తైర్బ్రహ్మణః సంవాదాదిప్రకారైః, తే హి యస్మాచ్చ హేతోః ఏనత్ బ్రహ్మ ప్రథమః ప్రథమాః ప్రధానాః సంత ఇత్యేతత్ , విదాంచకార విదాంచక్రురిత్యేతత్ , బ్రహ్మేతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

కాబట్టి, **ఏతే దేవాః** ఈ దేవతలు, శక్తి, గుణము మొదలైన మహాభాగ్యములే సహజలక్షణములుగా శోభిల్లేవారైన,

యత్ అగ్నిః వాయుః ఇంద్రః ఆ అగ్ని, వాయువు, ఇంద్రుడు, **అన్యాన్ దేవాన్** ఇతర దేవతలను, **అతితరామ్ ఇవ** బాగా అధిగమించారు. 'ఇవ' పదం అర్థంలేనిది లేదా మరింత బలంగా చెప్పేందుకు ఉద్దేశించినది కావచ్చు. 'హి'– ఎందువలనంటే, **తే** వారు, ఆ అగ్ని, వాయువు, ఇంద్రుడు అనే దేవతలు; **హి** నిజానికి, ఏనత్ ఈ బ్రహ్మమును, **నేదిష్ఠమ్ పస్పర్శుః** (పస్పృశుః) ఇంతకు ముందు చెప్పినట్లుగా బ్రహ్మముతో వాదము మొదలైన చర్యల ద్వారా చాలా సమీపంగా, ఎంతో దగ్గఱగా స్పృశించారు. **తస్మాత్** అందువలన, **తే** వారు, **ఏనత్** దానిని, బ్రహ్మను అంటే, **బ్రహ్మేతి** ఇది బ్రహ్మము అని **ప్రథమః** మొదటగా ప్రథమంగా (మిగిలిన దేవతల కంటే ముందుగా), **విదాఞ్చకార** తెలుసుకొన్నవారు.

తస్మాద్వా ఇన్ద్రోఽతితరామివాన్యాన్దేవాన్స హ్యేనన్నేదిష్ఠం
పస్పర్శ స హ్యేనత్ప్రథమో విదాఞ్చకార బ్రహ్మేతి .. 4.3 ..

కాబట్టి, ఇంద్రుడు మిగిలిన దేవతలను అధిగమించాడు. ఎందుకంటే, బ్రహ్మమును ప్రథమంగా (మిగిలిన దేవతలందరి కన్నా ముందుగా) తెలుసుకొన్నవాడై, అతడు దానిని చాలా దగ్గఱగా స్పృశించగలిగాడు కనుక.

శంకరుల భాష్యం

యస్మాదగ్నివాయూ అపి ఇంద్రవాక్యాదేవ విదాంచక్రతుః, ఇంద్రేణ హి ఉమావాక్యాత్ప్రథమం శ్రుతం బ్రహ్మేతి ; తస్మాద్వై ఇంద్రః అతితరామివ అతిశేత ఇవ అన్యాన్ దేవాన్ . స హ్యేనన్నేదిష్ఠం పస్పర్శ యస్మాత్ స హ్యేనత్ప్రథమో విదాంచకార బ్రహ్మేత్యుక్తార్థం వాక్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అగ్ని, వాయువు కూడా (దానిని అంటే బ్రహ్మమును) ఇంద్రుని మాటలచేత తెలుసుకొన్నందున మరియు ఇంద్రుడు మొదటగా ఉమ పలుకుల వల్ల దానిని బ్రహ్మముగా తెలుసుకొన్నందున, **తస్మాత్ వై ఇంద్రః అతితరామ్ ఇవ** అందువలన, ఇంద్రుడు ఇతర దేవతలను అధిగమించాడు. **హి సహ ఏనత్ నేదిష్ఠమ్ పస్పర్శ** అతడు దానిని అత్యంత సమీపంగా స్పృశించినందున మరియు **సః హి ఏనత్ ప్రథమః విదాఞ్చకార బ్రహ్మ ఇతి** ఈ వాక్యము ఇంతకు ముందు శ్లోకంలో వివరింపబడింది. (అదే అర్థాన్నే ఇక్కడ కూడా తీసుకొనవలసిదని భావం.)

తస్యైష ఆదేశో యదేతద్విద్యుతో వ్యద్యుతదా[3]
ఇతీన్న్యమీమిషదా[3] ఇత్యధిదైవతమ్ .. 4.4 ..

ఇది (ఉపాసన గురించి) పోలిక ద్వారా ఉపదేశం. అది విద్యుత్తుమెరుపు లాంటిది మరియు కనురెప్ప పాటు లాంటిది. ఇవి (ఈ ఉదాహరణలు) దైవీ పరంగా.

శంకరుల భాష్యం

తస్య ప్రకృతస్య బ్రహ్మణః ఏషః ఆదేశః ఉపమోపదేశః . నిరుపమస్య బ్రహ్మణో యేనోపమానేనోపదేశః సోఽయమాదేశ ఇత్యుచ్యతే . కిం తత్ ? యదేతత్ ప్రసిద్ధం లోకే విద్యుతః వ్యద్యుతత్ విద్యోతనం కృతవదిత్యేతదనుపపన్నమితి విద్యుతో విద్యోతనమితి కల్ప్యతే . ఆ3 ఇత్యుపమార్థః . విద్యుతో విద్యోతనమివేత్యర్థః, 'యథా సకృద్విద్యుతం' (బృ. ఉ. 2 . 3 . 6) ఇతి శ్రుత్యంతరే చ దర్శనాత్ . విద్యుదివ హి సకృదాత్మానం దర్శయిత్వా తిరోభూతం బ్రహ్మ దేవేభ్యః . అథవా విద్యుతః 'తేజః' ఇత్యధ్యాహార్యం . వ్యద్యుతత్ విద్యోతితవత్ ఆ3 ఇవ . విద్యుతస్తేజః సకృద్విద్యోతితవదివేత్యభిప్రాయః . ఇతిశబ్దః ఆదేశప్రతినిర్దేశార్థః — ఇత్యయమాదేశ ఇతి . ఇచ్ఛబ్దః సముచ్చయార్థః . అయం చాపరస్తస్యాదేశః . కోఽసౌ ? న్యమీమిషత్ యథా చక్షుః . న్యమీమిషత్ నిమేషం కృతవత్ . స్వార్థే ణిచ్ . ఉపమార్థ ఏవ ఆకారః . చక్షుషో విషయం ప్రతి ప్రకాశతిరోభావ ఇవ చేత్యర్థః . ఇతి అధిదైవతం దేవతావిషయం బ్రహ్మణ ఉపమానదర్శనం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తస్య ప్రస్తుతం విచారణ చేస్తున్న ఆ బ్రహ్మ గురించిన, **ఏషః ఆదేశః** పోలిక ద్వారా చేసిన ఉపదేశం ఇది. పోలికయే లేని బ్రహ్మమును పోలిక సహాయంతో ఉపదేశించడమే ఆదేశః (ఉపమోపదేశః) ఆదేశం అనబడుతుంది. ఏమిటది? **యత్ ఏతత్** – అది విద్యుత్తుగా (మెరుపుగా) లోకంలో ప్రసిద్ధమైన విషయం. **విద్యుతః** వ్యద్యుతత్ అనగా బ్రహ్మ మెరుపును (విద్యుతః) వెలిగించాడు (వ్యద్యుతత్) (ఎక్కడినుండో వెలుగును తీసుకొచ్చి) అని అర్థం కాదు. కాబట్టి, అది మెరుపు తేజం అని భావించాలి. **అ**^{3} పోలిక అనే భావాన్నే సూచిస్తుంది. అంటే, 'అది మెరుపు తేజం లాంటిది' అని అర్థం (ఇదియే అంగీకరింపదగినది). ఎందుకంటే, వేరొక శ్రుతిలో, 'ఒక్క మెరుపుతేజం లాగా' ['యథా సకృద్విద్యుతం' (బృ.ఉ.2.3.6)] అని చెప్పబడినందున మరియు బ్రహ్మ దేవతలకు ఒక్కసారి గోచరమై అదృశ్యమైనందున. లేదా 'తేజస్సు' అనే పదాన్ని 'విద్యుతః' (మెరుపుయొక్క) పదానికి చేర్చాలి. 'వ్యద్యుతత్' (ఈ సందర్భంలో) అనగా వెలిగింది అని అర్థం, 'అ^{3}' అంటే అలా అయినది అని అర్థం. ఉద్దేశ్యమేమంటే, అది, మెరుపుయొక్క తేజంలా ఒక్కసారిగా వెలిగింది అని. 'ఇతి' పదం 'ఆదేశ' అనే పదాన్ని (ముందు చెప్పినదానిని) గుర్తు చేసేందుకు వాడినది. (అప్పుడు అర్థమేమంటే) ఇదియే

‘ఆదేశం’, పోలిక. ‘ఇత్’ పదం రెండిటి కలియికను సూచిస్తుంది. (అపుడు భావమేమంటే), ‘ఇక్కడ దానికి ఇంకొక పోలిక ఉంది’. ఏమిటది? **న్యమీమిషత్** రెప్పపాటు వేయుట, కను రెప్పలను తెరచుట, ఆర్పుట. (న్యమీమిషత్ లో) ప్రత్యయం దాని ధాతువు యొక్క అర్థంలోనే వాడబడింది. ఇక్కడ కూడా ‘అ^{3}’ పోలిక అనే భావాన్నే సూచిస్తుంది. అంటే, ‘అది కను రెప్ప తెరిచి మూసి వేసినట్లుగా’ అని భావం. **ఇతి అధిదైవతమ్** దైవీ సంబంధంగా బ్రహ్మమునకు ఈవిధమైన పోలికలు చూపబడుతున్నాయి.

అథాధ్యాత్మం యదేతద్గచ్ఛతీవ చ మనోఽనేన
చైతదుపస్మరత్యభీక్ష్ణగ్ం సంకల్పః **.. 4.5 ..**

ఇక, ఆత్మపరంగా ఆదేశమేమంటే, మనసు దానిని (బ్రహ్మమును) చేరినట్లు మరియు దానిని (ఆ బ్రహ్మమును) పలుమార్లు స్మరించినట్లు, దానిని తలచినట్లు అనిపిస్తుంది.

శంకరుల భాష్యం

అథ అనంతరం అధ్యాత్మం ప్రత్యగాత్మవిషయ ఆదేశ ఉచ్యతే . యదేతత్ గచ్ఛతీవ చ మనః . ఏతద్బ్రహ్మ ఢౌకత ఇవ విషయీకరోతీవ . యచ్చ అనేన

మనసా ఏతత్ బ్రహ్మ ఉపస్మరతి సమీపతః స్మరతి సాధకః అభీక్ష్ణం భృశం . సంకల్పశ్చ మనసో బ్రహ్మవిషయః . మనఉపాధికత్వాద్ధి మనసః సంకల్పస్మృత్యాదిప్రత్యయైరభివ్యజ్యతే బ్రహ్మ, విషయీక్రియమాణమివ . అతః స ఏష బ్రహ్మణోఽధ్యాత్మమాదేశః . విద్యున్నిమేషణవదధిదైవతం ద్రుతప్రకాశనధర్మి, అధ్యాత్మం చ మనఃప్రత్యయసమకాలాభివ్యక్తిధర్మి, ఇత్యేష ఆదేశః . ఏవమాదిశ్యమానం హి బ్రహ్మ మందబుద్ధిగమ్యం భవతీతి బ్రహ్మణ ఆదేశ ఉపదేశః . న హి నిరుపాధికమేవ బ్రహ్మ మందబుద్ధిభిరాకలయితుం శక్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అథ తరువాత, **అధ్యాత్మమ్** ఆత్మపరంగా, అంతర్యామిగా నున్న ప్రత్యగాత్మ విషయంగా, పోలికతో కూడిన ఆదేశం ఇస్తున్నారు. **యత్ ఏతత్** దీని అంతటినీ, ఆ బ్రహ్మమునంతటినీ, **గచ్ఛతి ఇవ చ మనః** మనసు ఆ బ్రహ్మములో ప్రవేశించినదాని వలే, ఒక వస్తువులాగా దానిని ఆక్రమించినదానివలె, **అనేన** ఆ మనసుచే సాధకుడు, **ఏతత్** దీనిని, ఈ బ్రహ్మమును, **సంకల్పః** ఆ బ్రహ్మమును గురించి మనసులో ఆలోచనగా **అభీక్ష్ణమ్** పలుమార్లు, **ఉపస్మరతి** సన్నిహితంగా స్మరిస్తాడు. పరిమిత ఉపాధి అయిన మనసు వల్ల, బ్రహ్మము ఆ మనసు యొక్క వివిధ స్థితులైన ఆలోచన, స్మృతి మొదలైన వాటివల్ల అది ఒక వస్తువులాగా

తెలుసుకొనబడినట్లు అన్పిస్తుంది. కాబట్టి, బ్రహ్మము గురించి ఉపమానాత్మకమైన ఈ ఆదేశం, ఆత్మపరంగా చెప్పబడింది. దైవీ పరంగా, బ్రహ్మము తనంతతాను మెరుపులాగా, కనురెప్ప పాటులో గోచరించుట ధర్మంగా కలది మరియు ఆత్మ పరంగా, మనసు వేర్వేరు స్థితులకు తగ్గట్టుగా రూపుదిద్దుకొనే ధర్మం కలది. (కనురెప్పపాటు అత్యల్ప వ్యవధి కలదనేది తెలిసిన విషయమే. బ్రహ్మయొక్క కార్యం నిర్వహించ గల శక్తి కూడా అలాటిదే. ఎట్టి ఆటంకమూ, ప్రయత్నమూ లేకపోవడంచేత సృష్టి మొదలైన కార్యాలను వేగంగా నిర్వహింపగల శక్తి అనేది బ్రహ్మకు గల దైవీ పరమైన ధర్మం. మెరుపు యొక్క తేజస్సు లోకాన్నంతటినీ ఒక్కసారిగా వ్యాపిస్తుంది. అలాగే, సహజమైన అధిగమించలేని వెలుగే బ్రహ్మము. అది సర్వము యొక్క సృష్టి మొదలైన వాటిని వేగవంతంగా నిర్వహిస్తుంది మరియు పరమ అతిశయం గలది – ఆనందగిరి టీక). (సాధకుడు ఈ విధంగా ధ్యానం చేయాలి. "జ్యోతి స్వరూపమైన బ్రహ్మము వద్దకు మనసు సాగుతోంది". అక్కడ, విశ్రమిస్తుంది. ఈ రూపంలోని ఉపదేశం ఆధ్యాత్మిక పరమైనది. ప్రత్యగాత్మయైన బ్రహ్మ, "నా మనసులోని ఆలోచనలు ఆ బ్రహ్మ చుట్టూ పరిభ్రమిస్తున్నాయి" అని ధ్యానించే వానికి గోచరిస్తుంది. - ఆనందగిరి టీక). ఉపమానాలతో బ్రహ్మము గురించిన ఉపదేశమిది. ఉపమానాలను ఉదహరించి బ్రహ్మను

వివరించవలసిన అవసరమేమంటే, మంద బుద్ధులైన వారికి అలా బోధిస్తే తేలికగా అవగాహన చేసుకొంటారని. పరిమితులు పేటికీ లోబడని బ్రహ్మమును మంద బుద్ధులు అవగాహన చేసుకొనలేరు.

తద్ధ తద్వనం నామ తద్వనమిత్యుపాసితవ్యం స య ఏతదేవం
వేదాభి హైనంగ్ం సర్వాణి భూతాని సంవాఞ్ఛన్తి .. 4.6 ..

ఆ బ్రహ్మ ఆరాధింపతగినదని సమస్త ప్రాణులకు తెలిసినదే. కాబట్టి, 'తద్వన' అనే నామంతో దానిని ధ్యానించాలి. సర్వభూతములు ఆ విధంగా ధ్యానించే వానిని ప్రార్థిస్తాయి.

<u>శంకరుల భాష్యం</u>

కించ, తత్ బ్రహ్మ హ కిల తద్వనం నామ తస్య వనం తద్వనం తస్య ప్రాణిజాతస్య ప్రత్యగాత్మభూతత్వాద్వనం వననీయం సంభజనీయం . అతః తద్వనం నామ ; ప్రఖ్యాతం బ్రహ్మ తద్వనమితి యతః, తస్మాత్ తద్వనమితి అనేనైవ గుణాభిధానేన ఉపాసితవ్యం చింతనీయం . అనేన నామ్నోపాసనస్య ఫలమాహ — స యః కశ్చిత్ ఏతత్ యథోక్తం బ్రహ్మ ఏవం యథోక్తగుణం వేద ఉపాస్తే అభి హ ఏనం ఉపాసకం సర్వాణి భూతాని అభి సంవాంఛంతి హ ప్రార్థయంత ఏవ యథా బ్రహ్మ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

మరింకా, **తత్** ఆ బ్రహ్మ, **హ** నిజంగా, **తద్వనం నామ** 'తద్వనం' అన్న పదం 'తస్య' అతని, 'వనమ్'– ఆరాధనీయం అన్న పదాల కలయిక. అది సర్వ ప్రాణులకు ఆరాధనీయమైనది. ఎందుకంటే, అది అన్ని ప్రాణులలో అంతర్యామియై ఉన్న ఆత్మ. కాబట్టి, బ్రహ్మము 'తద్వనమ్ నామ' సర్వ భూతములకూ ఆరాధనీయునిగా తెలిసినవాడు. అది 'తద్వన' కాబట్టి, **తద్వవనమ్ ఇతి** అనగా 'తద్వన' అన్న దాని (ఆ బ్రహ్మము) యొక్క గుణమేదైతే ఉన్నదో ఆ నామము ద్వారా. అది **ఉపాసితవ్యమ్** ధ్యానింప తగినది. (తరువాతి) శ్లోక భాగం ఈ నామంతో చేయబడిన ధ్యానం వల్ల కలిగే ఫలితాన్ని చెప్తోంది. **ఏతత్** పైన చెప్పిన ఈ బ్రహ్మన్ని, **ఏవం** అలా పైన చెప్పిన గుణములు కలదిగా, **సః యః** ఎవరైతే, **వేద** ధ్యానం చేస్తారో, **ఏనమ్** అతనిని, ఆ ధ్యానపరుణ్ణి, **సర్వాణి భూతాని** అన్ని ప్రాణులూ, **హ** నిజంగా, **సంవాఞ్ఛన్తి** ప్రార్థిస్తాయి, అవి బ్రహ్మమును ఏవిధంగా ప్రార్థిస్తాయో ఆవిధంగా.

ఉపనిషదం భో బ్రూహీత్యుక్తా త ఉపనిషద్బ్రాహ్మీం వావ త
ఉపనిషదమబ్రూమేతి **.. 4.7 ..**

(శిష్యుడు:) "అయ్యా, రహస్యమైన జ్ఞానాన్ని బోధించండి." (గురువు:) "నీకు రహస్యమైన జ్ఞానాన్ని బోధించాను. నేను నీకు బ్రహ్మము యొక్క రహస్యమైన జ్ఞానాన్నే బోధించాను."

శంకరుల భాష్యం

ఏవమనుశిష్టః శిష్య ఆచార్యమువాచ — ఉపనిషదం రహస్యం యచ్చింత్యం భో భగవన్ బ్రూహి ఇతి . ఏవముక్తవతి శిష్యే ఆహాచార్యః — ఉక్తా అభిహితా తే తవ ఉపనిషత్ . కా పునః సేత్యాహ — బ్రాహ్మీం బ్రహ్మణః పరమాత్మన ఇయం బ్రాహ్మీ తాం , పరమాత్మవిషయత్వాదతీతవిజ్ఞానస్య, వావ ఏవ తే ఉపనిషదమబ్రూమేతి ఉక్తామేవ పరమాత్మవిషయామ్ ఉపనిషదమబ్రూమేత్యవధారయత్యుత్తరార్థం . పరమాత్మవిషయామ్ ఉపనిషదం శ్రుతవతః ఉపనిషదం భో బ్రూహీతి పృచ్ఛతః శిష్యస్య కోఽభిప్రాయః ? యది తావచ్ఛ్రుతస్యార్థస్య ప్రశ్నః కృతః, తతః పిష్టపేషణవత్పునరుక్తోఽనర్థకః ప్రశ్నః స్యాత్ . అథ సావశేషోక్తోపనిషత్స్యాత్ , తతస్తస్యాః ఫలవచనేనోపసంహారో న యుక్తః 'ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవంతి' (కే. ఉ. 2 . 5) ఇతి . తస్మాదుక్తోపనిషచ్ఛేషవిషయోఽపి ప్రశ్నోఽనుపపన్న ఏవ, అనవశేషితత్వాత్ . కస్తర్హ్యభిప్రాయః ప్రష్టురితి . ఉచ్యతే . కిం పూర్వోక్తోపనిషచ్ఛేషతయా తత్సహకారిసాధనాంతరాపేక్షా, అథ నిరపేక్షైవ ? సాపేక్షా చేదపేక్షితవిషయాముపనిషదం బ్రూహి . అథ నిరపేక్షా చేదవధారయ పిప్పలాదవన్నాతః పరమస్తీత్యేవమభిప్రాయః . ఏతదుపపన్నమాచార్యస్య అవధారణ వచనం 'ఉక్తా త ఉపనిషత్' ఇతి . నను నావధారణమిదం ,

యతోఽన్యద్వక్తవ్యమాహ 'తస్యై తపో దమః' (కే. ఉ. 4 . 8) ఇత్యాది . సత్యం , వక్తవ్యముచ్యతే ఆచార్యేణ . న తూక్తోపనిషచ్ఛేషతయా తత్సహకారిసాధనాంతరాభిప్రాయేణ వా ; కింతు బ్రహ్మవిద్యాప్రాప్త్యుపాయాభిప్రాయేణ వేదైస్తదంగైశ్చ సహపాఠేన సమీకరణాత్తపఃప్రభృతీనాం . న హి వేదానాం శిక్షాద్యంగానాం చ సాక్షాద్బ్రహ్మవిద్యాశేషత్వం తత్సహకారిసాధనత్వం వా సంభవతి . సహపఠితానామపి యథాయోగం విభజ్య వినియోగః స్యాదితి చేత్ ; యథా సూక్తవాకానుమంత్రణమంత్రాణాం యథాదైవతం విభాగః, తథా తపోదమకర్మసత్యాదీనామపి బ్రహ్మవిద్యాశేషత్వం తత్సహకారిసాధనత్వం వేతి కల్ప్యతే . వేదానాం తదంగానాం చార్థప్రకాశకత్వేన కర్మాత్మజ్ఞానోపాయత్వమిత్యేవం హ్యయం విభాగో యుజ్యతే అర్థసంబంధోపపత్తిసామర్థ్యాదితి చేత్ , న ; అయుక్తేః . న హ్యయం విభాగో ఘటనాం ప్రాంచతి . న హి సర్వక్రియాకారకఫలభేదబుద్ధితిరస్కారిణ్యా బ్రహ్మవిద్యాయాః శేషాపేక్షా సహకారిసాధనసంబంధో వా యుజ్యతే . సర్వవిషయవ్యావృత్తప్రత్యగాత్మవిషయనిష్ఠత్వాచ్చ బ్రహ్మవిద్యాయాస్తత్ఫలస్య చ నిఃశ్రేయసస్య . 'మోక్షమిచ్ఛన్సదా కర్మ త్యజేదేవ ససాధనం . త్యజతైవ హి తజ్జ్ఞేయం త్యక్తుః ప్రత్యక్పరం పదం' (?) తస్మాత్కర్మణాం సహకారిత్వం కర్మశేషాపేక్షా వా న జ్ఞానస్యోపపద్యతే . తతోఽసదేవ సూక్తవాకానుమంత్రణవద్యథాయోగం విభాగ ఇతి . తస్మాదవధారణార్థతైవ ప్రశ్నప్రతివచనస్యోపపద్యతే . ఏతావత్యేవేయముపనిషదుక్తాన్యనిరపేక్షా అమృతత్వాయ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఆ విధంగా ఉపదేశించిన తరువాత, శిష్యుడు గురువుతో, **భోః** అయ్యా, **ఉపనిషదమ్** విచారించదగిన ఆ రహస్యాన్ని, **బ్రూహి** బోధించండి 'ఇతి' అని పలికిన శిష్యునితో, గురువు ఇలా అన్నాడు, **తే** నీకు **ఉపనిషద్** ఆ రహస్య జ్ఞానము **ఉక్త** చెప్పబడింది. 'తిరిగి అదేమిటి?' అన్న ప్రశ్నకు సమాధానంగా గురువు అంటున్నాడు, **తే** నీకు, **బ్రాహ్మీమ్** బ్రహ్మను గురించిన, పరమాత్మను గురించిన **ఉపనిషదమ్ వావ అబ్రూమ ఇతి** ఈ రహస్యాన్నే నేను బోధించాను,. ఎందువల్లనంటే, బోధింపబడినది పరమాత్మకు సంబంధించిన జ్ఞానమే. చెప్పబోయే దానికి వేరుగా ఉండేందుకై, గురువు తన బోధను ఈ విధంగా విస్తరిస్తున్నాడు. "నేను నీకు బోధించిన రహస్య జ్ఞానము, పరమాత్మ యొక్క రహస్య జ్ఞానమే కాని మరొకటి కాదు."

సందేహం : బ్రహ్మగురించిన రహస్యజ్ఞానాన్ని విన్నవాడు, "అయ్యా, రహస్యమైన జ్ఞానాన్ని బోధించండి" అని అడగడంలో అతని అభిప్రాయమేమిటి? ఇపుడు అడిగిన ప్రశ్న అప్పటికే విన్నదాన్ని గురించి అయితే అది ప్రశ్నించిన దానినే తిరిగి ప్రశ్నించడం, పిండిని మరలా పిండి చేయడంలాగా వృథా. మరి, ముందు చెప్పబడ్డ రహస్య జ్ఞానం అసంపూర్ణమైతే, దాని ఫలితాన్ని 'ధీరులు లోకమునుండి విముఖులై మృతిలేని వారౌతారు' ['ప్రేత్యాస్మాల్లోకాదమృతా

భవంతి'(కే.ఉ.2.5)] అంటూ చెప్పడం ఉచితం కాదు. ఇప్పటికే బోధింపబడిన రహస్యజ్ఞానంలో ఏదైనా ఇంకనూ విశదపరచబడని భాగం మిగిలి ఉందనుకోవడానికి, అలాటి శేషత్వం ఏమీ లేనందున, ఆ ప్రశ్న ఖచ్చితంగా సరియైనది కాదు. మరి, అలా ప్రశ్నించిన వాని ఉద్దేశ్యమేమిటి?

సమాధానం : శిష్యుని అభిప్రాయం బోధింపబడిన రహస్యజ్ఞానానికి అనుబంధంగా (ఇతరమైనది) ఏదైనా అవసరమా? అవసరం లేదా? అవసరమైతే, ఆ రహస్యజ్ఞానానికి అనుబంధమైన ఆ అవసరమైన దానిని బోధించండి. అలా కాకపోతే, పిప్పలాదునిలా 'ఇంతకు మించి ఏమీలేదు' ['నాతః పరమస్తీతి' (ప్ర.ఉ.6.7)] అని అంతిమ నిర్ధారణ చేయండి. ఆవిధంగా గురువు, 'ఉక్తా త ఉపనిషత్' నీకు ఆ రహస్యజ్ఞానాన్నే బోధించాను అని అంతిమ నిర్ధారణ చేశాడు.

సందేహం : ఇది అంతిమ నిర్ధారణ కాదేమో, ఎందుకంటే, ఇంతకు ముందు చెప్పినదానికి అదనంగా 'ఏకాగ్రత, ఇంద్రియ విషయాల నిరోధం, యజ్ఞములు, మొదలైనవి దాని పాదాలు....' ['తస్యై తపో దమః' (కే.ఉ.4.8) అంటూ రాబోయే శ్లోకంలో చెప్పబోతున్నది.

సమాధానం : ఒక క్రొత్త విషయం చెప్పబోతున్నమాట నిజమే. కాని, అది రహస్యజ్ఞానములో ఒక భాగంగా చేర్చబడేందుకు కాదు లేదా దానికి అనుబంధంగాగానూ కాదు. కాని, అది బ్రహ్మజ్ఞానము

పొందేందుకు సాధనంగా చెప్పబడబోతోంది. ఎందుకంటే, తపస్సు (ఏకాగ్రత) మొదలైనవి వేదములు మరియు దాని ఉపాంగములతో కలిపి ఒకే శ్లోకంలో చెప్పబడుతున్నందున, తపస్సునకు వేదములు మరియు దాని ఉపాంగములతో సమాన స్థాయి ఇవ్వబడినది మరియు వేదము, దాని ఉపాంగములైన ఛందస్సు, శిక్షా, వ్యాకరణము, మొదలైనవి బ్రహ్మజ్ఞానములో భాగములుగాని, బ్రహ్మజ్ఞానమునకు అనుబంధములు కాని కావు. (కాబట్టి, వేదములు మరియు దాని ఉపాంగములు ఎలా బ్రహ్మజ్ఞానానికి భాగములు గాని, అనుబంధములు గాని కావో, అలాగే వాటితో సమాన స్థాయి ఇవ్వబడిన తపస్సు కూడా బ్రహ్మజ్ఞానానికి భాగముగాని, అనుబంధముగాని కాదు). (భాగము అంటే, ఫలితాన్ని పొందడంలో తనవంతు పాత్ర నిర్వహించేది అని అర్థం. సహకారి అంటే, అది మొత్తం కార్యక్రమంలో ఒక భాగం కానవసరంలేకుండానే, ముఖ్యమైన క్రతువుతో కలిపి చేయబడేది అని అర్థం. ఈ రెండింటిమీద కూడా ఫలితం ఆధారపడి ఉంటుంది. – ఆనందగిరి టీక)

సందేహం : ఒకేచోట చెప్పబడినప్పటికీ, ఒక్కొక్క విషయానికి దానికి తగిన ప్రయోజనముంటుంది. కాదా? యజ్ఞాంతంలో, అనేక దేవతలను ఆవాహన చేసే మంత్రములతో కూడిన సూక్తములు, ఒక్కొక్క దేవతను ఉద్దేశించి చేయబడినట్లుగానే, ఏకాగ్రత, ఆత్మ

సంయమనం, క్రతువులు, సత్యం, మొదలైనవి, వాటివాటికి తగినట్లుగా బ్రహ్మజ్ఞానములో భాగములుగా గాని, అనుబంధములుగా గాని అవుతాయి. (అన్ని ఆహుతులూ ఇవ్వబడిన తరువాత, దేవతలను ఈ మంత్రంతో ఆవాహన చేస్తారు. "అగ్నిరిదం హవిరజుషతావీవృథత మహో జ్యాయో-కృత అగ్నీషోమావిదం హవిరజుషేతామవీవృధేతాం మహీ జ్యాయో-క్రాతామ్." ఈ మంత్రంలో అనేక దేవతలను ఉదహరించినప్పటికీ, చివరలో ఏ దేవతకైతే ప్రత్యేకమైన ఆహుతి ఇవ్వబడుతుందో, ఆ దేవతను ఆవాహన చేయడం సరియైనది. అపుడు, ఆ ప్రాముఖ్యతకు తగ్గట్టుగా ఈ మంత్రాన్నే ఉపయోగిస్తారు. అలాగే, ఏకాగ్రత మొదలైనవి కూడా జ్ఞానములో అంగాలుగాఉపయోగిస్తాయి – ఆనందగిరి టీక). వేదములు, దాని ఉపాంగములు వాటి వాటి తాత్పర్యానుసారము ఆత్మ జ్ఞానానికి లేదా కర్మకాండకు సాధనములు. పదాల ప్రాముఖ్యత, వాటి మధ్య సంబంధము, హేతుబద్ధత లను పరిగణనలోకి తీసుకొన్నట్లైతే, ఈ విధమైన విభాగము సరియైనదే అవుతుంది. (ఒకవేళ) ఈ విధమైన వాదనను ముందుకు తీసుకువెళితే?

సమాధానం : కాదు. ఎందుకంటే అది సహేతుకము కానందున. బ్రహ్మజ్ఞానము, కార్యములు, కర్తలు, ఫలితాలనే భిన్నత్వాలను

నిరాకరిస్తున్నందున, అది తనలోని వివిధ భాగాలపై గాని లేదా ఇతరములతోటి అనుబంధంతోగాని ఆధారపడియుంటుంది అనడం హేతుబద్ధం కాదు. ఎందువల్లనంటే, బ్రహ్మజ్ఞానము, దాని ఫలితము, ముక్తి అనేవి, ఏ విషయంతోనూ సంబంధంలేని ఆత్మ యొక్క విషయాలు మాత్రమే. 'మోక్షాన్ని కోరేవాడు ఎల్లవేళలా అన్ని కర్మలను వాటి సహకార సాధనలతో సహా త్యజించాలి. 'త్యజించినవాడే దానిని తెలుసుకొంటాడు. పరమపదమైనదదే ప్రత్యగాత్మగా త్యాగి తెలుసుకొంటాడు.' ['మోక్షమిచ్ఛన్సదా కర్మ త్యజేదేవ ససాధనం . త్యజతైవ హి తజ్జ్ఞేయం త్యక్తుః ప్రత్యక్పరం పదం' (అని శ్రుతి వాక్యం)]. కాబట్టి, హేతురీత్యా కర్మ జ్ఞానానికి అనుబంధము గాని, ప్రోత్సహించేది కాని కాదు. కాబట్టి, యజ్ఞాంతంలో మంత్రపూర్వకంగా చేసే ఆవాహనతో పోల్చి విభాగము (ఏకాగ్రత మొదలైనవిగా) చేయడం సరియైనది కాదు. కాబట్టి, ఈ సందేహ, సమాధానాలు చెప్పబడిన ఉద్దేశ్యం ఏమంటే, "ఆ చెప్పబడిన రహస్యబోధ అంతవరకు మాత్రమే విస్తరింపబడింది. ఇతరములు వేటిపైనా ఆధారపడకుండా జ్ఞానము పొందడానికి అది సరిపడుతుంది" అని పరిమితిని నిర్ణయించడం.

తస్యై తపో దమః కర్మేతి ప్రతిష్ఠా వేదాః సర్వాఙ్గాని సత్యమాయతనమ్ .. 4.8 ..

తపస్సు, ఇంద్రియ విషయ నిరోధము, కర్మలు, మొదలైనవి దాని పాదములు, వేదములు దాని సర్వ అంగములు, సత్యము దాని నివాసం.

శంకరుల భాష్యం

యామిమాం బ్రాహ్మీముపనిషదం తవాగ్రేఽబ్రూమేతి తస్యై తస్యా ఉక్తాయా ఉపనిషదః ప్రాప్త్యుపాయభూతాని తపఆదీని . తపః కాయేంద్రియమనసాం సమాధానం . దమః ఉపశమః . కర్మ అగ్నిహోత్రాది . ఏతైర్హి సంస్కృతస్య సత్త్వశుద్ధిద్వారా తత్త్వజ్ఞానోత్పత్తిర్దృష్టా . దృష్టా హ్యమృదితకల్మషస్యోక్తేఽపి బ్రహ్మణ్యప్రతిపత్తిర్విపరీతప్రతిపత్తిశ్చ, యథేంద్రవిరోచనప్రభృతీనాం . తస్మాదిహ వాతీతేషు వా బహుషు జన్మాంతరేషు తపఆదిభిః కృతసత్త్వశుద్ధేర్జ్ఞానం సముత్పద్యతే యథాశ్రుతం ; 'యస్య దేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ . తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః' (శ్వే. ఉ. 6 . 23) ఇతి మంత్రవర్ణాత్ . 'జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః' (మో. 204 . 8) ఇతి స్మృతేశ్చ . ఇతిశబ్దః ఉపలక్షణత్వప్రదర్శనార్థః . ఇతి ఏవమాద్యన్యదపి జ్ఞానోత్పత్తేరుపకారకం

'అమానిత్వమదంభిత్వం' (భ. గీ. 13 . 7) ఇత్యాద్యుపదర్శితం భవతి . ప్రతిష్ఠా పాదౌ పాదావివాస్యాః ; తేషు హి సత్సు ప్రతితిష్ఠతి బ్రహ్మవిద్యా ప్రవర్తతే, పద్భ్యామివ పురుషః . వేదాశ్చత్వారః సర్వాణి చాంగాని శిక్షాదీని షట్ కర్మజ్ఞానప్రకాశకత్వాద్వేదానాం తద్రక్షణార్థత్వాదంగానాం ప్రతిష్ఠాత్వం . అథవా, ప్రతిష్ఠాశబ్దస్య పాదరూపకల్పనార్థత్వాద్వేదాస్త్వితరాణి సర్వాంగాని శిరఆదీని . అస్మిన్పక్షే శిక్షాదీనాం వేదగ్రహణేనైవ గ్రహణం కృతం ప్రత్యేతవ్యం . అంగిని హి గృహీతేఽఙ్గాని గృహీతాన్యేవ భవంతి, తదాయత్తత్వాదంగానాం . సత్యం ఆయతనం యత్ర తిష్ఠత్యుపనిషత్ తదాయతనం . సత్యమితి అమాయితా అకౌటిల్యం వాఙ్మనఃకాయానాం . తేషు హ్యాశ్రయతి విద్యా యే అమాయావినః సాధవః, నాసురప్రకృతిషు మాయావిషు ; 'న యేషు జిహ్మమనృతం న మాయా చ' (ప్ర. ఉ. 1 . 16) ఇతి శ్రుతేః . తస్మాత్సత్యమాయతనమితి కల్ప్యతే . తపఆదిష్వేవ ప్రతిష్ఠాత్వేన ప్రాప్తస్య సత్యస్య పునరాయతనత్వేన గ్రహణం సాధనాతిశయత్వజ్ఞాపనార్థం . 'అశ్వమేధసహస్రం చ సత్యం చ తులయా ధృతం . అశ్వమేధసహస్రాచ్చ సత్యమేకం విశిష్యతే' (మహాభా. ఆ. 74 . 103) ఇతి స్మృతేః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తపము మొదలైనవి నేను ఇంతకు ముందు నీకు చెప్పిన బ్రహ్మము గురించిన ఆ రహస్యజ్ఞానమును పొందేందుకు సాధనాలు. **తపః** దేహం, ఇంద్రియాలు, మనసు (ఈ మూడింటి)

యొక్క ఏకాగ్రత, **దమః** నిరోధము (ఇంద్రియ విషయాల పట్ల), **కర్మ** కర్మలు, అగ్నిహోత్రము మొదలైనవి. (ఇవి సాధనాలు). ఎందుకంటే, ఈ సాధనాలతో హృదయాన్ని శుద్ధంచేసుకొని మనిషి పవిత్రతను సంతరించుకొన్నప్పుడే, బ్రహ్మజ్ఞానం ఉదయిస్తుంది. అది అనుభవానికి సంబంధించిన విషయం. ఎలాగంటే, బ్రహ్మను గురించి చెప్పినప్పటికీ, పాపములు హరింపచేసుకొనని వాడు ఇంద్రుడు మరియు విరోచనుడి లాగా దానిని అర్థంచేసుకొనలేక పోవడం గానీ లేదా పొరపాటుగా అర్థం చేసుకోవడం గానీ జరుగుతుంది. వేదములు బోధించిన జ్ఞానం, ఇప్పటి జన్మలోగానీ గత జన్మలలోగాని చేసిన తపము మొదలైన సాధనల వలన శుద్ధమైన మనసు గల వానిలో, ఈ క్రింది వేదమంత్రంలో చెప్పినట్లుగా, ఉదయిస్తుంది. ‘ఎవరైతే పరమాత్మయందు పరమభక్తి కలిగి ఉంటారో, ఎవరైతే గురువునందు కూడా పరమాత్మయందు వలెనే పరమభక్తి కలిగి ఉంటారో, వారికి బోధింపబడిన ఈ విషయాలు ప్రకాశితమవుతాయి’ [‘యస్య దేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ. తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః’ (శ్వే.ఉ.6.23)]. ‘పాపకర్మలు నశించిన పురుషునకు జ్ఞానం ఉదయిస్తుంది’ [‘జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః’ (మో.204.8)] అని స్మృతి చెప్తోంది. ‘ఇతి’ పదం ఇటువంటివి అనేకము అనే లక్షణార్థంలో ఉపయోగింపబడింది.

అంటే, ‘ఇతి’ పదం వల్ల వీటికి తోడు (తపము మొదలైన వాటికి తోడు) జ్ఞానోదయమునకు సహకరించే మరికొన్ని ఇతర విషయాలు అని అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు, ‘వినయం, అణకువ’ [‘అమానిత్వం, అదంభిత్వం’ (భ.గీ.13.7)] అని భగవద్గీతలో (మరికొన్నిసాధనలు చెప్పబడ్డవి). (తపము మొదలైనవి) **ప్రతిష్ఠా** రెండు పాదాలు, పునాదులు (ఉషనిషత్ జ్ఞానానికి), ఎందుకంటే, ఇవి ఉంటే, మనిషి తన కాళ్ళతో స్థిరంగానూ కదలుతూనూ ఉన్నట్లుగా, బ్రహ్మ జ్ఞానము స్థిరంగానూ మరియు క్రియాశీలంగానూ ఉంటుంది. **వేదాః** నాలుగు వేదములు, మరియు **సర్వాంగాణి** ఆరు ఉపాంగములు (ఛందస్సు, శిక్ష, వ్యాకరణము, మొదలైనవి) (అవి కూడా పాదములే). వేదములు పాదములు ఎందుకంటే, అవి కర్మను జ్ఞానాన్ని బోధిస్తున్నందున. మరియు, ‘సర్వ అంగాని’, అన్ని వేదాంగములు కూడా, ఎందుకంటే, అవి వేదముల రక్షణ కొరకు ఉద్దేశించినవి కాబట్టి. లేదా, ప్రతిష్ఠా పదము (బ్రహ్మజ్ఞానము యొక్క) రెండు పాదాలుగా చిత్రింపబడినందున, వేదములు దాని సర్వాంగాణి - తలతో మొదలైన మిగిలిన అన్ని అవయవములు. ఈ సందర్భంలో, ఛందస్సు, శిక్ష మొదలైన అంగములు ‘వేదములు’ అన్న శబ్దంలో ఇమిడినట్లు అర్థంచేసుకోవాలి. ఎందుకంటే, ముఖ్యమైన విషయాన్ని చెపితే, దానిపై ఆధారపడిన భాగాలను

కూడా కలిపి చెప్పినట్లే. **సత్యమ్ ఆయతనమ్** సత్యము ఆయతనము, రహస్యజ్ఞానము యొక్క నివాస స్థానం. 'సత్య' అనగా వాక్కు, మనసు, దేహములకు మోసము మరియు వంచన నుండి స్వేచ్ఛ. ఎందుకంటే, ఎవరైతే వంచన లేని వారో, పవిత్రులో వారిలోనే జ్ఞానము వసిస్తుంది. రాక్షస ప్రవృత్తి, కపటము గల వారిలో కాదు. 'ఎక్కడ వంచన, అసత్యం, ద్రోహము లేదో' ['న యేషు జిహ్మమనృతం న మాయా చ' (ప్ర.ఉ.1.16)] అని శ్రుతి చెప్పింది. కాబట్టి, సత్య అనేది నివాసంగా చిత్రించబడింది. తపము మొదలైనవి దాని పాదాలే అని చెప్పి, మరలా సత్యము దాని నివాసమనే ఊహ చేయడం ఎందుకంటే (బ్రహ్మజ్ఞానమును పొందే) సాధనగా అది మిగిలినవాటిని (ఇతర సాధనలను) అధిగమించేది అవడం వల్ల. ఎందువలనంటే, 'వేయి అశ్వమేధ యాగములను మరియు సత్యాన్ని ఒక త్రాసులో తూస్తే ఒక్క సత్యమే వేయి అశ్వమేధ యాగములకన్నా అధికమైన బరువుకలదౌతుంది' ['అశ్వమేధసహస్రాచ్చ సత్యమేకం విశిష్యతే' (మహాభా.ఆ. 74.103)] అని స్మృతి చెప్పింది.

యో వా ఏతామేవం వేదాపహత్య పాప్మానమనన్తే స్వర్గే లోకే
జ్యేయే ప్రతితిష్ఠతి ప్రతితిష్ఠతి .. 4.9 ..

ఎవరైనా, దీనిని ఈ విధంగా తెలుసుకొంటే, పాపములను నిర్మూలించుకొని, అనంతం ఆనందమయం ఉత్కృష్టమైన బ్రహ్మంలో స్థిరంగా కూర్చుంటాడు. స్థిరంగా కూర్చుంటాడు.

శంకరుల భాష్యం

యో వై ఏతాం బ్రహ్మవిద్యాం 'కేనేషితం' (కే. ఉ. 1 . 1) ఇత్యాదినా యథోక్తాం ఏవం మహాభాగాం 'బ్రహ్మ హ దేవేభ్యః' (కే. ఉ. 3 . 1) ఇత్యాదినా స్తుతాం సర్వవిద్యాప్రతిష్ఠాం వేద . 'అమృతత్వం హి విందతే' (కే. ఉ. 2 . 4) ఇత్యుక్తమపి బ్రహ్మవిద్యాఫలమంతే నిగమయతి — అపహత్య పాప్మానం అవిద్యాకామకర్మలక్షణం సంసారబీజం విధూయ అనంతే అపర్యంతే స్వర్గే లోకే సుఖాత్మకే బ్రహ్మణీత్యేతత్ . అనంతే ఇతి విశేషణాన్న త్రివిష్టపే అనంతశబ్ద ఔపచారికోఽపి స్యాదిత్యత ఆహ — జ్యేయే ఇతి . జ్యేయే జ్యాయసి సర్వమహత్తరే స్వాత్మని ముఖ్యే ఏవ ప్రతితిష్ఠతి . న పునః సంసారమాపద్యత ఇత్యభిప్రాయః ..

.. ఇతి చతుర్థఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యః వై ఎవరైనా, **వేద ఏవమ్** ఆవిధంగా, బోధించిన విధంగా, **ఏతమ్** ఈ విషయాన్ని, 'కేనేషితం' (కే.ఉ.1.1) తో మొదలైన ఈ శ్లోకాలలో బోధింపబడిన బ్రహ్మజ్ఞానాన్ని, 'బ్రహ్మ హ దేవేభ్యః'

(కే.ఉ.3.1) అని మొదలయ్యే స్తుతులచే కీర్తించబడిన దాన్ని, 'సర్వవిద్యాప్రతిష్ఠాం' (ముం.ఉ.1.1.1) అని అన్ని విద్యలకు ఆధారమైన దాన్ని, తెలుసుకొంటాడో (అని అభిప్రాయం). 'అమృతత్వం హి విందతే' (కే.ఉ.2.4) అని బ్రహ్మజ్ఞాన ఫలాన్ని ప్రసాదించినప్పటికీ, చివరకు ముగింపు వాక్యంలో, **అపహత పాప్మానమ్** పాపమును నిర్మూలించుకొని, కోరికలు, కర్మలతో కూడిన సంసారానికి మూలంగా బీజరూపంలోనున్న అవిద్యను నివృత్తి చేసుకొని, **అనంత స్వర్గే లోకే జ్యేయే** అంటే అంతా ఆనందమే అయిన అనంతమైన, అత్యున్నతమైన బ్రహ్మలో - 'అనంత' అన్న విశేషణం వల్ల, 'స్వర్గ' అనగా భోగస్థానమైన స్వర్గలోకం కాదు - **ప్రతితిష్ఠతి** స్థిరంగా ఉండిపోతాడు. పోనీ, అవధి లేని (అనంత) శబ్దానికి ఏదైనా ఇతరగౌణార్థాన్ని తీసుకొన్నా, శ్లోక పాఠంలో 'జ్యేయే' అనగా ఉన్నతమైన, అన్నింటికన్నా గొప్పది అన్న పరిమితులు లేనిదైన తన ఆత్మ అనే ప్రాథమిక భావమే సూచింపబడుతుంది. అట్టివాడు ఈ లోకానికి తిరిగి రాడు అనేది అభిప్రాయం.

(చతుర్థ ఖండ భాష్యం సమాప్తం)

శాన్తి మంత్రం

ఓం ఆప్యాయన్తు మమాఙ్గాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో బలమిన్ద్రియాణి
చ సర్వాణి సర్వం బ్రహ్మౌపనిషదం మాహం బ్రహ్మ నిరాకుర్యాం మా
మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం మేస్తు తదాత్మని
నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సన్తు తే మయి సన్తు

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

శ్రీమత్ ఆది శంకరాచార్యుల కేనోపనిషత్ వాక్యభాష్యానికి తెలుగు అనువాదము

శంకరుల ఉపక్రమ భాష్యం

సమాప్తం కర్మాత్మభూతప్రాణవిషయం విజ్ఞానం కర్మ చానేకప్రకారం , యయోర్వికల్పసముచ్చయానుష్ఠానాద్దక్షిణోత్తరాభ్యాం సృతిభ్యామావృత్త్యనావృత్తీ భవతః . అత ఊర్ధ్వం ఫలనిరపేక్షజ్ఞానకర్మసముచ్చయానుష్ఠానాత్కృతాత్మసంస్కారస్య ఉచ్ఛిన్నాత్మజ్ఞానప్రతిబంధకస్య ద్వైతవిషయదోషదర్శినః నిర్జ్ఞాతాశేషబాహ్యవిషయత్వాత్ సంసారబీజమజ్ఞానముచ్చిచ్ఛిత్సతః ప్రత్యగాత్మవిషయజిజ్ఞాసోః 'కేనేషితం . . . ' ఇత్యాత్మస్వరూపతత్త్వవిజ్ఞానాయ అయమధ్యాయ ఆరభ్యతే . తేన చ మృత్యుపదమజ్ఞానముచ్ఛేత్తవ్యం ; తత్తంత్రో హి సంసారో యతః . అనధిగతత్వాదాత్మనో యుక్తా తదధిగమాయ తద్విషయా జిజ్ఞాసా . కర్మవిషయే చానుక్తిస్తద్విరోధిత్వాత్ . అస్య విజిజ్ఞాసితవ్యస్యాత్మతత్త్వస్య కర్మవిషయేఽవచనం కస్మాదితి చేత్ , ఆత్మనో హి యథావద్విజ్ఞానం కర్మణా విరుధ్యతే . నిరతిశయబ్రహ్మస్వరూపో హ్యాత్మా

విజిజ్ఞాపయిషితః, 'తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదం' (కే. ఉ. 1 . 4) ఇత్యాదిశ్రుతేః . న హి స్వారాజ్యేఽభిషిక్తో బ్రహ్మత్వం గమితః కంచన నమితుమిచ్ఛతి . అతో బ్రహ్మాస్మీతి సంబుద్ధో న కర్మ కారయితుం శక్యతే . న హ్యాత్మానమవాప్తార్థం బ్రహ్మ మన్యమానః ప్రవృత్తిం ప్రయోజనవతీం పశ్యతి . న చ నిష్ప్రయోజనా ప్రవృత్తిః . అతో విరుధ్యత ఏవ కర్మణా జ్ఞానం . అతః కర్మవిషయేఽనుక్తిః . విజ్ఞానవిశేషవిషయైవ జిజ్ఞాసా . కర్మానారంభ ఇతి చేత్ , న ; నిష్కామస్య సంస్కారార్థత్వాత్ . యది హ్యాత్మవిజ్ఞానేన ఆత్మావిద్యావిషయత్వాత్పరితిత్యాజయిషితం కర్మ, తతః 'ప్రక్షాలనాద్ధి పంకస్య దూరాదస్పర్శనం వరం' (?) ఇత్యనారంభ ఏవ కర్మణః శ్రేయాన్ అల్పఫలత్వాత్ ఆయాసబహులత్వాత్ తత్త్వజ్ఞానాదేవం చ శ్రేయఃప్రాప్తేః ఇతి చేత్ , సత్యం ఏతదవిద్యావిషయం కర్మ అల్పఫలత్వాదిదోషవద్బంధరూపం చ సకామస్య ; 'కామాన్యః కామయతే' (ము. ఉ. 3 . 2 . 2) 'ఇతి ను కామయమానః' (బృ. ఉ. 4 . 4 . 6) ఇత్యాదిశ్రుతిభ్యః . న నిష్కామస్య . తస్య తు సంస్కారార్థాన్యేవ కర్మాణి భవంతి తన్నిర్వర్తకప్రాణవిజ్ఞానసహితాని . 'దేవయాజీ శ్రేయానాత్మయాజీ వా'ఇత్యుపక్రమ్య 'ఆత్మయాజీ తు కరోతీదం మేఽనేనాంగం సంస్క్రియతే' ఇతి సంస్కారార్థమేవ కర్మాణీతి వాజసనేయకే ; 'మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః . ' (మను. 2 . 28)'యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణాం' (భ. గీ. 18 . 5) ఇత్యాదిస్మృతేశ్చ . ప్రాణాదివిజ్ఞానం చ కేవలం కర్మసముచ్చితం వా సకామస్య ప్రాణాత్మప్రాప్త్యర్థమేవ భవతి . నిష్కామస్య త్వాత్మజ్ఞానప్రతిబంధకనిర్మృష్ట్యై భవత్యాదర్శనిర్మార్జనవత్ .

ఉత్పన్నాత్మవిద్యస్య త్వనారంభః, నిరర్థకత్వాత్ . 'కర్మణా బధ్యతే జంతుర్విద్యయా చ విముచ్యతే . తస్మాత్కర్మ న కుర్వంతి యతయః పారదర్శినః' (మో. ధ. 241_7) ఇతి, క్రియాపథశ్చైవ పురస్తాత్సంన్యాసశ్చ తయోః సంన్యాస ఏవాత్యరేచయత్ ఇతి, 'త్యాగేనైకే' (త్రై. నా. 28) 'నాన్యః పంథా విద్యతే' (శ్వే. ఉ. 3 . 8) ఇత్యాదిశ్రుతిభ్యశ్చ . న్యాయాచ్చ . ఉపాయభూతాని హి కర్మాణి సంస్కారద్వారేణ జ్ఞానస్య . జ్ఞానేన త్వమృతత్వప్రాప్తిః, 'అమృతత్వం హి విందతే' (కే. ఉ. 2 . 4) 'విద్యయా విందతేఽమృతం' (కే. ఉ. 2 . 4) ఇత్యాదిశ్రుతిస్మృతిభ్యశ్చ . న హి నద్యాః పారగో నావం న ముంచతి యథేష్టదేశగమనం ప్రతి స్వాతంత్ర్యే సతి . న హి స్వభావసిద్ధం వస్తు సిషాధయిషతి సాధనైః . స్వభావసిద్ధశ్చాత్మా . తథా నాపిపయిషితః, ఆత్మత్వే సతి నిత్యాప్తత్వాత్ . నాపి విచికారయిషితః, ఆత్మత్వే సతి నిత్యత్వాదవికారిత్వాదవిషయత్వాదమూర్తత్వాచ్చ ; శ్రుతేశ్చ 'న వర్ధతే కర్మణా' (బృ. ఉ. 4 . 4 . 23) ఇత్యాది ; స్మృతేశ్చ 'అవికార్యోఽయముచ్యతే' (భ. గీ. 2 . 25) ఇతి . న చ సంచిస్కీర్షితః, 'శుద్ధమపాపవిద్ధం' (ఈ. ఉ. 8) ఇత్యాదిశ్రుతిభ్యః . అనన్యత్వాచ్చ . అన్యేనాన్యత్సంస్క్రియతే . న చాత్మనోఽన్యభూతా క్రియాస్తి . న చ స్వేనైవాత్మనా స్వమాత్మానం సంచిస్కీర్షేత్ . న చ వస్త్వంతరాధానం నిత్యప్రాప్తిర్వా వస్త్వంతరస్య నిత్యా . నిత్యత్వం చేష్టం మోక్షస్య . అత ఉత్పన్నవిద్యస్య కర్మారంభోఽనుపపన్నః . అతో వ్యావృత్తబాహ్యబుద్ధేరాత్మవిజ్ఞానాయ 'కేనేషితం' ఇత్యాద్యారంభః ..

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

వైదిక కర్మలకు మూలమైన ప్రాణదేవతా ఉపాసనలు మరియు అనేక విధాలైన కర్మల గురించిన విధానాల వివరణలు పూర్తయ్యాయి. (అంటే, ఈ ఉపనిషత్ పాఠం ప్రారంభం కావడానికి పూర్వం సామవేదీయ తలవకార బ్రాహ్మణంలో ప్రాణదేవతా విషయమై అనేక ఉపాసనలు, వాటితో పాటు వివిధములైన ఇతర కర్మల గురించిన విస్తార వివరణ పూర్తి అయింది. ఇక, కేన ఉపనిషత్ పాఠం ప్రారంభమౌతోంది. ఉపనిషత్ మంత్రాలను వ్యాఖ్యానించే ముందుగా శంకరులు ఈ ఉపనిషత్ ప్రారంభించడానికి గల భూమికను లేదా ప్రాతిపదికను వివరించే ప్రయత్నం చేస్తున్నారు). కేవలం కర్మలను ఆచరించేవారు దక్షిణ దిశలో ప్రయాణం చేసి తిరిగి జన్మను పొందుతారు. అలాకాక, కర్మలను ఉపాసనలతో జోడించి ఆచరించేవారు ఉత్తర దిశలో ప్రయాణించి కల్పాంత కాలము మాత్రము తిరిగి జన్మను పొందరు. (ఇక్కడ ప్రస్తావిస్తున్నది మరణానంతర ప్రయాణం గురించి. వేదాల ఆధారంగా దక్షిణాయణంగా ప్రయాణించే వారు చంద్రలోకాన్ని చేరి కొంతకాలం తర్వాత తిరిగి జన్మను పొందుతారు. వేదోక్త కర్మలను మాత్రమే విధివిధానంగా ఆచరించే వారు పొందే మార్గం ఇదే. అలాకాకుండా, వేదం కర్మలతో పాటుగా ఉపాసనలను కూడా ఉపదేశించింది కాబట్టి, కొందరు కర్మలను

ఉపాసనలతో పాటు జోడించి ఆచరిస్తూంటారు. అటువంటి వారిని కర్మజ్ఞాన సముచ్చయవాదులంటారు. ఇక్కడ జ్ఞానం అంటే ఉపాసన అని అర్థం తీసుకోవాలి. అటువంటి వారు, మరణానంతరం ఉత్తరాయణంగా ప్రయాణించి సత్యలోకాన్ని పొంది కల్పాంతం వరకు తిరిగి జన్మించరు. అంటే, కేవలం కర్మలను ఆచరించినా, కర్మలను ఉపాసనలతో జోడించి ఆచరించినా తిరిగి ఎప్పటికో అప్పటికి జన్మించడం అనేది తప్పదు. కేవలం తేడా ఏమంటే, అది కొంత కాలం తర్వాతనా లేదా కల్పాంతం తర్వాతనా అనేది మాత్రమే. ఇదంతా ఫలాన్ని ఆశించి కేవలం కర్మలను గాని లేదా ఉపాసనలతో కూడిన కర్మలను గాని ఆచరించేవారి విషయం.) ఇంతకు మించి ఫలాపేక్ష లేకుండా జ్ఞానాన్ని అంటే ఉపాసనలను కర్మలతో జోడించి ఆచరించినందువల్ల కలిగిన సంస్కారం ద్వారా ఆత్మజ్ఞానానికి ప్రతిబంధకమైన ద్వైతవిషయంలోని దోషాన్ని దర్శించిన వానికి మరియు అనేక బాహ్య విషయాల గురించి బాగా తెలిసినందున సంసారానికి మూలమైన అజ్ఞానం తొలగగా ప్రత్యగాత్మ విషయాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాసువునకు ఆత్మ స్వరూపాన్ని తత్త్వాన్ని తెలియజేసేందుకై 'కేనేషితమ్ ...' అనే గ్రంథం ప్రారంభించబడుతోంది. (ఫలాన్ని ఆశించి కర్మలను లేదా ఉపాసనలతో కూడిన కర్మలను ఆచరించేవారి విషయం చెప్పిన తర్వాత ఫలాన్ని ఆశించకుండా

కర్మలను లేదా ఉపాసనలతో కూడి కర్మలను ఆచరించే వారి విషయం చెప్తున్నారు. అలా ఫలాన్ని అశించకుండా, ఫలంపై ఎటువంటి ఆసక్తిని చూపకుండా, కర్మలు-ఉపాసనలు చేసేవారికి ఏం ప్రయోజనం కలుగుతుంది? అంటే, ఇంతకు మించిన ప్రయోజనం కలుగుతుంది అంటున్నారు. దేన్ని మించిన ప్రయోజనం? దక్షిణ-ఉత్తర మార్గాలద్వారా ప్రయాణించి ఉత్తమ లోకాలు పొంది తిరిగి జన్మించే ప్రయోజనం కన్నా గొప్పది. ఏమిటది? ఒక్కటి కాదండీ. ఒక దాని నుండి మరొకటి. ఆ దాని నుండి మరొకటి. అలాగా, వరుసగా ప్రయోజనాల పరంపర కలుగుతుంది. ఫలాపేక్షలేని కర్మ-ఉపాసనల అనుష్ఠానం వల్ల అంతఃకరణం శుద్ధమౌతుంది. అంతఃకరణంలోని మాలిన్యం, బుద్ధి మాంద్యం తొలగిపోతుంది. అలా శుభ్రపడిన అంతఃకరణం వల్ల అసలు దోషం ఏమిటో బుద్ధికి గోచరిస్తుంది. ఏమిటా దోషం? ఒక్కటిగా ఉన్నది రెండుగా కనబడటమే దోషం. ఇదే ఆత్మజ్ఞానానికి ప్రతిబంధకం. దాన్నే అజ్ఞానం లేదా అవిద్య అని కూడా అంటారు. ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోలేకపోవడానికి ఇదే కారణమని గుర్తించగలిగే సామర్థ్యం బుద్ధికి కలుగుతుంది. సరేనయ్యా! బుద్ధి అజ్ఞానాన్ని గుర్తించే సమర్థత పొందిందే అనుకుందాం. అయితే ఏమిటి లాభం? అలా సమర్థమైన బుద్ధి తన అనుభవంలోకి వచ్చే విషయాలను, వస్తువులను పరిశీలించడం మొదలు పెడుతుంది.

వాటి నిజ స్వభావం ఏమిటి అని ఆలోచించడం ప్రారంభిస్తుంది. అలా విచారించిన మీదట ఈ బాహ్య విషయాలే సంసారమనీ, ఇక వేరుగా సంసారమనేదేదీ లేదని తోస్తుంది. ఆ విధంగా, సంసారానికి మూలకారణమైన అజ్ఞానం తొలగిపోతుంది. మరి సంసారం తొలగిపోగా ఏమిటి మిగిలింది? అంటే ఈ విచారణ చేసే తను మాత్రమే మిగిలాడు అంటే నేను అనేదే మిగిలింది. ఈ నేను అనేది ఏమిటి అనే జిజ్ఞాస మొదలౌతుంది. అలా ఆత్మ గురించిన జిజ్ఞాస కలిగిన సాధకునికి ఆత్మ యొక్క స్వరూప స్వభావాలను తెలియజేయడానికే కేనోపనిషత్ గ్రంథాన్ని ప్రారంభిస్తున్నారు. చూడండి. ఫలాపేక్షతో చేయబడిన కర్మ-ఉపాసనలు పరిమితమైన ఫలితాలను మాత్రమే అందిస్తే, అదే కర్మ-ఉపాసనను ఫలాపేక్ష లేకుండా చేస్తే ప్రయోజనాల పరంపర కలగడమే కాకుండా అంతిమంగా ఆత్మజ్ఞానం పొందే మార్గానికి చేరుస్తోంది). ఆ విధంగా, ప్రయత్నం చేసి మృత్యువునకు స్థానమైన అజ్ఞానాన్ని దాని కారణంగా ఏర్పడిన సంసారాన్ని నిర్మూలించాలి. ఆత్మ తెలియకపోవడం చేత, దాని విషయాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస కలగడం సహజమే. (కాబట్టి, అజ్ఞానాన్ని తొలగించుకోవడం కోసం ప్రయత్నం కావాలి. ఆ ప్రయత్నమే ఫలాపేక్ష లేకుండా కర్మ-ఉపాసనలను అనుష్టించడం. అలా ప్రయత్నం చేసి అజ్ఞానాన్ని తొలగించుకొంటే, దాని పర్యవసానంగా ఏర్పడిన సంసారం

నిలబడదు. అంటే, సంసారం సాధకుడిని బంధించదు. ఇక మిగిలింది ఏమిటి? దేహంతో కూడిన తను మాత్రమే మిగిలాడు అంటారా. దేహం కూడా సంసారంలో భాగమే. ఇక దేహంతో పాటుగా దాన్ని ఆశ్రయించుకొని ఉన్న ఇంద్రియాలు, మనసు మరియు బుద్ధి కూడా సంసారంలో భాగమే. ఇవన్నీ నిర్మూలనమైపోతే మిగిలింది ఆత్మ మాత్రమే. మరైతే, ఈ ఆత్మ సంగతేమిటి? అదేమిటో తెలుసుకోవాలనే ఆకాంక్ష కలుగుతుంది కదా. ఆత్మ అనేది తెలియని తత్త్వం కావడం చేత, దాన్ని తెలుసుకోవాలనే ఆకాంక్ష ఉండటం సమంజసమే. అందుకోసమే, అటువంటి ఆసక్తి కలిగిన సాధకునికి ఆ ఆత్మజ్ఞానాన్ని తెలియజేసే ఉద్దేశ్యంతోనే ఈ కేనోపనిషత్ ప్రారంభించబడుతోంది).

కర్మలతో ఆత్మతత్త్వానికి విరోధం కాబట్టి కర్మల గురించిన చర్చలలో ఆత్మవిషయం ప్రసక్తి రాదు. తెలుసుకొనవలసినట్టి ఆత్మతత్త్వం గురించి కర్మకాండలలో చెప్పబడదు. ఎందువలన అంటే, ఆత్మయొక్క యథార్థ తత్త్వం కర్మలతో విభేదిస్తుంది కాబట్టి. తెలియపరచదలచిన ఆత్మ తనకంటే గొప్పది ఏదీ లేనటువంటి బ్రహ్మ స్వరూపమే. 'అది మాత్రమే బ్రహ్మయని నీవు తెలుసుకో. ఉపాసించబడేది ఏదో అది బ్రహ్మము కాదు.' ['తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే' (కే.ఉ. 1-

4)] అని శ్రుతి ఉపదేశిస్తోంది. బ్రాహ్మీభావంలో సుప్రతిష్ఠితుడై బ్రహ్మత్వాన్ని సాధించినవాడు ఎవరికైననూ నమస్కరించాలనుకోడు. అందుచేత, నేను బ్రహ్మను అనే సుస్పష్ట జ్ఞానం కలిగిన జ్ఞానిచే కర్మను చేయించడం కుదరదు. తాను బ్రహ్మను సాధించిన వాడినని తెలుసుకొన్నవానికి కర్మల వల్ల ప్రయోజనమేమీ కన్పించదు. ప్రయోజనం కలిగించని కర్మయే ఉండదు. అందుచేత, కర్మలకు జ్ఞానానికి విరోధం. కాబట్టి, కర్మల విషయంలో జ్ఞానం ప్రస్తావన రాదు. తెలుసుకోవాలనే ఆకాంక్ష ప్రత్యేకమైన జ్ఞానానికి సంబంధించి మాత్రమే ఉంటుంది కదా! (ఆత్మ తత్త్వాన్ని గురించి తెలుసుకోవాలి అనుకొనే సాధకునికి కర్మల గురించి చెప్తున్నప్పుడే వాటిలో భాగంగా ఆత్మ గురించి కూడా ప్రస్తావిస్తే సరిపోతుంది కదా అంటే అలా కుదరదు అంటున్నారు. ఎందుకంటే కర్మలకు ఆత్మ తత్త్వానికి అధిగమించలేని విరోధం ఉంది. కర్మల ద్వారా లేనిది పొందటం, ఉన్నదాన్ని సంస్కరించడం లేదా బాగుచేయడం వంటి క్రియలుంటాయి. కాని, ఈ ఆత్మ అనేది పొందబడేదేమీ కాదు ఎందుకంటే అది ఏ ఒక్క నాటికీ లేకుండా పోయేది కాదు. అంటే ఎల్లవేళలా లభ్యమై ఉన్నదే. అది ఎప్పుడూ శుద్ధమే అంటే దానిని సంస్కరించే అవసరమేదీ ఉండదు. అలా కర్మలకు సంబంధమే లేని ఆత్మ గురించి కర్మలగురించిన చర్చలలో ప్రస్తావన ఎలా వస్తుంది? రాదు. ఇక్కడ కర్మ అంటే

కర్మతోపాటు ఉపాసన కూడా అని అర్థం చేసుకోవాలి. అందుచేతనే, అంటే కర్మలకు జ్ఞానానికి అత్యంత వైరుధ్యం ఉన్నందుచేతనే, కర్మలు ఉపాసనల గురించి సామవేదీయ తలవకార బ్రాహ్మణంలో ఇప్పటివరకు అనేక వివరణలు ఇచ్చిన మీదట ఇక ఆత్మజ్ఞానాన్ని గురించిన ఉపదేశం చేయబోతున్నది వేదం. కర్మలు-ఉపాసనలకు విరుద్ధమైన ఆ ఆత్మ ఎలాంటిది? దానిని మించినది మరొకటి ఏదీ లేని బ్రహ్మమే ఆత్మ. దాని గురించే వేదం ఉపదేశించబోతున్నది. అంటే, కర్మలు-ఉపాసనలవల్ల కలిగే ఫలితానికి భిన్నమైనదీ ఆత్మజ్ఞానం లేదా బ్రహ్మజ్ఞానం. బ్రహ్మజ్ఞానాన్ని పొందినవాడంటే బ్రహ్మనిష్ఠలోనే నిరంతరం ఉండేవాడు. బ్రహ్మనిష్ఠ అంటే నిరంతరం తాను బ్రహ్మయేననే భావనలోనే ఉండడం. మరి బ్రహ్మనిష్ఠలో ఉన్నవానికి తనకు అన్యమైనదేదీ ఉండదు. అలాటి వాడు తనకు అంటే బ్రహ్మనికి వేరుగా మరి దేనినీ చూడడు. ఎదుట చర్మ చక్షువులకు మరో రూపం గోచరమౌతున్నా అతడు దానిని తనకు వేరుగా చూడడు. అందుకే, తనను తాను నమస్కరించుకోవడం ఎలా కుదురుతుంది. కుదరదు. అందుకే అతడు ఇతరులకు నమస్కరించాలని కూడా అనుకోడు. ఇక అతనికి కర్మలతో ఏం ప్రయోజనముంటుంది. కర్మలను చేయవలసిన అవసరం కాని, ఆస్కారం కాని అతనికుండదు. కాబట్టి, ఆత్మజ్ఞానానికి కర్మలు-

ఉపాసనలకు సంబంధం లేదు. కర్మలతో దేనినైతే పొందాలనుకుంటున్నారో అది బ్రహ్మం కాదు. ఉపాసనలతో దేనినైతే పొందగోరుతున్నారో అది బ్రహ్మం కాదు అని నిస్సందేహంగా ప్రకటించబోతోంది వేదం. ఇంత గొప్పదైన విచిత్రమైన ఆ జ్ఞానం పొందాలని ఎవరికుండదు? అంటే ఆ జ్ఞానం గురించిన కుతూహలం లేదా ఆకాంక్ష సాధకునికి సహజంగానే కలుగుతుంది. ఇక్కడ ఆసక్తి జ్ఞానం గురించి మాత్రమే. వస్తువు లేదా విషయాన్ని గురించి కాదు).

సందేహం : అయితే కర్మలను చేయవలసిన ఆవశ్యకతే లేదా?

సమాధానం : అలా కాదు. చిత్తాన్ని సంస్కరించుకోవడానికి కోరికలు లేని కర్మలు అవసరమే.

సందేహం : ఆత్మజ్ఞానం వల్ల ఆత్మను గురించిన విషయాన్ని గ్రహించినపుడు కర్మలను విడిపెట్టాలి అని అన్నట్లైతే, 'బురద తొక్కి కడుక్కోవడం కన్నా బురదను అంటుకోకుండా ఉండడం మేలు' ['ప్రక్షాలనాద్ధి పంకస్య దూరాదస్పర్శనం వరమ్' (మ.భా.3-2-49)] (అడుసు తొక్కనేల కాలు కడుగనేల) అని మహాభారతంలో అన్నట్లుగా, కర్మలు అధికశ్రమతో కూడినవి మరియు అల్ప ఫలాలనిచ్చేవి మరియు ఇంకా, ఆత్మజ్ఞానం మాత్రమే మోక్షాన్నిస్తుంది. కనుక కర్మలను అసలు ఆరంభించకపోవడమే శ్రేయస్కరం కదా!.

సమాధానం : ఇది నిజమే. అజ్ఞాన విషయమైన కర్మ అల్పఫలితాది దోషాలతో కూడినదైనందువల్ల కోరికలు కలవానికి మాత్రమే బంధరూపమైనది అంటూ శ్రుతులు కూడా 'కోరదగిన వాటిని కోరునో' ['కామాన్యః కామయతే' (ముం.ఉ. 3-2-2)] అని మరియు 'ఇలా కోరువాడు' ['ఇతి ను కామయమానః' (బృ.ఉ. 4-4-6)] అని కోరికలున్నవాని గురించే చెప్పాయి కాని కోరికలు లేని వానికి కాదు. (కోరిక అజ్ఞానం వల్ల కలుగుతుంది. అజ్ఞాన మూలమైన కోరిక వల్ల, దాన్ని సాధించుకోవడానికి కర్మ చేయవలసివుంటుంది. కర్మల వల్ల కలిగే ఫలితాలేవీ శాశ్వతం కాదు. ఆ ఫలితాలన్నీ పరిమితమైనవి. ఆత్మజ్ఞానంతో పోలిస్తే స్వల్పమైనవి, అల్పమైనవి. ఈ ఫలితాలు కోరికతో కర్మను చేసినవాడు అనుభవించి తీరవలసిందే. అంటే, ఫలితరూపమైన బంధంతో కర్మ చేసినవాడు ముడిపడి వుంటాడు. అయితే, కోరికలు లేని వానిని కర్మ ఫలాలు బంధించవు. ఎందుకంటే అతడు ఫలాలను కోరడు. ఫలాలను కోరకపోయినప్పటికీ చిత్తశుద్ధి కలుగుతుంది అన్నారు కదా! అంటే, చిత్తశుద్ధి అనేది అల్పమైన ఫలమేమీ కాదు. అది ఆత్మజ్ఞానం పొందటానికి అంతిమ సోపానం). చిత్త సంస్కారం కొరకు మాత్రమే కోరికలు లేనివానికి కర్మలు, ఆ కర్మలను నిర్వహించేలా చేసే శక్తికి ఆధారమైన ప్రాణదేవతా ఉపాసనలతో కలిసి, ఏర్పడతాయి. ఈ విషయంలోనే

శతపథబ్రాహ్మణం 'దేవయాజి' అంటే ఫలాన్ని ఆశించి దేవతలను ఆరాధించువాడు శ్రేష్ఠుడా లేక 'ఆత్మయాజి' శ్రేష్ఠుడా అనే విచారణతో మొదలుపెట్టి చివరకు ఆత్మయాజి అయితే నా అవయవాలు అంటే దేహము, ఇంద్రియాలు, మనస్సు సంస్కరించబడుతుందనే భావనతో మాత్రమే కర్మలను చేస్తాడంటోంది. ఇక స్మతులు కూడా, 'మహాయజ్ఞాలు, యజ్ఞాలు కూడా దేహాన్ని అంటే దేహేంద్రియమనే సంఘాతాన్ని బ్రహ్మజ్ఞాన ప్రాప్తికి యోగ్యమగునట్లు చేస్తాయి' [' మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః' (మ.సం. 2-28)] అని మరియు 'యజ్ఞము, దానము, తపస్సు వివేకవంతులను పవిత్రం చేస్తాయి' ['యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్' (భ.గీ. 18-5)] అని అంటున్నాయి. (కాబట్టి, నిష్కామంగా చేయబడే కర్మ వల్ల చిత్తశుద్ధి కలుగుతుంది అని శ్రుతి, స్మృతుల ప్రమాణాన్ని చూపిస్తూ నిర్ధారణ చేస్తున్నారు).

కోరికతో కనుక సాధకుడు ప్రాణదేవతా ఉపాసనను కేవలంగా గాని కర్మలతోగాని కలిపి చేస్తే ప్రాణదేవతా స్వరూపాన్ని మాత్రమే పొందుతాడు. కోరికయే లేని సాధకునికైతే ఆ ఉపాసన, అద్దంపైన మాలిన్యాన్ని తుడిచినట్లుగా, ఆత్మజ్ఞానానికి అడ్డుపడే ప్రతిబంధకాలను తొలగిస్తుంది. ఆత్మజ్ఞానం కలిగిన వానికైతే సాధించవలసిన ప్రయోజనమేమీ లేనందువల్ల అసలు కర్మలనే

ఆరంభించడు. 'జీవుడు కర్మచే బంధిపబడుతాడు, జ్ఞానం చేత ముక్తుడౌతాడు. అందుచే తత్త్వాన్నిదర్శించిన వారు కర్మలు చేయరు.' ['కర్మణా బధ్యతే జంతుర్విద్యయా చ విముచ్యతే. తస్మాత్కర్మ న కుర్వంతి యతయః పారదర్శినః' (మ.భా. శాంతిపర్వము 242-7)], 'పూర్వం కర్మమార్గం మరియు సన్యాసమార్గం అని ఉండేవి. వాటిలో సన్యాసమార్గమే ఉత్తమమైనది అని కొద్దిమంది త్యాగముచే మోక్షాన్ని పొందారు' ['క్రియాపథశ్చైవ పురస్తాత్సన్న్యాసశ్చ తయోస్సన్న్యాస ఏవాత్యరేచయేత్, ఇతి. త్యాగేనైకే' (కై.ఉ. 1-3)] మరియు మోక్షం పొందటానికి జ్ఞానం తప్ప 'వేరే మార్గము లేదు' ['నాన్యః పంథా విద్యతే' (శ్వే.ఉ. 3-8)] అని స్మృతులు, శ్రుతులు నిర్దేశిస్తున్నాయి. (కొందరైతే కోరికలను మనసులో పెట్టుకొని కేవలం దేవతా ఉపాసన మాత్రం చేస్తారు లేదా దేవతా ఉపాసనను వేదం విధించిన కర్మలతో కలిపి సాధనచేస్తారు. అటువంటివారు పొందే అత్యున్నత ఫలం ఉపాసించే దేవతా స్వరూపాన్ని పొందటమే. వారికి ఫలితం అంతవరకు మాత్రమే. ఇక కొందరు సాధకులు కోరికలు ఏమీ లేకుండా ఉపాసనలు చేస్తారు. అట్టివారి ఉపాసన ఆత్మజ్ఞానం పొందటానికి అడ్డుపడే ప్రతిబంధకాలను తొలగించేలా చేస్తుంది. ఇక ఆత్మజ్ఞానాన్ని పొందినవారైతే ఎటువంటి కర్మలూ, ఉపాసనలు చేయరు. ఎందుకంటే వారికి కోరికలు పూర్తిగా

నశిస్తాయి కాబట్టి కర్మల వల్ల కలిగే ప్రయోజనాలతో వారికి పనేమీ ఉండదు. ఈ విషయమే మహాభారతంలోనూ, కైవల్యోపనిషత్తులోనూ, శ్వేతాశ్వతరోపనిషత్తు లోకూడా చెప్పారు. అన్నింటికన్నా ఉత్తమమైనది ఆత్మజ్ఞానాన్ని పొందటమే. ఆ ఆత్మజ్ఞానం పొందటానికి చిత్తసంస్కారం ఆవశ్యకం. ఆ చిత్తసంస్కారం నిష్కామంగా కర్మలు-ఉపాసనలను ఆచరించవల్ల కలుగుతుంది. కాబట్టి, కోరికలు లేకుండా నిత్యకర్మలను ఆచరించడమే సాధారణ స్థాయిలో ఉన్న సాధకుడు చేయవలసింది. అది కర్మలు చేయనక్కరలేనటువంటి ఆత్మజ్ఞానస్థితిని పొందటానికి తగినట్లుగా అతడి చిత్తాన్ని సంస్కరిస్తుంది).

న్యాయంగా ఆలోచించినా కూడా కర్మ జ్ఞానానికి కారణం కాదు. చిత్తాన్ని సంస్కరించడం ద్వారా మాత్రమే కర్మలు జ్ఞానానికి సహకరిస్తాయి. జ్ఞానం చేతనే అమృతత్వం లేదా మోక్షం ప్రాప్తిస్తుంది. 'మోక్షాన్ని పొందును ... జ్ఞానం చేతనే మోక్షాన్ని పొందును' ['అమృతత్వం హి విందతే .. విద్యయా విందతేఽమృతమ్' (కే.ఉ. 2-4)] అని శ్రుతి స్మృతిలు కూడా చెప్తున్నాయి. స్వేచ్ఛగా తను కోరుకున్న ప్రదేశానికి వెళ్లాలనుకొనేవాడు పడవపై నదిని దాటిన తర్వాత పడవను విడువకుండా ఉండడు. (హేతుబద్ధంగా ఆలోచించినా కూడా కర్మవల్ల

జ్ఞానం కలగదని నిశ్చయమౌతుంది. కర్మలు ఎంతవరకు జ్ఞానం పొందడానికి సహకరించగలవంటే, చిత్తాన్ని సంస్కరించేంత వరకే. చివరకు అంతిమ ఫలమైన మోక్షం మాత్రం జ్ఞానం వల్లనే సాధ్యపడుతుంది. అనేక శ్రుతి, స్మృతులలోని వాక్యాలు కూడా ఈ విషయాన్నే నిర్ధారిస్తున్నాయి. దీనికి ఉదాహరణగా ప్రయాణీకుడు తను అనుకొన్న గమ్యాన్ని చేరుకోవడంలో భాగంగా నదిని దాటటానికి పడవ ఎక్కాడనుకొందాం. నదిని దాటిన తర్వాత తన మిగిలిన ప్రయాణాన్ని కొనసాగించడానికి అతనికి ఇక పడవతో అవసరమేముంటుంది? తనను నదిని దాటించింది కదా అని ఆ పడవను మోసుకొనిపోడు కదా. అలాగే, ఆత్మజ్ఞానం పొందేటందుకు కావలసిన చిత్త సంస్కారానికై నిష్కామంగా కర్మలు చేస్తాడు. చిత్తశుద్ధి కలిగిన తర్వాత అతడు ఇక ఆత్మజ్ఞానాన్ని సాధించడానికి కర్మలతో అవసరమేమీ ఉండదు. ఇలా తెలివిగా ఆలోచించినా కూడా కర్మ జ్ఞానానికి కారణం కాదనేది స్పష్టమౌతుంది).

స్వతహాగా సిద్ధించే (లభ్యమై) ఉన్న వస్తువును ఏదేని సాధనలతో సాధించాలని ఎవ్వడూ కోరడు. ఆత్మ తనంత తానుగా సిద్ధించే ఉన్నది. అందుచేత అది కోరబడదు. సర్వదా కూడా అది ప్రాప్తించే ఉన్నది. ఎందుకంటే, ఆత్మ నిత్యమైనది, మార్పులేనిది, విషయం కానిది, రూపం లేనిది కాబట్టి. శ్రుతి కూడా

‘కర్మలచే వర్థిల్లదు’ [‘న వర్ధతే కర్మణా’ (బృ.ఉ. 4-4-23)] అంటోంది. అలాగే ‘ఇది వికారం లేనిదంటారు’ [‘అవికార్యోఽయముచ్యతే’ (భ.గీ. 2-25)] అని స్మృతి కూడా అంటోంది. (ఇంకో విధంగా కూడా జ్ఞానానికి కర్మలతో సంబంధం లేదని చెప్తున్నారు. ఏదైనా వస్తువు మన వద్దలేకపోతే దానిని తెచ్చుకోవడానికి మన స్వంతం చేసుకోవడానికి అవసరమైన పని చేసి ఆ వస్తువును సాధించుకొంటాం. మరి మన దగ్గరసే ఉన్నదాన్ని పొందాటనికి ఏదైనా పనిచేయాల్సిన అవసరం ఉందా అంటే ఏ మాత్రం సాధారణ తెలివితేటలున్నవాడు కూడా అవసరం లేదసే అంటాడు. మరైతే ఆత్మ అనేది మన దగ్గరే ఉన్న తత్త్వం కదా. ఎక్కడి నుంచో ఏ కర్మచేసో దాన్ని మన దగ్గరకు తెచ్చుకోవాల్సిన అవసరం లేదని తెలిపోతోంది. కాదండీ! నిన్న లేని వస్తువు ఇవాళ వచ్చింది. రేపు లేకుండా పోవచ్చుకదా. అప్పుడు కర్మచేసి తెచ్చుకోవాలి కదా అంటారేమో. ఆత్మ నిన్న లేకుండా, ఇవాళ వచ్చి, రేపు పోయేది కాదండీ. అది ఎప్పుడూ ఉన్నదే. ఇక తెచ్చుకోవడం అసే ప్రసక్తి ఎక్కడుంది? పోనీ ఇత్తడి బిందె ఉందనుకోండీ. వాడగా వాడగా అది సొట్టలు పడిపోతుంది. దాన్ని బాగుచేయడానికి కర్మ చేయాలా వద్దా? అలాగే ఆత్మ విషయంలో కూడా అనుకోండీ అంటారేమో. అది మార్పు చెందేది కాదు. నిన్న ఎలా ఉందో, ఇవాళా అలాగే ఉన్నది. రేపూ

అలాగే ఉంటుంది. మార్పు చెందని దాన్ని పాడు చేయగలరా? బాగు చేయగలరా? ఏమీ చేయలేరు. అంటే, అలాగా కూడా ఆత్మకు కర్మకు సంబంధమేమీ లేదు. ఆత్మ గురించి ఆలోచించాలి కదా? ఆలోచన అంటే కర్మ కదా? అంటున్నారేమో. అదీ కుదరదు. ఆత్మ అసలు వస్తువు కాని విషయం కానీ కాసేకాదు. ఏదో వస్తువు లేదా విషయం గురించైతే అది అలాంటిది ఇలాంటిది కాదు అని ఆలోచన చేస్తాం. వస్తువు కానీ, విషయం కానీ కానిదాన్ని గురించి ఏం ఆలోచన చేస్తాం? మరింకా ఆత్మకు రూపం కూడా లేదంటున్నారు. రూపం లేనిదానితో కర్మకు సంబంధం ఎలా కుదురుతుంది? ఆకాశంతో ఏం కర్మ చేస్తారు? ఆ విధంగా తెలివిగా ఎలా విచారణ చేసినా ఆత్మకు కర్మలతో ఏవిధమైన సంబంధాన్ని ఊహచేయడం కుదరని పని. ఈ విధంగా కూడా ఆత్మకు కర్మలతో సంబంధం లేదన్న వాదనను సమర్ధిస్తూ శ్రుతి, స్మృతి వాక్యాలు ఉదాహరించారు).

ఇక ఆత్మ సంస్కరించబడటమనేది కూడా అసంబద్ధమే. ‘ఆత్మ శుద్ధమైనది, పాపము అంటనిది’ [‘శుద్ధమపాపవిద్ధమ్’ (ఈ.ఉ. 8)] అని శ్రుతి కూడా చెప్తోంది. ఇంకా, ఒకటి తనకు వేరైనదాన్నే సంస్కరిస్తుంది. ఆత్మకు అన్యమైనదేదీ మరొకటి లేనందువల్ల, సంస్కరించడం అనేది ఆత్మ విషయంలో

కుదరని పని. మరింకా, ఆత్మకు అన్యంగా క్రియకు ఉనికి లేసేలేదు. ఆత్మ ఆత్మను సంస్కరించడం కూడా లేదు. బ్రహ్మవస్తువును ఆత్మపై అధిక్షేపించడం కూడా నిత్యం కాదు. ఆత్మ బ్రహ్మమనే తనకు భిన్నమైన మరొక దాన్ని పొందటం కూడా నిత్యం కాదు. మోక్షము నిత్యమై ఉండటమే అభీష్టం. (ఆత్మ సంస్కరించబడేదేమో! మరింత మెరుగ్గా చేయబడేదేమో! అని మరోవిధంగా ఆలోచిద్దాం. కానీ ఆత్మ అత్యంత శుద్ధమైనదీ, ఎటువంటి పాప సంబంధం లేనిదీ అని శ్రుతి చెప్తోంది. అంటే సంస్కరించడానికి అవకాశమే లేనిది. మరింకా, సంస్కరించాలంటే, సంస్కరించేది ఒకటి, సంస్కరింపబడేది వేరొకటి అని రెండు ఉండాలి. ఆత్మ విషయంలో ఆత్మ తప్ప మరొకటి ఏదీ లేదు. ఆత్మకు భిన్నంగా అసలు క్రియ అనేదే ఉండే అవకాశం లేదు. ఇక సంస్కరించటం అనే క్రియ ఎక్కడినుండి వస్తుంది? పోనీ ఆత్మ తనను తాను సంస్కరించుకొంటుంది అందామా అంటే అలా అనడం అసంబద్ధమైన విషయం. ఎందుకంటే తనను తాను సంస్కరించుకొనక పూర్వపు స్థితి, సంస్కరించుకొన్న తరువాతి స్థితి అనే రెండు స్థితులు ఆత్మకు కలగడం అనేది శ్రుతి నిర్దేశించిన ప్రమాణాలకు భిన్నం. బ్రహ్మమనే వేరొక తత్త్వం ఆత్మమీద ఆపాదించబడుతుందేమో అనుకుంటే, బ్రహ్మత్వం ఆపాదింపబడని ఆత్మ ఒకటి, బ్రహ్మత్వం ఆపాదించబడిన ఆత్మ మరొకటి

తయారవుతుంది. ఇది ఆత్మ యొక్క నిత్యత్వాన్ని నిరాకరించినట్లౌతుంది. లేదా ఆత్మ బ్రహ్మాన్ని పొందుతుంది అన్నా కూడా ఆత్మ యొక్క నిత్యత్వ ధర్మాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. మోక్షమంటే సదా సర్వవేళలా ఉండేది అంటే నిత్యత్వమే దాని లక్షణం. ఇలా ఎన్ని విధాలుగా చూసినా, ఆత్మకు సంస్కరించడమనే కర్మను ముడిపెట్టలేం).

అందుచేత ఆత్మజ్ఞానం కలిగిన వానికి కర్మలు ప్రారంభించడం ఉత్పన్నం కాదు. బాహ్యవిషయాలనుండి వెనుకకు మళ్ళిన మనసు కలవాడికి ఆత్మజ్ఞానం కొరకు కేనేషితమ్...తో మొదలయ్యే ఉపనిషత్ ప్రారంభించబడుతున్నది. (ఆత్మజ్ఞానం కలిగిన వాని ప్రవృత్తి, లౌకిక ప్రవృత్తికి భిన్నంగా ఉంటుంది. జ్ఞానికి కర్మలతో ప్రయోజనమేమీ లేనందుచేత కర్మలను అసలే ప్రారంభించడు. సర్వమూ బ్రహ్మమనే అనుభవంతో విరాజిల్లుతుంటాడు. సంసార బంధనాలేవీ అతడిని బాధించవు. అటువంటి ఉన్నతమైన స్థితిని పొందాలి అనుకొనే సాధకుడు ముందు ఇంద్రియాలను-మనసును బయటి విషయాలనుండి విరమింపచేసి ఆత్మవిచారణ మొదలు పెట్టాలి. అటువంటి సాధకునికి సరియైన ఉపదేశాన్ని ఇచ్చి అతడిని ఆత్మజ్ఞానం దిశగా మరల్చడానికే కేనోపనిషత్తును ప్రారంభిస్తున్నారు. అంటే, కేనోపనిషత్తును

అధ్యయనం చేసే ప్రతి సాధకుడు ముందుగా మనసు-ఇంద్రియాలు అవి చేసే వ్యాపారాలను నిశితంగా గమనించడం ద్వారా వాటిని బాహ్యవిషయాలనుండి వెనుకకు మరల్చి నిగ్రహించగల సామర్థ్యాన్ని కనీసం పొందాలని అభిప్రాయం).

కేనేషితమ్ పతతి ప్రేషితం మనః
కేన ప్రాణః ప్రథమః ప్రైతి యుక్తః
కేనేషితాం వాచమిమాం వదంతి
చక్షుః శ్రోత్రం క ఉ దేవో యునక్తి .. 1.1 ..

ఎవని ఇచ్చచే నిర్దేశించబడి మనసు గమిస్తుంది? ప్రధానమైన (అన్నిటికన్నా ముఖ్యమైన) ప్రాణశక్తి గమనం ఎవని నియామకం? ఎవరి అభీష్టంచే జనులు వాక్కును ఉచ్చరిస్తారు? ఏ తేజం (చైతన్యం) నియంత్రణలో చక్షువులు, శ్రోత్రములుంటాయి (ప్రవర్తిల్లుతాయి) ?

శంకరుల భాష్యం

ప్రవృత్తిలింగాద్విశేషార్థః ప్రశ్న ఉపపన్నః . రథాదీనాం హి చేతనావదధిష్ఠితానాం ప్రవృత్తిర్దృష్టా, న అనధిష్ఠితానాం . మనఆదీనాం చ

అచేతనానాం ప్రవృత్తిర్దృశ్యతే ; తద్ధి లింగం చేతనావతోఽధిష్ఠాతురస్తిత్వే . కరణాని హి మనఆదీని నియమేన ప్రవర్తంతే ; తన్నాసతి చేతనావత్యధిష్ఠాతర్యుపపద్యతే . తద్విశేషస్య చానధిగమాచ్చేతనావత్యధిష్ఠాతృసామాన్యే చాధిగతే విశేషార్థః ప్రశ్న ఉపపద్యతే . కేనేషితం కేనేష్టం కస్యేచ్ఛామాత్రేణ మనః పతతి గచ్ఛతి, స్వవిషయే నియమేన వ్యాప్రియత ఇత్యర్థః . మనుతేఽనేనేతి విజ్ఞాననిమిత్తమంతఃకరణం మనః . ప్రేషితమివేత్యుపమార్థః . న త్విషితప్రేషితశబ్దయోరర్థావిహ సంభవతః . న హి శిష్యానివ మనఆదీని విషయేభ్యః ప్రేషయత్యాత్మా . వివిక్తనిత్యచిత్స్వరూపతయా తు నిమిత్తమాత్రం ప్రవృత్తౌ నిత్యచికిత్సాధిష్ఠాతృవత్ . ప్రాణ ఇతి నాసికాభవః ప్రకరణాత్ . ప్రథమత్వం చ క్రియాయాః ప్రాణనిమిత్తత్వాత్ . స్వతో విషయావభాసమాత్రం కరణానాం ప్రవృత్తిః . చలిక్రియా తు ప్రాణస్యైవ మనఆదిషు . తస్మాత్ప్రాథమ్యం ప్రాణస్య . ప్రైతి గచ్ఛతి . యుక్తః ప్రయుక్త ఇత్యేతత్ . వాచో వచనం కింనిమిత్తం ప్రాణినాం . చక్షుఃశ్రోత్రయోశ్చ కో దేవః ప్రయోక్తా . కరణానామధిష్ఠాతా చేతనావాన్యః, స కింవిశేషణ ఇత్యర్థః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

మనసు-ఇంద్రియాల ప్రవృత్తి ప్రత్యేకతతో ఉన్నట్లుగా తోస్తోంది కాబట్టి, ప్రశ్న లేదా సంశయం కలుగుతోంది. రథాదులను లేదా యంత్రాలను చేతనుడు (చైతన్యం ఉన్నవాడు) అధిష్ఠించినపుడే

వాటిలో చలనం కలుగుతోంది కాని, అలా అధిష్ఠించనప్పుడు వాటిలో కదలిక కలగడం లేదు. మనసు మొదలైనవి జడములైనప్పటికీ వాటిలో చేతనత్వం కనబడుతోంది. అంటే అవి చైతన్యంచేత అధిష్ఠించబడినాయి అని గుర్తు. మనసు, ఇంద్రియాలు నియమానుసారం ప్రవర్తిస్తున్నాయి. చైతన్యంచేత అధిష్ఠించబడకుండా అలా చేయలేవు. చైతన్యంచేత అధిష్ఠింపబడుతున్నాయని సామాన్యంగా (చూచాయగా) తెలుస్తోంది. అయితే, దాని విశిష్టతల (ప్రత్యేకతల) గురించిన వివరాలు తెలుసుకొనేందుకై ఈ ప్రశ్న ఉదయించింది.

కేన ఇషితం ఎవని కోరిక లేదా ఎవని ఇష్టామాత్రంగా **మనః పతతి** మనసు తన విషయాలయందు నియమానుసారంగా వ్యాపిస్తుంది అని అర్థం. మననము చేసేది మనసు అనే వ్యుత్పత్తి ద్వారా తెలిసికొనుటకు కారణమైన అంతఃకరణమే మనసు. **ప్రేషితం** పదాన్ని 'ప్రేషితం ఇవ' అంటే ప్రేరేపింపబడినట్లుగా అని పోలికను సూచించే అర్థంగా తీసుకోవాలి. ఇషిత, ప్రేషిత శబ్దాల అర్థం (ప్రేరేపిస్తుంది అనే అర్థం) ఇక్కడ సంభవం కాదు. శిష్యుని లాగా (గురువు శిష్యుడిని ప్రేరేపించినట్లుగా) మనసు-ఇంద్రియాలను వాటి విషయాలలో ఆత్మ ప్రేరేపించదు. చకోర పక్షి సన్నిధిలో రాజు భోజనం ఎలాగైతే చేస్తాడో ఆలాగా దేనితోనూ ముడివడిలేని

నిత్యచైతన్యమైనట్టి ఆత్మ ఉన్నంతమాత్రం చేతనే మనసు-ఇంద్రియాలు (వాటి విషయాలందు) ప్రవర్తిస్తాయి. (ఇక్కడ విషయం ఏమిటంటే, మనసు-ఇంద్రియాలు స్వతంత్రగా ప్రవర్తించడం లేదని తెలుస్తోంది. ఎలా తెలుస్తోంది? అవి స్వతంత్రంగా వ్యవహించేటట్లైతే చేయకూడని పనులు చేస్తున్నాయి కదా. ఎవడైనా, ఏదైనా పని మంచిది కానట్లైతే, అతడు దానిని ఎందుకు చేస్తాడు? అది కూడదని తెలిసి కూడా చెడు కర్మలు చేస్తూనే ఉన్నాడు. చేయకుండా ఉండలేకపోతున్నాడు. ఇది ప్రతి ఒక్కడికీ అనుభవంలో ఉన్న విషయమే. అంటే అతడి మనసు-ఇంద్రియాలు స్వతంత్రంగా వ్యవహరించడం లేదు. దేహేంద్రియాలకు సంబంధించనిది ఏదో ఈ మనసు-ఇంద్రియాలను నియంత్రిస్తున్నట్లుగా అనిపిస్తోంది. అది ఏదో తెలుసుకోవాలని ప్రశ్నిస్తున్నాడు. అది ఏమిటి? దేని ఇష్టం చేత మనసు తన విషయాలలో వ్యాపించి సంకల్పవికల్పాలనే కార్యాలను నిర్వహిస్తోంది? మనసు కూడా ఎలా పడితే అలా చేయడం లేదు. ఒక నియమం ప్రకారం తన కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అసలీ మనసు చేసే పని ఏమిటి? మననము చేయడమే మనసు పని. ఇంద్రియాలు అందించిన సమాచారాన్ని మనసు మననం చేస్తుంది. అంటే ఇంద్రియాలు అందించిన విషయాలనిండా అది వ్యాపిస్తుంది. ఇంద్రియాలు అందించిన ప్రతి విషయాన్నీ మనసు వ్యాపిస్తోందా,

మననం చేస్తోందా అంటే లేదనే చెప్పాలి. ఏవో కొన్ని విషయాలనే మనసు మననం చేస్తోంది. కొన్నిటిని వదిలేస్తోంది. ఎందుకని ఇలా? ఇలా కొన్ని విషయాలనే మననం చేయమని మరి కొన్నింటిని వదిలేయమని మనసును ఎవరు ప్రేరేపిస్తున్నారు అనేది ప్రశ్న. ఇక్కడ ఎవరు ప్రేరేపిస్తున్నారు అని అనువదించుకోవడం కూడా సరికాదు అంటున్నారు భాష్యకారులు. ఎవరు ప్రేరేపిస్తున్నారు అనేకంటే ఎవరో ప్రేరేపిస్తున్నట్లుగా మనసు ప్రవర్తిస్తోంది, ఆ ప్రేరేపిస్తున్నట్లుగా చేసేది ఎవరు అని లోతుగా విచారణ ప్రారంభించాలంటున్నారు. ఎందుకంటే, గురువు శిష్యుడుని విద్యను నేర్చుకొనేలా ప్రేరేపిస్తాడు. అలాంటి ప్రేరేపించడం కాదు ఇక్కడ. దీనిని ఒక చక్కని ఉదాహరణ ద్వారా తెలియపరచే ప్రయత్నం చేస్తున్నారు. పూర్వకాలంలో రాజులు భోజనాన్ని చకోరపక్షి సన్నిధిలో చేసేవారు. ఎందుకంటే, ఆ చేయబోయే భోజనం విషతుల్యమైనదా కాదా అనేది ఆ చకోరపక్షి తన కంటి చూపుతో నిర్ధారణ చేస్తుంది. విషతుల్యం కాని భోజనమైతై చకోరపక్షి ఎటువంటి భావాన్ని ప్రకటించదు. అలా విషతుల్యంకాని భోజనాన్ని చకోరపక్షి సమీపంలో రాజులు స్వీకరించేవారు. ఇక్కడ చకోరపక్షి ఏమైనా చేస్తోందా? ఏమీ చేయడం లేదు. నిమిత్తమాత్రంగా అలా ఉంటుంది. అంతే. అదేవిధంగా, ఏదాని సన్నిధిలో అది ప్రేరేపిస్తోందా అన్నట్లుగా

మనసు-ఇంద్రియాలు తమ తమ కార్యాలు నియమానుసారం నిర్వహించుకొంటూ పోతున్నాయి? ఇదీ అసలు ప్రశ్న).

సందర్భాన్ని బట్టి **ప్రాణః** అంటే ముక్కునందలి శ్వాస. కదలిక అనే క్రియకు కారణం శ్వాస కాబట్టి అది మొదటిది, ప్రధానమైనది. తమతమ విషయాలను ప్రకాశింపజేయటం అంటే ప్రకటనపరచడం ఇంద్రియాల వ్యాపారం. మనస్సు మొదలైన వాటిలో చలనమనేది మాత్రం శ్వాసవల్లనే. అందుచేతనే ప్రాణమే మొదటిది, ముఖ్యమైనది. **యుక్తః** నియోగించబడి **ప్రైతి** వెళ్ళుతున్నది అని అర్థం. ప్రాణులలో వాగింద్రియం మాటలాడటానికి కారణమేది? కన్నులను చెవులను కూడా **కో దేవః** ఏ దివ్యత్వం ప్రవర్తింపచేస్తోంది? అంటే, 'ఇంద్రియాలను అధిష్టించిన చైతన్యం ఏదైతే ఉన్నదో దాని విశిష్టత ఏమిటి?' అని అర్థం. (ప్రాణులు తమ పనులు చేసుకోవాలంటే ముఖ్యంగా ఏం కావాలి? ఆలోచించి చెప్పండి. ఇంద్రియాలా? కావు. అసలు ప్రాణమనేది ఉంటేనే కదా ఇంద్రియాలు పనిచేసేది. కాబట్టి, ప్రాణమే అన్నింటికన్నా మొదటిది. అంటే ముఖ్యమైనది. దేహేంద్రియసంఘాతంలో అతి ముఖ్యమైనది ప్రాధాన్యత కలిగింది ప్రాణమే. ఇక్కడ ప్రాణమంటే నాసికలో ఉండే శ్వాస. అది నిరంతరాయంగా కదలుతూ ఉంటేనే కదా ప్రాణులు జీవించి ఉండేది. ప్రాణంపైనే ప్రధానంగా ఆధారపడి జీవించేవాటిని ప్రాణులు అని అందుకే

అంటారు కదా. ఈ ప్రాణం అంటే శ్వాస పైకి క్రిందికీ నిరంతరాయంగా కదులుతూ ఉంటుంది. కదలిక శ్వాస యొక్క ప్రధానలక్షణం. ఈ కదలిక ఒక నియమానుసారం జరుగుతూ ఉంటోంది కదా. ఏమాత్రం కదలికలో తేడా వచ్చినా ప్రమాదమే కదా. మరి ఇలా నియమంగా శ్వాస కదలికలు జరుగుతున్నాయంటే దానికి కారణమైనది వేరొకటి ఉండాల్సి ఉంది కదా. అది ఏమిటి అనేదే ప్రశ్న. సరే, ప్రాణం తర్వాత ఇంద్రియాల గురించి ఆలోచన చేద్దాం. నోటితో మాట్లాడుతున్నాం. ఈ మాటలను మాట్లాడటానికి కారణం ఏదైె ఉంటుంది. అలాగే కన్నులు దృశ్యాలను చూస్తున్నాయి, చెవులు శబ్దాలను వింటున్నాయి. ఏ చైతన్యం లేదా తత్త్వం లేదా దివ్యత్వం కారణంగా ఇంద్రియాలు వాటి వాటి పనులు చేస్తున్నాయి అనేది ప్రశ్న. అది ఎలాంటిది, దానికున్న విశిష్టత ఏమిటి? ఇలా అతి ముఖ్యమైన, ప్రధానమైన ప్రశ్నతో ఉపనిషత్తును ప్రారంభించారు. ఎలాంటి సమాధానం ఇస్తారో అని కుతూహలంగా ప్రశ్న వేసిన శిష్యుడు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు.)

శ్రోత్రస్యశ్రోత్రం మనసోమనో యద్

వాచో హ వాచం స ఉ ప్రాణస్యప్రాణః .

చక్షుషశ్చక్షురతిముచ్య ధీరాః

ప్రేత్యాస్మాల్లోకాదమృతాభవంతి .. 1.2 ..

ఏది చెవి యొక్క చెవియో, మనసు యొక్క మనసో, వాక్కు యొక్క వాక్కో, అది ప్రాణానికి ప్రాణం, కన్నులకు కన్ను అని (తెలుసుకొన్న) ధీరులు, (దేహేంద్రియాలను ఆత్మ అని పొరపాటుగా భావించే) ఈ లోకాన్ని పూర్తిగా త్యజించి, మృతిలేనివారు అవుతారు.

<u>శంకరుల భాష్యం</u>

'శ్రోత్రస్య శ్రోత్రం' ఇత్యాదిప్రతివచనం నిర్విశేషస్య నిమిత్తత్వార్థం . విక్రియాదివిశేషరహితస్యాత్మనో మనఆదిప్రవృత్తౌ నిమిత్తత్వమిత్యేతత్ 'శ్రోత్రస్య శ్రోత్రం' ఇత్యాదిప్రతివచనస్యార్థః, అనుగమాత్ . అనుగతాని హ్యస్మిన్నర్థేఽక్షరాణి . కథం ? శృణోత్యనేనేతి శ్రోత్రం . తస్య శబ్దావభాసకత్వం శ్రోత్రత్వం . శబ్దోపలబ్ధ్రురూపతయావభాసకత్వం న స్వతః శ్రోత్రస్య ; అచిద్రూపత్వాత్ , ఆత్మనశ్చ చిద్రూపత్వాత్ . యచ్ఛ్రోత్రస్యోపలబ్ధృత్వేనావభాసకత్వం తదాత్మనిమిత్తత్వాచ్ఛ్రోత్రస్య శ్రోత్రమిత్యుచ్యతే . యథా క్షత్రస్య క్షత్రం , యథా వా ఉదకస్యౌష్ణ్యమగ్నినిమిత్తమితి దగ్ధురప్యుదకస్య దగ్ధాగ్నిరుచ్యతే ఉదకమపి హ్యగ్నిసంయోగాదగ్నిరుచ్యతే, తద్వదనిత్యం యత్సంయోగాదుపలబ్ధృత్వం తత్కరణం శ్రోత్రాది . ఉదకస్యేవ దగ్ధృత్వమనిత్యం హి తత్ర తత్ . యత్ర తు

నిత్యముపలబ్ధృత్వమగ్నావివౌష్ణ్యం స నిత్యోపలబ్ధిస్వరూపత్వాత్ దగ్ధేవోపలబ్ధోచ్యతే . శ్రోత్రాదిషు శ్రోతృత్వాద్యుపలబ్ధిరనిత్యా, నిత్యా చాత్మని . అతః శ్రోత్రస్య శ్రోత్రమిత్యాద్యక్షరాణామర్థానుగమాదుపపద్యతే నిర్విశేషస్యోపలబ్ధిస్వరూపస్యాత్మనో మనఆదిప్రవృత్తినిమిత్తత్వమితి . మనఆదిష్వేవం యథోక్తం . వాచో హ వాచం ప్రాణస్య ప్రాణ ఇతి విభక్తిద్వయం . సర్వత్రైవం హి ద్రష్టవ్యం . కథం ? పృష్టత్వాత్ స్వరూపనిర్దేశః . ప్రథమయైవ చ నిర్దేశః . తస్య చ జ్ఞేయత్వాత్కర్మత్వమితి ద్వితీయా . అతో వాచో హ వాచం ప్రాణస్య ప్రాణ ఇత్యస్మాత్సర్వత్రైవ విభక్తిద్వయం . యదేతచ్ఛ్రోత్రాద్యుపలబ్ధినిమిత్తం శ్రోత్రస్య శ్రోత్రమిత్యాదిలక్షణం తత్ నిత్యోపలబ్ధిస్వరూపం నిర్విశేషమాత్మతత్త్వం బుద్ధ్వా అతిముచ్య అనవబోధనిమిత్తాధ్యారోపితాద్బుద్ధ్యాదిలక్షణాత్సంసారాన్మోక్షణం కృత్వా ధీరాః ధీమంతః ప్రేత్య అస్మాత్ లోకాత్ శరీరాత్ ప్రేత్య వియుజ్య అన్యస్మిన్నప్రతిసంధీయమానే నిర్నిమిత్తత్వాదమృతా భవంతి . సతి హ్యజ్ఞానే కర్మాణి శరీరాంతరం ప్రతిసందధతే . ఆత్మావబోధే తు సర్వకర్మారంభనిమిత్తాజ్ఞానవిపరీతవిద్యాగ్నివిప్లుష్టత్వాత్కర్మణామితి అనారంభేఽమృతా ఏవ భవంతి . శరీరాదిసంతానావిచ్ఛేదప్రతిసంధానాద్యపేక్షయా అధ్యారోపితమృత్యువియోగాత్పూర్వమప్యమృతాః సంతో నిత్యాత్మస్వరూపత్వాదమృతా భవంతీత్యుపచర్యతే ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

విశేషణాలు ఏమీలేనట్టిది (మనస్సు-ఇంద్రియాల ప్రవృత్తికి) కారణం కాబట్టి **శ్రోత్రస్య శ్రోత్రం** తో మొదలయ్యే సమాధానాన్ని చెప్తున్నారు. 'శ్రోత్రస్య శ్రోత్రం' అంటూ చెప్పబడిన సమాధానానికి అర్థం ఏమంటే మనస్సు-ఇంద్రియాల వ్యాపారానికి కారణం వికారాది విశేషాలు లేనటువంటి ఆత్మయే అని. సమాధానంగా చెప్పబడిన పదాలు ఈ అర్థాన్నే ప్రతిపాదిస్తున్నాయి. ఎట్లా? దీనితో వినుట అనేది జరుగుతుంది కాబట్టి శ్రోత్రం అనగా చెవి. శబ్దాన్ని ప్రకాశింపచేయడమే శ్రోత్రత్వం లేదా చెవి ధర్మం. కాని తనంతతానుగా లేదా స్వంతంగా చెవి శబ్దాన్ని ప్రకాశింపచేయలేదు. ఎందుకంటే, చెవి చిత్స్వరూపంకాదు అనగా చేతనరూపం కాదు అంటే జడం కాబట్టి. కాని ఆత్మ అయితే చైతన్యం కాబట్టి (శబ్దలభ్యతను ప్రకాశింపచేస్తుంది). (ఆసక్తిగా సమాధానం కోసం ఎదురు చూస్తున్న శిష్యునికి చెవికి చెవి, మనసుకు మనసు .. అంటూ గురువు సమాధానం ఇచ్చాడు. ఎందుకిలా అస్పష్టమైన సమాధానం ఇస్తున్నాడు అనే సందేహం శిష్యుడికే కాదు మనలాంటి పాఠకులకు కూడా కలుగుతుంది. దీనిని శంకరులు తమ వ్యాఖ్యలో వివరిస్తున్నారు. ఏదైనా రంగు, రుచి, వాసన మొదలైన విశేషణాలున్న దాన్నైతే ఆ విశేషణాలు ఆధారంగా వివరించవచ్చు.

కాని, ఈ ఆత్మ అనే దానికి ఎటువంటి విశేషణాలు లేవు వివరించడానికి. అందుకనే, అది చెవికే చెవి, మనసుకే మనసు .... అని అస్పష్టంగా చెప్పవలసి వస్తోంది. ఇంకా లోతుగా ఆలోచించినా కూడా, ఏ సాధనం చేతనైతే వినటం అనే ప్రక్రియ జరుగుతోందో దాన్ని చెవి అంటున్నాం. మరి, ఈ చెవి స్వతంత్రంగా ఈ ప్రక్రియను జరిపిస్తోందా అంటే, లేదనే క్రిందటి వ్యాఖ్యానంలో చూశాం. ఎందుకు చెవి తనంత తానుగా ఏ ఇతర ప్రమేయం లేకుండా శబ్దాన్ని ప్రకాశింపచేయలేక పోతోంది. అంటే, చెవికి చేతనత్వం లేదు అది కేవలం జడం మాత్రమే. జడవస్తువులకు స్వతంత్రించి ప్రకాశింపచేయడం కుదరదు. ఈ చెవికి అంతరంగా ఉన్నటువంటి ఆత్మ చైతన్యం వల్ల మాత్రమే శబ్ద ప్రకాశనం జరుగుతోంది. చెవి, శబ్ద ప్రకాశనానికి కేవలం పనిముట్టు లేదా సాధనం మాత్రమే.)

ఏ శబ్దమైతే చెవిద్వారా లభిస్తోందో దాని ప్రకాశనం లేదా ప్రకటనం ఆత్మవల్లనే కలుగుతోంది. అందుచేతనే, **శ్రోత్రస్య శ్రోత్రం** అని అన్నారు. అంటే ఆత్మ చెవికే చెవి. ఇదెలాగంటే రక్షకునికి రక్షణలాగా. అగ్నికారణంగా నీటిలోని వేడి కాల్చుతున్నప్పటికీ నీటిని కాల్చేది అగ్ని అంటాం. ఎందుకంటే అగ్ని సంపర్కం కలిగిన నీటిని కూడా అగ్నిగానే చెప్తాం. చెవిలాంటి ఇంద్రియాలు ఇతరమైన దాని సంయోగంతో అనిత్యమైన ప్రయోజనాన్ని కలిగిస్తాయి. నీటియొక్క

వేడితనం లాగా ఆ ప్రయోజనం అశాశ్వతం. అంటే అప్పుడప్పుడు కలిగేది. కాని అగ్ని ఉంటే ఉష్ణత ఉన్నట్లుగా, నిత్యమూ అంటుబాటులోనుండి ఏదైతే లభ్యమౌతుందో దానినే నిత్యమూ లభ్యమైనదిగా, అంటే అగ్ని అంటే కాల్చేది అన్నట్లుగా, అంటారు. (అగ్ని ఉన్నది అని అంటే దానితో పాటు ఉష్ణత్వం ఉండే ఉంటుంది. కాబట్టి అగ్ని యొక్క ఉష్ణత్వం నిత్యం, శాశ్వతం. వేడినీటి ఉష్ణత్వం అశాశ్వతం). చెవి మొదలైనవాటి యొక్క వినికిడి మొదలైన ప్రయోజనాలు అశాశ్వతాలు. కాని ఆత్మ నిత్యం, శాశ్వతం. అందుచేత, '**శ్రోత్రస్య శ్రోత్రమ్..**' తో మొదలైన పదాలకు సరైన అర్థం విశేషణాలేమీ లేని, ఎరుకయే స్వభావమైన ఆత్మయే, మనస్సు మొదలైన వాటి ప్రవృత్తులకు కారణమని నిరూపణ చేయబడింది. మనస్సు మొదలైన పదాలను కూడా ఇదే విధంగా అవగాహన చేసుకోవాలి. (శబ్ద గ్రహణం మాత్రమే చెవియొక్క పని. ఆ గ్రహించిన శబ్దం ఏమిటో ఎలాటిదో ఎక్కడినుండి వచ్చిందో తెలియబడేది మాత్రం, ప్రకటనమయ్యేది మాత్రం ఆ చెవికి చెవిగా చెప్పబడే ఆత్మ సాన్నిధ్యంలో మాత్రమే. చెవికి చెవి అయిన ఆత్మ ఉంటేనే చెవి ద్వారా శబ్దం ప్రకటనమౌతోంది. ఆత్మయే లేకపోతే శబ్ద ప్రకటనం అంటే శబ్ద జ్ఞానం ఉండదు. శబ్ద జ్ఞానం కలిగిందంటేనే ఆత్మ ఉనికి తెలుస్తోంది. అంటే ఆత్మ వల్లనే శాశ్వతమైన జ్ఞానం లేదా ఎరుక అనుభవానికి

వస్తోంది. నిజానికి ఆత్మయే జ్ఞానం లేదా ఎరుక. జ్ఞానానికి లేదా ఎరుకకి స్వరూపంగాని స్వభావం కాని ఉంటుందా? ఉండదు. అటువంటి స్వరూప స్వభావాలు లేని ఎరుకనే అంటే ఆత్మనే చెవికి చెవి అని మాత్రమే సూచించగలం కాని మరోవిధంగా చెప్పలేం. ఇదే అవగాహనని మనసుకు కూడా అన్వయించుకోవాలి. అందుకే 'శ్రోత్రస్య శ్రోత్రమ్ మనసో మనో..' అని చెప్పవలసి వచ్చింది.)

'**వాచో హ వాచం ప్రాణస్య ప్రాణః**' అంటూ అన్నిచోట్లా రెండు విభక్తులున్నాయి చూడండి. ఎందుకు అలా? ప్రశ్న ఆత్మ స్వరూపాన్ని గురించి కాబట్టి స్వరూపనిర్దేశనం నామవాచకం కాబట్టి ప్రథమావిభక్తితో చెప్పబడుతుంది. తెలుసుకోబడేది కర్మవాచకం కనుక ద్వితీయావిభక్తితో సూచన చేయబడుతుంది. అందువల్ల '**వాచో హ వాచం ప్రాణస్య ప్రాణః**' అని అన్నిచోట్లా రెండు విభక్తులు ఉపయోగించారు.

శబ్దం-రూపం మొదలైనవాటిని తెలియడానికి కారణమై నిత్యమూ లభ్యమౌతున్నది, విశేషణాలు ఏమీ లేనిది అయిన ఆత్మతత్త్వమే చెవికి చెవి, కన్నుకు కన్ను ఇత్యాదిగా నిర్ధారణ చేయబడుతోంది. అది తెలుసుకొని **అతిముచ్య** తెలియకపోవడం వల్ల అధ్యారోపితమైన బుద్ధి మొదలైన లక్షణాలు గల సంసారం నుండి విముక్తి పొంది, **ధీరాః** వివేకవంతులు **ప్రేత్య అస్మాత్ లోకాత్** ఈ

శరీరంనుండి విడివడిన తర్వాత వేరొక శరీరంతో సంధానం కావడానికి నిమిత్తమేదీ లేనందున **అమృతాః భవంతి** మరణంలేని వారౌతారు. (ఏదాని వల్ల శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాల జ్ఞానం కలుగుతున్నదో అదియే ఆత్మ. చెవికి చెవిగాను, మనసుకు మనసుగాను, వాక్కునకు వాక్కుగాను, ప్రాణానికి ప్రాణంగాను, కంటికి కన్నుగాను చెప్పబడేది ఈ ఆత్మయే. ఇలా తెలుసుకోలేకపోవడమే అజ్ఞానం లేదా అవిద్య. ఈ అజ్ఞానం వల్లనే ఉన్నది ఆత్మ అని తెలుసుకోలేక, లేని సంసారాన్ని ఆత్మ స్థానంలో ఆరోపించుకుంటున్నాం. లేని పామును ఉన్న తాడు స్థానంలో ఊహించుకొని భ్రమపడుతున్నాం. ఉన్నది తాడే అంటే ఆత్మయే. లేనిది పాము. అంటే సంసారం లేనట్టిదే. ఉన్నది ఆత్మే అని తెలిసిన తర్వాత భ్రమతొలగిపోతుంది. అంటే సంసారం గోచరం కాదిక. సంసారం అనే భావన నుండి ముక్తి కలుగుతుంది. అట్లా వివేకాన్ని పొందిన బుద్ధిశాలురకు సంసారమనేదే ఉండదని ఉద్దేశ్యం. ఇప్పటి ఈ సంసారమనే వృక్షమే రాబోయే జన్మకు బీజం లేదా నాంది. ఇప్పుడు ఈ ధీశాలికి వివేకజ్ఞానం వల్ల సంసారమనేది లేకపోతే, ఈ దేహాన్ని విడిచిన అట్టి వానికి, తిరిగి మరో శరీరాన్ని ధరించడానికి కారణమే ఉండదు. అంటే ఆ ధీరుడు తిరిగి జన్మించడు. జన్మిస్తేనే కదా మరణం కలిగేది. అసలు జన్మయే లేకపోతే ఇక మరణమనే ప్రసక్తి ఎక్కడుంది?

అందుకే అటువంటి బుద్ధిమంతుడు తన ప్రస్తుత దేహాన్ని వదిలిన తర్వాత మరొక దేహాన్ని పొందటమనేదే ఉండదు. కాబట్టి అతడు మృతిలేని వాడవుతాడు).

అజ్ఞానం ఉండగా కర్మలు మరొక శరీరంతో సంధానమౌతాయి. ఆత్మజ్ఞానం కలిగినట్లైతే, సర్వకర్మల ప్రారంభానికి మూలమైన అజ్ఞానం దానికి వ్యతిరేకమైన జ్ఞానాగ్నిచే దహించబడగా, మరో దేహాన్ని ప్రారంభించే కర్మలే లేనందున జ్ఞానులు అమృతులే అవుతారు. దేహేంద్రియసంఘాతమే తాననే భావనచేత అధ్యారోపితమైన మృత్యువు నుండి విముక్తి చెందటానికి పూర్వమే అమృతుడైనప్పటికీ, నిత్యమైన ఆత్మ స్వరూపవంతులైన జ్ఞానులు అమరులౌతారు అని చెప్పడమైనది. (అజ్ఞానం వల్ల కోరిక, ఆ కోరిక నుండి కర్మ పుడుతుంది అనే విషయాన్ని ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పుకున్నాం. ఆ కర్మల పర్యవసానంగా పునర్జన్మ అంటే ఈ దేహం వదిలేసిన తర్వాత మరో దేహం ప్రాప్తిస్తుంది. అంటే నూతన దేహ ప్రాప్తికి కర్మలే కారణమౌతాయి. కాని, ఆత్మజ్ఞాని విషయంలో జ్ఞానంచేత అజ్ఞానం పూర్తిగా దహించివేయబడుతుంది. అజ్ఞానం తొలగిన వానికి కర్మశేషమేమీ ఉండదు. ఆ విధంగా, దేహత్యాగానంతరం మరొక దేహం ధరించేందుకు కారణమైన కర్మశేషమేమీ జ్ఞానికి ఉండదు. కాబట్టి జ్ఞానులు మరణంలేనివారే,

అమృతులే. ఇక్కడ ఒక సందేహం తలెత్తే అవకాశం ఉందని గమనించి శంకరులు దానికి కూడా సమాధానమిస్తున్నారు. ఆత్మ నిత్యమైనది కదా! అంటే ఆత్మజ్ఞానం కలగడానికి పూర్వంకూడా అంటే అజ్ఞాన దశలో కూడా ఆత్మకు మృతత్వమనేది లేదు కదా! మరి కొత్తగా ఆత్మజ్ఞానం కలిగి తర్వాత అమరుడౌతాడని అనడం అర్థం లేదు కదా! ఇదీ సందేహం. దీనికి శంకరులేమంటున్నారంటే, దేహము-ఇంద్రియాలు-మనస్సు తాననే అజ్ఞాన స్థితి వల్ల లేని మృతత్వం ఆరోపించబడింది. ఆత్మజ్ఞానం కలిగిన మీదట ఆ ఆరోపించబడిన మృతత్వం తొలగిపోతుంది అని తెలియచేయడానికే జ్ఞానులు అమరులౌతారు అని చెప్పారు కాని, ఒకప్పుడు లేని అమరత్వం, జ్ఞానం వల్ల కొత్తగా కలుగుతోందని చెప్పడం ఉద్దేశ్యం కాదు.)

'న తత్ర చక్షుర్గచ్ఛతి...' అని చెప్పిన దానినే తిరిగి చెప్పడానికి తెలియకపోవడమే కారణం. 'శ్రోత్రస్య శ్రోత్రమ్...' అంటూ మొదట చెప్పినప్పటికీ ఆత్మతత్త్వం సూక్ష్మమైన విషయం కావడంచేత తెలియబడనందున మరల మరల తిరిగి చెప్తున్నారు.

(శ్రోత్రస్య శ్రోత్రం ... అంటూ ఆత్మను సూచిస్తూ ముందు శ్లోకం చెప్పారు కదా! మళ్లీ న తత్ర చక్షుర్గచ్ఛతి ... అంటూ ఆ ఆత్మను గురించే చెప్తున్నారేమిటి? చెవికి చెవి, మనసుకు మనసు అంటూ ఆత్మయొక్క ఉనికిని గురువు చెప్పినప్పటికీ

శిష్యుడు అవగాహన చేసుకోలేక పోతున్నాడు. ఆత్మ సూక్ష్మమైన విషయం కదా. ఒకవిధంగా చెప్పి ఊరుకుంటే సులభంగా అర్థమయ్యేది కాదు కాబట్టి, మరొక విధంగా చెప్పిచూస్తే శిష్యునికి సౌలభ్యత కలగవచ్చనే అభిప్రాయంతో ఆ ఆత్మను కన్నులు, వాక్కు చేరలేవంటూ రాబోయే శ్లోకంలో ఉపదేశాన్ని గురువు కొనసాగిస్తున్నాడని అర్థం చేసుకోవాలి.)

న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనః .
న విద్మో న విజానీమో యథైతదనుశిష్యాత్ .. 1.3 ..

కన్నులు కాని వాక్కు గాని మనసు గాని అచటికి చేరలేవు. (బ్రహ్మ ఇదమిదంగా ఇట్టిదని) మాకు తెలియదు. ఎలా దీనిని శిష్యులకు బోధించాలో మాకు తెలియకున్నది.

శంకరుల భాష్యం

న తత్ర చక్షుర్గచ్ఛతీత్యుక్తేఽపి పర్యనుయోగే హేతురప్రతిపత్తేః . 'శ్రోత్రస్య శ్రోత్రం' ఇత్యేవమాదినోక్తేఽప్యాత్మతత్త్వే అప్రతిపన్నత్వాత్సూక్ష్మత్వహేతోర్వస్తునః పునః పునః పర్యనుయుయుక్షాకారణమాహ — న తత్ర చక్షుర్గచ్ఛతీతి . తత్ర శ్రోత్రాద్యాత్మభూతే చక్షురాదీని, వాక్చక్షుషోః సర్వేంద్రియోపలక్షణార్థత్వాత్ , న విజ్ఞానముత్పాదయంతి . సుఖాదివత్తర్హి గృహ్యేతాంతఃకరణేన అత ఆహా —

నో మనః, న సుఖాదివన్మనసో విషయస్తత్ , ఇంద్రియావిషయత్వాత్ . న విద్మో న విజానీమః అంతఃకరణేన, యథా ఏతత్ బ్రహ్మ మనఆదికరణజాతం అనుశిష్యాత్ అనుశాసనం కుర్యాత్ ప్రవృత్తినిమిత్తం యథా భవేత్ , తథా అవిషయత్వాన్న విద్మో న విజానీమః . అథవా శ్రోత్రాదీనాం శ్రోత్రాదిలక్షణం బ్రహ్మ విశేషణ దర్శయేత్యుక్త ఆచార్య ఆహ — న శక్యతే దర్శయితుం . కస్మాత్ ? న తత్ర చక్షుర్గచ్ఛతీత్యాది పూర్వవత్సర్వం . అత్ర తు విశేషో యథైతదనుశిష్యాదితి . యథైతత్ అనుశిష్యాత్ ప్రతిపాదయేత్ అన్యోఽపి శిష్యానితోఽన్యేన విధినేత్యభిప్రాయః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తత్ర చెవి కన్ను మొదలైనవాటికి వాటి ఆయా సామర్థ్యాలను కలిగించే ఆత్మ గురించిన విషయ జ్ఞానాన్ని, **వాక్-చక్షుషోః** కన్ను వాగింద్రియములు అంటే అన్ని జ్ఞానేంద్రియాలు కర్మేంద్రియాలు కలిగించవు.

సుఖాదుల లాగా ఆత్మ కూడా అంతఃకరణంచేత తెలియబడేదేమో అనే సంశయానికి సమాధానం చెప్తున్నారు.

నో మనః సుఖాదులలాగా ఇంద్రియాలచే గ్రహింపబడే విషయం కానందున, ఆత్మ మనసుకు కూడా విషయం కాదు. ఆత్మ విషయమే కానందుచేత, అది ఏ విధంగా అంతఃకరణంలోని మనసు

మొదలైన ఇంద్రియసమూహాలను వాటి వాటి వృత్తులలో ప్రవర్తిల్లచేస్తోంది లేదా శాసిస్తోంది అనే విషయం తెలియకున్నాము.

లేదంటే, చెవికి చెవి కంటికి కన్నుగా చెప్పబడిన బ్రహ్మం లేదా ఆత్మను గుణ క్రియాది విశేషాల ద్వారా దర్శింపచేయండి అని శిష్యులచే కోరబడగా, అలా దర్శింప శక్యం కాదని గురువు చెప్తున్నాడు. ఎందువలనంటే న తత్ర చక్షుర్గచ్ఛతి ఆ బ్రహ్మాన్ని కన్నులు, వాక్కులు మొదలైనవన్నీ చేరలేవని ముందే చెప్పినట్లుగా. **యథైతదనుశిష్యాద్** అన్నచోట మాత్రం విశేషముంది. ఏ ఇతర ఆచార్యుడైనా శిష్యులకు ఈ బ్రహ్మమును గురించి మరోవిధంగా ఎలా ప్రతిపాదిస్తాడు అని అభిప్రాయం.

ఎలాగైనా సరే బ్రహ్మమును తెలియచేయమని ప్రార్థింపబడిన గురువు రాబోయే పాఠంలో ఇలా అంటున్నాడు.

(కన్నులు, చెవుల వంటి ఇంద్రియాల వల్ల వాటి వాటికి సంబంధించిన విషయాలగురించిన జ్ఞానం ఆత్మ వల్లనే కలుగుతోంది. అంతే కాని, విషయజ్ఞానం అనేది కేవలం ఇంద్రియాలవల్ల కలగదు. కన్నులు ఎదుట ఉన్న రూపాన్ని గ్రహించగలవే కాని, ఆ రూపవిషయమైన జ్ఞానాన్ని కలిగించవు. అలాగే చెవులు శబ్దాన్ని గ్రహించగలవే కాని, ఆ శబ్దవిషయక జ్ఞానాన్ని కలిగించవు. అంటే జ్ఞానమనేది కేవలం స్థూలమైన ఇంద్రియాలవల్ల

కలగదు. ఇంకా ఆలోచిస్తే స్థూలమైన ఇంద్రియాలు జ్ఞానాన్ని స్పృశించ లేవు గ్రహించలేవు. అందుకనే జ్ఞానమే స్వరూపమైన ఆత్మను ఇంద్రియాలు చేరలేవని చెప్తున్నారీ శ్లోకంలో. పోనీ ఇంద్రియాలు ఆత్మను గ్రహించలేక పోవచ్చు కాని, సుఖానుభవం దుఃఖానుభవం అంతరంగంలో తెలుసుకొంటున్నట్లుగా ఆత్మను అంతరంగంలో తెలుసుకోవచ్చేమో? అంటే అలాగా కూడా కాదంటున్నారు. ఎందుకంటే ఆత్మ మనసుకు విషయమే కాదు కాబట్టి. ఆత్మ జ్ఞాన స్వరూపం. అది విషయం కాదు. విషయమైతే మనసు గ్రహిస్తుంది. ఆత్మ అవిషయం. మరి ఆత్మ విషయమే కాకపోతే అది మనసును ఇంద్రియాలను వాటివాటి పనులు చేసేలా ఎలా నియంత్రిస్తుంది అన్న ప్రశ్నకు తెలియదని సమాధానమిస్తున్నాడు గురువు. ఆత్మ అలా ఉండటం చేతనే మనసు-ఇంద్రియాలు వాటి వాటి పనులు నియమానుసారం నిర్వహిస్తున్నాయి అని అంటున్నారు కదా? అంటే ఆత్మ వాటిచేత ఎలా పనులు చేయిస్తోంది. అలా పనులు నిర్వహింప చేసేందుకు ఆత్మకున్న విశేషత్వం ఏమిటి? ఇలాంటి విశేషతను కలిగించే గుణాలు కాని క్రియలు కాని ఆత్మకు లేవని గురువు చెప్తున్నాడు. పోనీ ఈ గురువుకు ఆత్మ గురించిన విశేషమైన గుణాలు-క్రియలు తెలియకపోవచ్చు. వేరొక గురువుకైనా తెలుసేమో అంటే, ఇంతకంటే

మరో విధంగా ఆత్మను ఏ గురువైనా ఎలా వివరించగలడని ఉపనిషత్తు ప్రతిపాదిస్తోంది. మరి ఆత్మను తెలుసుకోవడం ఎలా అన్న శిష్యుని ప్రశ్న సమాధానం లేకుండాసే అయిపోతోంది కదా. అందుచేత, ఏదో విధంగానైనా ఆత్మజ్ఞానాన్ని తెలియజేయమని ప్రార్థించిన మీదట గురువు ఇలా తన ఉపదేశాన్ని కొనసాగిస్తున్నాడు.)

అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి .
ఇతి శుశ్రుమ పూర్వేషాం యే నస్తద్వ్యాచచక్షిరే .. 1.4 ..

అది (బ్రహ్మము) నిజానికి తెలియబడేదానికి భిన్నము, మరింకా తెలియబడని దాని కన్నా మించినది (వేరైనది). ఇలా ఎవరైతే విస్పష్టంగా చెప్పారో అట్టి పూర్వులనుండి (పూర్వ ఆచార్యులనుండి) దానిని విన్నాము.

శంకరుల భాష్యం

సర్వథాపి బ్రహ్మ బోధయేత్యుక్త ఆచార్య ఆహ 'అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి' ఇత్యాగమం . విదితావిదితాభ్యామన్యత్ యో హి జ్ఞాతా స ఏవ సః, సర్వాత్మకత్వాత్ . అతః సర్వాత్మనో జ్ఞాతుర్జ్ఞాత్రంతరాభావాద్విదితాదన్యత్వం . 'స వేత్తి వేద్యం న చ తస్యాస్తి వేత్తా' (శ్వే. ఉ. 3 . 19) ఇతి చ మంత్రవర్ణాత్ . 'విజ్ఞాతారమరే కేన విజానీయాత్'

(బృ. ఉ. 2 . 4 . 14) ఇతి చ వాజసనేయకే . అపి చ వ్యక్తమేవ విదితం తస్మాదన్యదిత్యభిప్రాయః . యద్విదితం వ్యక్తం తదన్యవిషయత్వాదల్పం సవిరోధం తతోఽనిత్యం అత ఏవానేకత్వాదశుద్ధం అత ఏవ తద్విలక్షణం బ్రహ్మేతి సిద్ధం . అస్తు తర్హ్యవిదితం . న, విజ్ఞానానపేక్షత్వాత్ . యద్ధ్యవిదితం తద్విజ్ఞానాపేక్షం . అవిదితవిజ్ఞానాయ హి లోకప్రవృత్తిః . ఇదం తు విజ్ఞానానపేక్షం . కస్మాత్ ? విజ్ఞానస్వరూపత్వాత్ . న హి యస్య యత్స్వరూపం తత్తేనాన్యతోఽపేక్ష్యతే . న చ స్వత ఏవ వాపేక్షా, అనపేక్షమేవ సిద్ధత్వాత్ . న హి ప్రదీపః స్వరూపాభివ్యక్తౌ ప్రకాశాంతరమన్యతోఽపేక్షతే, స్వతో వా . యద్ధ్యనపేక్షం తత్స్వత ఏవ సిద్ధం , ప్రకాశాత్మకత్వాత్ . ప్రదీపస్యాన్యోఽపేక్షితోఽప్యనర్థకః స్యాత్ , ప్రకాశే విశేషాభావాత్ . న హి ప్రదీపస్య స్వరూపాభివ్యక్తౌ ప్రదీపప్రకాశోఽర్థవాన్ . న చైవమాత్మనోఽన్యత్ర విజ్ఞానమస్తి, యేన స్వరూపవిజ్ఞానేఽప్యపేక్ష్యేత . విరోధ ఇతి చేత్ , న ; అన్యత్వాత్ . స్వరూపవిజ్ఞానే విజ్ఞానస్వరూపత్వాద్విజ్ఞానాంతరం నాపేక్షత ఇత్యేతదసత్ . దృశ్యతే హి విపరీతజ్ఞానమాత్మని సమ్యగ్జ్ఞానం చ — న జానామ్యాత్మానమితి చ, శ్రుతేశ్చ . 'తత్త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 7) 'ఆత్మానమేవావేత్' (బృ. ఉ. 1 . 4 . 10) 'ఏతం వై తమాత్మానం విదిత్వా' (బృ. ఉ. 3 . 5 . 1) ఇతి చ సర్వత్ర శ్రుతిష్వాత్మవిజ్ఞానే విజ్ఞానాంతరాపేక్షత్వం దృశ్యతే . తస్మాత్ప్రత్యక్షశ్రుతివిరోధ ఇతి చేత్ , న . కస్మాత్ ? అన్యో హి స ఆత్మా బుద్ధ్యాదికార్యకరణసంఘాతాత్మాభిమానసంతానావిచ్ఛేదలక్షణోఽవివేకాత్మకో బుద్ధ్యాద్యవభాసప్రధానశ్చక్షురాదికరణో నిత్యచిత్స్వరూపాత్మాంతఃసారో

యత్రానిత్యం విజ్ఞానమవభాసతే . బౌద్ధప్రత్యయానామావిర్భావతిరోభావధర్మకత్వాత్తద్ధర్మతయైవ విలక్షణమపి చావభాసతే . అంతఃకరణస్య మనసోఽపి మనోఽన్తర్గతత్వాత్ సర్వాంతరశ్రుతేః . అంతర్గతేన నిత్యవిజ్ఞానస్వరూపేణ ఆకాశవదప్రచలితాత్మనా అంతర్గర్భభూతేన స బాహ్యో బుద్ధ్యాత్మా తద్విలక్షణః, అనగ్నిరివాగ్నిః అర్చిర్భిరివాగ్నేః ప్రత్యయైరావిర్భావతిరోభావధర్మకైర్విజ్ఞానాభాసరూపైరనిత్యైః అనిత్యవిజ్ఞాన ఆత్మా సుఖీ దుఃఖీ ఇత్యభ్యుపగతో లౌకికైః, అతోఽన్యో నిత్యవిజ్ఞానస్వరూపాదాత్మనః . తత్ర హి విజ్ఞానాపేక్షా విపరీతజ్ఞానత్వం చోపపద్యతే, న పునర్నిత్యవిజ్ఞానే . 'తత్త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 7) ఇతి బోధోపదేశో నోపపద్యత ఇతి చేత్ , 'ఆత్మానమేవావేత్' (బృ. ఉ. 1 . 4 . 10) ఇత్యేవమాదీని చ, నిత్యబోధాత్మకత్వాత్ . న హ్యాదిత్యోఽన్యేన ప్రకాశ్యతే ; అతస్తదర్థబోధోపదేశోఽనర్థక ఏవేతి చేత్ , న ; లోకాధ్యారోపాపోహార్థత్వాత్ . సర్వాత్మని హి నిత్యవిజ్ఞానే బుద్ధ్యాద్యనిత్యధర్మా లోకైరధ్యారోపితా ఆత్మావివేకతః ; తదపోహార్థో బోధోపదేశో బోధాత్మనః . తత్ర చ బోధాబోధౌ సమంజసౌ . అన్యనిమిత్తత్వాదుదక ఇవౌష్ణ్యమగ్నినిమిత్తం . రాత్ర్యహనీ ఇవాదిత్యనిమిత్తే లోకే నిత్యావౌష్ణ్యప్రకాశావగ్న్యాదిత్యయోరన్యత్ర భావాభావయోః సనిమిత్తత్వాదనిత్యావివోపచర్యేతే . ధక్ష్యత్యగ్నిః ప్రకాశయిష్యతి సవితా ఇతి తద్వత్ . ఏవం చ సుఖదుఃఖబంధమోక్షాద్యధ్యారోపో లోకస్య తదపేక్ష్య 'తత్త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 7) 'ఆత్మానమేవావేత్' ఇత్యాత్మావబోధోపదేశిన్యః శ్రుతయః కేవలమధ్యారోపాపోహార్థాః . యథా సవితాసౌ ప్రకాశయత్యాత్మానం ఇతి

తద్వత్ బోధకర్తృత్వం చ నిత్యబోధాత్మని . తస్మాదన్యదవిదితాత్ . అధిశబ్దశ్చాన్యార్థే . యద్వా యద్ధి యస్యాధి తత్తతోఽన్యత్సామర్థ్యాత్ , యథాధి భృత్యాదీనాం రాజా . అవ్యక్తమేవావిదితం తతోఽన్యదిత్యర్థః . విదితమవిదితం చ వ్యక్తావ్యక్తే కార్యకారణత్వేన వికల్పితే, తాభ్యామన్యద్బ్రహ్మ విజ్ఞానస్వరూపం సర్వవిశేషప్రత్యస్తమితమిత్యయం సముదాయార్థః . అత ఏవాత్మత్వాన్న హేయ ఉపాదేయో వా . అన్యద్ధ్యన్యేన హేయముపాదేయం వా' న తేనైవ తదన్యస్య కస్యచిద్ధేయముపాదేయం వా భవతి . ఆత్మా చ బ్రహ్మ సర్వాంతరత్వాదవిషయః . అతోఽన్యస్యాపి న హేయముపాదేయం వా . అన్యాభావాచ్చ . ఇతి శుశ్రుమ పూర్వేషామిత్యాగమోపదేశః . వ్యాచచక్షిరే ఇత్యస్వాతంత్ర్యం తర్కప్రతిషేధార్థం . యే నః తత్ బ్రహ్మ ఉక్తవంతః తే తమేవాగమం బ్రహ్మప్రతిపాదకం వ్యాఖ్యాతవంతః, న పునః స్వబుద్ధిప్రభవేణ తర్కేణోక్తవంత ఇతి తస్యైవ ద్రఢిమ్నే ఆగమపారంపర్యావిచ్ఛేదం దర్శయతి విద్యాస్తుతయే . తర్కస్త్వనవస్థితో భ్రాంతోఽపి భవతీతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి అనగా (పరమాత్మ) తెలియబడేవాటికి తెలియబడని వాటికి భిన్నమైనదని ఉపదేశ పరంపర. ఎవడు తెలుసుకొన్నాడో, సర్వమూ తానే అయిన వాడైనందున, అతడే పరమాత్మ. అందుచేత, సర్వమూ తానే అని తెలిసినవానికి వేరొక తెలిసినవాడు ఉండనందున, ఆత్మ

తెలియబడేదానికంటే భిన్నం. 'తెలియబడేదానిని ఆత్మ తెలుసుకొంటుంది కాని, ఆ ఆత్మను తెలియువాడు లేడు' ['స వేత్తి వేద్యం న చ తస్యాస్తి వేత్తా' (శ్వే.ఉ. 3-19)] అని శ్రుతి మంత్రం చెప్తోంది. అలాగే, 'తెలియువానిని దేనితో తెలియదగును?' ['విజ్ఞాతారమ్ అరే కేన విజానీయాత్' (బృ.ఉ. 2-4-14)] అని వాజసనేయ సంహిత ప్రశ్నిస్తోంది. వ్యక్తమైనదే తెలియబడేది. కాబట్టి, వ్యక్తానికి ఆత్మ అన్యము అని అభిప్రాయం. ఏది తెలియబడేదో అనగా వ్యక్తమైనదో (ఇంద్రియాలచే గ్రహించబడేదో) అది తనకు అన్యమైనవాటికి విషయం అవుతుంది కాబట్టి అది పరిమితమైనది, విభేదించేది. అందుచేత అది అనిత్యం. అనేకమైనది కాబట్టి అది శుద్ధము కానిది. అందువల్ల, దానికి అంటే తెలియబడేదానికంటే విభిన్నమైనది బ్రహ్మమని సిద్ధిస్తోంది. (లోకంలో రెండు రకాల విషయాలు ఉంటాయి. తెలియబడే విషయాలు మరియు తెలియబడని విషయాలు. మరి ఈ ఆత్మ అనేది తెలియబడే విషయాల కోవలోకి వస్తుందా లేక తెలియబడని విషయాల కోవలోకి వస్తుందా? సాధకునికి ప్రాథమిక స్థాయిలో సరి అయిన అవగాహన లేని కారణంగా ఆత్మ అనేది ఒక విషయంగానూ, ప్రస్తుత స్థితిలో అది తనకు తెలియని విషయంగానూ, ప్రయత్నం చేస్తే ఆ విషయం తెలియబడేదిగాను అన్పిస్తోంది. ఇది సహజం. కాని,

ఆత్మజ్ఞానం కల గురువు స్థాయి వేరు. అతని దృష్టిలో సర్వమూ ఆత్మ మయమే. ఆత్మకు భిన్నంగా మరియొక వస్తువు కానీ విషయం కానీ లేదు. అంటే, ఆత్మను విషయంగా చూడగలిగిన వేరొకటి లేనేలేదు. అంటే, ఆత్మ ఏ ఇతరానికి విషయం కాదు. విషయమైతే తెలియబడేది అవుతుంది. కాని, విషయం కానిది తెలియబడేది కాదు. అందుచేత, ఆత్మ తెలియబడేది కాదు. తెలియబడేవాటికన్నా ఆత్మ భిన్నమైనది అని నిర్ధారణ అయింది. ఇంకొక విధంగా విచారణ చేద్దాం. వ్యక్తమైన దానిని మాత్రమే తెలుసుకోగలుగుతున్నాం కదా. ఎలా తెలుసుకోగలుగుతున్నాం? ఇంద్రియాల సహాయంతో. అంటే వ్యక్తమైన విషయాన్ని ఇంద్రియాలు గ్రహిస్తున్నాయి. అనగా తెలియబడే విషయాలు వాటికి భిన్నమైన ఇంద్రియాల ద్వారా తెలియబడుతున్నాయి. మరింకా, ఆ విషయాలు దేశ కాలములవంటి పరిమితులకు లోబడినవైతేనే ఇంద్రియాలు గ్రహించగలుగుతాయి. అంటే, తెలియబడే విషయాలు పరిమితులకు లోనైనవి అని తేలుతోంది. ఆవిధంగా తెలియబడే విషయాలు అనిత్యములు, శాశ్వతములు కానివి. అవి అనేకాలు కాబట్టి వాటిలో శుద్ధత్వం ఉండదు. పరబ్రహ్మ యొక్క లక్షణాలైన శాశ్వతత్వం, శుద్ధత్వం తెలియబడే విషయాలకు లేవు. కాబట్టి, పరబ్రహ్మ లేదా

పరమాత్మ తెలియబడేవాటి కోవకు చెందినది కాదు అని స్పష్టమౌతోంది.)

సందేహం : అలాగైతే, బ్రహ్మ తెలియబడనిదా?

సమాధానం : కాదు. ఎందుకంటే, తెలియుట అనే అపేక్ష (కూడా) లేనందుచేత. ఏది తెలియబడనిదో దానికి తెలియుట అన్న అపేక్ష ఉంటుంది. తెలియని దానిని తెలియుట లోకం తీరు. కాని, ఇదైతే (ఈ పరమాత్మ విషయమైతే) తెలియుట అనే అపేక్ష లేనిది. ఎందుచేత? అది విజ్ఞానస్వరూపమే కాబట్టి. ఏది దేని స్వరూపమో దానిని ఇతరమునుండి అపేక్షించదు, పొందాలనుకోదు. అపేక్షించకుండానే సిద్ధించి ఉన్నందున, తన నుండి తనకైనా అపేక్షత్వముండదు. దీపం తన ప్రకాశ స్వరూపాన్ని ప్రకటించడానికి, ఇతరము నుండి ప్రకాశాన్ని కోరదు, తననుండి కూడా అపేక్షించదు. దేనిగురించి అపేక్షలేదో అది తనంత తానుగా సిద్ధించే ఉన్నది. దీపం ప్రకాశమే స్వరూపమైనందు వల్ల, ఇతర ప్రకాశాన్ని పొందినా, ప్రకాశంలో తేడా ఉండదు కాబట్టి, ఆ అపేక్ష ఉపయోగంలేనిదే అవుతుంది. దీపానికి తన స్వరూపమైన ప్రకాశాన్ని ప్రకటనం చేయడానికి మరొక ప్రకాశపు అవసరమే ఉండదు. అలాగే, వేరొక విజ్ఞానం ఉన్నదనుకొన్నప్పటికినీ, ఆత్మ స్వరూప విజ్ఞానాన్ని

తెలియుటకు ఆత్మకు అన్యమైన ఆ విజ్ఞానపు అవసరం, అపేక్ష ఉండదు.

(ఆత్మ తెలియబడేది కాదు అని నిర్ధారించాం కాబట్టి, ఇక అది తెలియబడనిది అయి ఉండాలి అంటే కాదంటున్నారు. ఎందువల్ల అది తెలియబడనిది కాదు? తెలియబడని దాన్ని తెలుసుకొనడం అనేది ఉంటుంది కదా. ఆ తెలుసుకొనడం అనేది ఆత్మ విషయంలో సాధ్యంకాదు. ఎందువల్ల సాధ్యం కాదు. జ్ఞానమే దాని స్వరూపం అంటే తెలివిడియే అది. తెలియని దాన్ని తెలివితో తెలుసుకొంటాం కాని, తెలివిని తెలుసుకోవడం అనేది ఉంటుందా! దీపం కాంతిని గమనించండి. వెలిగించిన దీపంలో కాంతి సిద్ధమై ఉన్నప్పుడు, ఆ కాంతి ప్రకాశించడానికి వేరొక కాంతి అవసరం ఉంటుందా! పోనీ తననుండి తాను ఏదైనా సహాయాన్ని ఆశిస్తుందా? ఆశించదు. ఎందుకంటే, దీపం ఉండగానే ప్రకాశం సిద్ధమై ఉన్నది కాబట్టి. అలాగే తెలివియే అంటే జ్ఞానమే స్వరూపమైన ఆత్మను తెలియడానికి వేరొక విజ్ఞానం యొక్క అవసరం ఉండనే ఉండదు. కాబట్టి, ఆత్మ తెలియబడనిది కూడా కాదు.)

సందేహం : (అలాగైతే శ్రుతి చెప్పినదానికి) విరోధం ఏర్పడింది కదా.

సమాధానం : (విరోధం) లేదు. ఆత్మ (తెలియబడని వాటికి) అన్యం.

<u>**సందేహం**</u> : విజ్ఞానమే (తెలివియే) స్వరూపమైనందున, స్వరూపాన్ని తెలుసుకోవడానికి వేరొక విజ్ఞానం అపేక్షితం కాదు అన్న ఈ వాదన తప్పు. ఆత్మ విషయంలో (దేహాదులే ఆత్మ అనే) విపరీత జ్ఞానం మరియు యథార్ధ జ్ఞానం కూడా అనుభవంలో ఉన్నదే. అలాగే ఆత్మను ఎరుగను అన్నది కూడా (అనుభవంలో ఉన్నదే). శ్రుతులు కూడా, 'అది నీవే అయి ఉన్నావు' ['తత్త్వమసి' (ఛాం.ఉ. 6-8-13)]; 'ఆత్మనే తెలుసుకొని' ['ఆత్మానమేవావేత్' (బృ.ఉ. 1-4-10)]; 'ఆ ఆత్మను తెలిసి' ['ఏతం వై తమాత్మానం విదిత్వా' (బృ.ఉ. 3-5-1)]; అని చెప్తున్నాయి. అలా శ్రుతులన్నింటా ఆత్మను తెలుసుకోవడానికి మరొక విజ్ఞానం యొక్క అవసరం కనబడుతోంది. కాబట్టి, పై వాదము (ఆత్మ స్వరూప విజ్ఞానం తెలుసుకోవడానికి వేరొక విజ్ఞానం యొక్క అపేక్ష ఉండదు అన్న వాదన) ప్రత్యక్షంగా అనుభవంలో ఉన్నదానికీ మరియు శ్రుతివాక్యాలకూ కూడా విరుద్ధమౌతోంది కదా!

<u>**సమాధానం**</u> : అలా కాదు.

<u>**సందేహం**</u> : ఎందువల్ల?

<u>**సమాధానం**</u> : ఆ ఆత్మ భిన్నమైనందుచేత. దేహేంద్రియమనోబుద్ధుల సంఘాతము నుండి పుట్టిన, భిన్నత్వమే లక్షణంగా కలిగి అవివేకముతో కూడిన, బుద్ధి జీవభావం కలగడంలో ప్రధానమైనది. నిత్యము, చైతన్యరూపమైన ఆత్మ యొక్క సారం

అంటే యదార్థత్వం, కన్ను-చెవి మొదలైన ఇంద్రియాల మూలంగా అనిత్యమైనదిగా అవభాసించి పొందే జీవభావానికి భిన్నమైనందుచేత, ఆ బుద్ధిలో విజ్ఞానం కలగటం మరియు లేకుండా పోవడం అనే ఆత్మధర్మానికి విలక్షణమైన ధర్మం జీవభావాన్ని కలిగిస్తుంది. సర్వానికి ఆత్మ అంతరతమమైనదని తెలిపే శ్రుతి వాక్యాన్ని బట్టి, అంతరింద్రియమైన మనసుకు కూడా అంతరతమమైన మనసే పరమాత్మ. ఆంతరంలో శాశ్వతమై, విజ్ఞానస్వరూపమై, ఆకాశంలాగా చలనమేలేని, అంతర్గర్భంలోనుండే పరమాత్మ బాహ్యంలో ఉండే బుద్ధిప్రధానమైన జీవునికి విలక్షణుడు. (వాస్తవానికి తేడా ఏమీ లేకున్నప్పటికీ) అగ్నిలో తేడాలను గ్రహించినట్లుగానే, విజ్ఞానం కలగడం మరియు లేకపోవడమనే ధర్మం కలిగిన అశాశ్వత విజ్ఞానం కారణంగా, ఆత్మ సుఖిస్తున్నదనీ, దుఃఖిస్తున్నదనీ లోకంలో భావిస్తారు. కాబట్టి, నిత్యవిజ్ఞాన స్వరూపమైన ఆత్మకు జీవుడు భిన్నమైనవాడు. అక్కడ (ఆ సందర్భంలో) జీవునిలో విరుద్ధజ్ఞానముండుట మరియు దానిని పోగొట్టుకోవడానికి విజ్ఞానాన్ని పొందాలనుకొనుట సంభవం కాని, నిత్య విజ్ఞానమైన ఆత్మలో సంభవం కాదు.

(అయితే ఆత్మ తెలియబడేది కూడా కాదు, తెలివియే ఆత్మ స్వరూపమైనందున ఆ తెలివిని తెలుసుకొనే మరో విజ్ఞానమనేది

కుదరదు అంటున్నారు. కాని, ఆత్మ గురించిన మూడు అనుభవాలు లోకంలో ఉన్నాయి. 1. ఆత్మ గురించి యదార్థ తత్త్వం యొక్క అనుభవం. 2. దేహాదులలో ఆత్మ అనే అనుభవం. 3. అసలు ఆత్మనే ఎరుగకపోవడం అనే అనుభవం. ఈ అనుభవాలు ఉన్నాయి అని అంటే ఆత్మను మూడు విధాలుగా తెలుసుకొంటున్నట్లే అంటే అనుభవంలోకి తెచ్చుకున్నట్లే. ఇలా లోకానుభవం ప్రత్యక్షంగా ఉండగా, ఆత్మను తెలుసుకొనే మరో విజ్ఞానమనేదే ఉండదని ఎలా అంటారు? ఇంకా, ఈ వాదన 'అది నీవే అయి ఉన్నావు' ['తత్త్వమసి' (ఛాం.ఉ. 6-8-13)]; 'ఆత్మనే తెలుసుకొని' ['ఆత్మానమేవావేత్' (బృ.ఉ. 1-4-10)]; 'ఆ ఆత్మను తెలిసి' ['ఏతం వై తమాత్మానం విదిత్వా' (బృ.ఉ. 3-5-1)] అనే శ్రుతి వాక్యాలకు కూడా విరుద్ధం కదా! ఇదీ ఇక్కడ లేవనేత్తబడిన సందేహం.

దీనికి సమాధానాన్ని శంకరులు ఇలా చెప్తున్నారు. తెలివియే స్వరూపమైన ఆత్మ జీవుని తత్వానికి భిన్నమైనది. ఈ జీవభావం ఎలా కలుగుతుందో ఆలోచించండి. జీవభావం కలగడానికి ప్రధాన కారణం బుద్ధి. ఈ బుద్ధికి లక్షణం భిన్నత్వం, దానికి కారణం అవిద్య. జ్ఞానం కలగడం, కలిగిన జ్ఞానం లేకుండా పోవడమనేది ఈ బుద్ధి ధర్మం. దేహంలోని మనసుకు కూడా అంతరమమై ఉండేది ఆత్మ. నిత్యత్వం, నిశ్చలత్వం ఆత్మ ధర్మాలు. కాబట్టి ఆత్మ బుద్ధికి

భిన్నమైనదే. తద్వారా ఆత్మకు, బుద్ధి ప్రధానమైన జీవత్వానికి భిన్నత్వం సమంజసమే. అందుచేత జీవుని విషయంలో విరుద్ధమైన జ్ఞానం కలగటం దానిని పోగొట్టుకోవడానికి విజ్ఞానాన్ని పొందాలనుకోవడం సమంజసమే అవుతుంది. కాని, జీవునికి భిన్నమైన ఆత్మ విషయంలో అలా సంభవించడానికి అవకాశం లేదు. కాబట్టి, పైన చెప్పిన 'ఆత్మ స్వరూప విజ్ఞానం తెలుసుకోవడానికి వేరొక విజ్ఞానం యొక్క అపేక్ష ఉండదు అన్న వాదము' ఆత్మ విషయంలో సరియైనదే.)

<u>**సందేహం**</u> : అయితే **తత్త్వమసి** (అది నీవే అయి ఉన్నావు) అన్న ఉపదేశం అసంగతమా? ఆత్మ శాశ్వతమైన జ్ఞాన స్వరూపమైనందు చేత 'ఆత్మ తనను తెలుసుకొనెను' ['ఆత్మానమేవావేత్' (బృ.ఉ. 1-4-10)] వంటి శ్రుతి వాక్యాలు కూడా అసంగతమౌతాయి. సూర్యుడు ఇతరముచేత ప్రకాశింపబడడు కదా! అటువంటప్పుడు ఆత్మజ్ఞానం కోసం జ్ఞానోపదేశం వ్యర్థమౌతుంది కదా!

<u>**సమాధానం**</u> : కాదు. ఎందుకంటే సంసారమనే అధ్యారోపాన్ని పోగొట్టుట కోసం (ఆత్మజ్ఞానోపదేశం అవసరమే). లోకంలో సర్వమునందు నిండియున్న నిత్యమైన విజ్ఞానస్వరూపమైన ఆత్మయందు బుద్ధి మొదలైన అశాశ్వతమైన ధర్మాలు అవిద్యవల్ల

అధ్యారోపింపబడినాయి. ఆ అపోహలను తొలగించడానికి ఆత్మజ్ఞానాన్ని ఉపదేశించడం అవసరం.

అగ్నివలన నీటియందు వేడి కలిగినట్లు, సూర్యుని వలన రేయింబవళ్ళు కలిగినట్లు, ఆత్మయందు దానికి అన్యమైన అనాత్మ కారణంగా జ్ఞాన-అజ్ఞానాలు కలగడం సమంజసమే. అగ్నియందు వేడి, సూర్యునియందు వెలుగు లోకంలో నిత్యమైనవే. కాని, దహించబడేది, ప్రకాశింపజేయబడేది ఉండటం లేదా లేకపోవడం ద్వారా వేడి-వెలుగులు అనిత్యమైనవిగా లోకులు భావిస్తున్నారు. అగ్ని దహించగలదు, సూర్యుడు ప్రకాశించగలడు అని ఆ విధంగా భావిస్తున్నారు. అదే విధంగా, సుఖ-దుఃఖ, బంధ-మోక్షాలను లోకులు ఆత్మయందు చేసిన అధ్యారోపాన్ని దృష్టిలో ఉంచుకొని, 'అది నీవే అయి ఉన్నావు', 'ఆత్మ తనను తెలుసుకొనెను' అంటూ ఆత్మజ్ఞానోపదేశాన్ని కేవలం అధ్యారోపాన్ని నివృత్తి చేయడం కోసం శ్రుతులు బోధిస్తున్నాయి.

(మరైతే 'తత్త్వమసి' వంటి మహావాక్యాలు, 'ఆత్మానమేవావేత్' అన్న శ్రుతి వాక్యాలు వ్యర్థమైనవేనా? పై వాదాన్ని చూస్తుంటే అలాగే అన్పిస్తోంది. ఎందుకంటే, సూర్య ప్రకాశానికి వేరొక ప్రకాశంయొక్క ఆవశ్యకత ఏమాత్రం లేనట్లుగానే, ఆత్మను తెలుసుకోవడానికి వేరొక జ్ఞానం అవసరమే ఉండదు.

కాబట్టి, జ్ఞానోపదేశం వ్యర్థమైనట్లే కదా! జ్ఞానోపదేశం చేయవలసిన అవసరమే ఉండదు. ఎందుకంటే, జ్ఞానబోధ అవసరమైన వ్యక్తియే లేనప్పుడు ఉపదేశం ఎవరికి చేస్తారు?

ఈ విధమైన సందేహానికి శంకరులు ఇలా సమాధానమిస్తున్నారు. సంసారమనే అధ్యారోపం ఒకటి ఉన్నది కదా! ఆ అధ్యారోపాన్ని తొలగించడానికి జ్ఞానబోధ ఆవశ్యకమే. ఆత్మకైతే జ్ఞానబోధ అవసరం లేదు కాని, ఆ ఆత్మయందు బుద్ధి మొదలైన అశాశ్వతమైన ధర్మాలు అధ్యారోపణం చేయబడినాయి కాబట్టి, అలా అధ్యారోపితం కాబడిన వాటిని తొలగించడానికి జ్ఞానోపదేశం అవసరమౌతుంది. ఇది ఎలాగో, ఈ క్రింది ఉదాహరణను జాగ్రత్తగా గమనిస్తే, అవగాహన చేసుకోవచ్చు.

ఉష్ణత్వం అనేది అగ్ని యొక్క ధర్మం. వెలుగు అనేది సూర్యుని ధర్మం. ఇవి శాశ్వతమైనవే. అంటే, అగ్ని ఉన్నది అంటే ఉష్ణత్వం ఉన్నదనీ, సూర్యుడు ఉన్నాడంటే వెలుగు ప్రసరిస్తుందనీ అన్నది నిత్య సత్యం. అగ్ని ఉండగా ఉష్ణత్వం లేకపోవడం కానీ, సూర్యుడుండగా వెలుగు లేకపోవడం కానీ సంభవం కాదు. కాని అగ్ని ఉష్ణత్వాన్ని గ్రహించాలంటే మాధ్యమం ఒకటి ఉండాలి. నీరు అలాంటి ఒక మాధ్యమం. అగ్ని నీటిలో ప్రవేశించడం వల్ల నీటికి ఉష్ణత్వం లేదా వేడి కలుగుతుంది. మరి నీరు లేకపోతే అగ్ని ఉష్ణత్వం

ప్రకటనమయ్యే అవకాశం లేదు. ఏదైనా మాధ్యమం లేకపోతే అగ్నియొక్క శాశ్వత ధర్మమైన వేడి ప్రకటనం కావడం లేదు. అంటే వేడి ప్రకటనం కావడం లేదా కాకపోవడం అనేది నీటి వల్ల కలుగుతున్నట్లు లోకంలో ఉన్న అనుభవం. అనగా అగ్నికి వేడి అనేది శాశ్వతమైన ధర్మమైనప్పటికీ, ఆ వేడిమి నీటిపై ఆధారపడి నీరు ఉంటే వేడి ఉంటోంది, నీరు లేకపోతే వేడి ఉనికి తెలియడం లేదు అంటే పోతోంది అన్న అనిత్యత ఆరోపితమౌతోంది. అలాగే, సూర్యుని విషయంలో కూడా శాశ్వతమైన వెలుగు అనే ధర్మం, సూర్యకాంతికి అడ్డుపడే వస్తువులపై ఆధారపడి, వెలుగు కలిగింది, కలగలేదు అన్న అనిత్యత ఆరోపించబడుతోంది. కాబట్టి, నిత్యమైన దానిపై అనిత్యత ఎలా ఆరోపించబడిందో అలాగే నిత్య జ్ఞాన స్వరూపమైన ఆత్మయందు అనిత్యమైన బుద్ధి మొదలైనవి ఆరోపించబడుతున్నాయి అని అర్థం చేసుకోవాలి.)

ఎలాగైతే సూర్యుడు తనను తాను ప్రకాశింపజేస్తున్నాడని అంటామో, అలాగే నిత్యజ్ఞాన స్వరూపమైన ఆత్మయందు 'తెలియుట' అన్నది (ఆత్మ తనను తాను తెలుసుకుంటుంది అన్న భావన) ఆరోపించబడుతోంది. అందుచేత, **అన్యద్ అవిదితాత్ | అధి**. ఆత్మ తెలియబడని దానికంటే వేరైనది. అధి శబ్దానికి 'ఇతరము' అని అర్థం. లేదంటే, దేనికంటే ఏది పైనదో ఆ

పైనది అధి. సామర్థ్యంలో తేడా చేత పైన లేదా మించి ఉన్నది. సేవకులకంటే రాజు అధికుడన్నట్లుగా. అవ్యక్తమే అవిదితము లేదా తెలియబడనిది. ఆత్మ దానికన్నా మిన్నయైనది, మించినది. కాబట్టి (తెలియబడని దానికన్నా) ఇతరము లేదా అన్యమైనది అని అర్థం.

విదితమనగా వ్యక్తమని అంటే కార్యమని, అవిదితమనగా అవ్యక్తమని అంటే కారణమని గ్రహించాలి. ఈ రెండింటికి భిన్నమైనది విజ్ఞానమే స్వరూపమైన బ్రహ్మ అని, సకల గుణ-క్రియ విశేషాలు ఏవీ లేనట్టిది అని మొత్తం మంత్రానికి అర్థం. అందుచేతనే, పరమాత్మను విడిచిపెట్టడం పట్టుకొనడం అనేది సాధ్యపడదు. ఒకటి మరొకదాన్ని విడిచిపెట్టడం లేదా పట్టుకోవడం సాధ్యం. ఏదైనా అది తనను తాను విడిచిపెట్టడం గాని లేదా పట్టుకోవడం గాని ఎప్పుడూ కుదరదు. ఆత్మయే బ్రహ్మ. సర్వానికి అది అంతరాత్మ కాబట్టి అది విషయం కానందువల్ల అన్యమైనదానిచే కూడా (ఒకవేళ అన్యమైనది వేరొకటి ఉన్నదనుకొన్నప్పటికీ) విడిచిపెట్టబడేది కాదు, పట్టుకొనబడేది కాదు. అన్యమైనదేదీ లేనందుచేత కూడా.

(అంటే, జ్ఞానమే స్వరూపంగా కలిగిన ఆత్మను తెలుసుకొనే మరొక జ్ఞానం లేదు. అంటే సాధనం లేదు అని తేలింది. మరైతే జ్ఞానస్వరూపమైన ఆత్మ ఎప్పటికీ తెలియబడదా? అంటే

ఆత్మ తెలియబడనిదాని కన్నా భిన్నమైనది అంటున్నారు. వేరొక సాధనంగాని జ్ఞానం కాని జ్ఞానస్వరూపమైన ఆత్మను తెలుసుకోవడం అనేది కుదరదు అంటున్నారు. కాని, అసలు ఆత్మను తెలుసుకోవడం అనేది ఉన్నది కదా!. మరైతే ఆత్మ తనంతట తాను తెలియబడుతోందా? అంటే సూర్య ప్రకాశం తనంతట తాను కలుగుతున్నట్లుగా. అలా కేవలం తెలియడం లేదా తెలివిడి అనేదే జ్ఞానం. ఈ తెలివిడి లేదా ఎఱుక అన్నదే జ్ఞానస్వరూపమైన ఆత్మ. అదే తెలియబడనిదాని కన్నా అన్యమైనది లేదా వేరైనది. అంటే, జ్ఞానమే స్వరూపమైనట్టి ఆత్మ తెలియబడే విషయమూ కాదు, తెలియబడని అవ్యక్తమూ కాదు. ఆ రెండింటికీ భిన్నమైనది, వేరైనది. ఈ తెలివిడి లేదా జ్ఞానం ఒకప్పుడు ఉండి విడిచిపెట్టబడేటువంటిదీ కాదు, ఒకప్పుడు లేకుండా ఉండి తెచ్చుకొనేటువంటిదీ కాదు. కాబట్టి, ఆత్మ జ్ఞానస్వరూపంగా సర్వ అవస్థలలోనూ నిత్యమై ఉన్నట్టిదే అని అర్థం.)

ఇతి శుశ్రుమ పూర్వేషామ్ ఈ విధంగా పూర్వులనుండి విన్నాము. అనగా పరంపరంగా లభించినటువంటి ఉపదేశమిది అని తెలుస్తోంది. **వ్యాచచక్షిరే** ఈ విధంగా పూర్వులు వ్యాఖ్యానించారు. అంటే స్వతంత్రించి, తర్కయుక్తంగా చెప్పినది కాదు. **యే నః తద్** ఎవరైతే మాకు ఆ బ్రహ్మ గురించి బోధించారో వారు

బ్రహ్మను ప్రతిపాదించిన నిత్యమైన వేదమునే వివరించారు. సొంత బుద్ధి ప్రభావంతో, తర్కించి చెప్పినది కాదు. ఇలా పరంపరగా అంతరాయం లేనిదని చూపుతూ ఈ విద్యయొక్క ఘనత కీర్తించబడింది. తర్కం వల్ల వస్తుస్థితి తెలియకపోగా భ్రాంతి కూడా కలుగుతుంది.

(మరైతే తెలియబడిన వాటికీ, తెలియబడని వాటికీ భిన్నమైన ఆత్మను గురించి మీకెలా తెలిసింది? ఈ జ్ఞానం మాకు గురుశిష్యపరంపరగా ఉపదేశించబడింది. అంటే, ఈ జ్ఞానం స్వతంత్ర బుద్ధితో విచారించి చేయబడిన ఉపదేశం కాదు. శబ్ద ప్రమాణమైన వేదాన్ని గురువులు మాకు ఇలా బోధించారు. ఈ విధంగా అవిచ్ఛిన్నంగా బ్రహ్మము గురించిన జ్ఞానోపదేశము చేయబడగా దానిని మేము గ్రహించాము. అంతే కాని, ఇది ఊహాజనితంగా చెప్పబడిన ఉపదేశం కాదు. తర్కయుక్తంగా చెప్పిన ఉపదేశమైతే, విన్నవానికి అసలు యథార్థస్థితి తెలియకపోవడమే కాక, భ్రాంతి కలిగే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ ఉపదేశం అలాంటి భ్రాంతిని కలిగించేది కాదని తెలియచేస్తున్నారు.)

ఈ విషయాన్నే మరింత ధృఢపరుస్తూ 'యద్వాచా ....' అంటూ మంత్రాలు చెప్పబోతున్నారు. తెలియబడేదానికన్నా వేరైనది అని ఏ వేదార్థాన్ని బ్రాహ్మణ భాగం ప్రకటిస్తోందో ఆ అర్థాన్నే

ధృఢపరచడం కోసం 'యద్వాచా ….' అంటూ మొదలయ్యే మంత్రాలు చెప్పబడుతున్నాయి.

యద్వాచాఽనభ్యుదితం యేన వాగభ్యుద్యతే .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.5 ..

ఏది వాక్కుచే ప్రకాశింపబడదో (వివరింపను వీలుకాదో), దేని వలన వాక్కు ప్రకాశింపచేయబడుతోందో అది మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. దేనిని 'ఇది' అంటూ ఉద్దేశిస్తూ (ఇది అని సూచింపబడుతూ) ఉపాసిస్తున్నారో ఆ 'ఇది' (ఇది అని సూచించబడేది బ్రహ్మము) కాదు.

శంకరుల భాష్యం

యద్వాచేతి మంత్రానువాదో దృఢప్రతీత్యై . 'అన్యదేవ తద్విదితాత్' ఇతి యోఽయమాగమార్థో బ్రాహ్మణోక్తః అస్యైవ ద్రఢిమ్నే ఇమే మంత్రాః యద్వాచా ఇత్యాదయః పర్యంతే . యత్ బ్రహ్మ వాచా శబ్దేన అనభ్యుదితం అనభ్యుక్తం , అప్రకాశితమిత్యేతత్ . యేన వాగభ్యుద్యత ఇతి వాక్ప్రకాశహేతుత్వోక్తిః . యేన ప్రకాశ్యత ఇతి వాచోఽభిధానస్య అభిధేయప్రకాశకత్వస్య హేతుత్వముచ్యతే బ్రహ్మణః . ఉక్తం చ 'కేనేషితాం వాచమిమాం వదంతి' (కే. ఉ. 1 . 1) 'యద్వాచో హ వాచం' (కే. ఉ. 1 . 2) ఇతి . తదేవ బ్రహ్మ త్వం విద్ధి ఇత్యవిషయత్వేన బ్రహ్మణ ఆత్మన్యవస్థాపనార్థ ఆమ్నాయః .

యద్వాచానభ్యుదితం వాక్ప్రకాశనిమిత్తం చేతి బ్రహ్మణోఽవిషయత్వేన వస్త్వంతరజిఘృక్షాం నివర్త్య స్వాత్మన్యేవావస్థాపయత్యామ్నాయః తదేవ బ్రహ్మ త్వం విద్ధి ఇతి ; యత్నత ఉపరమయతి నేదమిత్యుపాస్యప్రతిషేధాచ్చ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యద్ ఏది (ఏ బ్రహ్మ) **వాచా** శబ్దముచే **అనభ్యుదితం** చెప్పబడలేదో ప్రకటితము కాబడదో. **యేన వాగ్ అభ్యుద్యతే** దేని వలన (ఏ బ్రహ్మ) వాక్ ప్రకటనమౌతుందో. అంటే ఏది వాక్ ప్రకాశనానికి నిమిత్తమో అని. దేనిచే వాక్కు ప్రకాశింపచేయబడుతోంది అంటే, నిర్దేశించే అభిధానమైన శబ్దం చేత నిర్దేశించబడే అభిధేయమైన వాక్ ప్రకాశకత్వానికి నిమిత్తమైనది బ్రహ్మమని చెప్తున్నారు. 'దేని ఇచ్ఛామాత్రం చేత వాక్ పలుకుతున్నారు?' అన్న 1వ మంత్రంలోని ప్రశ్నకు సమాధానంగా 'ఏది వాక్కునకు వాక్కో' అని 2వ మంత్రంలో వివరంగా చెప్పబడింది.

తద్ ఏవ బ్రహ్మ త్వం విద్ధి 'అది మాత్రమే బ్రహ్మ అని నీవు తెలుసుకో' అన్న శ్రుతి వాక్యం బ్రహ్మ బుద్ధికి విషయం కాదన్న సత్యాన్ని ఆత్మయందు స్థిరపరచడానికి ఉద్దేశించినది. ఏది వాక్కుచే ప్రకటనం కాకుండా, వాక్ ప్రకాశానికి నిమిత్తమో అట్టి బ్రహ్మము విషయమే కానప్పుడు, బ్రహ్మను ఇతర వస్తువుగా గ్రహించడం నుండి

బుద్ధిని నివారించి, తన ఆత్మయందే స్థిరం చేస్తోంది శ్రుతి. **తద్ ఏవ బ్రహ్మ త్వం విద్ధి** అని ప్రయత్నంతో బ్రహ్మత్వంలో లీనం కావాలి. **న ఇదమ్** అంటే ఉపాస్యమైనది బ్రహ్మ కాదని నిరాకరిస్తోంది కూడా.

(శబ్దం నుండి పరిణమించేది వాక్కు. ఈ వాక్కు జగత్తులోని అనేక వస్తువులను గుర్తించడం, అనేక విషయాలను గ్రహించడం, అలా గుర్తించిన గ్రహించిన వాటిని వివరించి తెలియపరచడం చేస్తుంది. అలాంటి వాక్కు జగత్తునంతా వ్యాపించి ఉన్న బ్రహ్మన్ని గ్రహించి తెలియపరచడంలో విఫలమౌతోంది. ఎందువల్లనంటే గుర్తించడానికి, గ్రహించడానికి, తెలియపరచడానికి బ్రహ్మకు విశేషణాలేవీ లేవు. అంటే వాక్కుచే సూచించడానికి బ్రహ్మ ఒక వస్తువుగాని, విషయంగాని కానేకాదు. కాని, ఆ వాక్కు ప్రకటనం కావడానికి కారణం మాత్రం ఆ బ్రహ్మమే. మూలకారణమైన బ్రహ్మ లేదా ఆత్మ లేకుండా వాక్కు ఉదయించడం లేదా పుట్టడం కుదరదు. ఈ విషయాన్ని వివరించడానికే, 'దేని ఇచ్ఛామాత్రంగా వాక్కును పలుకుతున్నారు?' [కేనేషితం వాచమిమాం వదంతి] అని 1వ మంత్రంలో ప్రశ్నించిన శిష్యునికి, 'ఏది వాక్కునకు వాక్కో' [యద్వాచో హ వాచమ్] అంటూ 2వ మంత్రంలో గురువు సమాధానం చెప్పారు. వాక్కునకు వాక్కు అంటే వాక్కుకు మూలకారణమైన బ్రహ్మమని

వివరంగా 2వ మంత్రం క్రింది వ్యాఖ్యానించుకొన్నాం. వాక్కునకు విషయంకాని బ్రహ్మం వాక్కునకు మూలకారణం.

అదియే బ్రహ్మము. బ్రహ్మ బుద్ధికి ఒక విషయం కాదు. మరైతే ఆ బ్రహ్మం ఏమై ఉంటుంది? అది నీ ఆత్మయే అని చెప్పడమే శ్రుతి ఉపదేశంలోని ఉద్దేశ్యం. బుద్ధి ఏదైనా విషయాన్ని గ్రహించి 'ఇది ఫలానా' అని నిశ్చయిస్తుంది. అలా నిశ్చయంగా చెప్పడానికి బ్రహ్మ ఒక వస్తువు లేదా విషయం కానేకాదు. కాబట్టి, బ్రహ్మ గురించిన సందర్భంలో అది ఒక వస్తువు లేదా విషయమని బుద్ధి అనుకోవడం మానెయ్యాలి. మానేసి ఏంచేయాలి? ఏమీ చేయకుండా ఆ బ్రహ్మభావనలో లీనం కావాలి. ఇక్కడ బుద్ధి చేయవలసిన ప్రయత్నం ఏమిటి? బ్రహ్మమును ఒక వస్తువుగా గాని విషయంగా గాని భావించకపోవడమే బుద్ధి చేయవలసిన ప్రయత్నం. చేయవలసినది ఏమీ లేదు, మానవలసినదే ఉంది. మానడానికే ప్రయత్నం కాని, చేయడానికి ప్రయత్నం ఏదీ లేదు. మరైతే వాక్కు సహాయంతో అనేక ఉపాసనలు చేస్తున్నాం, ఆ ఉపాసనలు అనేక దేవతలను ఉద్దేశించి ఉంటాయి కదా, మరి వాటి పరిస్థితి ఏమిటి? అంటే, అవి బ్రహ్మము కావా? నిశ్చయంగా కాదనే ఉపదేశిస్తున్నారు. ఇది దేవత. దీనిని నేను ఉపాసిస్తున్నాను అని కదా. 'ఇది' అనే పదంతో సూచించబడేది ఏదైనా సరే అది బ్రహ్మము కానే కాదు.

బ్రహ్మము వాక్కుచే 'ఇది' అని సూచింపబడదు. వాక్కుచే ప్రతిపాదింపబడలేనిది, వాక్కునకు మూల కారణమైనది ఏదో అదే బ్రహ్మం. మిగిలినదేదీ బ్రహ్మము కాదు. ఇదీ తాత్పర్యం.)

యన్మనసా న మనుతే యేనాహుర్మనో మతం .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.6 ..

దేనిని మనసు గ్రహించలేదో, ఏది మనసును ఆవరిస్తుందని వారిచే (పూర్వ ఆచార్యులచే) చెప్పబడినదో, అది మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. ఏది 'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ 'ఇది' (బ్రహ్మము) కాదు.

యచ్చక్షుషా న పశ్యతి యేన చక్షూంషి పశ్యతి .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.7 ..

దేనిని కన్నులు చూడలేవో, ఏదికన్నులను (వీక్షణలను) చూస్తుందో, అది మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. ఏది

'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ'ఇది' (బ్రహ్మము) కాదు.

యచ్ఛ్రోత్రేణ న శృణోతి యేన శ్రోత్రమిదం శ్రుతం .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.8 ..

ఏది శ్రవణేంద్రియముచేత గ్రహింపబడదో, దేనిచేఈ శ్రవణంగ్రహింపబడుతున్నదో, 'అది' మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. ఏది 'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ 'ఇది' (బ్రహ్మము) కాదు.

యత్ప్రాణేన న ప్రాణితి యేన ప్రాణః ప్రణీయతే .
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే .. 1.9 ..

దేనిని ఘ్రాణేంద్రియము వాసన చూడలేదో, దేనిచే ఈ ఘ్రాణేంద్రియము ఆవరించియున్నదో, 'అది' మాత్రమే బ్రహ్మమని నీవు తెలుసుకో. ఏది 'ఇది'గా (ఇది అని సూచింపబడుతూ) ఉపాసింపబడుతుందో ఆ 'ఇది' (బ్రహ్మము) కాదు.

శంకరుల భాష్యం

యన్మనసేత్యాది సమానం . మనో మతమితి . యేన బ్రహ్మణా మనోఽపి విషయీకృతం నిత్యవిజ్ఞానస్వరూపేణేత్యేతత్ . సర్వకరణానామవిషయస్తాని చ సవ్యాపారాణి సవిషయాణి నిత్యవిజ్ఞానస్వరూపావభాసతయా యేనావభాస్యంత ఇతి శ్లోకార్థః . 'క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత' (భ. గీ. 13 . 33) ఇతి స్మృతేః . 'తస్య భాసా' (ము. ఉ. 2 . 2 . 10) ఇతి చాథర్వణే . యేన ప్రాణ ఇతి క్రియాశక్తిరప్యాత్మవిజ్ఞాననిమిత్తేత్యేతత్ ..

.. ఇతి ప్రథమఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యన్మనసా అని మొదలయ్యే (తరువాతి 4) మంత్రములు ఒకే విధమైనవి. **యేన** ఏ నిత్యమైన జ్ఞానస్వరూపమైన బ్రహ్మముచే **మనో మతం** మనసు కూడా విషయంగా చేయబడునో. ఇంద్రియాలన్నింటికీ విషయం కానిది (బ్రహ్మ). నిత్యము జ్ఞానస్వరూపమైన బ్రహ్మచే ప్రకాశింపబడినవై అవి (ఆ ఇంద్రియాలు) వాటివాటి కార్యకలాపాలలో విషయాలలో ప్రవర్తిస్తుంటాయి అని శ్లోకానికి అర్థం. 'ఆ విధంగా క్షేత్రం యావత్తునూ ఆక్షేత్రమందుండే క్షేత్రీ లేదా క్షేత్రజ్ఞుడు ప్రకాశింపచేస్తున్నాడు' ['క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి' (భ.గీ. 13-33)] అని స్మృతులు చెప్తున్నాయి. అలాగే

'దాని ప్రకాశముచే' ['తస్య భాసా' (ముం.ఉ. 2-2-10)] అని అథర్వణోపనిషత్తు అనగా ముండకోపనిషత్తులో చెప్పబడింది.

యేన ప్రాణః అంటే క్రియాశక్తి కూడా ఆత్మవిజ్ఞానమే కారణంగా గలదని అర్థం.

(తరువాతి 4 మంత్రాలను అంటే 6, 7, 8 మరియు 9వ మంత్రాలకు కూడా 5వ మంత్రానికి చెప్పిన వ్యాఖ్యానాన్నే అన్వయం చేసుకోవాలి. 5వ మంత్రంలో వాక్కును గురించి ప్రస్తావించినట్లుగానే, 6వ మంత్రంలో మనసును, 7వ మంత్రంలో చక్షువును, 8వ మంత్రంలో శ్రోత్రాన్ని, 9వ మంత్రంలో ప్రాణాన్ని ప్రస్తావించారు. ఏ ఇంద్రియానికి కూడా అంటే మనసుకు, చక్షువులకు, శ్రోత్రములకు బ్రహ్మము విషయం కాదు. మనసుచే మననం చేయబడలేనిది, చక్షువులచే దర్శింప వీలుకానిది, శ్రోత్రములచే వినబడలేనిది బ్రహ్మము. కాని, వీటన్నింటికి ఆయా సామర్థ్యాలు అంటే మనసుకు ఆలోచించగల సామర్థ్యం, చక్షువులకు దర్శింపగల సామర్థ్యం, శ్రోత్రములకు వినగల సామర్థ్యం మాత్రం నిత్యము జ్ఞానస్వరూపము అయిన బ్రహ్మ వల్లనే కలుగుతున్నది. ఈ వివరణకు బలం చేకూర్చేలా స్మృతి, శ్రుతి వాక్యాలను ఉదాహరణలుగా చూపిస్తున్నారు. అదేవిధంగా క్రియాశక్తి రూపమైన ప్రాణం కూడా ఆత్మచైతన్యము కారణంగానే ప్రవర్తిస్తోంది.)

ద్వితీయ ఖండము

శంకరుల భాష్యం

యది మన్యసే సు వేదేతి శిష్యబుద్ధివిచాలనా గృహీతస్థిరతాయై . విదితావిదితాభ్యాం నివర్త్య బుద్ధిం శిష్యస్య స్వాత్మన్యవస్థాప్య 'తదేవ బ్రహ్మ త్వం విద్ధి' ఇతి స్వారాజ్యేఽభిషిచ్య ఉపాస్యప్రతిషేధేనాథాస్య బుద్ధిం విచాలయతి —

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'యది మన్యసే సువేద...' అంటూ గ్రహించిన విషయాన్ని స్థిరపరచడం కోసం శిష్యుని బుద్ధిని కుదుపుతున్నాడు (గురువు పరీక్షిస్తున్నాడు). తెలిసినవాటినుండి, తెలియనివాటినుండి శిష్యుని బుద్ధిని మరల్చి తన ఆత్మయందే నిలిపి, అదియే బ్రహ్మమని తెలుసుకో అని తన స్వారాజ్యంలో అభిషిక్తుణ్ణి చేసి, ఉపాసించబడేది బ్రహ్మము కాదని నిషేధించిన తరువాత శిష్యుని బుద్ధిని (గురువు) ఇలా పరీక్షకు గురిచేస్తున్నాడు.

యది మన్యసే సు వేదేతి దభ్రమేవాపి (దహరమే)
నూనం త్వం వేత్థ బ్రహ్మణో రూపమ్
యదస్య త్వం యదస్య దేవేష్వథ ను
మీమాగ్ంస్యమేవ తే మన్యే విదితమ్ .. 2.1 ..

నేను (బ్రహ్మను) బాగుగా తెలుసుకొన్నాను అని నీవు భావించినట్లైతే, బ్రహ్మను గురించి నీవు తెలుసుకొన్నది లేశ మాత్రమే.

శంకరుల భాష్యం

యది మన్యసే సుష్ఠు వేద అహం బ్రహ్మతత్త్వమితి, తతోఽల్పమేవ బ్రహ్మణో రూపం వేత్థ త్వమితి నూనం నిశ్చితం మన్యతే ఆచార్యః . సా పునర్విచాలనా కిమర్థేతి, ఉచ్యతే — పూర్వగృహీతే వస్తుని బుద్ధేః స్థిరతాయై . దేవేష్వపి సు వేదాహమితి మన్యతే యః సోఽప్యస్య బ్రహ్మణో రూపం దభ్రమేవ వేత్తి నూనం . కస్మాత్ ? అవిషయత్వాత్కస్యచిద్బ్రహ్మణః . అథవా అల్పమేవాస్యాధ్యాత్మికం మనుష్యేషు దేవేషు చాధిదైవికమస్య బ్రహ్మణో యద్రూపం తదితి సంబంధః . అథ ను ఇతి హేతుర్మీమాంసాయాః . యస్మాద్దభ్రమేవ సువిదితం బ్రహ్మణో రూపం 'అన్యదేవ తద్విదితాత్' ఇత్యుక్తత్వాత్ , సు వేదేతి చ మన్యసే ; అతః అల్పమేవ వేత్థ త్వం బ్రహ్మణో రూపం యస్మాత్ అథ ను తస్మాత్ మీమాంస్యమేవ అద్యాపి తే తవ బ్రహ్మ విచార్యమేవ యావద్విదితావిదిత ప్రతిషేధాగమార్థానుభవ ఇత్యర్థః . మన్యే

విదితమితి శిష్యస్య మీమాంసానంతరోక్తిః ప్రత్యయత్రయసంగతేః . సమ్యగ్వస్తునిశ్చయాయ విచాలితః శిష్య ఆచార్యేణ మీమాంస్యమేవ తే ఇతి చోక్తః ఏకాంతే సమాహితో భూత్వా విచార్య యథోక్తం సుపరినిశ్చితః సన్నాహ ఆగమాచార్యాత్మానుభవప్రత్యయత్రయస్యైకవిషయత్వేన సంగత్యర్థం . ఏవం హి 'సుపరినిష్ఠితా విద్యా సఫలా స్యాన్నానిశ్చితా' ఇతి న్యాయః ప్రదర్శితో భవతి ; మన్యే విదితమితి పరినిష్ఠితనిశ్చితవిజ్ఞానప్రతిజ్ఞాహేతూక్తేః ..

పరినిష్ఠితం సఫలం విజ్ఞానం ప్రతిజానీతే ఆచార్యాత్మనిశ్చయయోస్తుల్యతాయై యస్మాద్ధేతుమాహ —

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

నేను బ్రహ్మతత్త్వాన్ని **యది మన్యసే సువేద ఇతి** బాగా తెలుసుకొన్నాను అని నీవు భావించినట్లైతే, అప్పుడు కూడా **త్వం వేత్థ** నీవు తెలుసుకొన్నది బ్రహ్మయొక్క యదార్థస్వరూపంలో లేశమాత్రమే అన్నది **నూనం** నిశ్చయమని ఆచార్యుడు అభిప్రాయపడుతున్నాడు. ఆచార్యుడు ఎందుకు అలా శిష్యుడిని విచలితుడిని చేస్తున్నాడో చెప్తున్నారు. పూర్వం గ్రహించిన విషయాన్ని సుస్థిరం చేయడానికి. **దేవేషు** ఏ దేవతయందు కూడా నేను (ఆ బ్రహ్మతత్త్వాన్ని) బాగా తెలుసుకొన్నాననే భావన ఉన్నట్లైతే, ఆ దేవతకు **అస్య బ్రహ్మణోరూపం దభ్రమ్ ఏవ వేత్తి నూనమ్** తెలిసినది

బ్రహ్మయొక్క యదార్థస్వరూపంలో లేశమాత్రమే. ఎందువలన? ఏ ప్రమాణానికినీ బ్రహ్మ విషయం కాదు కాబట్టి.

లేదంటే, మానవులయందు బ్రహ్మ యొక్క ఆధ్యాత్మిక రూపం ఏది కలదో అదీ మరియు దేవతలయందు గల బ్రహ్మయొక్క ఆధిదైవిక రూపం ఏది కలదో అదీ, (బ్రహ్మయొక్క యదార్థ స్వరూపం కన్నా) అల్పమైనదని గ్రహించాలి. **అథ ను** అందుచేత, ఇది విచారణ చేయడానికి కారణం అని అర్థం. బ్రహ్మయొక్క యదార్థ స్వరూపం ['అన్యదేవ తద్విదితాత్' (కే.ఉ. 1-3)] తెలియబడినదాని కన్నా భిన్నమని ఇంతకు ముందే చెప్పబడింది కాబట్టి బాగా తెలియబడింది అని నీవు అనుకొంటున్న బ్రహ్మ స్వరూపం స్వల్పం మాత్రమే. నీవు తెలుసుకొన్న బ్రహ్మ స్వరూపం లేశమాత్రమే అయినప్పుడు, వెంటనే నీవు బ్రహ్మము తెలిసినదానికి-తెలియనిదానికి భిన్నమైనదని వేదముచే ఉపదేశించబడిన అనుభవాన్ని పొందేంతవరకు మీమాంస చేయవలసిందే (అంటే విచారణ చేయవలసిందే) అని అభిప్రాయం.

మన్యే విదితమ్ అన్నది మీమాంసచేసిన తర్వాత శిష్యుడు మూడు విషయాల గురించి ప్రస్తావిస్తూ చెప్పినది. ఆత్మ గురించిన జ్ఞానం సంపూర్ణంగా నిశ్చయించే ఉద్దేశ్యంతో గురువుచేత పరీక్షించబడి నీవింకనూ విచారణ చేయవలసినదని ఆదేశించబడిన

శిష్యుడు, ఏకాంతంలో ఏకాగ్రతతో గురువు బోధించిన జ్ఞానాన్ని చక్కగా విచారించి స్థిరంగా నిశ్చయం చేసుకొన్నాడు. శ్రుతి చెప్పినది, ఆచార్యునిచే బోధించబడినది, తనకు అనుభవంలోకి వచ్చినది అనే మూడు విషయాలు ఒక్కటేనని గ్రహించినవాడై ఆ సంగతిని ('మన్యే విదితమ్' అని అంటే 'తెలిసినదని భావిస్తున్నా' అని) ప్రకటించాడు. ఆ విధంగా 'సుపరినిష్ఠితా విద్యా సఫలా స్యాత్ న అనిశ్చితా' (బాగా విచారించి నిశ్చయించిన జ్ఞానమే ఫలిస్తుంది కాని అనిశ్చితమైనది ఫలించదు) అన్న న్యాయాన్ని నిరూపణ చేసినట్లైంది. 'తెలిసినదని భావిస్తున్నా' అని బాగా ధృఢపరచుకొని నిశ్చయించుకొన్న విజ్ఞానం కలిగినదనే ప్రతిజ్ఞ చేయడానికి గల కారణాన్ని చెప్పడమైంది.

ఆచార్యునిచే నిశ్చయంచేసి బోధించిన జ్ఞానం మరియు తనకు అనుభవానికి వచ్చిన విజ్ఞానం సమానమేనని, ఆ జ్ఞానం ధృఢంగా నిశ్చయమైనది మరియు ఫలితాన్నిచ్చేదని ప్రకటించడానికి గల కారణాన్ని ఇప్పుడు (తరువాతి మంత్రంలో) చెప్పబోతున్నారు.

(ప్రథమ ఖండంలో ఆచార్యుడు శిష్యునికి ఆత్మ స్వరూపాన్ని బోధించాడు. ఆత్మ తెలియబడే వాటి కోవలోకి రాదు మరింకా తెలియబడని వాటి కోవలోకీ రాదని స్పష్ట పరిచాడు. దానికి అనుబంధంగా, నీవు ఉపాసించేది ఏదైనా సరే అది బ్రహ్మము కాదు.

వాక్కు చేతగాని, మనసు చేతగాని, కన్నులచేత గాని, శ్రోత్రేంద్రియాల చేతగాని, ప్రాణంచేత గాని బ్రహ్మ ప్రకటనం కాదు. కానీ, వాక్కు, మనసు, కన్నులు, చెవులు వాటి వాటి కార్యకలాపాలను నిర్వహించడానికి బ్రహ్మమే మూలం. ఇలా బోధించగా ఆ బోధను గ్రహించిన మాత్రం చేత శిష్యుడు నేను బ్రహ్మమును బాగా తెలుసుకొన్నాను అని అనుకొనేటట్లైతే, ఆ తెలుసుకొన్నది బ్రహ్మము యొక్క యదార్ధ స్వరూపంలో లేశమాత్రమే అని గురువు హెచ్చరిస్తూ, శిష్యుడు మరింకా విచారణ చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాడు. శిష్యుడే కాదు ఆ విధంగా దేవతల స్థాయిలో కూడా బ్రహ్మమును బాగా తెలుసుకొన్నామని భావిస్తే, అది స్వల్పమేనని చెప్తున్నాడు. అది స్వల్పమని ఎలా చెప్తున్నారు? బ్రహ్మము తెలిసినదానికి మరియు తెలియనిదానికి భిన్నమని ప్రథమ ఖండం 3వ మంత్రంలో చెప్పారు కాబట్టి, తెలిసింది అంటే, తెలిసినదానికి భిన్నమైన బ్రహ్మము ఇంకా మిగిలి ఉన్నట్టే కదా. అందుచేత, తెలిసింది స్వల్పమే కాబట్టి, తెలియవలసింది ఎంతో మిగిలే ఉంది కాబట్టి మరింతగా విచారణ చేయాల్సిందని గురువు ఆదేశిస్తున్నాడు. ఎంతవరకు ఈ విచారణ చేయాలంటే, వేదాలలో చెప్పిన బ్రహ్మయొక్క యదార్ధ స్వరూపం, ఆచార్యునిచే బోధించిన బ్రహ్మయొక్క యదార్ధస్వరూపం మరియు తనకు అనుభవానికి వచ్చిన

బ్రహ్మయొక్క యదార్థ స్వరూపం ఒక్కటే అనే అనుభూతి కలిగేంతవరకు విచారణ చేస్తూనే ఉండాలి. ఆ విధంగా ప్రమాణాలకు అనుగుణంగా నిశ్చితమైన జ్ఞానం బలంగా, స్థిరంగా అనుభవంలోకి వస్తుంది. అలాంటి అనుభవం కలిగిన శిష్యుడు అప్పుడిక తాను బ్రహ్మయొక్క యదార్థ స్వరూపాన్ని తెలుసుకొన్నానని భావిస్తున్నాను అని ప్రకటిస్తాడు.)

నాహ మన్యే సు వేదేతి నో న వేదేతి వేద చ .

యో నస్తద్వేద తద్వేద నో న వేదేతి వేద చ .. 2.2 ..

నిశ్చయంగా (బ్రహ్మమును) బాగా తెలుసుకొన్నానని భావించడం లేదు. నాకు (ఆ బ్రహ్మము) తెలియనిదనీ కాదు. నాకు (ఆ బ్రహ్మము) తెలిసినది (మరియు తెలియనిది కూడా). మాలో (నా తోటి శిష్యులలో) ఆ (నాచే చెప్పబడిన) "నాకు (ఆ బ్రహ్మము) తెలియనిదని కాదు, నాకు (ఆ బ్రహ్మము) తెలిసినది" అన్నవచనాన్ని అర్థం చేసుకొన్నవాడు కూడా బ్రహ్మమును తెలిసికొన్నవాడే.

శంకరుల భాష్యం

నాహ మన్యే సు వేదేతి . అహేత్యవధారణార్థో నిపాతః . నైవ మన్యే ఇత్యేతత్ . యావదపరినిష్ఠితం విజ్ఞానం తావత్ సు వేద సుష్ఠు వేద అహం బ్రహ్మేతి విపరీతో మమ నిశ్చయ ఆసీత్ . సోఽపజగామ భవద్భిర్విచాలితస్య యథోక్తార్థమీమాంసాఫలభూతాత్స్వాత్మబ్రహ్మత్వనిశ్చయరూపాత్సమ్యక్ప్రత్యయాత్ . విరుద్ధత్వాదతో నాహ మన్యే సు వేదేతి . యస్మాచ్చైతత్ నైవ న వేద నో న వేదేతి ; మన్యే ఇత్యనువర్తతే, అవిదితబ్రహ్మప్రతిషేధాత్ . కథం తర్హి మన్యసే ఇత్యుక్త ఆహ — వేద చ . చ—శబ్దాద్వేద చ న వేద చ ఇత్యభిప్రాయః, విదితావిదితాభ్యామన్యత్వాద్బ్రహ్మణః . తస్మాన్మయా విదితం బ్రహ్మేతి మన్యే ఇతి వాక్యార్థః . అథవా వేద చేతి నిత్యవిజ్ఞానబ్రహ్మస్వరూపతయా నో న వేద వేదైవ చాహం స్వరూపవిక్రియాభావాత్ . విశేషవిజ్ఞానం చ పరాధ్యస్తం న స్వత ఇతి పరమార్థతో న చ వేదేతి . యో నస్తద్వేద తద్వేదేతి పక్షాంతరనిరాసార్థమామ్నాయ ఉక్తార్థానువాదాత్ . యః నః అస్మాకం మధ్యే తద్వేద స ఏవ తద్బ్రహ్మ వేద నాన్యః, ఉపాస్యబ్రహ్మవిత్త్వాత్ . అతోఽన్యస్య యథాహం వేదేతి పక్షాంతరే బ్రహ్మవిత్త్వం నిరస్యతే . కుతోఽయమర్థోఽవసీయత ఇతి, ఉచ్యతే — ఉక్తానువాదాత్ . ఉక్తం హ్యనువదతి నో న వేదేతి వేద చేతి ..

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

నాహ మన్యే సు వేదేతి 'అహ' అనే నిపాతకు నిశ్చయమని భావం. (బ్రహ్మమును బాగా తెలిసికొన్నట్లుగా) నిశ్చయంగా భావించడం లేదు. ఎంతవరకైతే ధృఢమైన నిశ్చయమైన విజ్ఞానం కలగలేదో అంతవరకు నేను బ్రహ్మను తెలుసుకొన్నానన్న విపరీతమైన నిశ్చయం నాకు ఉండేది. అది (ఆ విపరీతమైన నిశ్చయం) మీరు నన్ను విచలితుడిచేసినప్పుడు తొలగిపోయింది. (మీరు) చెప్పినట్లుగా సత్యాన్వేషణ చేసిన ఫలంగా, తన స్వరూపమే బ్రహ్మత్వమనే నిశ్చయరూపమైన చక్కని అనుభవం కలిగింది. ఆ అనుభవం నేను బాగా తెలుసుకొన్నాను అన్నభావనకు విరుద్ధమైనది. అందువలన ఈ విధంగా (బ్రహ్మము) నాకు తెలిసినది కాదు మరియు తెలియనిదీ కాదు. **మన్యే** అనే పదాన్ని **నో న వేదేతి** తో కూడా సంధానించుకోవాలి. ఎందుకంటే, బ్రహ్మ తెలియబడనిది అన్న భావనను కూడా త్రోసిపుచ్చడానికి. మరైతే, ఏమని భావిస్తున్నావు? అన్న దానికి చెప్తున్నాడు. **వేద చ** తెలియబడినది కూడా. **చ** శబ్దం వల్ల తెలియబడినది మరియు తెలియబడనిది కూడా అని అర్థం. తెలియబడినదానికీ, తెలియబడనిదానికీ విలక్షణమైనది బ్రహ్మము. అందుచేత, నాచే బ్రహ్మము తెలియబడినట్టిదిగా భావిస్తున్నాను అని అర్థం.

లేదంటే, నేను శాశ్వతమైన విజ్ఞానమయైన బ్రహ్మ స్వరూపమే అయినందున, నాకు స్వరూపంలో ఎటువంటి (జ్ఞాతృ జ్ఞేయ) వికారాలు లేనందువలన, (నన్ను నేను) తెలియకపోవటం అనేదే లేదు కనుక తెలిసే ఉన్నాను అని భావం. విశేషణాలు ఆత్మకు ఇతరులచే కల్పించబడినవే కాని స్వతహాగా లేకపోవడం చేత పరమార్థంగా తెలియబడటం లేదు అని కూడా భావం. **యో నస్తద్వేద తద్వేద** అంటూ వేద వాక్యాన్ని తిరిగి చెప్పడంలో (బ్రహ్మజ్ఞానం) ఇలాకాక మరో విధంగా ఉండదని చెప్పడమే అభిప్రాయం. **యః నః** మా మధ్యలో ఎవడైతే **తద్వేద** దానిని (ఆ బ్రహ్మమును తెలిసినదానికి మరియు తెలియనిదానికి భిన్నమైనదిగా) తెలుసుకొంటాడో, అతడు మాత్రమే **తద్** బ్రహ్మమును **వేద** తెలిసినవాడు. బ్రహ్మను ఉపాసించి తెలుసుకొనే ఇతరులు ఎవరైనా (బ్రహ్మను యదార్థస్వరూపంగా తెలుసుకొన్నవారు) కాదు. అందుచేత, వేరొకవిధంగా నేను తెలుసుకొన్నానంటూ బ్రహ్మను తెలియడాన్ని నిరాకరిస్తున్నారు. దీనికి (ఈ వాక్యానికి) ఇదే అర్థమని ఎలా చెప్తారు? అని అంటే సమాధానం చెప్తున్నారు. చెప్పినదాన్నే తిరిగి చెప్పడం చేత. **నో న వేదేతి వేద చ** అని చెప్పిన విషయాన్నే తిరిగి చెప్పారు కదా.

(క్రిందటి మంత్రంలో బ్రహ్మమును బాగా తెలుసుకొన్నాను అని భావించినట్లైతే ఆ తెలిసినది బ్రహ్మయొక్క

యదార్థస్వరూపంలో లేశమాత్రమే అని గురువు బోధించి, మరింతగా బ్రహ్మమును గురించి విచారణచేయమని శిష్యుడిని ఆదేశించాడు. గురువు ఉపదేశించిన విధంగా, ఏకాగ్రతతో బ్రహ్మను గురించి విచారణ చేసిన శిష్యుడు ఈ మంత్రంలో ఇలా అంటున్నాడు. నిశ్చయంగా బ్రహ్మయొక్క యదార్థ స్వరూపం నాకు సమగ్రంగా తెలిసిందని భావించడం లేదు. అది నాకు తెలియనిదీ కాదు తెలిసినది కూడా కాదు. ఎందుకు ఇలా అంటున్నానంటే, బ్రహ్మమే నేననే ప్రత్యక్ష అనుభవానికి, తెలియడం లేదా తెలియకపోవడం అనే అనుభవం విరుద్ధం కాబట్టి. ఒక వస్తువు లేదా విషయం తెలియడం లేదా తెలియకపోవడం అనే అనుభవం, ఆ వస్తువు లేదా విషయం తనకు అన్యమైనప్పుడు మాత్రమే, కలుగుతుంది. తనకు అన్యంగా వేరే ఇతరమైనదేదీ లేనప్పుడు, లేని ఇతరాన్ని తెలియడం లేదా తెలియకపోవడం అనే అనుభవం ఉండే అవకాశమే లేదు. ఇంకోవిధంగా ఆలోచిస్తే, శాశ్వతమైన జ్ఞానమే స్వరూపంగా గల బ్రహ్మమే నేననే అనుభవంలో తెలియకపోవడమనేదే ఉత్పన్నం కాదు. ఎందుకంటే, నన్ను నేను తెలియకపోవడం ఉండదు కాబట్టి. ఈ విధంగా ఎవరైతే బ్రహ్మమునుభవాన్ని సాధిస్తారో వారందరికీ కూడా ఆ బ్రహ్మము తెలియబడేదీ కాదు మరియు తెలియబడనిదీ కానిదే. అంటే, బ్రహ్మానుభూతి ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా ఉండదు. అది

అందరికీ ఒకే విధంగా ఉంటుందని అభిప్రాయం. నాకు కలిగిన బ్రహ్మానుభవం పైన చెప్పిన విధంగాలేదు అని ఎవరైనా అంటే వారికి బ్రహ్మానుభవం కలగనట్లేనని నిర్ద్వందంగా ప్రకటిస్తున్నారు. ఎందుకలా భావిస్తున్నారంటే, వేదం నో న వేదేతి వేద చ అని మరొకమారు నొక్కి చెప్పింది. అంటే, ఈ అనుభవమే నిశ్చయమైనది. దీనికి భిన్నంగా వేరే అనుభవం ఉండదని ఖరాఖండిగా నిర్దేశించినట్లే.)

యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః .
అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతామ్ .. 2.3 ..

ఎవనికైతే (ఆ బ్రహ్మము) తెలియనిదో వానికి తెలిసినది. ఎవనికి తెలిసినదో అది వానికి తెలియనిది. తెలిసినవారికి తెలియనిది. తెలియని వారికి తెలిసినది.

శంకరుల భాష్యం

యస్యామతమితి శ్రౌతమాఖ్యాయికార్థోపసంహారార్థం . శిష్యాచార్యోక్తి ప్రత్యుక్తిలక్షణయా అనుభవయుక్తిప్రధానయా ఆఖ్యాయికయా యోఽర్థః సిద్ధః స శ్రౌతేన వచనేనాగమప్రధానేన నిగమనస్థానీయేన సంక్షేపత ఉచ్యతే . యదుక్తం విదితావిదితాభ్యామన్యద్వాగాదీనామగోచరత్వాత్ మీమాంసితం చానుభవోపపత్తిభ్యాం బ్రహ్మ, తత్తథైవ జ్ఞాతవ్యం . కస్మాత్ ? యస్యామతం

యస్య వివిదిషాప్రయుక్తప్రవృత్తస్య సాధకస్య అమతం అవిజ్ఞాతం అవిదితం బ్రహ్మ ఇత్యాత్మతత్త్వనిశ్చయఫలావసానావబోధతయా వివిదిషా నివృత్తేత్యభిప్రాయః, తస్య మతం జ్ఞాతం ; తేన విదితం బ్రహ్మ యేనావిషయత్వేన ఆత్మత్వేన ప్రతిబుద్ధమిత్యర్థః . స సమ్యగ్దర్శీ యస్య విజ్ఞానానంతరమేవ బ్రహ్మాత్మభావస్యావసితత్వాత్ సర్వతః కార్యభావో విపర్యయేణ మిథ్యాజ్ఞానో భవతి . కథం ? మతం విదితం జ్ఞాతం మయా బ్రహ్మ ఇతి యస్య విజ్ఞానం , స మిథ్యాదర్శీ విపరీతవిజ్ఞానో విదితాదన్యత్వాద్బ్రహ్మణో న వేద సః న విజానాతి . తతశ్చ సిద్ధమవైదికస్య విజ్ఞానస్య మిథ్యాత్వం , అబ్రహ్మవిషయతయా నిందితత్వాత్ . తథా కపిలకణభుగాదిసమయస్యాపి విదితబ్రహ్మవిషయత్వాత్ అనవస్థితతర్కజన్యత్వావిదితవిషయతయా వివిదిషానివృత్తేశ్చ మిథ్యాత్వమితి . స్మృతేశ్చ — 'యా వేదబాహ్యాః స్మృతయో యాశ్చ కాశ్చ కుదృష్టయః . సర్వాస్తా నిష్ఫలాః ప్రోక్తాస్తమోనిష్ఠా హి తాః స్మృతాః' (మను. 12 . 95) ఇతి . 'అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం' ఇతి పూర్వహేతూక్తిః అనువాదస్యానర్థక్యాత్ — అనువాదమాత్రేఽనర్థకం వచనమితి విపర్యయమిథ్యాజ్ఞానయోర్నష్టత్వాత్ పూర్వోక్తయోః యస్యామతమిత్యాదిజ్ఞానాజ్ఞానయోర్హేత్వర్థత్వేనేదముచ్యతే — అవిజ్ఞాతం అవిదితమాత్మత్వేనావిషయతయా బ్రహ్మ విజానతాం యస్మాత్ , తస్మాత్తదేవ జ్ఞానం యత్తేషాం విజ్ఞాతం విదితం వ్యక్తమేవ బుద్ధ్యాదివిషయం బ్రహ్మ అవిజానతాం విదితావిదితవ్యావృత్తమాత్మభూతం నిత్యవిజ్ఞానస్వరూపమాత్మస్థమవిక్రియమమృతమజరమభయమనన్యత్వాద

విషయమిత్యేవమవిజానతాం బుద్ధ్యాదివిషయాత్మతయైవ నిత్యం విజ్ఞాతం బ్రహ్మ . తస్మాద్విదితావిదితవ్యక్తావ్యక్తధర్మాధ్యారోపేణ కార్యకారణభావేన సవికల్పమయథార్థవిషయత్వాత్ . శుక్తికాదౌ రజతాద్యధ్యారోపణజ్ఞానవన్మిథ్యాజ్ఞానం తేషాం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

యస్యామతం.. అంటూ మొదలయ్యే ఈ శ్రుతి వాక్యం, అనుభవము మరియు యుక్తి ప్రధానాంశాలుగా కలిగి, గురు శిష్య సంవాద రూపంలో ఉన్నటువంటి ఈ కథనాన్ని ముగించడంకోసం, చెప్పబడుతోంది. ఈ కథనంలో ఏ అభిప్రాయం సిద్ధాంతీకరించబడిందో దానినే శ్రుతి వచనంగా క్లుప్తంగా చెప్తున్నారు. తెలియబడే-తెలియబడని వాటికి భిన్నమై, వాక్కులు మొదలైనవాటికి గోచరం కానందువల్ల, విచారణ మరియు అనుభవమే ప్రమాణాలుగా ఉన్నట్టిది బ్రహ్మము. దానిని ఆవిధంగానే గ్రహించాలి. ఎందువలన?

యస్యామతమ్. యస్య తెలుసుకోవాలనే కోరికతో ప్రేరితుడై (ఏకాగ్రతతో విచారణ చేసిన) ఏ సాధకునికైతే **అమతమ్** బ్రహ్మ (ఇక) తెలియబడనిదో. అంటే ఆత్మతత్త్వమంటే ఇలాంటిది అని నిశ్చయంగా అంతిమ ఫలం తెలియబడటం చేత, ఇక తెలుసుకోవాలనే కోరిక తొలగిపోతుందని అభిప్రాయం. **తస్య మతమ్** ఎవనికి బ్రహ్మము తెలియబడే విషయం కాదని, ఆత్మయే

బ్రహ్మమని తెలిసిందో అతడు తెలిసినవాడు అని అర్థం. ఎవనికైతే ఈ విధంగా బ్రహ్మజ్ఞానం కలిగిందో ఆ బ్రహ్మజ్ఞాని ఆ తర్వాత అంతటా బ్రహ్మాత్మభావంలో నిలిచియుండడం చేత చేయవలసిన కార్యం ఉండదు. అలాకాకపోతే (అంటే కర్మపట్ల ఆసక్తి తొలగకపోతే), అది మిథ్యాజ్ఞానమే అవుతుంది. అదెట్లా? **మతం యస్య** నాచే బ్రహ్మ తెలియబడినది అని ఎవడు అనుకొంటాడో, అతడు మిథ్యను అంటే అసత్యాన్ని సత్యమని భ్రమించేవాడు, బ్రహ్మ తనకు అన్యంగా తెలియబడేది అనే విరుద్ధమైన విజ్ఞానం వలన, **సః న వేద** అతడు తెలిసినవాడు కాదు. అందుచేత, అది (మిథ్యాజ్ఞానిచే తెలుసుకొన్నాను అని అనుకొనేది) బ్రహ్మను గురించిన విషయంకాదని తిరస్కరించడం చేత, వేద బాహ్యమైన (విరుద్ధమైన) విజ్ఞానం అసత్యమని నిరూపణ అవుతోంది. అదేవిధంగా, కపిలుడు కణాదులు కూడా స్థిరంకాని తర్కం నుండి పుట్టిన విషయజ్ఞానంతో బ్రహ్మ తెలియబడే విషయమేనని చెప్పారు కాబట్టి, తెలుసుకోవాలనే కోరిక నివృత్తి కాదు కాబట్టి, అవికూడా (వారి సిద్ధాంతాలు కూడా) అసత్యములే. ఈ విషయాన్నే 'యా వేదబాహ్యాః స్మృతయో యాశ్చ కాశ్చ కుదృష్టయః. సర్వాస్తా నిష్ఫలాః ప్రోక్తాస్తమోనిష్ఠా హి తాః స్మృతాః' (మను 12-95) అంటూ మనుస్మృతి కూడా సమర్థిస్తోంది.

అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతాం అని పూర్వం చెప్పినదానికి హేతువును చెప్తున్నారు. ఎందుకంటే, కేవలం చెప్పినదాన్నే తిరిగి చెప్పడం వల్ల ప్రయోజనం ఉండనందుచేత. ఇంతకు ముందు చెప్పిన విధంగా వేద విరుద్ధమైన జ్ఞానం మరియు మిథ్యాజ్ఞానాలు నశించగా, **యస్యామతం ....** అంటూ చెప్పిన దానిలో ప్రస్తావించిన బ్రహ్మను తెలియడం మరియు తెలియకపోవడాలకు గల కారణాలను వివరించడానికి (మంత్రంలోని తరువాతి భాగం) చెప్పబడుతోంది. **విజానతామ్** ఎవరికైతే బ్రహ్మము తెలియబడిందో వారికి **అవిజ్ఞాతమ్** బ్రహ్మ ఆత్మయే కావడం వల్ల, అది (ప్రమాణాలచే గ్రహించబడే) విషయం కాకపోవడం వల్ల తెలియబడనట్లే. అదియే (బ్రహ్మ)జ్ఞానం. ఎవరికైతే ఇది **విజ్ఞాతమ్** తెలియబడిందో అంటే బుద్ధి మొదలైన ఇంద్రియాలకు విషయంగా వ్యక్తమౌతుందో వారికి **అవిజానతామ్** తెలియబడనిదే. తెలియబడేది-తెలియబడనిది అన్న విరుద్ధ ద్వంద్వలక్షణాలకు అందనట్టిది, ఆత్మయే అయినట్టిది, శాశ్వతమైన విజ్ఞానస్వరూపంగా దేహమందున్నట్టిది, వికారాలు లేని, జరామరణ రహితమైన, భయ రహితమూ, ఇతరము కానట్టిది బ్రహ్మము కాబట్టి అది విషయం కాదని తెలియకపోవడం వల్ల వారికి అది తెలియబడనిదే. వారు బ్రహ్మమును బుద్ధికి మొదలైన వాటికి విషయంగా సదా భావిస్తుంటారు. (వారు భావనచేసే బ్రహ్మము)

యదార్థం కాదు. ఎందుకంటే వారు బ్రహ్మమునందు తెలియుట-తెలియకపోవుట, వ్యక్తమగుట-వ్యక్తం కాకపోవుట అనే ధర్మాలను ఆరోపించి, దానిని కార్య-కారణంగా భావించి కల్పన చేశారు. అంతే కాని, వారు కల్పించుకొన్నది, యదార్థమైన బ్రహ్మస్వరూపం కాదు. ముత్యపు చిప్ప మీద వెండిని అధ్యారోపించి ముత్యపు చిప్పను వెండిగా తెలుసుకొన్నట్లుగా వారిది మిథ్యాజ్ఞానమే (అంటే వారి జ్ఞానం కేవలం భ్రమ మాత్రమే).

(ఇంతకు ముందు వరకు చెప్పిన కథాంశంలోని గురువు శిష్య సంవాదం ద్వారా బ్రహ్మజ్ఞానం కలిగిన వాని అనుభవాన్ని తెలియచెప్పారు. ఈ కథాంశానికి ముగింపుగా, అందులో చెప్పిన విషయాన్ని సమీక్షచేస్తూ ఈ మంత్రంలో చెప్తున్నారు. లౌకికంగా ఆలోచిస్తే, ఒకనికి తెలియబడని విషయాలు అనేకం ఉన్నాయనుకొందాం. వాటిల్లో ఒక విషయాన్ని అతడు కృషిచేసి తెలుసుకొన్నాడనుకొందాం. అలా తెలుసుకొన్నమీదట ఆ విషయం ఇక తెలియబడని విషయాలనుండి తొలగిపోయినట్లే కదా! ఆ తెలిసిన విషయం అతనికి ఇక ఏమాత్రం తెలియబడేది కాదు. ఎందుకంటే తెలుసుకొన్నదాన్ని తిరిగి తెలుసుకోవడం అన్నది ఉండదు కాబట్టి. ఆవిధంగానే, బ్రహ్మమును తెలుసుకొన్న జ్ఞానికి ఆ బ్రహ్మము ఇక తెలియబడే విషయం కానేరదు. ఇంకా బ్రహ్మానికి అన్యంగా ఇతరమేదీ

లేనందు వల్ల, బ్రహ్మాన్ని తెలుసుకొన్న తర్వాత ఇక వేరే తెలుసుకోవడం అనేదే ఉండదు. కాబట్టి, తెలుసుకోవాలనే ఆసక్తి అంతరించిపోతుంది. ఇదీ బ్రహ్మజ్ఞానికి సంబంధించిన అనుభవం. **యస్య అమతమ్ తస్య మతమ్** అన్నదానికి అర్థం ఇదే.

ఇక బ్రహ్మజ్ఞానం పొందని వాని విషయాన్ని చూద్దాం. వానికి ఉపాసనల ద్వారా మనస్సుకు లేదా ఇంద్రియాలకు గోచరమైన అనుభవమేదో కలిగింది అనుకొందాం. ఆ అనుభవాన్ని పొంది అదే బ్రహ్మమని అనుకొంటాడు. అంటే నేను బ్రహ్మమును తెలుసుకొన్నాను అని అంటాడు. కానీ యదార్థానికి ఆ అనుభవం బ్రహ్మానుభవం కాదంటూ **న యదిదముపాసతే** అని శ్రుతి తిరస్కరించింది. అంతేకాదు, ఒక విషయం ఒకనికి తెలిసింది అంటే, ఆ విషయం అతనికి బాహ్యమైనట్లే కదా. బ్రహ్మ ఆత్మకు అన్యంకాదు అని శ్రుతి ఒక ప్రక్క ప్రకటిస్తుంటే, తనకు అన్యమైనట్టి దానిని తెలుసుకొని అదే బ్రహ్మం అనడం శ్రుతి చెప్పిన దానికి విరుద్ధమే కదా! కాబట్టి సాధకుడు తనకు అన్యమైన విషయాన్ని తెలుసుకొని, నేను బ్రహ్మను తెలుసుకొన్నాను అనడం, బ్రహ్మయొక్క యదార్థతత్త్వం తెలియకపోవడమే అవుతుంది. **మతమ్ యస్య న వేద సః** అంటే అర్థం ఇదే.

ఎందుకిలా బ్రహ్మము తెలియనిదిగా, తెలిసినదిగా అన్పిస్తోంది? బ్రహ్మజ్ఞానికి తానే బ్రహ్మము అనే అనుభవం కలిగినప్పటికీ, అది ఒక విషయంగా ప్రమాణాల ద్వారా తెలియబడినది కాదు కాబట్టి, ఇంద్రియప్రమాణాల దృష్టిలో అది తెలియబడనిదే. ఇక బ్రహ్మజ్ఞానం పొందని వారి దృష్టిలో అది ఇంద్రియప్రమాణాల ద్వారా తెలియబడినట్లు అనిపించినప్పటికీ, ఆ తెలిసినట్లుగా అనిపించే అనుభవం బ్రహ్మయొక్క యదార్థ స్వరూప స్వభావాలకు భిన్నం కాబట్టి, అట్టి వారికి బ్రహ్మం తెలియనట్లే. అట్టివారి జ్ఞానం మిథ్యాజ్ఞానం మాత్రమే. అట్టి మిథ్యాజ్ఞానులు బ్రహ్మయొక్క యదార్థతత్త్వంమీద అనేక అధ్యారోపాలు చేసి బ్రహ్మకు విశేషణాలు కల్పించుకొని భ్రమకు లోనవుతారు.)

ప్రతిబోధవిదితం మతమమృతత్వం హి విందతే .

ఆత్మనా విందతే వీర్యం విద్యయా విందతేఽమృతం .. 2.4 ..

ప్రతి చేతనావస్థ 'అది'గా (ఆ బ్రహ్మముగా) తెలియబడితే, అదే అమృతత్త్వము. అలా 'అది' (ఆ బ్రహ్మము) తెలియబడుతుంది. ఆత్మ తెలిసినందున బలం లభిస్తుంది, జ్ఞానం వలన అమృతత్త్వం లభిస్తుంది.

<u>శంకరుల భాష్యం</u>

ప్రతిబోధవిదితమితి వీప్సాప్రత్యయానామాత్మావబోధద్వారత్వాత్ బోధం ప్రతి బోధం ప్రతీతి వీప్సా సర్వప్రత్యయవ్యాప్త్యర్థా . బౌద్ధా హి సర్వే ప్రత్యయాస్తప్తలోహవన్నిత్య విజ్ఞానస్వరూపాత్మవ్యాప్తత్వాద్విజ్ఞాన స్వరూపావభాసాః తదన్యావభాసశ్చాత్మా తద్విలక్షణోఽగ్నివదుపలభ్యత ఇతి తే ద్వారీభవంత్యాత్మోపలబ్ధౌ . తస్మాత్ప్రతిబోధావభాసప్రత్యగాత్మతయా యద్విదితం తద్బ్రహ్మ, తదేవ మతం తదేవ సమ్యగ్జ్ఞానం యత్ప్రత్యగాత్మవిజ్ఞానం , న విషయవిజ్ఞానం . ఆత్మత్వేన 'ప్రత్యగాత్మానమైక్షత్' (క. ఉ. 2 . 1 . 1) ఇతి చ కాఠకే . అమృతత్వం హి విందతే ఇతి హేతువచనం విపర్యయే మృత్యుప్రాప్తేః . విషయాత్మవిజ్ఞానే హి మృత్యుః ప్రారభతే ఇత్యాత్మవిజ్ఞానమమృతత్వనిమిత్తమితి యుక్తం హేతువచనమమృతత్వం హి విందతే ఇతి . ఆత్మజ్ఞానేన కిమమృతత్వముత్పాద్యతే . న . కథం తర్హి ? ఆత్మనా విందతే స్వేనైవ నిత్యాత్మస్వభావేనామృతత్వం విందతే, నాలంబనపూర్వకం విందత ఇతి ఆత్మజ్ఞానాపేక్షం . యది హి విద్యోత్పాద్యమమృతత్వం స్యాత్ , అనిత్యం భవేత్కర్మకార్యవత్ . అతో న విద్యోత్పాద్యం .

యది చాత్మనైవామృతత్వం విందతే, కిం పునర్విద్యయా క్రియత ఇత్యుచ్యతే . అనాత్మవిజ్ఞానం నివర్తయంతీ సా తన్నివృత్త్యా స్వాభావికస్యామృతత్వస్య నిమిత్తమితి కల్ప్యతే ; యత ఆహ — వీర్యం విద్యయా విందతే . వీర్యం సామర్థ్యం అనాత్మాధ్యారోపమాయాస్వాంతధ్వాంతానభిభావ్యలక్షణం బలం

విద్యయా విందతే . తచ్చ కింవిశిష్టం ? అమృతం అవినాశి . అవిద్యాజం హి వీర్యం వినాశి, విద్యయావిద్యాయా బాధ్యత్వాత్ . న తు విద్యాయా బాధకోఽస్తీతి విద్యాజమమృతం వీర్యం . అతో విద్యా అమృతత్వే నిమిత్తమాత్రం భవతి . 'నాయమాత్మా బలహీనేన లభ్యః' (ము. ఉ. 3 . 2 . 4) ఇతి చాథర్వణే . లోకేఽపి విద్యాజమేవ బలమభిభవతి న శరీరాదిసామర్థ్యం , యథా హస్త్యాదేః . అథవా ప్రతిబోధవిదితం మతమితి సకృదేవాశేషవిపరీతనిరస్తసంస్కారేణ స్వప్నప్రతిబోధవద్యద్విదితం తదేవ మతం జ్ఞాతం భవతీతి . అథవా గురూపదేశః ప్రతిబోధః . తేన వా విదితం మతమితి . ఉభయత్ర ప్రతిబోధశబ్దప్రయోగోఽస్తి — 'సుప్తప్రతిబుద్ధః' 'గురుణా ప్రతిబోధితః' ఇతి . పూర్వం తు యథార్థం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ప్రతిబోధవిదితమ్ అనే వీప్సా ప్రత్యయం ఆత్మానుభవానికి ద్వారం వంటిది కనుక. 'బోధం ప్రతి' 'బోధం ప్రతి' అని రెండుమార్లు చెప్పడమనే వీప్సా ప్రత్యయానికి అన్ని ప్రత్యయాలను వ్యాపించడం అని అర్థం. కాలిన ఇనుపగుండు అంతటా అగ్ని వ్యాపించిన రీతిగా, బుద్ధి యొక్క వృత్తులన్నింటినీ శాశ్వతజ్ఞానస్వరూపమైన ఆత్మ వ్యాపించియున్నందున, అవి (ఆ బుద్ధి వృత్తులన్నీ) ఆత్మచైతన్యం యొక్క ప్రతిఫలనాలే. ఆత్మకు ప్రతిఫలనాలు అయినందున అవి (ఆ బుద్ధి వృత్తులన్నీ) ఆత్మకు

విలక్షణమైనవని ప్రాప్తిస్తోంది. ఇదెలాగంటే కాలిన ఇనుపగుండులో వ్యాపించిన అగ్నికి ఇనుము ఎలా విలక్షణమైనదో అలాగ అని గ్రహించాలి. ఈ విధంగా బుద్ధి ప్రత్యయాలు ఆత్మను తెలుసుకొనేందుకు ద్వారాలవంటివి. అందువలన బుద్ధి వృత్తులందు ప్రతిభాసించే అంతరతమమైన ఆత్మగా ఏది తెలియబడుతుందో అదియే బ్రహ్మ. అదియే తెలియబడటం. ఆ ప్రత్యగాత్మగురించిన జ్ఞానమే యదార్థ జ్ఞానం. అది ఒక విషయాన్ని గురించిన విజ్ఞానం కాదు. బ్రహ్మమును ప్రత్యగాత్మగా దర్శించాడు అని 'ప్రత్యగాత్మానమైక్షత్' (క.ఉ. 2-1-1) కఠోపనిషత్తు ప్రకటించింది కూడా.

అమృతత్వం హి విందతే అని ప్రమాణాన్ని కూడా చెప్తున్నారు. అలా కాకపోతే పొందేది మృత్యువునే. అంటే, బుద్ధి ప్రత్యయాలనే ఆత్మగా తెలియడం చేత మృత్యువు ప్రారంభమౌతుందనీ, అమృతత్వాన్ని పొందడమే (బుద్ధి ప్రత్యయాలకు విలక్షణమై వాటిలో ప్రతిభాసించేదే) ఆత్మ అని తెలుసుకోవడం వలన కలిగే ప్రయోజనం కాబట్టి, నిశ్చయంగా అమృతత్వాన్ని పొందుతాడని చెప్తున్నారు.

సందేహం : అయితే, ఆత్మజ్ఞానం వలన అమృతత్వం ఉత్పత్తి చేయబడుతుందా ఏమి?

సమాధానం : కాదు.

సందేహం : మరి ఎలా?

సమాధానం : తనకు తానే పొందుతాడు. శాశ్వతమైన ఆత్మభావం చేతనే అమృతత్వాన్ని పొందుతాడు. వేరేదాని ఆధారంతో పొందటం కాదు. ఇది ఆత్మజ్ఞానంతో ముడిపడియున్నట్టిది. ఒకవేళ జ్ఞానం చేత అమృతత్వం ఉత్పత్తి కాబడుతుంది అనే పక్షంలో, కర్మ వల్ల కలిగే కార్యంలాగా, అది (ఆ ఉత్పత్తి కాబడేది) అశాశ్వతమైనదే అవుతుంది. అందుచేత అమృతత్వం జ్ఞానంవలన ఉత్పత్తికాబడేది కాదు.

తనకు తానే అమృతత్వం పొందగలిగేటట్లైతే, ఇక జ్ఞానం చేసేదేమిటి? అన్న ప్రశ్నకు సమాధానం ఇలా చెప్తున్నారు. ఆ జ్ఞానం అనాత్మ విషయమైన విజ్ఞానాన్ని నివారిస్తుంది. అలా నివారించడం ద్వారా స్వాభావికమైన అమృతత్వం కలిగేందుకు కారణమైనదిగా జ్ఞానం కల్పించబడింది. అందుకే **వీర్యం విద్యయా విందతే** అని అంటున్నారు. వీర్యం అంటే సామర్థ్యం. అనాత్మ అనబడుతూ మాయచే అధ్యారోపణం చేయబడటం వల్ల అంతఃకరణమందు వ్యాపించిన చీకట్లచే పరాజితుడు కానట్టి లక్షణమనే సామర్థ్యాన్ని జ్ఞానంవలన పొందుతాడు. ఆ సామర్థ్యానికి ఉన్న విశిష్టత ఏమిటి? అది వినాశమనేది లేని అమృతం. జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది కాబట్టి, అజ్ఞానం వల్ల కలిగే సామర్థ్యం

నశిస్తుంది. కాని, జ్ఞానాన్ని తొలగించేదే ఉండదు కాబట్టి, జ్ఞానంనుండి కలిగిన సామర్థ్యం లేదా బలం అమృతం అవుతుంది. అందుచేత, అమృతత్వానికి జ్ఞానం కేవలం నిమిత్తకారణం మాత్రమే అవుతుంది. 'నాయమాత్మా బలహీనేన లభ్యః' (ము.ఉ. 3-2-4) అని అథర్వణీయమైన ముండకోపనిషత్తు బలహీనులకు ఆత్మ లభ్యం కాదు అనే చెప్తోంది. లోకంలో కూడా విద్య వల్ల కలిగిన బలమే జయిస్తుంది కాని ఏనుగు లాగా శరీరాదుల వల్ల కలిగే బలం జయించదు. లేకపోతే, **ప్రతిబోధవిదితమ్ మతమ్** అంటే కలనుండి మెలకువ కలిగినట్లుగా సంస్కారాలచే ఒక్కసారిగా సమస్త దోషాలు నివారించబడి ఏదైతే తెలియబడుతుందో అదియే ఆత్మతత్వం అని అభిప్రాయం. లేదంటే, **ప్రతిబోధమ్** అంటే గురువు చేసే ఉపదేశం. ఆ ఉపదేశంచేత తెలియబడినట్టిది అని అభిప్రాయం. **ప్రతిబోధమ్** శబ్దాన్ని ఈ విధంగా అంటే 'నిద్రనుండి మేల్కొనిన' మరియు 'గురువుచే మేల్కొలుపబడిన' అనీ రెండు రకాలుగా ప్రయోగించడం ఉన్నది. కానీ, ఇంతకు పూర్వం చెప్పినదే సరియైన అర్థం.

(బుద్ధి ఎన్నో నిశ్చయాలు చేస్తూంటుంది. బుద్ధి చేసే ఆ నిశ్చయాలనే బుద్ధి వృత్తులు అని అంటారు. ఆ బుద్ధివృత్తులన్నింటా జ్ఞానస్వరూపంగా ఆత్మచైతన్యం వ్యాపించి ఉంటుంది. అంటే బుద్ధివృత్తులన్నీ ఆత్మచైతన్యం ప్రతిఫలించగా

చైతన్యవంతాలవుతున్నాయి. ఆత్మచైతన్యపు ప్రతిఫలనాన్ని కలిగినట్టివి కాబట్టి ఈ బుద్ధివృత్తులను ఆత్మజ్ఞానానికి ద్వారాలు అంటున్నారు. అంటే ఈ బుద్ధివృత్తులనే ప్రవేశ ద్వారాల వల్లనే ఆత్మజ్ఞానం కలుగుతుంది అని అభిప్రాయం. ఈ బుద్ధివృత్తులలో ప్రతిభాసించేదే ఆత్మచైతన్యం. దానిని తెలుసుకోవడమే ఆత్మజ్ఞానం. అదే బ్రహ్మ. ఇక్కడ తెలుసుకోవడం అంటే అది ఒక విషయంగా తెలుసుకోవడం కాదు. దీనికి ప్రమాణం ఏమిటి? అమృతత్వం అంటే మరణ రహిత స్థితి కలగటమే దీనికి ప్రమాణం. బుద్ధి వృత్తులలో ప్రతిభాసించే చైతన్యమే ఆత్మ అనే యదార్ధ జ్ఞానం వల్ల అమృతత్వం కలుగుతుంది. అంటే, సాధకునికి అమృతత్వం కలిగిందంటే, ఆ సాధకుడు బుద్ధివృత్తులలో ప్రతిభాసించే జ్ఞానస్వరూపమైన బ్రహ్మను లేదా ఆత్మను పొందాడు అని అర్థం. అలాకాకపోతే, ఆత్మయొక్క యదార్థజ్ఞానాన్ని పొందకపోతే, మృతత్వాన్ని కలిగి ఉంటాడు. అలాంటప్పుడు ఆత్మజ్ఞానంచేత అమృతత్వం ఉత్పత్తి చేయబడుతుందని పొరబాటు పడకూడదు. ఎందుకంటే ఉత్పత్తి కాబడేది ఏదీ శాశ్వతం కాదు కాబట్టి. మరైతే ఆత్మజ్ఞానం చేసేది ఏమిటి? అనాత్మ విషయాన్ని అంటే అజ్ఞానాన్ని తొలగించి, అమృతత్వాన్ని గ్రహించగల సామర్థ్యాన్ని ఇస్తుంది. అందువల్ల, ఆత్మయొక్క యదార్థజ్ఞానం కలిగిన మీదట అమృతత్వం తనంత

తానుగా సిద్ధిస్తుంది. అంటే తన స్వస్వరూపాన్ని యథాతథంగా అనుభవానికి తెచ్చుకొన్న సాధకునికి మరణరహిత స్థితి కూడా అనుభవానికి వస్తుందని అర్థం.)

ఇహ చేదవేదీదథ సత్యమస్తి న చేదిహావేదీన్మహతీ వినష్టిః .
భూతేషు భూతేషు విచిత్య ధీరాః ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవన్తి .. 2.5 ..

ఇక్కడ తెలుసుకొన్నవానికైతే, సత్యమున్నది. తెలుసుకోనివానికి గొప్ప నష్టం కలుగుతుంది. ధీరులు, భూతజాలమందు బ్రహ్మను తెలుసుకొని, లోకంనుండి విముఖులై మృతిలేని వారౌతారు.

<u>శంకరుల భాష్యం</u>

ఇహ చేదవేదీదితి అవశ్యకర్తవ్యతోక్తిః విపర్యయే వినాశశ్రుతేః . ఇహ మనుష్యజన్మని సతి అవశ్యమాత్మా వేదితవ్య ఇత్యేతద్విధీయతే . కథం ? ఇహ చేత్ అవేదీత్ విదితవాన్ , అథ సత్యం పరమార్థతత్త్వం అస్తి అవాప్తం ; తస్య జన్మ సఫలమిత్యభిప్రాయః . న చేదిహావేదీత్ న విదితవాన్ , వృథైవ జన్మ . అపి చ మహతీ వినష్టిః మహాన్వినాశో జన్మమరణప్రబంధావిచ్ఛేదప్రాప్తిలక్షణః స్యాద్యతః, తస్మాదవశ్యం

తద్విచ్ఛేదాయ జ్ఞేయ ఆత్మా . జ్ఞానేన తు కిం స్యాదితి, ఉచ్యతే — భూతేషు భూతేషు చరాచరేషు సర్వేష్విత్యర్థః . విచిత్య విచార్య పృథఙ్నిష్కృష్యైకమాత్మతత్త్వం సంసారధర్మైరస్పృష్టమాత్మభావేనోపలభ్యేత్యర్థః, అనేకార్థత్వాద్ధాతూనాం . న పునశ్చిత్వేతి సంభవతి, విరోధాత్ . ధీరాః ధీమంతః వివేకినః వినివృత్తబాహ్యవిషయాభిలాషాః, ప్రేత్య మృత్వా అస్మాత్ లోకాత్ శరీరాద్యనాత్మలక్షణాత్ వ్యావృత్తమమత్వాహంకారాః సంత ఇత్యర్థః, అమృతాః అమరణధర్మాణో నిత్యవిజ్ఞానామృతత్వస్వభావా ఏవ భవంతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఇహ చేదవేదీద్ అని శ్రుతి తక్షణకర్తవ్యాన్ని బోధిస్తూ, అలా కాకుంటే వినాశం తప్పదని హెచ్చరిస్తోంది. ఇక్కట అంటే భూలోకంలో మనుష్యజన్మ కలిగిన కారణంగా, ఆత్మయొక్క యదార్థజ్ఞానాన్ని తెలుసుకోవడమే తక్షణకర్తవ్యమని ఆదేశించబడింది. ఏ విధంగా? **ఇహ చేత్ అవేదీత్** ఈ మనుష్యజన్మయందు తెలుసుకొంటే, **అథ సత్యమ్ అస్తి** పరమాత్మ తత్వం (అట్టివానికి) ఎఱుక కలిగినది లేదా పొందబడినది అవుతుంది. అతని జన్మ సఫలమైనదని అభిప్రాయం. లేకుంటే వినాశం తప్పదని శ్రుతి హెచ్చరిస్తోంది. **న చేద్ ఇహ అవేదీత్** ఈ మనుష్యజన్మయందు తెలుసుకొనకపోతే ఈ జన్మ వ్యర్థమైనట్లే. మరి ఇంకా **మహతీ వినష్టిః**

జనన మరణాల పరంపర నిరంతరాయంగా కలగటమనే మహా వినాశం కలుగుతుంది. అందువలన, జననమరణాల పరంపరను ఛేదించడానికి ఆత్మను తెలుసుకోవడం తప్పనిసరి. జ్ఞానం కలిగినందువల్ల ఏమౌతుంది? అంటే చెప్తున్నారు. **భూతేషు భూతేషు** కదిలేవీ కదలనివి అయిన సర్వప్రాణులయందు **విచిత్య** అంటే విచారణ చేసి సంసారధర్మాలతో సంబంధంలేనిది ఆత్మ అనే భావం కలిగి దానిని (అనాత్మ విషయాలైన దేహాదులనుండి) వేరు చేసి (సర్వప్రాణులలో ఉన్నది) ఒకే ఆత్మతత్వం అని తెలుసుకోవాలని అర్థం. ధాతువులకు అనేక అర్థాలు ఉండటం చేత (విచిత్య అన్న ధాతురూపానికి ఈ సందర్భంలో ఈ విధమైన అర్థాన్నే తీసుకోవాలి). విచిత్య అంటే ప్రోగుచేయడం అనే అర్థం ఇక్కడ సరిపోదు కాబట్టి ఇక్కడ విచిత్య అంటే విచారించి తెలుసుకోవడం అని గ్రహించాలి). **ధీరాః** వివేకబుద్ధి కలిగినవారు అంటే బాహ్యవిషయాలపట్ల ఆసక్తి తొలగినవారు, **అస్మాత్ లోకాత్** శరీరాదులవంటి అనాత్మ విషయాలపట్ల మమకార అహంకారాలు తొలగినవారు **ప్రేత్య** మరణించగా **అమృతాః** శాశ్వతమైన జ్ఞానమూ అమృతత్వమనే స్వభావం కల మరణరహిత స్థితి కలవారిగా అవుతారు.

(ఈ ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొంటే ఏమవుతుంది, తెలియకపోతే ఏమవుతుంది అన్న ప్రశ్నకు ఈ మంత్రంలో

సమాధానం చెప్తున్నారు. ఇంతకు ముందు చెప్పిన విధంగా ఆత్మానుభవాన్ని పొందినవానికి తన ఉనికి మూలం ఎఱుకకు వచ్చి ఆ స్థితిలో స్థిరంగా ఉండిపోతాడు. దానివల్ల కలిగే లాభం ఏమిటి? అని అంటే, సర్వప్రాణులయందున్నటువంటి ఆత్మతత్వం ఒకటేననీ, అది ఆయా ప్రాణుల శరీరాదులకు భిన్నమైనట్టిదనే అనుభవపూర్వకమైన వివేకం కలుగుతుంది. అలా వివేకం కలిగిన వారు అనాత్మవిషయాలైన నాది నేను అనే భావాన్ని త్యజించి, మరణించిన తర్వాత జ్ఞానమే స్వరూపంగా కలిగిన శాశ్వతమైన ఆత్మానుభవ స్థితిలో ఉండిపోతారు. వారికిక మరణమనేది ఉండదు. అలా తెలుసుకోని వారి పరిస్థితి ఏమిటో కూడా చెప్పారు. ఈ చెప్పిన విధంగా ఆత్మను గురించి విచారణ చేసి తెలుసుకోకపోతే అట్టి వారికి మహానష్టం సంభవిస్తుంది. ఎలాంటి నష్టం? మరణరహిత స్థితిని పొందలేకపోవడమనే గొప్పనష్టం కలుగుతుంది. అందువల్ల ఈ మానవ జన్మ పొందిన ప్రతివాడు తప్పని సరిగా విచారణ చేసి ఆత్మజ్ఞానమనే లాభాన్ని పొందాలని అభిప్రాయం.)

.. ఇతి ద్వితీయఖండభాష్యం సమాప్తం ..

తృతీయః ఖండము

<u>శంకరుల భాష్యం</u>

బ్రహ్మ హ దేవేభ్య ఇతి బ్రహ్మణో దుర్విజ్ఞేయతోక్తిః యత్నాధిక్యార్థా . సమాప్తా బ్రహ్మవిద్యా యదధీనః పురుషార్థః . అత ఊర్ధ్వమర్థవాదేన బ్రహ్మణో దుర్విజ్ఞేయతోచ్యతే . తద్విజ్ఞానే కథం ను నామ యత్నమధికం కుర్యాదితి . శమాద్యర్థో వామ్నాయః అభిమానశాతనాత్ . శమాది వా బ్రహ్మవిద్యాసాధనం విధిత్సితం తదర్థోఽయమర్థవాదామ్నాయః . న హి శమాదిసాధనరహితస్య అభిమానరాగద్వేషాదియుక్తస్య బ్రహ్మవిజ్ఞానే సామర్థ్యమస్తి, వ్యావృత్తబాహ్యమిథ్యాప్రత్యయగ్రాహ్యత్వాద్బ్రహ్మణః . యస్మాచ్చాగ్న్యాదీనాం జయాభిమానం శాతయతి, తతశ్చ బ్రహ్మవిజ్ఞానం దర్శయత్యభిమానోపశమే, తస్మాచ్ఛమాదిసాధనవిధానార్థోఽయమర్థవాద ఇత్యవసీయతే . సగుణోపాసనార్థో వా, అపోదితత్వాత్ . 'నేదం యదిదముపాసతే' (కే. ఉ. 1 . 5) (కే. ఉ. 1 . 6) (కే. ఉ. 1 . 7) (కే. ఉ. 1 . 8) (కే. ఉ. 1 . 9) ఇత్యుపాస్యత్వం బ్రహ్మణోఽపోదితం . అపోదితత్వాదనుపాస్యత్వే ప్రాప్తే తస్యైవ బ్రహ్మణః సగుణత్వేనాధిదైవతమధ్యాత్మం చోపాసనం విధాతవ్యమిత్యేవమర్థో వేతి . అధిదైవతం 'తద్వనమిత్యుపాసితవ్యం' (కే. ఉ. 4 . 6) ఇతి హి వక్ష్యతి .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

బ్రహ్మ హ దేవేభ్య అంటూ ప్రారంభమయ్యే ఈ తృతీయఖండం బ్రహ్మను తెలియడం కష్టసాధ్యమని, అధిక ప్రయత్నం అవసరమని చెప్తోంది. పురుషార్థాలలో కెల్లా మిన్న అయిన బ్రహ్మవిద్య ద్వితీయఖండంతో సమాప్తమైంది. ఆ తర్వాత బ్రహ్మను తెలుసుకోవడం కష్టమని తెలియచెప్తున్నారు. అయితే, బ్రహ్మను తెలియడానికి ఎటువంటి అధిక ప్రయత్నం చేయాలి? అని అంటే, శమ దమాదులచే అహంకారాన్ని నియంత్రించాలని శ్రుతి నిశ్చితమైన అభిప్రాయం. బాహ్యేంద్రియ, అంతరింద్రియ నిగ్రహమే బ్రహ్మవిద్యాసాధనంగా విధించబడినదనే నిశ్చితమైన అభిప్రాయంతో శ్రుతి ప్రస్తుత ఆఖ్యానాన్ని చెప్తోంది. బాహ్యంగా కల్పితమైన విషయాలను గ్రహించడమనేది బ్రహ్మయొక్క లక్షణం కానందు చేత, బాహ్యేంద్రియ, అంతరింద్రియ నిగ్రహ సాధన లేకుండా, అభిమానము-రాగము-ద్వేషములతో కూడిన వానికి బ్రహ్మజ్ఞానం పొందే సామర్థ్యం ఉండదు. ఎప్పుడైతే అగ్ని మొదలైన దేవతలకు తాము జయించామనే గర్వం తొలగిపోతుందో, అప్పుడే బ్రహ్మజ్ఞానం దర్శింపబడుతుంది. అందుచేత, శమ దమాది సాధన విధానాల కోసమే ఈ ఆఖ్యానం అని గ్రహించాలి. లేదా (నిర్గుణమైన బ్రహ్మయొక్క) ఉపాసన కుదరదని చెప్పినందున, (ఈ ఆఖ్యానం)

సగుణోపాసన గురించినది అని గ్రహించాలి. 'నేదం యదిదముపాసతే' (కే.ఉ. 1-5,6,7,8, 9) లలో బ్రహ్మకు ఉపాస్యత్వం నిరాకరించబడింది. ఆ విధమైన నిరాకరణద్వారా (నిర్గుణ) బ్రహ్మ ఉపాసింపబడేది కాదని ప్రాప్తించగా, (ఆ బ్రహ్మ) సగుణ రూపంలో దేవతలయందు దేహేంద్రియాలయందు ఉపాసించడం విధించ తగినదనే అభిప్రాయాన్నైనా గ్రహించాలి. ఈ ఆఖ్యానంలో దేవతలకు సంబంధించినదని 'తద్వనమిత్యుపాసితవ్యం' (కే.ఉ. 4-6) అని ముందు చెప్పబోతున్నారు.

బ్రహ్మ హ దేవేభ్యో విజిగ్యే తస్య హ బ్రహ్మణో విజయే దేవా అమహీయంత త ఐక్షంతాస్మాకమేవాయం విజయోఽస్మాకమేవాయం మహిమేతి .. 3.1 ..

దేవతల కొరకు విజయాన్ని సాధించింది నిజంగా ఆ బ్రహ్మమే. బ్రహ్మదైన, ఆ విజయంలో దేవతలు గొప్పతనాన్ని పొందారు.

తద్ధైషాం విజజ్ఞౌ తేభ్యో హ ప్రాదుర్బభూవ తన్న వ్యజానత కిమిదం యక్షమితి .. 3.2 ..

వారు (దేవతలు), ఈ విజయం నిజంగా మాది. నిజంగా ఇది మా మహిమ (గొప్పదనం) అని తలచారు. వారి ఈ తలంపును బ్రహ్మము గ్రహించింది. వారి ముందు ప్రాదుర్భవించింది. ఆ యక్షం (వారి ముందు ప్రత్యక్షమైనట్టిది) ఏమి అయి ఉంటుందో వారికి తెలియలేదు.

తేఽగ్నిమబ్రువన్ జాతవేద ఏతద్విజానీహి కిమేతద్యక్షమితి తథేతి .. 3.3 ..

(అప్పుడు) వారు (ఆ దేవతలు) అగ్నితో, "ఓ జాతవేదా, ఈ యక్షం (పూజనీయమైన, గొప్పదైన భూతం) ఏమిటో వివరంగా కనుగొను" అని అన్నారు. అగ్ని "అలాగే" అన్నాడు.

తదభ్యద్రవత్తమభ్యవదత్ కోఽసీత్యగ్నిర్వా
అహమస్మీత్యబ్రవీజ్జాతవేదా వా అహమస్మీతి .. 3.4 ..

దాని (ఆ యక్షం) సమీపానికి వెళ్ళాడు. అతనిని అది (ఆ యక్షం) ప్రశ్నించింది, "నీ వెవరు?" అని. అగ్ని అన్నాడు, "నేను అగ్నిని లేదా జాతవేదుడను".

తస్మింస్త్వయి కిం వీర్యమిత్యపీదం సర్వం దహేయం యదిదం పృథివ్యామితి .. 3.5 ..

(ఆ యక్షం అగ్నిని ప్రశ్నించింది) "నీలో నీకున్న శక్తి ఏమిటి?" "పృథివి నందున్న సర్వాన్నీ దహింప చేయగలను" (అని అగ్ని బదులు పలికాడు).

తస్మై తృణం నిదధావేతద్దహేతి తదుపప్రేయాయ సర్వజవేన తన్న శశాక దగ్ధుం స తత ఏవ నివవృతే నైతదశకం విజ్ఞాతుం యదేతద్యక్షమితి .. 3.6 ..

(యక్షం) ఒక గడ్డి పరకను ఉంచి అగ్నితో అన్నది, "దీనిని దహించు." (అగ్ని) ఆ గడ్డిపరకను అత్యంత ఉత్సాహంతోకూడిన శక్తితో సమీపించాడు. (కాని) దానిని దహింపలేకపోయాడు. యక్షం నుండి తిరిగి వచ్చాడు (దేవతలకు చెప్పడానికి), "ఆ యక్షం ఏమిటో వివరంగా తెలుసుకోలేక పోయాను" (అని దేవతలతో అన్నాడు).

అథ వాయుమబ్రువన్ వాయవేతద్విజానీహి కిమేతద్యక్షమితి తథేతి .. 3.7 ..

తరువాత, (ఆ దేవతలు) వాయువుతో అన్నారు, "ఓ వాయూ, ఈ యక్షమేమిటో వివరంగా తెలుసుకో." (వాయువు అన్నాడు),"అలాగే."

తదభ్యద్రవత్తమభ్యవదత్కోఽసీతి వాయుర్వా అహమస్మీత్యబ్రవీన్మాతరిశ్వా వా అహమస్మీతి .. 3.8 ..

(ఆ వాయువు) ఆ యక్షం వైపు వెళ్ళాడు. అతనితో (వాయువుతో) అన్నది (ఆ యక్షం), "నీ వెవరు?" అని. అతడు (వాయువు) అన్నాడు, "నేను వాయువును లేదా మాతరిశ్వా అని కూడా అంటారు."

తస్మింస్త్వయి కిం వీర్యమిత్యపీదం సర్వమాదదీయ యదిదం పృథివ్యామితి .. 3.9 ..

(ఆ యక్షం వాయువును ప్రశ్నించింది) "నీలో నీకున్న శక్తి ఏమిటి?" "పృథివి నందున్న సర్వాన్నీ ఎగురగొట్టగలను" (అని వాయువు బదులు పలికాడు).

తస్మై తృణం నిదధావేతదాదత్స్వేతి తదుపప్రేయాయ సర్వజవేన తన్న శశాకాదాతుం స తత ఏవ నివవృతే నైతదశకం విజ్ఞాతుం యదేతద్యక్షమితి .. 3.10 ..

(యక్షం) ఒక గడ్డి పరకను ఉంచి వాయువుతో అన్నది, "దీనిని ఎగురగొట్టు." (వాయువు) ఆ గడ్డిపరకను అత్యంత ఉత్సాహంతోకూడిన శక్తితో సమీపించాడు. దానిని పైకి ఎత్తలేకపోయాడు. యక్షం నుండి తిరిగి వచ్చాడు (దేవతలకు చెప్పడానికి), "ఆ యక్షం ఏమిటో వివరంగా తెలుసుకోలేక పోయాను" (అని దేవతలతో అన్నాడు).

<u>శంకరుల భాష్యం</u>

బ్రహ్మేతి పరః, లింగాత్ . న హ్యన్యత్ర పరాదీశ్వరాన్నిత్యసర్వజ్ఞాత్పరిభూయాగ్న్యాదీంస్తృణం వజ్రీకర్తుం సామర్థ్యమస్తి . 'తన్న శశాక దగ్ధుం' (కే. ఉ. 3 . 6) ఇత్యాదిలింగాద్బ్రహ్మశబ్దవాచ్య ఈశ్వర ఇత్యవసీయతే . న హ్యన్యథా

అగ్నిస్తృణం దగ్ధుం నోత్సహతే వాయుర్వా ఆదాతుం . ఈశ్వరేచ్ఛయా తు తృణమపి వజ్రీభవతీత్యుపపద్యతే . తత్సిద్ధిర్జగతో నియతప్రవృత్తేః . శ్రుతిస్మృతిప్రసిద్ధిభిర్నిత్యసర్వవిజ్ఞానే ఈశ్వరే సర్వాత్మని సర్వశక్తౌ సిద్ధేఽపి శాస్త్రార్థనిశ్చయార్థముచ్యతే . తస్యేశ్వరస్య సద్భావసిద్ధిః కుతో భవతీతి, ఉచ్యతే . యదిదం జగద్దేవగంధర్వయక్ష రక్షఃపితృపిశాచాదిలక్షణం ద్యువియత్పృథివ్యాదిత్యచంద్రగ్రహనక్షత్రవిచిత్రం వివిధప్రాణ్యుపభోగయోగ్య స్థానసాధనసంబంధి, తదత్యంతకుశలశిల్పిభిరపి దుర్నిర్మాణం దేశకాలనిమిత్తానురూపనియతప్రవృత్తినివృత్తిక్రమం

ఏతద్భోక్తృకర్మవిభాగజ్ఞప్రయత్నపూర్వకం భవితుమర్హతి, కార్యత్వే సతి యథోక్తలక్షణత్వాత్ , గృహప్రాసాదరథశయనాసనాదివత్ , విపక్షే ఆత్మాదివత్ . కర్మణ ఏవేతి చేత్ , న ; పరతంత్రస్య నిమిత్తమాత్రత్వాత్ . యదిదముపభోగవైచిత్ర్యం ప్రాణినాం తత్సాధనవైచిత్ర్యం చ దేశకాలనిమిత్తానురూపనియతప్రవృత్తినివృత్తిక్రమం చ, తన్న నిత్యసర్వజ్ఞకర్తృకం ; కిం తర్హి, కర్మణ ఏవ ; తస్యాచింత్యప్రభావత్వాత్ సర్వైశ్చ ఫలహేతుత్వాభ్యుపగమాచ్చ . సతి కర్మణః ఫలహేతుత్వే కిమీశ్వరాధికకల్పనయేతి న నిత్యస్యేశ్వరస్య నిత్యసర్వజ్ఞశక్తేః ఫలహేతుత్వం చేతి చేత్ , న ; కర్మణ ఏవోపభోగవైచిత్ర్యాద్యుపపద్యతే . కస్మాత్ ? కర్తృతంత్రత్వాత్కర్మణః . చితిమత్ప్రయత్ననిర్వృత్తం హి కర్మ తత్ప్రయత్నోపరమాదుపరతం సద్దేశాంతరే కాలాంతరే వా నియతనిమిత్తవిశేషాపేక్షం కర్తుః ఫలం జనయిష్యతీతి న యుక్తమనపేక్ష్యాన్యదాత్మనః ప్రయోక్తృ, కర్తైవ ఫలకాలే ప్రయోక్తేతి చేత్ ,

మయా నివర్తితోఽసి త్వాం ప్రయోక్ష్యే ఫలాయ యదాత్మానురూపం ఫలమితి న దేశకాలనిమిత్తవిశేషానభిజ్ఞత్వాత్ . యది హి కర్తా దేశాదివిశేషాభిజ్ఞః సన్స్వాతంత్ర్యేణ కర్మ నియుంజ్యాత్ , తతోఽనిష్టఫలస్యాప్రయోక్తా స్యాత్ . న చ నిర్నిమిత్తం తదనిచ్ఛయాత్మసమవేతం తచ్చర్మవద్వికరోతి కర్మ . న చాత్మకృతమకర్తృసమవేతమయస్కాంతమణివదాకృష్టు భవతి, ప్రధానకర్తృసమవేతత్వాత్కర్మణః . భూతాశ్రయమితి చేత్ , న ; సాధనత్వాత్ . కర్తృక్రియాయాః సాధనభూతాని భూతాని క్రియాకాలేఽనుభూతవ్యాపారాణి సమాప్తౌ చ హలాదివత్కర్త్రా పరిత్యక్తాని న ఫలం కాలాంతరే కర్తుముత్సహంతే . న హి హలం క్షేత్రాద్వ్రీహీన్గృహం ప్రవేశయతి . భూతకర్మణోశ్చాచేతనత్వాత్స్వతః ప్రవృత్త్యనుపపత్తిః . వాయువదితి చేత్ , న ; అసిద్ధత్వాత్ . న హి వాయోరచితిమతః స్వతః ప్రవృత్తిః సిద్ధా, రథాదిష్వదర్శనాత్ . శాస్త్రాత్కర్మణ ఏవేతి చేత్ — శాస్త్రం హి క్రియాతః ఫలసిద్ధిమాహ నేశ్వరాదేః 'స్వర్గకామో యజేత' ఇత్యాది . న చ ప్రమాణాధిగతత్వాదానర్థక్యం యుక్తం . న చేశ్వరాస్తిత్వే ప్రమాణాంతరమస్తీతి చేత్ , న ; దృష్టన్యాయహానానుపపత్తేః . క్రియా హి ద్వివిధా దృష్టఫలా అదృష్టఫలా చ . దృష్టఫలాపి ద్వివిధా అనంతరఫలా కాలాంతరఫలా చ . అనంతరఫలా గతిభుజిలక్షణా . కాలాంతరఫలా చ కృషిసేవాదిలక్షణా . తత్రానంతరఫలా ఫలాపవర్గిణ్యేవ . కాలాంతరఫలా తు ఉత్పన్నప్రధ్వంసినీ . ఆత్మసేవ్యాద్యధీనం హి కృషిసేవాదేః ఫలం యతః . న చోభయన్యాయవ్యతిరేకేణ స్వతంత్రం కర్మ తతో వా ఫలం దృష్టం . తథా చ కర్మఫలప్రాప్తౌ న దృష్టన్యాయహానముపపద్యతే . తస్మాచ్ఛాంతే

యాగాదికర్మణి నిత్యః కర్తృకర్మఫలవిభాగజ్ఞ ఈశ్వరః సేవ్యాదివద్యాగాద్యనురూపఫలదాతోపపద్యతే . స చాత్మభూతః సర్వస్య సర్వక్రియాఫలప్రత్యయసాక్షీ నిత్యవిజ్ఞానస్వభావః సంసారధర్మైరసంస్పృష్టః . శ్రుతేశ్చ . 'న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః' (క. ఉ. 2 . 2 . 11) 'జరాం మృత్యుమత్యేతి' (బృ. ఉ. 3 . 5 . 1) 'విజరో విమృత్యుః' (ఛా. ఉ. 8 . 7 . 1) 'సత్యకామః సత్యసంకల్పః' (ఛా. ఉ. 8 . 7 . 1) 'ఏష సర్వేశ్వరః' (బృ. ఉ. 4 . 4 . 22) 'పుణ్యం కర్మ కారయతి' 'అనశ్నన్నన్యో అభిచాకశీతి' (ము. ఉ. 3 . 1 . 1) 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే' (బృ. ఉ. 3 . 8 . 9) ఇత్యాద్యా అసంసారిణ ఏకస్యాత్మనో నిత్యముక్తస్య సిద్ధౌ శ్రుతయః . స్మృతయశ్చ సహస్రశో విద్యంతే . న చార్థవాదాః శక్యంతే కల్పయితుం , అనన్యయోగిత్వే సతి విజ్ఞానోత్పాదకత్వాత్ . న చోత్పన్నం విజ్ఞానం బాధ్యతే . అప్రతిషేధాచ్చ . న చేశ్వరో నాస్తీతి నిషేధోఽస్తి . ప్రాప్త్యభావాదితి చేత్ , న ; ఉక్తత్వాత్ . 'న హింస్యాత్' ఇతివత్ప్రాప్త్యభావాత్ప్రతిషేధో నారభ్యత ఇతి చేత్ , న ; ఈశ్వరసద్భావే న్యాయస్యోక్తత్వాత్ . అథవా అప్రతిషేధాదితి కర్మణః ఫలదానే ఈశ్వరకాలాదీనాం న ప్రతిషేధోఽస్తి . న చ నిమిత్తాంతరనిరపేక్షం కేవలేన కర్త్రైవ ప్రయుక్తం ఫలదం దృష్టం . న చ వినష్టోఽపి యాగః కాలాంతరే ఫలదో భవతి . సేవ్యబుద్ధివత్సేవకేన సర్వజ్ఞేశ్వరబుద్ధౌ తు సంస్కృతాయాం యాగాదికర్మణా వినష్టేఽపి కర్మణి సేవ్యాదివేశ్వరాత్ఫలం కర్తుర్భవతీతి యుక్తం . న తు పునః పదార్థా వాక్యశతేనాపి దేశాంతరే కాలాంతరే వా స్వం స్వం స్వభావం జహతి . న హి దేశకాలాంతరేషు చాగ్నిరనుష్ణో భవతి . ఏవం కర్మణోఽపి కాలాంతరే ఫలం ద్విప్రకారమేవోపలభ్యతే .

బీజక్షేత్రసంస్కారపరిరక్షావిజ్ఞానవత్కర్త్రపేక్షఫలం కృష్యాది, విజ్ఞానవత్సేవ్యబుద్ధిసంస్కారాపేక్షఫలం చ సేవాది . యాగాదేః కర్మణస్తథావిజ్ఞానవత్కర్త్రపేక్షఫలత్వానుపపత్తౌ కాలాంతరఫలత్వాత్కర్మదేశకాలనిమిత్తవిపాకవిభాగజ్ఞబుద్ధిసంస్కారాపేక్షం ఫలం భవితుమర్హతి, సేవాదికర్మానురూపఫలజ్ఞసేవ్యబుద్ధి సంస్కారాపేక్షఫలస్యేవ . తస్మాత్సిద్ధః సర్వజ్ఞ ఈశ్వరః సర్వజంతుబుద్ధికర్మఫలవిభాగసాక్షీ సర్వభూతాంతరాత్మా . 'యత్సాక్షాదపరోక్షాత్' (బృ. ఉ. 3 . 4 . 1) 'య ఆత్మా సర్వాంతరః' (బృ. ఉ. 3 . 4 . 1) ఇతి శ్రుతేః . స ఏవ చాత్రాత్మా జంతూనాం , 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా శ్రోతా మంతా విజ్ఞాతా' (బృ. ఉ. 3 . 7 . 23) 'నాన్యదతోఽస్తి విజ్ఞాతృ' (బృ. ఉ. 3 . 8 . 11) ఇత్యాద్యాత్మాంతరప్రతిషేధశ్రుతేః 'తత్త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 7) ఇతి చాత్మత్వోపదేశాత్ . న హి మృత్పిండః కాంచనాత్మత్వేనోపదిశ్యతే . జ్ఞానశక్తికర్మోపాస్యోపాసకశుద్ధాశుద్ధముక్తాముక్తభేదాదాత్మభేద ఏవేతి చేత్ , న ; భేదదృష్ట్యపవాదాత్ . యదుక్తం సంసారిణః ఈశ్వారాదనన్యా ఇతి తన్న . కిం తర్హి ? భేద ఏవ సంసార్యాత్మనాం . కస్మాత్ ? లక్షణభేదాత్ , అశ్వమహిషవత్ . కథం లక్షణభేద ఇతి, ఉచ్యతే — ఈశ్వరస్య తావన్నిత్యం సర్వవిషయం జ్ఞానం సవితృప్రకాశవత్ . తద్విపరీతం సంసారిణాం ఖద్యోతస్యేవ . తథైవ శక్తిభేదోఽపి . నిత్యా సర్వవిషయా చేశ్వరశక్తిః ; విపరీతేతరస్య . కర్మ చ చిత్స్వరూపాత్మసత్తామాత్రనిమిత్తమీశ్వరస్య . ఔష్ణ్యస్వరూపద్రవ్యసత్తామాత్రనిమిత్తదహనకర్మవత్ రాజాయస్కాంత ప్రకాశకర్మవచ్చ స్వాత్మనోఽవిక్రియా రూపం ; విపరీతమితరస్య . 'ఉపాసీత'

ఇతి వచనాదుపాస్య ఈశ్వరో గురురాజవత్ . ఉపాసకశ్చేతరః శిష్యభృత్యవత్ . అపహతపాప్మాదిశ్రవణాన్నిత్యశుద్ధ ఈశ్వరః . 'పుణ్యో వై పుణ్యేన' (బృ. ఉ. 3 . 2 . 13) ఇతి వచనాద్విపరీత ఇతరః . అత ఏవ నిత్యముక్త ఈశ్వరః . నిత్యాశుద్ధియోగాత్సంసారీతరః . యత్ర చ జ్ఞానాదిలక్షణభేదోఽస్తి తత్ర భేదో దృష్టః యథా అశ్వమహిషయోః . తథా జ్ఞానాదిలక్షణభేదాదీశ్వరాదాత్మనాం భేదోఽస్తీతి చేత్ , న . కస్మాత్ ? 'అన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద' (బృ. ఉ. 1 . 4 . 10) 'తే క్షయ్యలోకా భవంతి' (ఛా. ఉ. 7 . 25 . 2) 'మృత్యోః స మృత్యుమాప్నోతి' (క. ఉ. 2 . 1 . 10) ఇతి భేదదృష్టిర్వ్యపోద్యతే . ఏకత్వప్రతిపాదిన్యశ్చ శ్రుతయః సహస్రశో విద్యంతే . యదుక్తం జ్ఞానాదిలక్షణభేదాదితి అత్రోచ్యతే . న, అనభ్యుపగమాత్ . బుద్ధ్యాదిభ్యో వ్యతిరిక్తా విలక్షణాశ్చేశ్వరాద్భిన్నలక్షణా ఆత్మానో న సంతి . ఏక ఏవేశ్వరశ్చాత్మా సర్వభూతానాం నిత్యముక్తోఽభ్యుపగమ్యతే . బాహ్యశ్చ బుద్ధ్యాదిసమాహారసంతానాహంకార మమత్వాదివిపరీతప్రత్యయ ప్రబంధావిచ్ఛేదలక్షణో నిత్యశుద్ధబుద్ధముక్తస్వరూపవిజ్ఞానాత్మేశ్వరగర్భో నిత్యవిజ్ఞానావభాసః చిత్తచైత్త్యబీజబీజిస్వభావః కల్పితోఽనిత్యవిజ్ఞాన ఈశ్వరలక్షణవిపరీతోఽభ్యుపగమ్యతే . యస్యావిచ్ఛేదే సంసారవ్యవహారః ; విచ్ఛేదే చ మోక్షవ్యవహారః . అన్యశ్చ మృత్ప్రలేపవత్ప్రత్యక్షప్రధ్వంసో దేవపితృమనుష్యాదిలక్షణో భూతవిశేషసమాహారో న పునశ్చతుర్థోఽన్యో భిన్నలక్షణ ఈశ్వరాదభ్యుపగమ్యతే . బుద్ధ్యాదికల్పితాత్మవ్యతిరేకాభిప్రాయేణ తు లక్షణభేదాదిత్యాశ్రయాసిద్ధో హేతుః, ఈశ్వరాదన్యస్యాత్మనోఽసత్త్వాత్ . ఈశ్వరస్యైవ విరుద్ధలక్షణత్వమయుక్తమితి చేత్ సుఖదుఃఖాదియోగశ్చ, న ;

నిమిత్తత్వే సతి లోకవిపర్యయాధ్యారోపణాత్ , సవితృవత్ . యథా హి సవితా నిత్యప్రకాశరూపత్వాల్లోకాభివ్యక్త్యనభివ్యక్తినిమిత్తత్వే సతి లోకదృష్టివిపర్యయేణోదయాస్తమయాహోరాత్రాది కర్తృత్వాధ్యారోపభాగ్భవతి, ఏవమీశ్వరే నిత్యవిజ్ఞానశక్తిరూపే లోకజ్ఞానాపోహసుఖదుఃఖ స్మృత్యాదినిమిత్తత్వే సతి లోకవిపరీతబుద్ధ్యాధ్యారోపితం విపరీతలక్షణత్వం సుఖదుఃఖాదయశ్చ ; న స్వతః . ఆత్మదృష్ట్యనురూపాధ్యారోపాచ్చ . యథా ఘనాదివిప్రకీర్ణేఽమ్బరే యేనైవ సవితృప్రకాశో న దృశ్యతే, స ఆత్మదృష్ట్యనురూపమేవాధ్యస్యతి సవితేదానీమిహ న ప్రకాశయతీతి సత్యేవ ప్రకాశేఽన్యత్ర భ్రాంత్యా . ఏవమిహ బౌద్ధాదివృత్త్యుద్భవాభిభవాకులభ్రాంత్యాధ్యారోపితః సుఖదుఃఖాదియోగ ఉపపద్యతే . తత్స్మరణాచ్చ . తస్యైవ ఈశ్వరస్యైవ హి స్మరణం 'మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ' (భ. గీ. 15 . 15) 'నాదత్తే కస్యచిత్పాపం' (భ. గీ. 5 . 15) ఇత్యాది . అతో నిత్యముక్త ఏకస్మిన్సవితరీవ లోకావిద్యాధ్యారోపితమీశ్వరే సంసారిత్వం ; శాస్త్రాదిప్రామాణ్యాదభ్యుపగతమ సంసారిత్వమిత్యవిరోధ ఇతి . ఏతేన ప్రత్యేకం జ్ఞానాదిభేదః ప్రత్యుక్తః . సౌక్ష్మ్యచైతన్యసర్వగతత్వాద్యవిశేషే చ భేదహేత్వభావాత్ . విక్రియావత్త్వే చానిత్యత్వాత్ . మోక్షే చ విశేషానభ్యుపగమాత్ అభ్యుపగమే చానిత్యత్వప్రసంగాత్ . అవిద్యావదుపలభ్యత్వాచ్చ భేదస్య తత్క్షయేఽనుపపత్తిరితి సిద్ధమేకత్వం . తస్మాచ్ఛరీరేంద్రియ మనోబుద్ధివిషయవేదనాసంతానస్యాహంకార సంబంధాదజ్ఞానబీజస్య నిత్యవిజ్ఞానాన్యనిమిత్తస్యాత్మతత్త్వయాథాత్మ్యవిజ్ఞానాద్వినివృత్తావజ్ఞానబీజస్య

విచ్ఛేద ఆత్మనో మోక్షసంజ్ఞా, విపర్యయే చ బంధసంజ్ఞా ; స్వరూపాపేక్షత్వాదుభయోః . బ్రహ్మ — హ ఇత్యైతిహ్యార్థః — పురా కిల దేవాసురసంగ్రామే జగత్స్థితిపరిపిపాలయిషయా ఆత్మానుశాసనానువర్తిభ్యో దేవేభ్యః అర్థిభ్యోఽర్థాయ విజిగ్యే అజైషీదసురాన్ . బ్రహ్మణ ఇచ్ఛానిమిత్తో విజయో దేవానాం బభూవేత్యర్థః . తస్య హ బ్రహ్మణో విజయే దేవా అమహీయంత . యజ్ఞాదిలోకస్థిత్యపహారిష్వసురేషు పరాజితేషు దేవా వృద్ధిం పూజాం వా ప్రాప్తవంతః . త ఐక్షంతేతి మిథ్యాప్రత్యయత్వాద్ధేయత్వఖ్యాపనార్థ ఆమ్నాయః . ఈశ్వరనిమిత్తే విజయే స్వసామర్థ్యనిమిత్తోఽస్మాకమేవాయం విజయోఽస్మాకమేవాయం మహిమేత్యాత్మనో జయాదిశ్రేయోనిమిత్తం సర్వాత్మానమాత్మస్థం సర్వకల్యాణాస్పదమీశ్వరమేవాత్మత్వేనాబుద్ధ్వా పిండమాత్రాభిమానాః సంతో యం మిథ్యాప్రత్యయం చక్రుః తస్య పిండమాత్రవిషయత్వేన మిథ్యాప్రత్యయత్వాత్సర్వాత్మేశ్వర యాథాత్మ్యావబోధేన హాతవ్యతాఖ్యాపనార్థః తద్ధైషామిత్యాద్యాఖ్యాయికామ్నాయః . తద్బ్రహ్మ హ కిల ఏషాం దేవానామభిప్రాయం మిథ్యాహంకారరూపం విజజ్ఞౌ విజ్ఞాతవత్ . జ్ఞాత్వా చ మిథ్యాభిమానశాతనేన తదనుజిఘృక్షయా దేవేభ్యోఽర్థాయ తేషామేవేంద్రియగోచరే నాతిదూరే ప్రాదుర్బభూవ మహేశ్వరశక్తిమాయోపాత్తేనాత్యంతాద్భుతేన ప్రాదుర్భూతం కిల కేనచిద్రూపవిశేషేణ . తత్కిలోపలభమానా అపి దేవా న వ్యజానత న విజ్ఞాతవంతః కిమిదం యదేతద్యక్షం పూజ్యమితి . తద్విజ్ఞానాయాగ్నిమబ్రువన్ . తృణనిధానేఽయమభిప్రాయః —

అత్యంతసంభావితయోరగ్నిమారుతయోస్తృణ దహనాదానాశక్త్యా ఆత్మసంభావనా శాతితా భవేదితి . ఇంద్ర ఆదిత్యో వజ్రభృద్వా, అవిరోధాత్ . ఇంద్రోపసర్పణే బ్రహ్మ తిరోదధ ఇత్యస్యాయమభిప్రాయః — ఇంద్రోఽహమిత్యధికతమోఽభిమానోఽస్య ; సోఽహమగ్న్యాదిభిః ప్రాప్తం వాక్సంభాషణమాత్రమప్యనేన న ప్రాప్తోఽస్మీత్యభిమానం కథం న నామ జహ్యాదితి . తదనుగ్రహాయైవాంతర్హితం తద్బ్రహ్మ బభూవ . స శాంతాభిమాన ఇంద్రః అత్యర్థం బ్రహ్మ విజిజ్ఞాసుః యస్మిన్నాకాశే బ్రహ్మణః ప్రాదుర్భావ ఆసీత్తిరోధానం చ, తస్మిన్నేవ స్త్రియమతిరూపిణీం విద్యామాజగామ . అభిప్రాయోద్బోధహేతుత్వాద్రుద్రపత్నీ ఉమా హైమవతీవ బహు శోభమానా విద్యైవ . విరూపోఽపి విద్యావాన్బహు శోభతే ..

.. ఇతి తృతీయఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

బ్రహ్మమనగా పరమేశ్వరుడని సూచన. పరమేశ్వరుడు కాకుండా వేరొకరికి గడ్డిపరకను వజ్రంగా చేసి అగ్ని మొదలైన దేవతలను పరాభవించే సామర్థ్యం ఉండదు. ‘తన్న శశాక దగ్ధుం’ (కే.ఉ. 3-6) అన్ని శ్రుతి చేసిన సూచనవలన బ్రహ్మ శబ్దానికి ఈశ్వరుడనే నిశ్చయించుకోవాలి. అలాకాకుంటే, అగ్ని తృణాన్ని దహించలేకపోడం, వాయు ఎగురవేయలేకపోవడం ఉండదు. ఈశ్వరుని సంకల్పం అయితేనే గడ్డిపరక కూడా వజ్రం కాగలదని

నిరూపణ అవుతోంది. జగత్తు నియమానుసారం ప్రవర్తిస్తోందంటే ఈశ్వరత్వం ఉన్నదనే సిద్ధిస్తోంది. శాశ్వతంగా సర్వవిజ్ఞానాలయందు సర్వాత్మకుడు సర్వశక్తిమంతుడైన ఈశ్వరుడున్నాడని శ్రుతి, స్మృతులలో ప్రసిద్ధమైయున్నప్పటికినీ, శాస్త్రీయంగా నిర్ణయం చేయడానికి ప్రయత్నం చేయబడుతోంది. అటువంటి ఈశ్వరునియొక్క ఉనికి ఏవిధంగా నిరూపితమౌతోందో చెప్పబడుతోంది. దేవతలు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, పితృపిశాచాలతో కూడినది, స్వర్గము, అంతరిక్షం, భూమి, సూర్యచంద్రులు, గ్రహాలు, నక్షత్రాల వంటి విచిత్రమైన స్థానాలు వివిధమైన ప్రాణులు వాటి కర్మఫలాలను అనుభవించే భోగ్యభూములుగా కలది ఈ జగత్తు. అది అత్యంత కౌశల్యం కలిగిన శిల్పులచే కూడా నిర్మించ శక్యం కానిది. దేశము, కాలము మరియు నిమిత్తాలకు తగ్గట్టుగా ఒక క్రమంలో ప్రవర్తించడం మరియు నివర్తించడం అనే కార్యాన్ని నిర్వహించేవాడు, ఈ ప్రాణుల కర్మఫలభోగత్వాన్ని, కర్మల విభాగాన్ని ప్రయత్నపూర్వకంగా తెలిసినవాడై ఉండాలి. ఎందుకంటే, గృహం, ప్రాసాదం, రథం, శయ్య, ఆసనాలలాగా, పైన చెప్పిన లక్షణాలు కల జగత్తు అనబడే కార్యం ఉన్నది కాబట్టి. ఆత్మ ఇందుకు భిన్నమైనది (అంటే కార్యలక్షణాలకు వ్యతిరేకమైన లక్షణాలు కలదని అర్థం).

సందేహం : కర్మ వల్ల మాత్రమే ఇదంతా జరుగుతుంది అంటే?

సమాధానం : కాదు. కర్మ పరతంత్రం (అంటే కర్మ కర్తపై ఆధారపడి ఉండేది) కావడం చేత కేవలం నిమిత్త మాత్రమే కాబట్టి. (కర్మ స్వతంత్రంగా తనకు తానుగా జరగదు. దానిని జరిపించే కర్త వేరొకడు ఉండాలి). ప్రాణుల అనుభవాల వైరుధ్యం, వాటి సాధనాల వైరుధ్యం మరియు దేశకాలనిమిత్త రూపంగా ఒక నియమానుసారంగా ప్రవర్తించడం మరియు నివర్తిల్లడం అనే కార్యంలో నిత్యుడు సర్వజ్ఞుడైన ఈశ్వరునికి కర్తృత్వం లేదు. మరైతే ఎలా (కలుగుతుంది) అంటే కర్మ కారణంగానే. ఎందుకంటే, కర్మ యొక్క ప్రభావం ఊహకు అందనిది కావడం చేత మరియు అన్ని ఫలితాలకు కారణం కర్మనుండే ఉత్పన్నమౌతుంది కాబట్టి.

సందేహం : కర్మఫలానికి కారణం కర్మే అయితే, నిత్యుడు, సదా సర్వజ్ఞత్వమనే శక్తిగల ఈశ్వరుడు కర్మఫలానికి కారణం కాకపోతే మరి ఈశ్వరుడిని ఎందుకు కల్పించారు అని అంటే?

సమాధానం : కర్మవల్ల మాత్రమే వివిధమైన ఫలాలు అనుభవించబడుతున్నాయని నిరూపితం కావడం లేదు.

సందేహం : ఎందువల్ల?

సమాధానం : కర్మ కర్త మీద ఆధారపడింది కాబట్టి. చైతన్యవంతుడైన వాడు (అంటే జీవుడు) ప్రయత్నంచేసి కర్మ

నిర్వహించినప్పుడు, ఆ ప్రయత్నంనుండి విరమించగానే కర్మకూడా ఆగిపోతుండగా, అంటే కర్మ తనకు అన్యమైన మరొకదాని ప్రమేయం లేకుండా, ఎక్కడైనా గాని ఏ కాలంలో అయినా గాని ప్రత్యేక పరిస్థితులలో కర్తకు ఫలాన్ని పుట్టిస్తుంది అనడం సరికాదు.

సందేహం : ఫలాన్నిచ్చే కాలంలో కర్త అయిన జీవుడు (కర్మతో) 'నేను నిన్ను నిర్వహించాను. దానికి తగిన ఫలాన్ని కలిగించేందుకు నిన్ను ప్రేరేపిస్తున్నాను' అని ప్రేరేపిస్తాడనుకొంటే?

సమాధానం : కాదు. ఎందుకంటే దేశ కాల నిమిత్తాల యొక్క విశిష్టమైన జ్ఞానం (జీవునికి) ఉండదు కాబట్టి. ఒకవేళ (జీవునికి) దేశాదుల విశిష్టజ్ఞానమే గనక ఉండి ఉంటే, స్వాతంత్ర్యతతోనే (అంటే తనకు ఇష్టఫలాన్ని ఇచ్చేటట్లుగానే) కర్మను ప్రేరేపిస్తాడు కాని, ఇష్టం కాని ఫలాన్ని ఇచ్చేట్లుగా కర్మను నియోగించడు. జీవునితో పెనవేసుకొన్న కర్మ ఏ నిమిత్తం లేకుండా, జీవుని ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా, చర్మం వికారం చెందినట్లుగా, ఫలితాన్ని ఇవ్వదు. జీవునిచే చేయబడిన కర్మ, జీవునితో ప్రమేయం లేకుండా, అయస్కాంతం ఇనుమును ఆకర్షించినట్లుగా, ఫలాన్ని ఆకర్షించదు. ప్రధానమైన కర్తతో సంబంధాన్ని కర్మ కలిగే ఉంటుంది.

సందేహం : (కర్మ) పంచభూతాలను ఆశ్రయించి (ఫలితాలను ఇస్తుంది) అనుకొంటే?

సమాధానం : కాదు. ఎందుకంటే (ఆ పంచభూతాలు) కర్మకు సాధనాలు కాబట్టి. కర్త చేసే కర్మలలో సాధానాలుగా ఉండే పంచభూతాలు క్రియజరిగే కాలంలో ప్రవర్తిస్తాయి. పని పూర్తికాగానే విడిచిపెట్టబడే నాగలిలాగా, కర్తచే క్రియ పూర్తికాగానే విడిచిపెట్టబడే పంచభూతాలు తరువాతి కాలంలో ఫలాన్ని ఇవ్వలేవు. నాగలి ధాన్యాన్ని ఇంటికి చేర్చదు కదా! పంచభూతాలు మరియు కర్మ అచేతనాలు కాబట్టి, వాటంతట అవి ప్రవర్తిల్లడం సంభవం కాదు.

సందేహం : వాయువు లాగా అనుకుంటే? (వాయువు జడమే అయినా తనంత తానుగా వీచడం వంటి కార్యం నిర్వహిస్తున్నట్లుగా కర్మ కూడా ప్రవర్తించవచ్చు కదా అని సందేహం)

సమాధానం : కాదు. అలా (వాయువు తనంత తానుగా వీచడం) లేదు. వాయువు చేతనత్వం లేనిది కాబట్టి, రథాదుల విషయంలోలాగా (అంటే సారథి లేకుండా రథం ఎలాగైతే కదలలేదో అలాగా), దానికి అంటే వాయువుకు స్వంతంగా ప్రవర్తించడం అనేది లేదు.

సందేహం : కర్మ వల్లనే (ఫలం కలుగుతుందని) శాస్త్రం చెప్పినందువల్ల అనుకొంటే? 'స్వర్గకామో యజేత' అని కర్మ వల్లనే ఫలం నిశ్చయంగా కలుగుతుందనీ ఈశ్వరాదుల వల్ల కాదని శ్రుతి చెప్తోంది. శ్రుతి ప్రమాణానికి భిన్నంగా చెప్పడం సమంజసం కాదు.

మరియు, ఈశ్వరుడున్నాడనే ప్రమాణం మరొకటి లేనందుచేత (ఈశ్వరుడనేవాడు లేకుండా కర్మఫలం సిద్ధించదనే ఊహ తప్ప ఈశ్వరుడున్నాడనే ప్రమాణం ఇంకొకటి లేనందు చేత మరియు కర్మవల్లనే ఫలితం కలుగుతుందని శాస్త్రం చెప్తున్నందువల్ల, కర్మ వల్లనే ఫలం కలుగుతోంది అనుకోవచ్చు కదా?)

సమాధానం : కాదు. ఎందుకంటే, అనుభవంలో అలా లేదు కాబట్టి. దృష్టఫలాన్నిచ్చేవి, అదృష్టఫలాన్నిచ్చేవి అని క్రియలు రెండు రకాలు. దృష్టఫలాలలో కూడా వెంటనే ఫలించేవి, కాలాంతరంలో ఫలించేవి అని రెండు విధాలు. నడక, భుజించడం వంటి లక్షణాలు గల క్రియలు వెంటనే ఫలితాన్నిచ్చేవి. వ్యవసాయం, సేవచేయడం వంటివి కాలాంతరంలో ఫలితాన్నిచ్చేవి. వెంటనే ఫలితాన్నిచ్చే క్రియ ఫలితాన్ని ఇస్తూనే నశిస్తుంది. తర్వాత కాలంలో ఫలితాన్నిచ్చే క్రియ అయితే పుడుతూనే నశిస్తుంది. వ్యవసాయం, రాజసేవ వంటి విషయాలలో కర్మఫలం కలగడమనేది కర్త మరియు ఇతరుల మీద ఆధారపడివుంది. అన్వయవ్యతిరేకార్థాలనే రెండు విధాలలో ఆలోచించినా కూడా కర్మగాని దానివల్ల కలిగే ఫలంగాని స్వతంత్రత లేనివే. ఆ విధంగా కూడా కర్మఫలప్రాప్తి విషయంలో అనుభవానికి వ్యతిరేకంగా చెప్పడం కుదరదు. అందువలన, యాగాది కర్మలు పూర్తికాగానే వాటికి సరియైన ఫలితాన్ని అందించేవానిగా శాశ్వతుడు

మరియు కర్త-కర్మ-ఫలాల వివరాలు తెలిసిన వాడైన ఈశ్వరుడు, సేవించబడే యజమాని లాగా, ఉన్నట్లుగా నిరూపితమైంది. ఆ ఈశ్వరుడు సర్వప్రాణులకు ఆత్మ. అతడే అన్ని క్రియలకు, ఫలాలకూ, బుద్ధి వ్యాపారాలకు సాక్షి. శాశ్వతమూ, జ్ఞానమే స్వభావంగా కలవాడు. సంసార ధర్మాలతో సంబంధమే లేనివాడు. శ్రుతులు కూడా (ఇదే చెప్తున్నాయి). 'న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః' (క.ఉ. 2-2-11); 'జరాం మృత్యుమత్యేతి' (బృ.ఉ. 3-5-1); 'విజరో విమృత్యుః' (ఛాం.ఉ. 8-7-1); 'సత్యకామః సత్యసంకల్పః' (ఛాం.ఉ. 8-7-1); 'ఏష సర్వేశ్వరః' (బృ.ఉ. 4-4-22); 'సాధు కర్మ కారయతి' (కౌ.ఉ. 3-9); 'అనశ్నన్నన్యో అభిచాకశీతి' (శ్వే.ఉ. 4-6), (ము.ఉ. 3-1-1); 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే' (బృ.ఉ. 3-8-9). ఇలాంటివి వేలాది శ్రుతి మరియు స్మృతి వాక్యాలు, ఆత్మ సంసారిత్వం లేనిది, ఏకమైనది నిత్యముక్తమైనదని ప్రతిపాదిస్తున్నాయి. ఈ వాక్యాలు మరొక వాటితో సంబంధం లేకుండానే వాటంతటఅవే స్వతంత్రంగా (ఈశ్వరుని అస్తిత్వాన్ని గురించిన) విజ్ఞానాన్ని కలిగించేవి కాబట్టి, అవి కేవలం అర్థవాదాలని త్రోసిపుచ్చడం సాధ్యంకాదు. అలా కలిగిన విజ్ఞానం వేరొక ప్రమాణంచేత బాధించబడటంలేదు మరియు ఆ విజ్ఞానాన్ని నిషేధించేదేదీ కూడా లేదు. మరి ఆ ఈశ్వరుడే లేకపోతే (ఆ ఈశ్వరుని గురించిన జ్ఞానాన్ని) నిషేధించడం కూడా ఉండదు.

సందేహం : ఈశ్వరుని అస్తిత్వం నిర్ధారణ కాలేదు కదా!

సమాధానం : కాదు. (ఈశ్వరుని అస్తిత్వం) ముందే చెప్పబడింది కాబట్టి.

సందేహం : (హింస ఉన్నది కాబట్టే) హింసించవద్దు (అని నిషేధ వాక్యం చెప్పినట్లుగా) అన్నట్లుగా, (ఈశ్వరత్వం) లేదు కాబట్టే దాన్ని నిరాకరించడమనేది ఆరంభం కాలేదు అని అంటే?

సమాధానం : కాదు. ఈశ్వరుని అస్తిత్వం హేతుబద్ధంగా చెప్పబడింది. లేదా, అప్రతిషేధాత్ అంటే కర్మవల్ల కలిగే ఫలాన్నిచ్చే విషయంలో ఈశ్వరుడు, కాలము, దేశము మొదలైనవాటి ప్రమేయం నిషేధించబడలేదు అని అర్థం చేసుకోవచ్చు. వేరొక కారణం లేకుండా కేవలం కర్తచే ప్రేరేపించబడిన కర్మ మాత్రమే ఫలాన్నివ్వడం అన్నది అనుభవంలో లేదు. (కేవలం కర్మవల్లనే ఫలితం కలుగుతుందనుకోవడానికి) పూర్తి కాబడిన యాగం, తర్వాత ఎప్పటికో ఫలితాన్ని ఇవ్వడం కుదరదు. యజమానికి సేవకుని పట్ల సేవించాడనే ప్రీతి ఎలా కలుగుతుందో అలాగే, సర్వజ్ఞుడైన ఈశ్వరునియందు యాగం మొదలైన కర్మల నిర్వహణ వల్ల ప్రీతి కలిగి, కర్మ పూర్తి అయినప్పటికీ ఈశ్వరుని ద్వారా కర్తకు సరియైన కాలంలో తగిన ఫలితం కలుగుతుంది అనడమే సమంజసం. వంద వాక్యాలు చెప్పినా, పదార్థాలు దేశాంతరంలోకాని, కాలాంతరంలో కాని

వాటి వాటి స్వభావాన్ని విడిచి పెట్టవు. ఏ ప్రదేశంలోనైనా అగ్ని కాల్చకుండా ఉండదు. అదేవిధంగా, కర్మలు కూడా తర్వాత కాలంలో ఫలాన్ని రెండు విధాలుగా (దృష్ట ఫలం మరియు అదృష్టఫలం రూపంగా) అందజేస్తాయి.

వ్యవసాయం వల్ల కలిగే ఫలం విత్తనాలు, పొలాన్ని సిద్ధంచేసి రక్షించుకోవడం వంటి వాటి గురించి తెలిసిన వ్యవసాయదారునిపై ఎలా ఆధారపడియుంటుందో మరియు సేవల గురించిన విజ్ఞానం కలిగి ఆ సేవల ఔన్నత్యం తెలిసిన యజమానిపై సేవ వల్ల కలిగే ఫలం ఎలా ఆధారపడుతుంది. అలాగే యాగాది కర్మల విజ్ఞానం కలిగిన వానిపైన (ఆ యాగం వల్ల కలిగే) ఫలం ఆధారపడుతుందని తేలింది. సేవ మొదలైన కర్మలకు సరియైన ఫలాన్ని తెలిసిన బుద్ధిసంస్కారం యొక్క ఆవశ్యకత ఆ సేవలవల్ల కలిగే ఫలితానికి ఉండాల్సిన విధంగానే, తర్వాత కాలంలో ఫలించే కర్మ గురించి, దేశము, కాలము, నిమిత్తాల విశిష్టమైన కలయికల విభాగాలు కలిగిన బుద్ధిసంస్కారం యొక్క ఆవశ్యకత ఆ కర్మ ఫలానికి ఉండియుండాలి. అందుచేత, ఈశ్వరుడు సర్వజ్ఞుడనీ, అన్ని ప్రాణుల బుద్ధి రూపంలో వాటి వాటి కర్మఫల విభాగాలకు సాక్షియనీ, సర్వభూతములకు అంతరతమమైన వాడనీ సిద్ధిస్తోంది. దానినే 'యత్సాక్షాదపరోక్షాత్' (బృ.ఉ. 3-4-1) 'య ఆత్మా సర్వాంతరః'

(బృ.ఉ. 3-4-1) అని శ్రుతి చెప్పింది. అదియే అన్ని ప్రాణులయందు ఉన్నట్టి ఆత్మ. ఆత్మతప్ప మరేదీ లేదని ఇతరాన్ని నిషేధిస్తూ 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా ... శ్రోతా ...మంతా .... విజ్ఞాతా' (బృ.ఉ. 3-7-23) 'నాన్యదతోఽస్తి విజ్ఞాతృ' (బృ.ఉ. 3-8-11) అనే శ్రుతి వాక్యాలున్నాయి. 'తత్త్వమసి' (ఛా.ఉ. 6-8-7) అని ఆత్మత్వాన్ని కూడా శ్రుతి ఉపదేశించింది. మట్టిముద్దకు బంగారం ఆత్మయని ఉపదేశించబడదు కదా.

సందేహం : (జీవులలో) జ్ఞానం, శక్తి, కర్మ అనేవి, ఉపాసింపబడేవి మరియు ఉపాసించేవారు, పవిత్రులు మరియు పాపసంబంధం కలవారు, ముక్తులైనవారు మరియు సంసారంలో చిక్కుకున్నవారు అనే తేడాలుండటం చేత ఆత్మలో కూడా తేడాలుంటాయి అని అంటే?

సమాధానం : కాదు. భేద దృష్టి నిందించబడింది కాబట్టి.

సందేహం : సంసారులు ఈశ్వరునికి భిన్నంకాదు అని ఏదైతే చెప్పబడిందో అది సరికాదు.

సమాధానం : ఏ కారణంగా?

సందేహం : సంసారులైన జీవులకు ఈశ్వరునికి తేడా ఉన్నది.

సమాధానం : ఎందువలన?

సందేహం : గుఱ్ఱానికి గేదెకు తేడా ఉన్నట్లే, (జీవునికి ఈశ్వరునికి) లక్షణాలలో తేడా ఉన్నందువల్ల. లక్షణాలలో భేధమెలా

ఉన్నదో చెప్పబడుతోంది. సర్వవిషయాలయందు ఈశ్వరుని యొక్క జ్ఞానం సూర్యప్రకాశంలాగా శాశ్వతమైనట్టిది. అందుకు భిన్నంగా, సంసారుల జ్ఞానం మిణుకుమనే వెలుగువంటిది. అలాగే శక్తిలో కూడా భేదమున్నది. ఈశ్వరుని శక్తి సమస్త విషయాలనూ శాసించేది మరియు శాశ్వతమైనట్టిది. ఇందుకు విరుద్ధమైనది జీవుల శక్తి. ఉష్ణత కలిగిన పదార్థం ఉన్నంతమాత్రమంచేత దహనమనే కర్మ కలిగినట్లుగానే, అయస్కాంత ప్రభావంచేత (ఇనుప ముక్కలలో) కదలికలు కలిగినట్లుగా తనలో ఎటువంటి మార్పు లేకుండానే, చైతన్య రూపమాత్రంగా ఉన్న ఈశ్వరుని వల్ల కర్మలు కలుగుతాయి. జీవులలో కర్మ ఇందుకు విరుద్ధం. 'ఉపాసీత' అని అనడం చేత ఈశ్వరుడిని గురువు, రాజులాగా ఉపాసించాలి. శిష్యునిలా, సేవకునిలా ఉపాసించేవాడు జీవుడు. తొలగిన పాపములు కలవాడు ఈశ్వరుడని శ్రుతి చెప్పడం చేత, ఈశ్వరుడు నిత్యుడు శుద్ధుడు. పుణ్యో వై పుణ్యేన' (బృ.ఉ. 3-2-13) అన్న శ్రుతివాక్యం ప్రకారం (పుణ్యం చేత పుణ్యలోకాలను పొందే) జీవుడు ఇందుకు భిన్నమైనవాడు. ఆ విధంగా ఈశ్వరుడు సదా ముక్తుడే (బంధనాలు లేనివాడే). జీవుడు ఎప్పుడూ పాపసంబంధంతో కూడిన సంసారియే. ఎక్కడ జ్ఞానం, శక్తి, కర్మ వంటి లక్షణాలలో భేదం ఉంటుందో అక్కడ గుఱ్ఱం, గేదెల లాగా వ్యక్తిగత భేదం కనబడుతుంది. అదేవిధంగా,

జ్ఞానాది లక్షణాలలో భేదంవల్ల ఈశ్వరునికి, జీవుని భేదం ఉన్నది అని అంటే?

సమాధానం : కాదు.

సందేహం : ఎందువలన?

సమాధానం : 'అన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద' (బృ.ఉ. 1-4-10); 'తే క్షయ్యలోకా భవంతి' (ఛా.ఉ. 7-25-2); 'మృత్యోః స మృత్యుమాప్నోతి' (క.ఉ. 2-1-10) అన్న శ్రుతివాక్యాలు భేదదృష్టిని తొలగిస్తున్నాయి. (జీవ-ఈశ్వర) ఏకత్వాన్ని ప్రతిపాదించే ఇటువంటి శ్రుతులు వేలాదిగా ఉన్నాయి. (జీవునికి ఈశ్వరునికి గల) జ్ఞానాది లక్షణభేధాల గురించి ఏదైతే ప్రస్తావించబడిందో, దానిని గురించి చెప్పబడుతోంది. అది (ఆ ప్రస్తావనలో లేవనెత్తిన సందేహం) సరియైనది కాదు. బుద్ధి మొదలైన వాటికి విలక్షణమైన ఆత్మ, ఈశ్వరునికి భిన్నమైన లక్షణాలున్న ఆత్మ అని (ఆత్మలో రకాలు) లేవు. సదా ముక్తుడే అయిన ఒక్కటే అయిన ఈశ్వరాత్మయే సమస్త ప్రాణులలోని ఆత్మయని అర్థమవుతోంది. బాహ్యంలో కనిపించే కన్ను-బుద్ధి మొదలైన దేహేంద్రియసంఘాతాలు, సంతానం, అహంకారం, నాది అనే మమకారం వంటి విపరీతమైన భావనల పరంపరను త్రుంచివేసే లక్షణం కలిగి, నిత్యశుద్ధబుద్ధముక్త స్వరూప విజ్ఞానమయమైన ఈశ్వరజనితమైన జీవాత్మ శాశ్వతవిజ్ఞానం యొక్క

ఆభాస మాత్రమే (ప్రతిఫలనం మాత్రమే). చిత్తచేతనత్వం, విత్తనం మరియు దానికి కారణం వంటి ఈశ్వర లక్షణానికి విపరీతమైన స్వభావం వంటి అశాశ్వతమైన విజ్ఞానం జీవునియందు కల్పించబడినది అని అర్థం చేసుకోవాలి. (ఈ కల్పించబడినదానిని) తొలగించుటే మోక్షము. మిగిలిన దేవ-పితృ-మనుష్యులనే లక్షణాలు కలిగిన వివిధ ప్రాణుల సముదాయమంతా అలికిన మట్టిలాగా చూస్తుండగానే నశిస్తాయి. ఇవి కాక ఈశ్వరునికన్నా భిన్నమైన లక్షణాలు కల నాల్గవది ఏదీ లేదని అర్థమౌతోంది. జీవాత్మయందు దాని లక్షణాలకు వ్యతిరేకమైన బుద్ధి మొదలైనవి కల్పించబడినందున, గగన కుసుమం లాగా జీవాత్మ ఆశ్రయం లేనిదైన కారణంగా, ఈశ్వరునికి వేరుగా ఆత్మకు ఉనికి లేదు.

సందేహం : ఈశ్వరుడు మాత్రమే అని, విరుద్ధ లక్షణాలను చెప్పరాదని అంటే మరి సుఖదుఃఖాదుల విషయమో? (ఈశ్వరునికి అన్యంగా వేరేదీ లేదని అన్నట్లైతే, మరి జీవుడు అనుభవించే సుఖదుఃఖాల మాటేమిటి? అన్నది సందేహం).

సమాధానం : అలా కాదు. (ఆత్మ లేదా ఈశ్వరుడు) నిమిత్తమాత్రమే అయినా సూర్యునివలే (ఆత్మయందు) లోకవ్యవహారాలు అధ్యారోపించబడడం చేత. ఏ విధంగానైతే సూర్యుడు నిత్యప్రకాశరూపుడైనప్పటికినీ, లోకాలు వ్యక్తమవడం

వ్యక్తంకాకపోవడం అనే వాటికి నిమిత్తమాత్ర కారణం అవడం చేత కలిగే ఉదయించడం, అస్తమించడం, పగలు, రాత్రి మొదలైన కర్తృత్వాలు లోకదృష్టిలో సూర్యునికి అధ్యారోపితం చేయబడుతున్నాయో, అదే విధంగా లోకంలోని జీవుల తెలివి, తెలియకపోవడం, సుఖం, దుఃఖం, స్మృతి మొదలైనవాటికి (ఈశ్వరుడే) నిమిత్తమాత్ర కారణమైనందుచేత, లోకులు వారి విపరీతబుద్ధితో సుఖదుఃఖాదులనే విపరీతలక్షణాలను నిత్యవిజ్ఞానశక్తిరూపుడైన ఈశ్వరునియందు అధ్యారోపితం చేస్తారు (కల్పిస్తారు). (అంతేకాని) స్వతహాగా ఈశ్వరునికి (సుఖదుఃఖాదులు) లేవు.

ఎవరి దృష్టికి ఎలా తోచితే అలా కల్పనచేస్తారు కూడా. మేఘావృతమైన ఆకాశంలో సూర్యుని ప్రకాశం కనపడనప్పుడు, ఇపుడు ఇక్కడ సూర్యుడు ప్రకాశించడం లేదని, వేరొక చోట ప్రకాసిస్తున్నాడని జనులు భ్రాంతి చెందినట్లుగానే, లోకులు తమకు తోచిన విధంగా (ఆత్మయందు అత్మకు అన్యమైన వాటిని) అధ్యారోపణం చేస్తున్నారు. ఈవిధంగా ఈ సందర్భంలో, బుద్ధి మొదలైనవాటి వృత్తులు ఉత్పన్నమై నశించడం కారణంగా జనించే భ్రాంతిచేత సుఖదుఃఖములతో సంయోగాన్ని (ఆత్మయందు) అధ్యారోపితం చేయబడుతోంది.

ఈ విషయమే స్మరించబడింది. ఆ ఈశ్వరుడు కూడా ఇదే విషయాన్ని 'మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ' (భ.గీ. 15-15) 'నాదత్తే కస్యచిత్పాపం' (భ.గీ. 5-15) అంటూ స్మరించాడు. కాబట్టి నిత్యముక్తుడు ఒక్కడే అయిన ఈశ్వరుని యందు సంసారం, సూర్యుని యందు (ఉదయాస్తమాది ధర్మాలు కల్పించిన) విధంగా, లోకుల అజ్ఞానంచేత కల్పించబడుతోంది. శాస్త్రములు, మహాత్ముల అనుభవాల ప్రమాణం చేత (ఈశ్వరునియందు) సంసారిత్వం రావడమనేది లేనందున జీవ-ఈశ్వరులకు భేదం లేదు. దీనిచేత (జీవ-ఈశ్వరులకు) జ్ఞాన-శక్తి-కర్మల భేధాన్ని నిరాకరిస్తున్నారు. విశేషాలు కానటువంటి సూక్ష్మత్వం చేతనత్వం సర్వవ్యాపకత్వం వంటివాటి వల్ల భేదానికి హేతువే ఉండదు. మార్పు ఉంటేనే అనిత్యత్వం (మార్పు లేకపోవడమే నిత్యత్వం). మోక్షం విషయంలో కూడా వచ్చిపోవడమనే విశేషత ఉండదు. వచ్చిపోవడమంటేనే అనిత్యత్వం. అవిద్య కారణంగా కలిగిన భేదం, ఆ అవిద్య నశించిన మీదట ఉండనందు వల్ల, ఏకత్వమే సిద్ధిస్తుంది (అంటే అవిద్యకు పూర్వమున్నది మరియు అవిద్య నశించిన మీదట ఉన్నది ఒక్కటే అని తెలుతోంది). అందుచేత, శరీరం-ఇంద్రియాలు-మనసు-బుద్ధికి విషయాలైన దుఃఖము, సంతానము, అహంకారంతో సంబంధం కలిగిన అజ్ఞాన బీజం వల్ల కలిగేవి. ఈ అజ్ఞాన బీజం నిత్యవిజ్ఞానమైన

ఆత్మకు అన్యమైనది. ఆత్మయొక్క యదార్థ తత్త్వం తెలిసిన మీదట ఈ అజ్ఞాన బీజం నశిస్తుంది. అజ్ఞాన బీజ విచ్ఛేదనమైతే ఆత్మకు మోక్షమని, అందుకు విపరీతమైనది బంధమనీ సూచించబడుతుంది. బంధమైనా, మోక్షమైనా ఆత్మ అనేది ఉంటేనే కలుగుతాయి.

బ్రహ్మ పరమాత్మ **హ** అంటే గతంలో జరిగిన విషయమని అర్థం. పూర్వం దేవాసురసంగ్రామంలో జగత్తును పరిరక్షించగోరి తన శాసనాలను పాటించేవారైన **దేవేభ్యః** తనను ప్రార్థించిన దేవతలకొరకు **విజిగ్యే** అసురులను జయించాడు. అంటే పరమాత్మ సంకల్పం కారణంగానే దేవతల యొక్క విజయం సంభవించింది అని అర్థం. **తస్య హ బ్రహ్మణో విజయే దేవా అమహీయంత** లోకంలో యజ్ఞం మొదలైన వైదిక క్రతువులకు హానికలిగించే అసురులు పరాజితులు కాబడి దేవతలు వృద్ధిని పొంది పూజలను పొందినవారైనారు.

త ఐక్షంత అంటూ యదార్థత్వం లేని విషయాలను విడిచిపెట్టాలని బోధించడం కోసం చెప్పే శ్రుతివాక్యం. ఈశ్వరుని కారణంగా కలిగిన విజయంలో **అస్మాకమేవాయం విజయోఽస్మాకమేవాయం మహిమ** తమ స్వయం సామర్థ్యమే కారణమని, అది తమ గొప్పదనమేనని వారు అనుకొన్నారు. సర్వప్రాణులయందు ఆత్మగా నిలచియున్నవాడు, సర్వ ప్రాణుల

కళ్యాణాన్ని ఆకాంక్షించే ఈశ్వరుడే విజయమనే శ్రేయస్సుకు కారణమని బుద్ధియందు తలచకుండా వారు దేహాభిమానులై అసత్యమైన విషయాలోచన చేస్తున్నారు.

వారి దేహాభిమానం వల్ల కలిగిన దోషపూరితమైన ఆలోచనను సర్వాత్మకుడైన ఈశ్వరుని యదార్థత్వాన్ని బోధించడం ద్వారా నిర్మూలించడాన్ని చూపడం కోసం **తద్ధైషామ్** అంటూ ఈ ఆఖ్యానాన్ని శ్రుతి ప్రకటిస్తోంది. **తత్ హ** ఆ పరబ్రహ్మ **ఏషామ్** దేవతల ఈ అహంకార రూపమైనట్టి అసత్యపు అభిప్రాయాన్ని **విజజ్ఞౌ** తెలుసుకొన్నాడు. తెలుసుకొని మరియు వారి అహంకార పూరితమైన మిథ్యాభిమానాన్ని తొలిగించి **తేభ్యో హ** వారిని, ఆ దేవతలను దయతో అనుగ్రహించాలనే ఉద్దేశ్యంతో వారి ఇంద్రియాలకు గోచరించేటట్లుగా వారికి ఎక్కువ దూరంలో కాకుండా (సమీపంలోనే) **ప్రాదుర్బభూవ** ఆవిర్భవించాడు. మహేశ్వరుడు మాయాశక్తితో అత్యంత అద్భుతమైన ఒకానొక రూపంతో ఆవిర్భవించాడు. **తత్** అది (ఆ రూపం) వారికి సమీపంలో ఉన్నప్పటికీ దేవతలు **కిమిదం యక్షమితి** ఏమిటిది? ఏ పూజనీయమైనది? అని **న వ్యజానత** తెలుసుకోలేకపోయారు. దానిని తెలుసుకొమ్మని అగ్నిని అడిగారు. గడ్డిపరకను ఉంచడంలో అభిప్రాయమేమంటే – అత్యంత సమర్థులైన అగ్ని, వాయువులు గడ్డిపరకను దహించలేక, ఎగురగొట్టలేక, వారి

గర్వం అణగిపోవాలని. ఇంద్రుడనగా సూర్యుడని లేదా వజ్రాయుధం ధరించిన వాడని కావచ్చు. ఎలా అనుకొన్నా తేడా ఏమీలేదు. ఇంద్రుడు సమీపించగానే పరబ్రహ్మ అంతర్ధానమవడంలో అభిప్రాయం ఏమంటే – నేను ఇంద్రుడిని అన్న అహంకారం అధికంగా కలిగిన వాడవటం చేత, అగ్ని-వాయువులు పొందిన వాక్సంభాషణ మాత్రం కూడా నాకు కలగలేదు అని ఆలోచించి అభిమానాన్ని విడిచిపెట్టకుండా ఎలా ఉంటాడు? ఆవిధంగా అనుగ్రహించడానికై ఆ పరబ్రహ్మ అంతర్ధానమైనాడు. అహంకారం శాంతించిన ఆ ఇంద్రుడు పరబ్రహ్మను తెలుసుకోవాలని అత్యంత ఆకాంక్ష కలవాడై, పరబ్రహ్మ ఉద్భవించి అంతర్ధానమైన ప్రదేశంలోనే ఉన్నాడు. అక్కడనే, అతి సుందరమైన స్త్రీ రూపంలో (ప్రత్యక్షమైన) బ్రహ్మవిద్య వద్దకు చేరాడు. (సాక్షాత్తుగా) బ్రహ్మ విద్యయే (దేవతలకు) బోధించాలనే ఉద్దేశ్యంతో సకల శోభలతో ప్రకాశించి రుద్రపత్ని, హిమవంతుని పుత్రిక అయిన ఉమ రూపంలో సాక్షాత్కరించినదని అభిప్రాయం. కురూపి అయినవాడు కూడా విద్వాంసుడైతే ఎంతగానో శోభిస్తాడు.

చతుర్థః ఖండము

సా బ్రహ్మేతి హోవాచ బ్రహ్మణో వా ఏతద్విజయే మహీయధ్వమితి తతో హైవ విదాఞ్చకార బ్రహ్మేతి .. 4.1 ..

తస్మాద్వా ఏతే దేవా అతితరామివ అన్యాన్దేవాన్యదగ్నిర్వాయురిన్ద్రస్తే హ్యేనన్నేదిష్ఠం పస్పర్శుస్తే హ్యేనత్ప్రథమో విదాఞ్చకార బ్రహ్మేతి .. 4.2 ..

తస్మాద్వా ఇన్ద్రోఽతితరామివాన్యాన్దేవాన్స హ్యేనన్నేదిష్ఠం పస్పర్శ స హ్యేనత్ప్రథమో విదాఞ్చకార బ్రహ్మేతి .. 4.3 ..

తస్యైష ఆదేశో యదేతద్విద్యుతో వ్యద్యుతదా[3] ఇతీన్న్యమీమిషదా[3] ఇత్యధిదైవతమ్ .. 4.4 ..

<u>శంకరుల భాష్యం</u>

తాం చ పృష్ట్వా తస్యా ఏవ వచనాత్ విదాంచకార విదితవాన్ . అత ఇంద్రస్య బోధహేతుత్వాద్విద్యైవోమా . 'విద్యాసహాయవానీశ్వరః' ఇతి స్మృతిః . యస్మాదింద్రవిజ్ఞానపూర్వకమగ్నివాయ్వింద్రాస్తే హి ఏనత్ నేదిష్ఠం అతిసమీపం బ్రహ్మవిద్యయా బ్రహ్మ ప్రాప్తాః సంతః పస్పర్శుః స్పృష్టవంతః . తే హి ఏనత్ ప్రథమః ప్రథమం విదాంచకార విదాంచక్రురిత్యేతత్ . తస్మాత్ అతితరాం అతీత్య అతిశయేన దీప్యంతేఽన్యాన్ దేవాన్ .

తతోఽపీంద్రోఽతితరాం దీప్యతే, ఆదౌ బ్రహ్మవిజ్ఞానాత్ . తస్యైష ఆదేశః తస్య బ్రహ్మణ ఏష వక్ష్యమాణః ఆదేశః ఉపాసనోపదేశ ఇత్యర్థః . యస్మాద్దేవేభ్యో విద్యుదివ సహసైవ ప్రాదుర్భూతం బ్రహ్మ ద్యుతిమత్ , తస్మాద్విద్యుతో విద్యోతనం యథా యదేతద్బ్రహ్మ వ్యద్యుతత్ విద్యోతితవత్ . ఆ ఇత్యుపమార్థ ఆ—శబ్దః . యథా ఘనాంధకారం విదార్య విద్యుత్సర్వతః ప్రకాశతే, ఏవం తద్బ్రహ్మ దేవానాం పురతః సర్వతఃప్రకాశవద్వ్యక్తీభూతం . అతో వ్యద్యుతదివేత్యుపాస్యం . 'యథా సకృద్విద్యుతం' (బృ. ఉ. 2 . 3 . 6) ఇతి చ వాజసనేయకే . యస్మాచ్చేంద్రోపసర్పణకాలే న్యమీమిషత్ — యథా కశ్చిచ్చక్షుర్నిమేషణం కృతవానితి . ఇతీదిత్యనర్థకౌ నిపాతౌ — నిమిషితవదివ తిరోభూతమిత్యేవమధిదైవతం దేవతాయా అధి యద్దర్శనమధిదైవతం తత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఆమెను (ఆ ఉమాదేవిని) అడిగి, ఆమె చెప్పిన వాక్యములచేతనే **విదాంచకార** (ఇంద్రుడు) జ్ఞానాన్ని పొందినవాడైనాడు. ఇంద్రుని జ్ఞానానికి కారణమైనందువలన విద్యయే ఉమ. 'విద్యాసహాయవానీశ్వరః' అని స్మృతి కూడా చెప్తోంది. తొలుత ఇంద్రుడు బ్రహ్మజ్ఞానాన్ని పొందగా, వాని ద్వారా అగ్ని మరియు వాయువులు పొందగా, **తే హి ఏనత్ నేదిష్ఠం** ఆ ఇంద్రుడు, అగ్ని మరియు వాయువు బ్రహ్మమును పొందినవారై బ్రహ్మకు అత్యంత

సమీపంలో ఉండి **పస్పర్శుః** (బ్రహ్మను) స్పృశించిన వారైనారు. **తే హి ఏనత్ ప్రథమః విదాంచకార** అన్న వాక్యంలో **ప్రథమః** అన్నదానిని తిజన్త పదంగానూ మరియు **విదాంచకార** అన్నదానిని 'విదాంచక్రు' అని బహువచనంగానూ గ్రహించాలి. అందుచేత, వారు ఇతర దేవతలను **అతితరాం** అధిగమించి గొప్పగా ప్రకాశిస్తున్నారు. ఇంకా, మొదటగా బ్రహ్మజ్ఞానవంతుడైనందున ఇంద్రుడు (మిగిలిన దేవతలందరి కంటె) గొప్పగా ప్రకాశించాడు. **తస్యైష ఆదేశః** అంటే ఆ బ్రహ్మము యొక్క ఉపాసనకు సంబంధించి చెప్పబోయే ఉపదేశమని అర్థం. ఎందువల్లనైతే దేవతలకోసం బ్రహ్మము వారి ముందు అకస్మాత్తుగా మెరుపువలె వెలిగి ఉద్భవించిందో, ఆ కారణంగానే మెరుపు మెరిసినట్లుగా ఆ బ్రహ్మము వారికి తెలియబడి ప్రకాశించింది. **ఆ** శబ్దానికి పోలిక అని అర్థం. చిక్కటి చీకటిని పారద్రోలుతూ ఎలాగైతే మెరుపు సర్వత్రా ప్రకాశిస్తుందో, అదేవిధంగా ఆ బ్రహ్మ దేవతల ఎదుట అంతటా ప్రకాశిస్తూ వ్యక్తమౌతోంది. కాబట్టి, (బ్రహ్మమును) మెరియుటగా ఉపాసించాలని అభిప్రాయం. 'యథా సకృద్విద్యుతం' (బృ.ఉ. 2-3-6) అని వాజసనేయకం చెప్పింది. మరియు ఎలాగైతే ఇంద్రుడు సమీపించగా **న్యమీమిషత్** కన్నుమూసినట్లుగా అంతర్థానమైనదో అలాగని అర్థం చేసుకోవాలి. ఇక్కడ **(ఇతీన్న్యమీమిషదా** అన్నచోట) ఇతి, ఇత్ పదాలకు ప్రత్యేకించి అర్థం

లేదు. **ఇత్యధిదైవతం** ఇది దేవతల యొక్క బ్రహ్మోపాసనకు సంబంధించినది.

అథాధ్యాత్మం యదేతద్గచ్ఛతీవ చ మనోఽనేన చైతదుపస్మరత్యభీక్ష్ణం సంకల్పః .. 4.5 ..

శంకరుల భాష్యం

అథ అనంతరం అధ్యాత్మం ఆత్మనః అధి ఆత్మవిషయం అధ్యాత్మం ఉచ్యత ఇతి వాక్యశేషః . యదేతత్ యథోక్తలక్షణం బ్రహ్మ గచ్ఛతీవ ప్రాప్నోతీవ విషయీకరోతీపేత్యర్థః . న పునర్విషయీకరోతి మనః, అవిషయత్వాద్బ్రహ్మణః . అతో మనో న గచ్ఛతి . 'యేనాహుర్మనో మతం' (కే. ఉ. 1 . 5) ఇతి చోక్తం . గచ్ఛతీపేతి తు మనసోఽపి మనస్త్వాత్ ఆత్మభూతత్వాచ్చ బ్రహ్మణః తత్సమీపే మనో వర్తతే ఇతి ఉపస్మరతి అనేన మనసైవ తద్బ్రహ్మ విద్వాన్యస్మాత్ , తస్మాద్బ్రహ్మ గచ్ఛతీపేత్యుచ్యతే . అభీక్ష్ణం పునః పునః . సంకల్పః బ్రహ్మప్రేషితస్య మనసః . అత ఉపస్మరణసంకల్పాదిభిర్లింగైర్బ్రహ్మ మనఆధ్యాత్మభూతమిత్యుపాస్యమిత్యభిప్రాయః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అథ తరువాత **అధ్యాత్మం** ఆత్మకు అంటే దేహేంద్రియసంఘాతానికి సంబంధించినది, 'ఉచ్యత' చెప్పబడుతోంది

అని వాక్యాన్ని పూరించుకోవాలి. **యదేతత్** ఈ చెప్పబడిన లక్షణములు కల బ్రహ్మను **మనః** మనసు **గచ్ఛతీవ** పొందుతోంది అన్నట్లుగా దానిని విషయంగా చేస్తోందా అన్నట్లుగా అని అభిప్రాయము. నిజానికి మనసుకు బ్రహ్మము విషయమే కానందువల్ల దానిని విషయంగా చేయడం ఇంకా అసాధ్యం. అందుచేత మనసు (బ్రహ్మమును) తెలియలేదు (గ్రహించలేదు). 'యేనాహుర్మనో మతం' (కే.ఉ. 1-5) అని చెప్పారు. (అంటే మనసు బ్రహ్మముచే వ్యాపించబడియున్నందున మనసు బ్రహ్మమును గ్రహించలేదని అభిప్రాయం). కానీ, మనసు యొక్క తత్త్వానికి మూలం కూడా (బ్రహ్మమే కాబట్టి) మనసు (బ్రహ్మమును) గ్రహించినదా అన్నట్లు అనిపిస్తుంది. బ్రహ్మము ఆత్మయే అయి ఉన్నందున దానికి సమీపంగా మనసు వర్తిల్లుతోంది కాబట్టి మనసే ఆ బ్రహ్మమని సాధకుడు ఉపాసిస్తాడు అందుచేత మనసు బ్రహ్మమును పొందినదా అన్నట్లుగా చెప్పబడింది. (ఈ భావనను) **అభీక్ష్ణమ్** మరల మరల బ్రహ్మచే ప్రేరేపితమైన మనసుచేత **సంకల్పః** సంకల్పించాలి. కాబట్టి ఉపాసన, సంకల్పం మొదలైన వాటి సూచనల వల్ల అధ్యాత్మంలో మనసుయే బ్రహ్మముగా ఉపాసించతగినదని అభిప్రాయం.

తద్ధ తద్వనం నామ తద్వనమిత్యుపాసితవ్యం స య ఏతదేవం వేదాభి హైనం సర్వాణి భూతాని సంవాన్ఛన్తి .. 4.6 ..

శంకరుల భాష్యం

తస్య చాధ్యాత్మముపాసనే గుణో విధీయతే — తద్ధ తద్వనం తదేతద్బ్రహ్మ తచ్చ తద్వనం చ తత్ పరోక్షం వనం సంభజనీయం . వనతేస్తత్కర్మణః . తస్మాత్తద్వనం నామ . బ్రహ్మణో గౌణం హీదం నామ . తస్మాదనేన గుణేన తద్వనమిత్యుపాసితవ్యం . స యః కశ్చిదేతద్యథోక్తమేవం యథోక్తేన గుణేన వనమిత్యనేన నామ్నాభిధేయం బ్రహ్మ వేద ఉపాస్తే తస్యైతత్ఫలముచ్యతే — సర్వాణి భూతాని ఏనం ఉపాసకం అభిసంవాంఛంతి ఇహాభిసంభజంతే సేవంతే స్మేత్యర్థః . యథాగుణోపాసనం హి ఫలం .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

(గుణాతీతమైని) ఆ బ్రహ్మమునకు అధ్యాత్మ ఉపాసనలో గుణాన్ని ఆపాదిస్తున్నారు. **తద్ధ తద్వనమ్** ఆ ఈ బ్రహ్మ 'తత్' మరియు 'తద్వనం' కూడా. 'తత్' అనగా పరోక్షం (ఎదురుగా ఇంద్రియగోచరం కానిది). 'వనమ్' అనగా సేవించతగినది (ఉపాసించతగినది). ('వన సంభజనే' అనే ధాతుపాఠం ప్రకారం) 'వనతే' అనగా సేవించుటయనే కర్మ అని అర్థం. దానినుండి 'తద్వనమ్' అనే శబ్దం పుట్టింది. బ్రహ్మకు గుణాన్ని ఆపాదించడం ద్వారా ఈ **నామ** పేరు కలిగినది. అందుచేత, ఈ గుణముతో బ్రహ్మము **తద్వనమితి ఉపాసితవ్యమ్** 'తద్వనమ్' అని ఉపాసించతగినది. **స య ఏతత్ ఏవమ్ వేద** ఎవడైనా ఈ చెప్పిన విధంగా, సేవించబడుట అనే ఈ చెప్పబడిన గుణం కలిగిన బ్రహ్మమును తెలిసికొని ఉపాసిస్తాడో **ఏనమ్** ఆతనికి, దాని వల్ల కలిగే ఫలాన్ని చెప్తున్నారు. **సర్వాణి భూతాని** సకల భూతములు లేదా ప్రాణులు **ఏనం** ఈ ఉపాసకునికి **అభి సంవాంఛంతి** ఈ లోకంలో సేవిస్తాయి అని అర్థం. గుణానికి తగినట్లుగానే ఉపాసనకు ఫలితముంటుంది.

ఉపనిషదం భో బ్రూహీత్యుక్తా త ఉపనిషద్బ్రాహ్మీం వావ త ఉపనిషదమబ్రూమేతి .. 4.7 ..

శంకరుల భాష్యం

ఉపనిషదం భో బ్రూహీత్యుక్తాయాముపనిషది శిష్యేణోక్త ఆచార్య ఆహ — ఉక్తా కథితా తే తుభ్యం ఉపనిషదాత్మోపాసనం . అధునా బ్రాహ్మీం వావ తే తుభ్యం బ్రహ్మణో బ్రాహ్మణజాతేః ఉపనిషదం అబ్రూమ వక్ష్యామ ఇత్యర్థః . వక్ష్యతి హి . బ్రాహ్మీ నోక్తా . ఉక్తా త్వాత్మోపనిషత్ . తస్మాన్న భూతాభిప్రాయోఽబ్రూమేత్యయం శబ్దః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

(ఈ విధంగా) ఉపనిషత్తును బోధించిన తర్వాత, "ఉపనిషత్తును బోధింపుడు" అని శిష్యుడు అడుగగా ఆచార్యుడు ఇలా అంటున్నాడు. **తే** నీ కొరకు **ఉపనిషదమ్** ఆత్మోపాసన గురించిన ఉపనిషత్తు **ఉక్తా** చెప్పబడినది. ఆత్మ గురించి ఉపనిషత్తు చెప్పబడింది కాని బ్రహ్మ గురించి చెప్పబడలేదు కాబట్టి ఇప్పుడు **బ్రహ్మీం వావ తే** నీ కొరకు బ్రహ్మను గురించిన **ఉపనిషదమ్** ఉపనిషత్తును **అబ్రూమ** చెప్తాను అని అభిప్రాయం. అందువలన ఈ 'అబ్రూమ' అన్న శబ్దానికి 'చెప్పబడినది' అన్న భూతకాలాన్ని సూచించే అర్థాన్ని గ్రహించకూడదు.

తస్యై తపో దమః కర్మేతి ప్రతిష్ఠా వేదాః సర్వాఙ్గాని సత్యమాయతనమ్ .. 4.8 ..

శంకరుల భాష్యం

తస్యై తస్యా వక్ష్యమాణాయా ఉపనిషదః తపః బ్రహ్మచర్యాది దమః ఉపశమః కర్మ అగ్నిహోత్రాది ఇత్యేతాని ప్రతిష్ఠా ఆశ్రయః . ఏతేషు హి సత్సు బ్రాహ్మ్యుపనిషత్ప్రతిష్ఠితా భవతి . వేదాః చత్వారః అంగాని చ సర్వాణి . ప్రతిష్ఠేత్యనువర్తతే . బ్రహ్మాశ్రయా హి విద్యా . సత్యం

యథాభూతవచనమపీడాకరం ఆయతనం నివాసః . సత్యవత్సు హి సర్వం యథోక్తమాయతన ఇవావస్థితం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తస్యై చెప్పబోయే ఉపనిషత్తుకు **తపః** బ్రహ్మచర్యం మొదలైనవి **దమః** భోగములనుండి నివృత్తి **కర్మేతి** అగ్నిహోత్రము మొదలైనటువంటి వాటియందు **ప్రతిష్ఠా** ఆశ్రయస్థానం. వీటియందు మాత్రమే బ్రహ్మను గురించిన ఉపనిషత్తు జ్ఞానము ప్రతిష్ఠితమై నిలిచియున్నది. అదేవిధంగా **వేదాః సర్వాంగాని** నాలుగు వేదములు మరియు వాటి అంగములతో సహా ప్రతిష్ఠితమై ఉన్నాయి. జ్ఞానము నిశ్చయంగా బ్రహ్మను ఆశ్రయించి ఉంటుంది. **సత్యం** ఉన్నది ఉన్నట్లుగా ఇతరులకు హానికలిగించనటువంటి వచనానికి **ఆయతనం** నివాస స్థానం. సత్యము గల వారియందు మాత్రమే పై చెప్పిన సర్వమూ నిశ్చయంగా నివాసస్థానమైన స్వగృహంలో ఉన్నట్లుగా నిలచి ఉంటాయి.

యో వా ఏతామేవం వేదాపహత్య పాప్మానమనన్తే స్వర్గే లోకే జ్యేయే ప్రతితిష్ఠతి ప్రతితిష్ఠతి .. 4.9 ..

శంకరుల భాష్యం

తామేతాం తపఆద్యంగాం తత్ప్రతిష్ఠాం బ్రాహ్మీముపనిషదం సాయతనామాత్మజ్ఞానహేతుభూతాం ఏవం యథావత్ యో వేద అనువర్తతే అనుతిష్ఠతి, తస్యైతత్ఫలమాహ — అపహత్య పాప్మానం అపక్షయ్య ధర్మాధర్మావిత్యర్థః . అనంతే అపారే అవిద్యమానాంతే స్వర్గే లోకే సుఖప్రాయే నిర్దుఃఖాత్మని పరే బ్రహ్మణి జ్యేయే మహతి సర్వమహత్తరే ప్రతితిష్ఠతి సర్వవేదాంతవేద్యం బ్రహ్మ ఆత్మత్వేనావగమ్య తదేవ బ్రహ్మ ప్రతిపద్యత ఇత్యర్థః ..

.. ఇతి చతుర్థఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

దానిని ఆ ఆశ్రయాన్ని (సత్యానికి నివాస స్థానమైనట్టి దానిని) **ఏతామ్** తపము మొదలైన అంగములతో ప్రతిష్ఠితమై యున్నట్టిదిగా, ఆత్మజ్ఞానానికి కారణమైనట్టిదిగా బోధించే ఈ బ్రహ్మోపనిషత్తును, **ఏవం** యథావిధిగా **యో వేద** ఎవడైతే తెలుసుకొంటాడో అనుసరిస్తాడో లేదా అనుష్ఠిస్తాడో, అతనికి కలిగే ఫలితాన్ని (ఆ అనుష్ఠాన ఫలాన్ని) చెప్తున్నారు. **అపహత్య పాప్మానమ్** ధర్మము మరియు అధర్మము (రెండూ కూడా) క్షయమై, **అనంతే** అజ్ఞానం ముగిసిన అంతులేని **స్వర్గేలోకే జ్యేయే** సుఖప్రాయమైన దుఃఖ స్పర్శయేలేని వాటన్నింటిలోకెల్లా

మహత్తరమైన పరబ్రహ్మయందు **ప్రతితిష్ఠతి** అన్నివేదాంతాల చేత తెలియబడే బ్రహ్మయే ఆత్మతత్త్వమని తెలియబడగా తానే బ్రహ్మమనే అనుభవాన్ని పొంది (ఆ అనుభవంలోనే) ప్రతిష్ఠితుడై ఉండిపోతాడని అభిప్రాయం.

.. ఓం తత్సత్ ..